సమావేశము – V
వాల్యూము – I
నెం. 7

వెల : రూ. 195–00
15 మార్చి, 2020
ఆదివారం,
(శక సం. 1941,
ఫాల్గుణ బ. – 6)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. తెలంగాణ శాసనసభ కార్యవిధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని ... 1
నియమం 363(1)ను అనుసరించి సభా సమక్షంలో ఉంచే పత్రాలు:

2. ప్రభుత్వ తీర్మానం ... 1

3. ప్రభుత్వ బిల్లులు: ... 2
   (i) 2020, తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు.
   (ii) 2020, తెలంగాణ లోకాయుక్త (సవరణ) బిల్లు.
   (iii) 2020, తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను (సవరణ) బిల్లు.
   (iv) 2020, తెలంగాణ మహిళ స్వయం సహాయక బృందాల (ఎస్.హెచ్.జి) సహ–వాటా పింఛను (రద్దు) బిల్లు.

4. 2020–2021 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్): ... 6
డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ :
   (a) విద్యా శాఖ
   (b) క్రీడలు – యువజన సేవలు, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ
   (c) వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ
   (d) కార్మిక మరియు ఉపాధి కల్పన, కర్మాగారాలు మరియు నైపుణ్యాభివృద్ధి శాఖ
   (e) అటవీ, పర్యావరణ మరియు ఎస్ – టి, దేవాదాయ మరియు న్యాయ శాఖ
   (f) పురపాలన, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు మరియు సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ – ప్రసార శాఖ
   (g) ప్రభుత్వ రంగ సంస్థలు, సాగునీరు, గవర్నరు మరియు మంత్రి మండలి, సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు, సమాచార మరియు పౌర సంబంధాలు
   (h) పంచాయతీరాజ్ – గ్రామీణాభివృద్ధి మరియు ఆర్.డబ్ల్యూ.ఎస్.శాఖ
   (i) రోడ్లు మరియు భవనములు, శాసన వ్యవహారాల మరియు గృహ నిర్మాణ శాఖ
   (j) ఇంధన శాఖ
   (k) ఆర్థిక శాఖ

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ బి. కమలాకర్
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఐదవ సమావేశము - ఏడవ రోజు)

ఆదివారము, మార్చి 15, 2020

(సభ ఉ.గం. 11.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

MR.SPEAKER:- Please resume your seats. All the papers included in today's agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID:

"A copy of the Letter No.RS.1/69/2019-B, dated 20th December, 2019 from the Joint Secretary, Rajya Sabha together with a copy in each of the following:

1. The Constitution (One Hundred and Twenty-sixth Amendment) Bill, 2019 as introduced in the House of the people.
2. The Constitution (One Hundred and Twenty-sixth Amendment) Bill, 2019 as passed by the Houses of Parliament.
3. Proceedings of Lok Sabha.
4. Proceedings of Rajya Sabha.

GOVERNMENT RESOLUTION

MR.SPEAKER:- Now, Government Resolution. I request the Leader of the House and Hon'ble Chief Minister to move the Resolution.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR ROADS & BUILDINGS, LEGISLATIVE AFFAIRS AND HOUSING): Speaker Sir, with your permission, on behalf of the Leader of the House and Hon'ble Chief minister, I beg to move the following Government Resolution:

"That this House ratifies the Amendments to the Constitution of India falling within the purview of the Clause (d) of Proviso to clause (2) of Article 368, proposed to be made by the Constitution (One Hundred and Twenty-sixth Amendment) Bill, 2019, as passed by both the Houses of Parliament".

MR.SPEAKER:- Resolution moved. The question is:

"That this House ratifies the Amendments to the Constitution of India falling within the purview of the Clause (d) of Proviso to clause (2) of Article 368, proposed to be made by the Constitution (One Hundred and Twenty-sixth Amendment) Bill, 2019, as passed by both the Houses of Parliament".

(PAUSE)

The motion was carried and the Resolution was adopted Nem con.

MR.SPEAKER:- Now, Government Bills. I request Sri Vemula Prashanth Reddy, Minister for Legislative Affairs to move the Motion for suspending the Rules.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR ROADS & BUILDINGS, LEGISLATIVE AFFAIRS AND HOUSING): Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister and Minister for Panchayat Raj & Rural Development, I beg to move:

"That the Sub-Rule 4 of Rule 90,/97/98 and second Proviso to 99 of Rules of Procedures and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under

Rule 358 of the said Rules in its application to the Telangana Payment of Salaries, Pensions and removal of Disqualifications (Amendment) Bill 2020, the Telangana Lokayuktha (Amendment) Bill 2020, the Telangana Goods and Service Tax (Amendment) Bill 2020 and the Telangana Self-help Groups (SHG) Women Co-Contributory Pension (Repeal) Bill, 2020, listed in the agenda of today, the 15th March, 2020 for its consideration and passing".

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Sub-Rule 4 of Rule 90,/97/98 and second Proviso to 99 of Rules of Procedures and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules in its application to the Telangana Payment of Salaries, Pensions and removal of Disqualifications (Amendment) Bill 2020, the Telangana Lokayuktha (Amendment) Bill 2020, the Telangana Goods and Services Tax (Amendment) Bill 2020 and the Telangana Self-help Groups (SHG) Women Co-Contributory Pension (Repeal) Bill, 2020, listed in the agenda of today, the 15th March, 2020 for its consideration and passing".

(PAUSE)

The Motion was carried and Sub-Rule 4 of Rule 90,/97/98 and second Proviso to 99 of Rules of Procedures and Conduct of Business in Telangana Legislative Assembly were suspended in its application for the aforesaid Bills.

THE TELANGANA GOODS ANDSERVICES TAX (AMENDMENT) BILL, 2020

MR.SPEAKER:- I request the Minister for Animal Husbandry and Fisheries on behalf of Chief Minister to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2020.

SRI TALASANI SRINIVAS YADAV (MINISTER FOR ANIMAL HUSBANDRY, FISHERIES AND DAIRY): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2020".

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2020".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: Now, I request the Minister for Animal Husbandry and Fisheries to move the Motion for taking into consideration the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2020.

SRI TALASANI SRINIVAS YADAV: Speaker Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2020 be taken into consideration".

MR.SPEAKER:- Motion moved. Now, I request the Minister to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో వస్తువులు మరియు సేవల పన్ను చట్టంలో కొన్ని సవరణలు చేయవలసి ఉంది. తేది 1.8.2019నాడు కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందినటువంటి సిజిఎస్‌టి 2019 చట్టాన్ని అమలు కొరకై రాష్ట్రాలకు పంపుతూ, అవసరమైనటువంటి సవరణలు చేసుకోవాలని చెబుతూ, ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే ఈ సవరణలను దృష్టిలో ఉంచుకుని ప్రవేశపెట్టిన వస్తు,సేవల పన్ను చట్టాన్ని ఆమోదించుకోవలసిందిగా జిఎస్టీ కౌన్సిల్ సూచన మేరకు ఈ ప్రతిపాదనలు చేయడమైనది.

1. అడ్వాన్స్ రోలింగ్ మరియు జాతీయ అప్పిలేట్ సంస్థను ఏర్పాటు చేయడం.

2. సర్వీస్ ట్యాక్స్ పరిధిలో ఉండే రూ.1.5 కోట్ల లోపు టర్నోవర్ కలిగినటువంటి వ్యాపారస్తులకు తక్కువ వడ్డీ రేటుకు కాంపోజిట్ పథకం.

11.10 ఉ. అదే విధంగా, కాంపోజిట్ ట్యాక్స్ చెల్లించే డీలర్లు మరియు వ్యాపారుల వివరాలను సంవత్సరానికి ఒకసారి సమర్పించే వెసులుబాటు కల్పిస్తూ, నాలుగు వాయిదాల్లో పన్ను చెల్లించే విధంగా చట్టాన్ని విభజించడం

జరిగింది. రిజిస్ట్రేషన్స్‌కు ఆధార్‌ను సమర్పించాలని ఈ చట్టంలో పొందుపరచడం జరిగింది. నగదు లెడ్జర్‌లో ఒక పద్దు నుండి మరో పద్దుకు బదిలీ చేయుటకు పన్ను చెల్లింపుదారుకు సదుపాయం కల్పించడం జరిగింది. చట్ట ప్రకారం సకాలంలో పన్నులు చెల్లించే వారు చెల్లించే వడ్డీ అంశంలో వెసులుబాటు కల్పించడం, వ్యాపారస్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించే రిఫండ్‌ల విషయంలో అన్ని నిబంధనలను ప్రస్తుతం సరళీకృతం చేయడం, టిడిఎస్ ద్వారా పన్నుల రిటర్న్స్ దాఖలు చేసే సంస్థలు కోరిన యెడల సమయాన్ని పొడిగించే అధికారాన్ని కమిషన్‌కు ఇవ్వడం, చట్ట ప్రకారం నిర్ణయించిన దానికన్నా ఎక్కువ పన్ను శాతాన్ని వసూలు చేసిన యెడల లావాదేవీలపై 10శాతం పెనాల్టీ విధించే అధికారం ఉంటుంది. యురేనియం, ఓవర్ కన్‌జెమ్షన్ ట్రీట్‌కు 2017 జూలై, 1వ తేదీ నుండి 2017 నవంబర్ 14వ తేదీ వరకు రాష్ట్రపన్ను విధించడం నుండి గత కాలిక వర్తింపుతో మినహాయింపు ఇవ్వడం జరుగుతుంది.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2020 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no Amendments to Clauses 2 to 22. Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 22, Clause 1: Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 22, Clause 1, Enacting formula and long title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Animal Husbandry and Fisheries to move the Motion for passing of the Bill.

SRI TALASANI SRINIVAS YADAV:- Speaker Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2020 be passed".

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2020 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

THE TELANGANA PAYMENT OF SALARIES AND PENSION AND REMOVAL OF DISQUALIFICATION (AMENDMENT) BILL, 2020:

MR.SPEAKER:- Now, I request the Minister for Finance on behalf of the Chief Minister to introduce the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 2020.

SRI HARISH RAO (MINISTER FOR FINANCE) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- I beg to move:

"That leave be granted to introduce the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 2020.

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 2020".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER:- Now, I request the Minister for Finance to move the Motion for taking into consideration the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 2020.

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 2020 be taken into consideration".

MR.SPEAKER:- Motion moved. I request the Minister to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ తెలిసిందే, ఇది రొటీన్‌గా సింపుల్ బిల్లు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కింద ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 121 సంస్థలతోబాటు మరో 29 సంస్థలను ఇందులో కలుపుతూ, చట్టానికి చిన్న సవరణ చేయడం జరిగింది. గౌరవ సభ్యులందరూ ఈ చట్టాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 2020 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2 & 3, THE SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2 &3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and the Clause 2, 3 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Finance to move the Motion for passing of the Bill.

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 2020 be passed".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 2020 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

THE TELANGANA LOKAYUKTA (AMENDMENT) BILL, 2020:

MR. SPEAKER:- Now, I request the Minister for Finance on behalf of Chief Minister to introduce the Telangana Lokayukta (Amendment) Bill, 2020.

SRI T. HARISH RAO (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Lokayukta (Amendment) Bill, 2020.

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Lokayukta (Amendment) Bill, 2020".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER:- Now, I request the Minister for Finance to move the Motion for taking into consideration the Telangana Lokayukta (Amendment) Bill, 2020.

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Lokayukta (Amendment) Bill, 2020 be taken into consideration".

MR.SPEAKER:- Motion moved. Now, I request the Minister to explain the aims, objects and salient features of the Bill.

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, ఇది చాలా సింపుల్ బిల్లు. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిన తరువాత 01.01.2019 సంవత్సరంలో నూతనంగా తెలంగాణ హైకోర్టు ఏర్పడింది. కాబట్టి, ఆంధ్రప్రదేశ్ అని ఉన్న స్థానంలో తెలంగాణ రాష్ట్రపేరును బిల్లులో తీసుకురావడం, లోకాయుక్త గారిని నియమించుకునే అంశంలో రిటైర్డ్ చీఫ్ జస్టిస్‌ను నియమించుకోవాలని పాత బిల్లులో ఉంది. తెలంగాణ

రాష్ట్రంలో రిటైర్డ్ చీఫ్ జస్టిస్‌ల సంఖ్య తక్కువగా ఉన్నది. కాబట్టి, చీఫ్ జస్టిస్ స్థానంలో రిటైర్డ్ జడ్జిగారిని నియమించుకునే విధంగా చిన్న సవరణను పొందుపరచి శాసనసభ ఆమోదం నిమిత్తం ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని గౌరవ సభ్యులు కోరుతున్నాను.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Lokayukta (Amendment) Bill, 2020 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2 TO 6, THE SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 6, Clause 1, Enacting formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2 to 6, Clause 1, Enacting formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The Motion was adopted and the Clauses 2 to 6, Clause 1, Enacting formula and long title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Finance to move the Motion for passing of the Bill.

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Lokayukta (Amendment) Bill, 2020 be passed".

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Lokayukta (Amendment) Bill, 2020 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

THE TELANGANA SELF HELP GROUPS (SHG) WOMEN CO- CONTRIBUTORY PENSION (REPEAL) BILL, 2020:

MR.SPEAKER: Now, I request the Minister for Panchayat Raj, Rural Development and Rural Water Supply to introduce the Telangana Self Help Groups (SHG) Women Co-Contributory Pension (Repeal) Bill, 2020.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Self Help Groups (SHG) Women Co-Contributory Pension (Repeal) Bill, 2020".

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Self Help Groups (SHG) Women Co-Contributory Pension (Repeal) Bill, 2020".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: Now, I request the Minister for Panchayat Raj & Rural Development to move the Motion for taking into consideration the Telangana Self Help Groups (SHG) Women Co-Contributory Pension (Repeal) (L.A. Bill No. 4 Of 2020) Bill, 2020.

11.20 ఉ. **SRI ERRABELLI DAYAKAR RAO:** (MINISTER FOR PANCHAYAT RAJ, RURAL DEVELOPMENT AND RAURAL WATER SUPPLY) :- Sir, I beg to move:

"That the Telangana Self Help Groups (SHG) Women Co-Contributory Pension (Repeal) Bill, 2020 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. Now, I request the Minister to explain the salient features of the bill.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభయహస్తం స్కీమ్ కంటే మంచి స్కీమ్ అయిన ఆసరా పెన్షన్లను ప్రవేశపెట్టడం జరిగింది. అభయహస్తం పథకంలో సభ్యుల సంఖ్య ఇరవై మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల పదనాలుగు మంది ఉండెను. అభయ

హస్తం ఫించనుదారుల సంఖ్య రెండు లక్షల ఇరవై వేల పన్నెండు మంది. వీరిలో ఒక లక్షా ముప్పై మూడు వేల నాలుగు వందల పదిహేను మందిని ఆసరా పథకానికి మళ్లించడం జరిగింది. మిగతా సభ్యులకు ఫిబ్రవరి 2017నుండి 38నెలల ఫించన్లు ఇవ్వవలసి ఉండెను. రూ.500ల ఫించను వాళ్ల కాకుండా ప్రభుత్వ వాటాను నిర్ణయించి ఆ నెలలకు కూడా రూ.500 ఫించను ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అభయహస్తం పథకం క్రింద సభ్యులకు చెల్లించవలసిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించే ఏర్పాటు జరుగుతుంది.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Self Help Groups (SHG) Women Co-Contributory Pension (Repeal) Bill, 2020 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CLAUSE 2 & 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- There are no amendments to Clauses 2 & 3 Clause 1, Enacting Formula & Long Title and they are before the House. The question is:

"That Clauses 2 & 3, Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ, RURAL DEVELOPMENT AND RAURAL WATER SUPPLY) :- Sir, I beg to move:

"That the Telangana Self Help Groups (SHG) Women Co-Contributory Pension (Repeal) Bill, 2020 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Self Help Groups (SHG) Women Co-Contributory Pension (Repeal) Bill, 2020 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2020-2021.

MR.SPEAKER:- Third day and last day of voting of Demands for Grants for the year 2020-2021. Now, we will take up the Demands for Grants.

SMT.P.SABITHA (MINISTER FOR HIGHER EDUCATION & SCHOOL EDUCATION):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.10405,30,15,000/- under Demand No.XII (12) – School Education."

"That the Government be granted a sum not exceeding Rs.1452,04,02,000/- under Demand No.XIII (13) – Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs.270,23,42,000/- under Demand No.XIV (14) – Technical Education."

SRI V. SRINIVAS GOUD (MINISTER FOR PROHIBITION & EXCISE, SPORTS & YOUTH SERVICES, TOURISM & CULTURE AND ARCHAEOLOGY):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 81,22,83,000/- under Demand No. XV (15) – Sports and Youth Services."

"That the Government be granted a sum not exceeding Rs. 305,20,94,000/- under Demand No.XXXVII (37) – Tourism, Art and Culture."

SRI ETALA RAJENDAR (MINISTER FOR MEDICAL HEALTH AND FAMILY WELFARE):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 5717,50,58,,000/- under Demand No. XVI (16) – Medical and Health."

SRI CHAMAKURA MALLA REDDY (MINISTER FOR LABOUR & EMPLOYMENT, FACTORIES AND SKILL DEVELOPMENT):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.. 397,04,94,000/- under Demand No. XX (20) – Labour and Employment."

SRI A.INDRAKARAN REDDY (MINISTER FOR FORESTSAND ENVIRONEMNT, SCIENCE & TECHNOLOGY, ENDOWMENTS AND LAW):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 213,39,90,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs 791,47,45,000/- under Demand No. XXIX (29) – Forest, Science, Technology and Environment."

"That the Government be granted a sum not exceeding Rs. 744,90,44,000/- under Demand No. III (3) – Administration of Justice."

SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT, INDUSTRIES INFORMATION TECHNOLOGY AND COMMUNICATIONS):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1625,34,53,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs. 28,08,06,000/- under Demand No. XXXIX (39) – Information Technology and Communications."

"That the Government be granted a sum not exceeding Rs. 12,282,35,94,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT, INDUSTRIES INFORMATION TECHNOLOGY AND COMMUNICATIONS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1,27,00,000/- under Demand No. XL (40) – Public Enterprises."

"That the Government be granted a sum not exceeding Rs.226,62,12,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

SRI T.HARISH RAO (MINISTER FOR FINANCE) (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.10366,37,01,000/- under Demand No. XXX (33) – Major and Medium Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs.602,11,38,000/- under Demand No. XXXIV (34) – Minor irrigation."

"That the Government be granted a sum not exceeding Rs. 22,75,13,000/- under Demand No. II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.209,90,76,000/- under Demand No. IV (4) – General Administration and Elections."

SRI ERRABELI DAYAKAR RAO ((MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT AND RURAL WATER SUPPLY):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.8477,12,47,000/- under Demand No. XXX1 (31) – Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs.10416,62,28,000/- under Demand No. XXXII (32) – Rural Development."

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR ROADS & BUILDINGS, LEGISLATIVE AFFAIRS AND HOUSING):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3322,11,14,000/- under Demand No. XI (11) – Road, Buildings and Ports."

"That the Government be granted a sum not exceeding Rs.143,53,55,000/- under Demand No. I (1) – State Legislature."

SRI GUNTAKANDLA JAGADISH REDDY (MINISTER FOR ENERGY):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.7962,88,28,000/- under Demand No. XXXV (35) – Energy."

SRI T.HARISH RAO (MINISTER FOR FINANCE) :- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.13622,13,35,000/- under Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

MR. SPEAKER:- All the Demands are moved. Cut Motions from 75 to 169 are deemed to have been moved.

DEMAND NO. XII - SCHOOL EDUCATION

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10405,30,15,000/- for School Education Rs.100/-

ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలను ఉల్లంఘిస్తూ అధికంగా ఫీజు వసూళ్ళ సంఘటనలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10405,30,15,000/- for School Education Rs.100/-

పాఠశాలల ఏకీకరణ నెపంతో అనేక ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ప్రభుత్వ చర్యలకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10405,30,15,000/- for School Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలకు సొంత భవనాలు, సరైన మౌలిక సదుపాయాలను సమకూర్చనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10405,30,15,000/- for School Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.10405,30,15,000/- for School Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల అభివృద్ధికి తగిన సదుపాయాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XIII - HIGHER EDUCATION

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1452,04,02,000/- for Higher Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1452,04,02,000/- for Higher Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక కార్పోరేట్ కళాశాలల్లో నిబంధనలను పాటించకుండా అధిక ఫీజులను వసూళ్లు చేస్తున్నప్పటికీ చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1452,04,02,000/- for Higher Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక కార్పోరేట్ కళాశాలల్లో విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నందుకు కారకులైన సదరు కళాశాలలపై చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1452,04,02,000/- for Higher Education Rs.100/-

ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ బోధనా సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1452,04,02,000/- for Higher Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు క్రీడా ప్రాంగణాలు లేకపోయినప్పటికీ ఏటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XIV - TECHNICAL EDUCATION

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.270,23,42,000/- for Technical Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక I.I.T. కేంద్రాలలో సరైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.270,23,42,000/- for Technical Education Rs.100/-

రాష్ట్రంలోని I.I.T. కేంద్రాలలో పనిచేస్తున్న శిక్షకుల వేతనాల పెంపుకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.270,23,42,000/- for Technical Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అధిక మొత్తంలో ఫీజులను వసూలు చేస్తున్నప్పటికీ చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.270,23,42,000/- for Technical Education Rs.100/-

రాష్ట్రంలోని ప్రైవేట్ టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్ నిర్వాహకుల సంక్షేమానికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.270,23,42,000/- for Technical Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాలు లేకపోయినప్పటికీ ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XV - SPORTS AND YOUTH SERVICES

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.81,22,83,000/- for Sports and Youth Services Rs.100/-

రాష్ట్రంలో ఇటీవల కొత్తగా ఏర్పడిన జిల్లాలలోని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.81,22,83,000/- for Sports and Youth Services Rs.100/-

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత క్రీడల అభివృద్ధికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.81,22,83,000/- for Sports and Youth Services Rs.100/-

రాష్ట్రంలో ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేస్తున్న క్రీడా అకాడమీలకు ఇస్తున్నంత ప్రోత్సాహకాలకు అనుగుణంగా ప్రభుత్వరంగంలో క్రీడల అభివృద్ధికి సరైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.81,22,83,000/- for Sports and Youth Services Rs.100/-

రాష్ట్రంలోని వివిధ మండల కేంద్రాలలో మినీ క్రీడా స్టేడియాల ఏర్పాటుకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.81,22,83,000/- for Sports and Youth Services Rs.100/-

రాష్ట్రంలోని వివిధ క్రీడా పోటీల నిర్వహణ నిమిత్తం క్రీడా ప్రాంగణాల నిర్వహణలో యువజన సంఘాలకు సరైన భాగస్వామ్యాన్ని కల్పించనందుకు నిరసనగా.

DEMAND NO. XVI - MEDICAL AND HEALTH

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.5717,50,58,000/- for Medical and Health Rs.100/-

రాష్ట్రంలోని అనేక జిల్లాస్థాయి ఆసుపత్రులలో తగిన వైద్య సిబ్బందిని మరియు మౌలిక సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.5717,50,58,000/- for Medical and Health Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో స్వైన్ ఫ్లూ, డెంగ్యూ వంటి జ్వరాలను నియంత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.5717,50,58,000/- for Medical and Health Rs.100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలలోని ఆసుపత్రులలో ఔషధాల కొరత సమస్యను పట్టించుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.5717,50,58,000/- for Medical and Health Rs.100/-

గ్రేటర్ హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు నీలోఫర్ ఆసుపత్రులలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న నర్సుల సర్వీసు క్రమబద్ధీకరణ మరియు వారి సంఖ్య పెంపుకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.5717,50,58,000/- for Medical and Health Rs.100/-

రాష్ట్రంలోని అనేక P.H.C. లకు సొంత భవనాలను సమకూర్చనందుకు నిరసనగా.

DEMAND NO. XX - LABOUR AND EMPLOYMENT

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.397,04,94,000/- for Labour and Employment Rs.100/-

రాష్ట్రంలోని అనేక నిర్మాణ రంగ సంస్థల నుండి "లేబర్ సెస్సు" ను వసూలు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.397,04,94,000/- for Labour and Employment Rs.100/-

అసంఘటిత రంగంలోని కార్మికులకు గృహాలను కల్పించనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.397,04,94,000/- for Labour and Employment Rs.100/-

రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థను నియంత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.397,04,94,000/- for Labour and Employment Rs.100/-

భవన నిర్మాణ రంగంలోని కార్మికులకు పనికి తగిన వేతనాన్ని, సమయ వేళలను కల్పించ లేకపోతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.397,04,94,000/- for Labour and Employment Rs.100/-

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిని కల్పించే విషయంలో తగినన్ని చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXVI - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.213,39,90,000/- for Administration of Religious Endowments Rs.100/-

దేవాలయాల భూములు అన్యాక్రాంతం అవుతున్నప్పటికీ వాటి పరిరక్షణకు సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.213,39,90,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలో అనేక దేవాలయాల జీర్ణావస్థకు చేరుకుంటున్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.213,39,90,000/- for Administration of Religious Endowments Rs.100/-

పౌరోహిత్య వృత్తిపై ఆధారపడిన పేద బ్రహ్మణ వర్గాలకు సొంత గృహాల వసతిని ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.213,39,90,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలోని అనేక దేవాలయాలు ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోనప్పటికీ ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.213,39,90,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలోని దేవాలయాలకు చెందిన భూములను గుర్తించడంలో విఫలం అయినందుకు నిరసనగా.

DEMAND NO. XXIX - FOREST, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.791,47,45,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

పారిశ్రామిక వ్యర్థాల కారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో జల వనరులు కాలుష్యం పాలవుతున్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.791,47,45,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

రాష్ట్రంలోని అనేక అటవీ ప్రాంతాల్లో "కార్చిచ్చు" నియంత్రణ ఏర్పాట్లను సరైన విధంగా ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.791,47,45,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

అటవీ ప్రాంతంలో కలప అక్రమ రవాణాను అరికట్ట లేకపోతున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.791,47,45,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

పరిశ్రమలు, మోటారు వాహనాల కారణంగా ఏర్పడుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించే విషయంలో సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.791,47,45,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ధ్వని కాలుష్య నియంత్రణకు సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXVI - INDUSTRIES AND COMMERCE

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1625,34,53,000/- for Industries and Commerce Rs.100/-

వివిధ చిన్న, సూక్ష్మ పరిశ్రమలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రాయితీ బకాయిలను చెల్లించనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1625,34,53,000/- for Industries and Commerce Rs.100/-

పామాయిల్ రంగంలోని పరిశ్రమల అభివృద్ధికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1625,34,53,000/- for Industries and Commerce Rs.100/-

రాష్ట్రంలోని చిన్న పరిశ్రమల పరిరక్షణకు సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1625,34,53,000/- for Industries and Commerce Rs.100/-

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరి స్థాపన విషయమై పురోగతి లేనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1625,34,53,000/- for Industries and Commerce Rs.100/-

రాష్ట్రంలో ఖాయిలా పడుతున్న పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXVII - TOURISM, ART AND CULTURE

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.305,20,94,000/- for Tourism, Art and Culture Rs.100/-

గోల్కొండ కోట ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా గోల్ఫ్ కోర్ట్ ఏర్పాటుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.305,20,94,000/- for Tourism, Art and Culture Rs.100/-

నాంపల్లి సరాయి వారసత్వ కట్టడం కూలిపోయినా, ఇప్పటివరకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోక పోవడానికి నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.305,20,94,000/- for Tourism, Art and Culture Rs.100/-

నాలుగేండ్లు గడిచినా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయకపోవడానికి నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.305,20,94,000/- for Tourism, Art and Culture Rs.100/-

వరంగల్‌లోని వెయ్యి కాళ్ళ మండపం ఇప్పటికీ నిర్మాణానికి నోచుకోక మూలన పడ్డ వైనానికి నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.305,20,94,000/- for Tourism, Art and Culture Rs.100/-

టూరిజం పేరున హైదరాబాద్ నగరంలో విచ్చల విడిగా బార్లు, పబ్బులకు అనుమతులిచ్చి, వాటిలో అసభ్యకర కార్యాకలాపాలు జరుగుతున్నా, ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XVII - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1,22,82,35,94,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతానికి మెట్రో రైల్ విస్తరణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1,22,82,35,94,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

హైదరాబాద్‌లోని అనేక శివారు ప్రాంతాలలో తీవ్ర త్రాగునీటి కొరత ఉన్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1,22,82,35,94,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

రాష్ట్రంలోని అనేక మున్సిపల్ ప్రాంతాలలో నల్లాల ద్వారా మురికి నీరు సరఫరా అవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1,22,82,35,94,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

రాష్ట్రంలోని అనేక మున్సిపల్ మరియు కార్పోరేషన్లలో గ్రంథాలయాల పార్కుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1,22,82,35,94,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

G.H.M.C. మరియు పలు మున్సిపల్ నగరాలలోని పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సర్వీసు క్రమబద్ధీకరణ విషయంపై చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXI - PANCHAYAT RAJ

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8477,12,47,000/- for Panchayat Raj Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో మిషన్ భగీరథ పనులు నత్తనడకన సాగుతున్నందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8477,12,47,000/- for Panchayat Raj Rs.100/-

గ్రామ పంచాయితీల ఆర్థిక స్థితిగతులను పరిగణణలోకి తీసుకోకుండా ట్రాక్టర్ కొనుగోలు నిబంధనను విధించినందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8477,12,47,000/- for Panchayat Raj Rs.100/-

కొత్తగా ఏర్పడిన అనేక జిల్లాలలో ఇప్పటికి జిల్లా స్థాయి కార్యాలయాలకు సొంత భవనాలను సమకూర్చనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8477,12,47,000/- for Panchayat Raj Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పంచాయితీ రాజ్ శాఖ పరిధిలోని రహదారులు అస్తవ్యస్తంగా అయినందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8477,12,47,000/- for Panchayat Raj Rs.100/-

పంచాయితీ కార్మికులకు వేతనాల పెంపు అమలు విషయంపై ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా.

DEMAND NO. XXXII - RURAL DEVELOPMENT

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10416,62,28,000/- for Rural Development Rs.100/-

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్దేశిత పనిదినాలను కల్పించలేకపోతున్నందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10416,62,28,000/- for Rural Development Rs.100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో రహదారులు అస్తవ్యస్తంగా తయారైనప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10416,62,28,000/- for Rural Development Rs.100/-

ఉపాధి హామీ కూలీలకు కేంద్రం నిర్ణయించిన ప్రకారం కూలీ అందచేయలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.10416,62,28,000/- for Rural Development Rs.100/-

అనేక గ్రామీణ ప్రాంతాలలో సురక్షిత త్రాగునీటిని సరఫరా చేయలేకపోతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10416,62,28,000/- for Rural Development Rs.100/-

గ్రామాలలో యాక్టివ్ జాబ్ కార్డులను కలిగిన వారందరికీ పని దినాలను కల్పించలేక పోతున్నందుకు నిరసనగా.

DEMAND NO. XI - ROADS AND BUILDINGS

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.33,22,11,14,000/- for Roads and Buildings Rs.100/-

పునరాకృతి లేదా పునర్నిర్మాణం పేరుతో అనేక ప్రభుత్వ భవనాలను కూల్చివేస్తున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.33,22,11,14,000/- for Roads and Buildings Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో రోడ్డు మార్గాలు అస్తవ్యస్తంగా తయారైనప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.33,22,11,14,000/- for Roads and Buildings Rs.100/-

రాష్ట్రంలోని అనేక R&B కార్యాలయాల్లో సరైన మౌలిక సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.33,22,11,14,000/- for Roads and Buildings Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో జాతీయ రహదారులతో అనుసంధానిస్తూ గ్రామీణ ప్రాంత రోడ్డు మార్గాలను అభివృద్ధి చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.33,22,11,14,000/- for Roads and Buildings Rs.100/-

కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా రాష్ట్రంలో అనేక R&B కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించనందుకు నిరసనగా.

DEMAND NO. XXXIII - MAJOR AND MEDIUM IRRIGATION

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10366,37,01,000/- for Major and Medium Irrigation Rs.100/-

పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10366,37,01,000/- for Major and Medium Irrigation Rs.100/-

ప్రాణహిత – చేవెళ్ళ ప్రాజెక్టు పనులు మందకొడిగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం తగిన కేటాయింపులు చేయనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10366,37,01,000/- for Major and Medium Irrigation Rs.100/-

కృష్ణా–గోదావరి బేసిన్‌లోని పలు ప్రధాన ప్రాజెక్టులకు తగినంతగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10366,37,01,000/- for Major and Medium Irrigation Rs.100/-

సీతారామ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో తగినన్ని కేటాయింపులు చేయనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10366,37,01,000/- for Major and Medium Irrigation Rs.100/-

సొంత వనరులపై కాకుండా కేవలం పలు ఆర్థిక సంస్థలు ఇస్తున్న ఋణాలమీదనే ఆధారపడి ప్రాజెక్టులను నిర్మిస్తూ రాష్ట్రంపై అప్పుల భారాన్ని మోపుతున్నందుకు నిరసనగా.

DEMAND NO. XXXIV - MINOR IRRIGATION

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.602,11,38,000/- for Minor Irrigation Rs.100/-

నిర్దేశిత లక్ష్యాల మేరకు మిషన్ కాకతీయ పథకం అమలులో ఇంకా అనేక చెరువుల అభివృద్ధి పనులను పూర్తి చేయనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.602,11,38,000/- for Minor Irrigation Rs.100/-

మిషన్ కాకతీయ పనులకు సంబంధించి సకాలంలో నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.602,11,38,000/- for Minor Irrigation Rs.100/-

గోదావరి పరీవాహక ప్రాంతంలో చెక్ డ్యాంల నిర్మాణం, ఆధునికీకరణ పనులు నత్త నడకన జరుగుతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.602,11,38,000/- for Minor Irrigation Rs.100/-

పట్టణ ప్రాంతాలలోని చెరువుల ఆక్రమణలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.602,11,38,000/- for Minor Irrigation Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలోని చెరువుల ఫీడర్ ఛానల్స్ మరమ్మత్తు పనులు మరియు చెరువులకు నీరు తెచ్చే నాలాల పునరుద్ధరణ పనులు నత్తనడకన జరుగుతున్నందుకు నిరసనగా.

DEMAND NO. XXXV - ENERGY

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7962,88,28,000/- for Energy Rs.100/-

రాష్ట్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ బకాయిలు పేరుకు పోతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7962,88,28,000/- for Energy Rs.100/-

థర్మల్ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని పెంచుటకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7962,88,28,000/- for Energy Rs.100/-

విద్యుత్ సంస్థలు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నప్పటికీ ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7962,88,28,000/- for Energy Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ కంచెలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7962,88,28,000/- for Energy Rs.100/-

డిస్కంలలో బకాయిలు పేరుకుపోతున్నప్పటికి ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. IV - GENERAL ADMINISTRATION AND ELECTIONS

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.209,90,76,000/- for General Administration and Elections Rs.100/-

అనేక G.O. (Government Orders) ను ప్రభుత్వ వెబ్ సైట్ నుండి తొలగించినందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.209,90,76,000/- for General Administration and Elections Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో సిటిజన్ చార్టలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.209,90,76,000/- for General Administration and Elections Rs.100/-

కొత్త Secretariat ఏర్పాటు చేసే విషయంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల తరలింపు విషయం మరియు వాటిని నెలకొల్పిన ప్రదేశాల విషయమై ప్రజలకు సమగ్రమైన సమాచారాన్ని ఇవ్వనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.209,90,76,000/- for General Administration and Elections Rs.100/-

ప్రభుత్వ ఉద్యోగుల జీత భత్యాల పెంపుకు సంబంధించి PRC గడువును పెంచినందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.209,90,76,000/- for General Administration and Elections Rs.100/-

వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో తాత్కాలిక ప్రతిపాదికన పనిచేస్తున్న వివిధ ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ గురించి ఎటువంటి నిర్ణయాన్ని తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XIX - INFORMATION AND PUBLIC RELATIONS

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.226,62,12,000/- for Information and Public Relations Rs.100/-

వివిధ ప్రచార మాధ్యమాలకు ప్రభుత్వ ప్రకటనల జారీలో వివక్షతను చూపుతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.226,62,12,000/- for Information and Public Relations Rs.100/-

వివిధ ప్రసార మాధ్యమాలలోని జర్నలిస్ట్‌లకు ఆరోగ్య భద్రతను కల్పించే విషయంలో సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.226,62,12,000/- for Information and Public Relations Rs.100/-

రాష్ట్రంలోని చిన్న పత్రికల అభివృద్ధికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.226,62,12,000/- for Information and Public Relations Rs.100/-

జర్నలిస్ట్‌లకు హైదరాబాద్ మెట్రో రైల్‌లో ప్రయాణించేందుకు పాసుల సౌకర్యాన్ని అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.226,62,12,000/- for Information and Public Relations Rs.100/-

చిన్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనల జారీలో వివక్ష చూపుతున్నందుకు నిరసనగా.

MR. SPEAKER:- Now, the House is adjourned for tea break.

(The House then adjourned for tea-break at 11.32 am.)

12.00 మ. **(The House Re-assembled at 12.06 PM)**

(Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER:- Please resume your seats.

ANNOUNCEMENT

I am to announce to the House that 25 Demands for Grants pertaining to various Demands have been moved today. All these demands are clubbed together and are being taken for discussion now.

I request the Members to speak on all the Demands or any particular Demand as they desire. The Ministers concerned will note down the points and give a consolidated reply and also clarifications at the end of the discussion. Now, discussion on Demands for Grants.

గౌరవ సభ్యులు డిమాండ్స్ పైన మాట్లాడేటప్పుడు సంబంధిత మంత్రులు నోట్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను. దయచేసి మంత్రులను గౌరవ సభ్యులు డిస్టర్బ్ చేయవద్దని మనవి.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): اسپیکر صاحب! میں سی ایم صاحب کو مبارکباد دیتا ہوں کہ انہوں نے 600 سے زیادہ اقامتی اسکولس قائم کئے جن میں اقلیتوں کے 204 اقامتی اسکولس بھی شامل ہیں۔ مگر جب سے ان اقامتی اسکولس کا آغاز ہوا، پہلے سے جو سرکاری اسکولس ہیں، ان پر دلچسپی ختم ہوگئی ہے کیونکہ ان میں نہ برابر تعلیم دی جارہی ہے اور نہ وہاں پر صحیح infrastructure کو maintain کیا جارہا ہے، جیسا کہ شہر کے اسکولس میں کلاس رومس میں بنچس نہیں ہیں اور بچے نیچے بیٹھ کر پڑھ رہے ہیں۔ اس پر بھی حکومت کو توجہ دینا چاہئے۔ لڑکیوں کے ہائی اسکولس میں باتھ رومس نہیں ہیں۔ خود میرے حلقہ میں کئی سرکاری اسکولس ہیں جن میں باتھ رومس کے نہ ہونے کی وجہ سے لڑکیوں کو کافی تکلیف ہورہی ہے۔ میں چاہتا ہوں کہ جس طرح دہلی میں سرکاری اسکولس کو ترقی دی گئی، ویسے ہی یہاں پر بھی ترقی دی جائے۔ آج کئی جگہوں پر سرکاری اراضیات پر سرکاری اسکولس قائم ہیں جن کو ترقی دینے کی ضرورت ہے۔ اگر ان کو ترقی دی جائے تو میں سمجھتا ہوں کہ حکومت کا ایک بہت اچھا کام ہوگا۔ اسی طرح اردو میڈیم ٹیچرس کے تقررات کرنا ضروری ہے۔ سی ایم صاحب نے اردو کو دوسری سرکاری زبان کا درجہ دیا ہے۔ ہم ان کا شکریہ ادا کرتے ہیں، مگر اردو کے ساتھ انصاف بھی ہونا چاہئے۔ اگر ہم اردو میڈیم اسکولس کو ختم کردیں گے تو آنے والی نسلیں اردو کی تعلیم کیسے حاصل کرسکیں گی؟ اس پر بھی حکومت کو غور کرنا چاہئے۔ میں زیادہ تفصیل میں گئے بغیر آپ سے یہ کہنا چاہتا ہوں کہ میرے پاس چند حلقوں کے سرکاری اسکولس کا ڈاٹا ہے جسے میں آپ کے سامنے پیش کرنا چاہتا ہوں۔ چندرائن گٹہ میں 79 پرائمری اور 14 ہائی اسکولس ہیں، بہادر پورہ میں 86 پرائمری اور 27 ہائی اسکولس ہیں، نامپلی میں 30 ہائی اسکولس اور 45 پرائمری اسکولس ہیں، کاروان میں 15 ہائی اسکولس ہیں، چارمینار میں 10 پرائمری اور 7 ہائی اسکولس ہیں، یاقوت پورہ میں 21 پرائمری اور 9 ہائی اسکولس ہیں۔ ایسے کئی اور حلقے ہیں جہاں پر اور بھی سرکاری اسکولس ہیں۔ میں آپ کو دو مثالیں دیتا ہوں۔ اسکولس میں ڈپٹی ڈی ای او کا زون ہوتا ہے۔ جیسے گولکنڈہ زون میں جملہ 31 ہائی اسکولس ہیں جبکہ صرف 16 ہیڈ ماسٹرس ہیں اور باقی 15 اسکولس بغیر ہیڈ ماسٹر کے چل رہے ہیں۔ ایسے ہی حلقہ نامپلی میں 9 ہائی اسکولس ہیں جن میں سے صرف ایک اسکول میں ہیڈ ماسٹر ہے جبکہ 8 اسکولس میں کوئی ہیڈ ماسٹر نہیں ہے۔ آپ کے ذریعہ میرا حکومت سے مطالبہ ہے کہ کم سے کم اگر ان خالی جائیدادوں کو پُر کیا جائے تو طلبہ اچھی طرح پڑھ سکیں گے۔ اسی کے ساتھ ساتھ سرکاری اسکولس میں ٹیچرس اور دیگر اسٹاف کے لئے بائیو میٹرک سہولت فراہم کرنا ضروری ہے۔ اگر بائیو میٹرک کے ذریعہ ان کی حاضری لی جائے تو وہ اچھے طریقہ سے کام کرسکیں گے۔ جہاں پر بھی ہائی اسکولس ہیں وہاں پر سی سی ٹی وی کیمروں کا لگایا جانا ضروری ہے۔ آج کل کے ماحول کو دیکھتے ہوئے سی ایم صاحب نے نئی ٹیمس قائم کی ہیں۔ اسکولس کے لئے ایسی چیزوں کا ہونا ضروری ہے۔ سرکاری اسکولس کو اسپورٹس کا سامان دینا بھی ضروری ہے۔ ایک اہم چیز یہ ہے کہ اسکولس کے انتظامیہ کو سال میں تین، چار مرتبہ کچھ رقم دی جاتی ہے اور ان کو پانی اور برقی کے بلس ادا کرنے کے لئے کہا جاتا ہے۔ محکمہ برقی والے ہر ماہ برقی بل ادا کرنے کے لئے کہتے ہیں۔ کئی سرکاری اسکولس ہیں جن کا برقی اور پانی کا کنکشن منقطع ہوتے جارہا ہے۔ اگر سی ایم صاحب چاہیں تو سرکاری اسکولس کے لئے برقی سربراہی مفت کرسکتے ہیں۔ اگر اس کو مفت کردیا جائے تو یہ مسئلہ حل ہوسکتا ہے۔ اسی طرح طلبہ کی سہولت کے لئے پانی کی سربراہی کو بھی مفت کیا جانا ضروری ہے۔ آج کے دور میں طلبہ کے والدین و سرپرستوں کو سب سے زیادہ جو تکلیف ہورہی ہے، وہ خانگی اسکولس والوں کی جانب سے فیس میں بے تحاشہ اضافہ کرنے کی وجہ سے ہورہی ہے۔ اس کے لئے میں وزیر تعلیم سے کہنا چاہتا ہوں کہ اسکولس کے معیار کے حساب سے فیس کی ایک حد مقرر کی جائے تاکہ وہ لاکھوں روپئے وصول نہ کرسکیں۔ اگر کسی گھر میں بچے زیادہ ہوں تو والدین کی ساری کمائی بچوں کی تعلیم ہی پر خرچ ہوجارہی ہے۔ اس پر بھی خاص توجہ دئے جانے کی ضرورت ہے۔ آج اسکولس میں صفائی کا بہت برا حال ہے۔ اسکولس کو حکومت کی جانب سے جو رقم دی جارہی ہے، وہ بہت ہی کم ہے۔ کسی اسکول میں طلبہ کی تعداد اگر ایک سو تک رہتی ہے تو سالانہ امداد صرف 15,000 روپئے ہی دی جاتی ہے۔ اس رقم میں وہ صاف صفائی کا اہتمام کرلینا، پندرہ اگست اور چھبیس جنوری کو قومی پرچم کشائی کرلینا، برقی بلس ادا کرلینا، کمپیوٹرس کی مرمت کرلینا، کھیل اور لیابس دیکھ لینا وغیرہ۔ اسی طرح 101-250 تک طلبہ کی تعداد ہو تو سالانہ تیس ہزار روپئے، 251-1,000 تک طلبہ کی تعداد ہو تو سالانہ چالیس ہزار روپئے، اور 1,000 سے زیادہ طلبہ کی تعداد ہو تو سالانہ ساٹھ ہزار روپئے حکومت کی جانب سے انہیں دئے جاتے ہیں۔ اتنی کم رقم میں وہ صاف صفائی کا انتظام کیا کریں گے؟ برقی کے بلس کیا ادا کریں گے؟ اور جھاڑو دینے والوں کو کیا دیں گے؟ اس لئے میں حکومت سے یہ مطالبہ کرنا چاہتا ہوں کہ وہ تمام سرکاری اسکولس پر خاص توجہ دے۔ میں نے اسکولس کے تعلق سے جو باتیں رکھی ہیں، امید کرتا ہوں کہ ان کا مناسب جواب دیا جائے گا۔

اسی طرح جب ہم اعلیٰ تعلیم کو دیکھتے ہیں تو وہاں پر لکچررس کی کمی ہے۔ جونیر اور ڈگری کالجس کے لئے لکچررس کی منظوری ہے، لیکن ان کا تقرر نہیں کیا جاتا۔ فلک نما، چنچل گوڑہ اور گولکنڈہ میں اردو میڈیم ڈگری کالجس ہیں، لیکن وہاں پر لکچررس کا انتظام نہیں کیا گیا۔ اسی طرح ہر اسمبلی حلقہ میں لڑکیوں کے لئے ایک جونیر اور ڈگری کالج کا ہونا بھی ضروری ہے۔ کوئی لڑکی دسویں جماعت کے بعد انٹرمیڈیٹ پڑھنا چاہتی ہے تو فاصلہ زیادہ ہونے کی بناء پر وہ تعلیم ترک کرنے پر مجبور ہو جارہی ہے۔ اسی طرح میں نے پرسوں سی ایم صاحب سے ملاقات کرکے انہیں ایک مکتوب دیا۔ میرے حلقہ میں بابو جگ جیون رام ڈگری کالج تھا جو دوسری جگہ منتقل ہوگیا۔ اس کی عمارت کا معائنہ بھی ہوگیا۔ اگر اسی تعلیمی سال سے وہاں ڈگری کالج

کا انتظام کردیا جائے تو بہتر ہوگا۔ اس کے علاوہ ایک اہم چیز یہ ہے کہ self-aided جونیر و ڈگری کالجس میں گیسٹ لکچررس کنٹراکٹ کی اساس پر کام کرتے ہیں۔ متعلقہ فائل محکمہ فینانس میں زیر التواء ہے۔ وہ لکچررس ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب کے پاس آکر ملاقات کررہے ہیں۔ اس فائل کو نکلوا کر clear کروادیا جائے تو بہت اچھا ہوگا۔

اسی کے ساتھ ساتھ فنی تعلیم کے تحت آئی ٹی آئی آتا ہے۔ آج نوجوانوں میں بے روزگاری زیادہ ہوگئی ہے۔ اس لئے وہ آئی ٹی آئی میں کچھ سیکھنا چاہتے ہیں۔ میرے حلقہ میں آئی ٹی آئی ملے پلی ہے۔ ایسے ہی ہمارے معظم خاں صاحب کے حلقہ میں قلی قطب شاہ پالی ٹکنیک ہے۔ ان کو بھی ترقی دینا بہت ضروری ہے۔ اگر کسی کو فنی تعلیم دی جائے تو وہ اپنے ہنر کی وجہ سے اچھی سے اچھی نوکری تلاش کرسکتا ہے۔ یہ بھی ہمارے لئے بہت ضروری ہے۔ اگر ہم اس پر توجہ نہیں دیں گے تو ہمیں بڑی تکلیف کا سامنا کرنا پڑے گا۔ آج ٹکنیکل ایجوکیشن بہت ضروری ہے۔ اس کے لئے خود روزگار کی بھی ضرورت ہے۔ پرانے شہر میں مزید نئے کالجس کا قیام عمل میں لایا جائے تو بہت اچھا ہوگا۔

اسپورٹس اور یوتھ سروسیس کے بارے میں میں کہنا چاہتا ہوں کہ پہلے مقامی بچوں کو تربیت دی جاتی تھی تو وہ قومی اور اولمپک سطح تک بھی پہنچتے تھے، مگر آج پلے گراؤنڈس کی حالت اتنی خراب ہوگئی ہے کہ کھیل کود میں بچوں کی ترقی نہیں ہورہی ہے۔ ماضی میں کئی کھلاڑیوں نے نہ خود اپنا بلکہ ریاست و ملک کا نام روشن کیا ہے۔ ان حالات میں ہمیں اسپورٹس پر خصوصی توجہ دینے کی ضرورت ہے۔ کھیل کود میں ہم جتنی زیادہ محنت کریں گے، اتنا ہی زیادہ بہتر ہوگا۔

اس کے علاوہ دواخانوں کا مسئلہ ہے۔ ہمارے پاس کئی سرکاری دواخانے ہیں۔ شہر حیدرآباد کے بڑے دواخانوں میں عثمانیہ دواخانہ کا ایک بہت بڑا نام ہے۔ ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے پرسوں سی ایم صاحب کو بھی اس جانب متوجہ کیا تھا کہ اس دواخانہ کی حالت بہت خراب ہوگئی ہے۔ اس ہیریٹج عمارت کو برقرار رکھتے ہوئے اسے اچھے سے اچھے طور پر ترقی دینا ضروری ہے۔ عثمانیہ دواخانہ نئے پل سے بالکل متصل واقع ہے۔ وہ حیدرآباد کی ایک شان ہے۔ اس کو اچھے سے اچھے طور پر ترقی دئے جانے کی ضرورت ہے۔ اسی طرح پرانے شہر میں چارمینار یونانی دواخانہ ہے۔ وہ بھی ایک بہت بڑی اہمیت رکھتا ہے۔ وہاں پر بی یو ایم ایس کی تعلیم بھی دی جاتی ہے۔ کئی سالوں سے ہماری پارٹی کے فلور لیڈر مطالبہ کررہے ہیں کہ اس دواخانہ کو بھی ترقی دی جانی چاہئے۔ مریض جب ہر طرح کا علاج کرواکر مایوس ہوجاتا ہے تو اس کے ذہن میں آتا ہے کہ یونانی طریقہ سے اس کا علاج ہوسکتا ہے۔ اس لئے اس کو بھی ترقی دئے جانے کی ضرورت ہے۔ اسی طرح گاندھی ہاسپٹل بھی آج اچھے طریقہ سے کام کررہا ہے، اس کو بھی ترقی دئے جانے کی ضرورت ہے۔ میرے حلقہ میں نیلوفر ہاسپٹل اور ایم این جے کینسر ہاسپٹل ہے۔ اس کے علاوہ فیور ہاسپٹل، چیسٹ ہاسپٹل اور نمس ہاسپٹل ہیں۔ اسی طرح پیٹلہ برج میں کافی بڑا میٹرنٹی ہاسپٹل ہے جو ہمارے ممتاز احمد خاں صاحب کے حلقہ میں آتا ہے۔ پہلے زمانہ میں تمام زچگیاں زچگی خانہ ہی میں ہوتی تھیں۔ آج اس دواخانہ کے ساتھ لاپرواہی برتی جارہی ہے۔ حکومت کو اس پر توجہ دینے کی بہت ضرورت ہے۔ اگر حکومت اس پر توجہ دے گی تو وہ دواخانہ بھی ایک اچھا نام کمائے گا اور تمام عورتیں اپنی زچگی کے لئے اس دواخانہ کو جائیں گی۔ سی ایم صاحب کی کے سی آر کٹ کوئی معمولی اسکیم نہیں ہے۔ عورتوں کو زچگی کے موقع پر 12,000 روپئے دئے جارہے ہیں۔ اس وجہ سے آج پہلے سے زیادہ سرکاری دواخانوں میں زچگیاں ہورہی ہیں۔ یہ ایک اچھی بات ہے۔ اسی طرح ایک سی ای این ٹی ہاسپٹل ہے جو کوٹھی میں واقع ہے۔ اس پر بھی توجہ دینے کی ضرورت ہے۔ اسی طرح تلنگانہ میں کئی ایریا ہاسپٹلس ہیں جن میں بارکس ایریا ہاسپٹل، گولکنڈہ ایریا ہاسپٹل، ملک پیٹ ایریا ہاسپٹل اور نامپلی ایریا ہاسپٹل کے علاوہ اور بھی ایریا ہاسپٹلس ہیں۔ ہماری پارٹی کے فلور لیڈر نے بارکس ایریا ہاسپٹل کے تعلق سے مطالبہ کیا تھا کہ وہاں ڈائلاسس سنٹر قائم کیا جائے۔ اسی طرح گولکنڈہ اور نامپلی ہاسپٹلس میں بھی اس سنٹر کی ضرورت ہے۔ ہم ایک عرصہ دراز سے کہہ رہے ہیں کہ نامپلی ایریا ہاسپٹل میں ڈائلاسس یونٹ کی ضرورت ہے۔ بارکس ہاسپٹل میں اکبر الدین اویسی صاحب نے ویلنیس سنٹر قائم کرنے کا مطالبہ کیا تھا۔ ہماری پارٹی کے مطالبہ پر آپ نے نیلوفر ہاسپٹل میں 90 وینٹیلیٹرس کی منظوری دی تھی جن میں سے 40 وینٹیلیٹرس فراہم ہوچکے ہیں لیکن اسٹاف کی کمی کی وجہ سے ان وینٹیلیٹرس کو عوام کی سہولت کے لئے مہیا نہیں کیا جارہا ہے۔ آج پوری دنیا کورونا وائرس سے پریشان ہے۔ ہمیں ابتدائی مرحلہ سے اس پر توجہ دینے کی ضرورت ہے۔ نیلوفر ہاسپٹل میں اسٹاف نرس جو منظور شدہ ہیں، وہ 358 ہیں، لیکن صرف 56 کام کررہی ہیں جبکہ 302 مخلوعہ ہیں۔ ایم پی ایچ اے 82 منظور شدہ ہیں، لیکن صرف 12 کام کررہے ہیں، جبکہ 70 مخلوعہ ہیں۔ ریڈیوگرافی کے 11 منظور شدہ ہیں، لیکن صرف 2 کام کررہے ہیں، جبکہ 9 نہیں ہیں۔ لیب ٹکنیشین 46 منظور شدہ ہیں، لیکن صرف 2 کام کررہے ہیں، جبکہ 44 نہیں ہیں۔ فارماسسٹ گریڈ-II، 16 منظور شدہ ہیں، لیکن صرف ایک ہی کام کررہا ہے، جبکہ 15 نہیں ہیں۔ بلڈ بینک ٹکنیشین 7 منظور شدہ ہیں، لیکن ایک بھی نہیں ہے۔ سی ٹی اسکیان ٹکنیشین 4 منظور شدہ ہیں لیکن ایک بھی نہیں ہے۔ ای ای جی ٹکنیشین 4 منظور شدہ ہیں لیکن ایک بھی نہیں ہے۔ ای سی جی ٹکنیشن 6 منظور شدہ ہیں، لیکن ایک بھی نہیں ہے۔ میڈیکو سوشیل ورکر گریڈ-II ایک منظور شدہ ہے، لیکن وہ نہیں ہے۔ اس طرح سے جملہ منظور شدہ پوسٹس 535 ہیں جن میں صرف 73 کام کررہے ہیں اور 462 مخلوعہ ہیں۔ اگر 462 لوگوں کی کمی ہوگی تو آپ سوچئے کہ وہ دواخانہ کیسے چل سکے گا۔ سارے ہندوستان میں بچوں کے دواخانوں میں نیلوفر ہاسپٹل جو میرے حلقہ میں ہے، پہلے نمبر پر ہے۔ میں ہیلتھ منسٹر صاحب کو مبارکباد دینا چاہتا ہوں کہ ان کی توجہ اس پر زیادہ ہے۔ اس کے ساتھ ساتھ ایم این جے کینسر ہاسپٹل بھی جو

ذریعہ حکومت سے مطالبہ کرنا چاہتا ہوں۔ آنکھ بھی انسان کے لئے اتنی ہی اہمیت کی حامل ہے جتنے دوسرے اعضاء ہیں۔ ایسا محسوس کیا جاتا ہے کہ اگر کسی گھر کا کوئی فرد اندھا ہو جائے تو اس کا سارا خاندان اندھا ہو جاتا ہے۔ ماضی میں سروجنی دیوی آئی ہاسپٹل میں ایک واقعہ پیش آیا تھا جس میں بیکٹیریا کی موجودگی کی وجہ سے وہاں پر چھ مریض اندھے ہو گئے تھے۔ میں منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ وہ دواخانہ قلب شہر میں واقع ہے۔ لوگوں کو نہیں معلوم کہ اس دواخانہ کی تقریباً 13 ایکڑ کی وسیع اراضی ہے۔ اگر سی ایم صاحب دورہ کریں اور وہاں پر ایک سوپر اسپیشیالٹی آئی ہاسپٹل قائم کر دیں تو حکومت کا ایک بہت بڑا نام ہوگا۔ میں زیادہ تفصیل میں نہ جاتے ہوئے اپنی بات کو ختم کر دوں گا۔

لیبر اور روزگار کے بارے میں میں کہنا چاہتا ہوں کہ آج جو لیبر کام کر رہا ہے، اس کا ای ایس آئی دواخانہ کے ذریعہ علاج کیا جاتا ہے۔ لیبر جہاں بھی کام کرتا ہے اس کے انشورنس کے پیسہ وہاں اس کی تنخواہ میں سے کاٹے جاتے ہیں۔ جب وہ بیمار ہو تو اس کا علاج ای ایس آئی دواخانہ سے ہوتا ہے، لیکن وہاں پر برابر سہولتیں اور دوائیں نہیں ہیں۔ ان کی تنخواہ میں سے ایک حصہ لینے کے بعد یہ ای ایس آئی والوں کا فرض بنتا ہے کہ وہ ان کے مکمل علاج کا انتظام کریں، لیکن وہاں پر ایسا نہیں ہو رہا ہے۔ تو میں منسٹر صاحب اور حکومت سے مطالبہ کرنا چاہتا ہوں کہ آپ اس پر توجہ دیجئے۔

آج جنگلات کا حال تو آپ کو معلوم ہی ہے۔ کئی رہائشی علاقوں میں شیر وغیرہ گھس کر آرہے ہیں۔ اس پر بھی توجہ دئے جانے کی ضرورت ہے۔

صنعتوں کے شعبہ میں ٹی ایس آئی پاس میں مسلمانوں کی درخواستیں بھی موصول ہوئی ہیں۔ ان لوگوں کے لئے بھی منظوری دی جانی چاہئے۔

وزیر سیاحت سے میں یہ کہنا چاہتا ہوں اگر آپ تلنگانہ میں ٹورازم کو اچھی طرح ترقی دیں تو بہتر ہوگا۔ آج گولکنڈہ میں کٹورا حوض جو ایک اہم سیاحتی مرکز ہے، اس کو ترقی دینے کی ضرورت ہے۔ اسی طرح وقار آباد سے تانڈور جانے والی روڈ پر اننت گری ہلز ہے، سابقہ حکومتوں نے اس کو ترقی دینے کے بارے میں سوچا تھا لیکن کچھ نہیں کیا۔ تو میرا آپ سے مطالبہ ہے کہ آپ سیاحت پر بھی توجہ دیں۔

میں وزیر بلدی نظم و نسق سے کچھ باتیں کہنا چاہتا ہوں۔ آپ نے تقریباً سبھی چیزوں پر توجہ دی ہے۔ میں کہنا چاہتا ہوں کہ صاف صفائی کے لئے ہم نے دو ہزار سوچھ آٹوز دینے کی بات کی تھی، لیکن اتنے نہیں دے سکے۔ پرانے آٹو والے پیسے لینے کے باوجود maintenance نہیں کئے۔ کئی علاقوں میں سوچھ آٹوز بالکل خراب ہو چکے ہیں، جس کی وجہ سے گھروں سے کچرا برابر نہیں اٹھایا جا رہا ہے۔ تو اس پر توجہ دئے جانے کی ضرورت ہے۔ پہلے یہ لوگ کچرا اٹھانے کے بعد

میرے ہی حلقہ میں ہے، اس پر بھی منسٹر صاحب دلچسپی لے رہے ہیں۔ یہ ایک اچھی بات ہے۔ مگر ہم اگر اس کو upgrade کریں گے تو اور اچھا ہوگا۔ آج کینسر کے علاج کے لئے اگر کوئی کسی خانگی دواخانہ کو جاتا ہے تو لاکھوں نہیں بلکہ کروڑوں روپئے خرچ ہوتا ہے۔ میں وزیر صحت سے کہنا چاہتا ہوں کہ خانگی دواخانوں میں اس کا جو علاج ہو رہا ہے، ان کے بارے میں بھی انکوائری ہونی چاہئے کیونکہ وہ لوگ بے تحاشہ فیس وصول کر رہے ہیں۔ پہلے یہ لوگ غریب آدمی سے کہتے ہیں کہ ایک لاکھ روپئے میں تمہارا علاج مکمل ہو جائے گا۔ وہ اپنے رشتہ داروں وغیرہ سے قرضہ لے کر دواخانہ میں ایک لاکھ روپئے ادا کرتا، لیکن علاج کے دوران اس کو ڈرا کر لاکھوں روپئے وصول کئے جاتے ہیں۔ وزیر صحت کو چاہئے کہ ان خانگی دواخانوں پر خصوصی توجہ دیں۔ بے شک منسٹر صاحب تمام دواخانوں کا دورہ کر رہے ہیں، لیکن میں یہ بھی کہنا چاہتا ہوں کہ سی ایم صاحب ماضی میں تمام دواخانوں کو مختلف کلر کے بیڈ شیٹس دے رہے تھے، لیکن اب کئی دنوں سے سرکاری دواخانوں میں بیڈ شیٹس نہیں ہیں۔ مریض کو خود اپنے گھر سے بیڈ شیٹ لانا پڑ رہا ہے۔ مریض اپنے گھر سے بیکٹیریا لے کر آتا ہے، جس کی وجہ سے انفکشن کا ڈر ہوتا ہے۔ میں حکومت سے کہنا چاہتا ہوں کہ ہر تین ماہ میں دواخانہ میں مریضوں کی تعداد کے حساب سے بیڈ شیٹس، پلو کورس اور میٹرسس فراہم کرنے چاہئیں۔ اگر حکومت دواخانوں کو یہ چیزیں فراہم کرے گی تو اس کا بہت بڑا نام ہوگا۔ تشکیل تلنگانہ کے بعد دواخانوں کو ترقی دی جا رہی ہے۔ خوشی کی بات ہے کہ حکومت صحت اور تعلیم پر توجہ دے رہی ہے۔ حکومت کو بھی معلوم ہے کہ میں شخصی طور پر دواخانوں کے امور میں دلچسپی لیتا ہوں۔ ایم این جے کینسر ہاسپٹل کے ڈائرکٹر ہوں، یا نیلوفر ہاسپٹل کے سپرنٹنڈنٹ ہوں، ان کو معلوم ہے کہ میں ان امور میں شخصی طور پر دلچسپی لیتا ہوں۔ میرے چیرمین بننے سے پہلے ایریا ہاسپٹل ملے پلی میں آؤٹ پیشنٹ کی سہولت برابر نہ تھی۔ ان کی تعداد ایک سو سے بھی کم تھی۔ میں نے دلچسپی لیتے ہوئے اور اپنے جیب سے پیسے خرچ کرتے ہوئے وہاں کئی چیزوں کو ترقی دی۔ آج میرے پاس 1200-1500 آؤٹ پیشنٹس روزانہ آتے ہیں۔ ایریا ہاسپٹل ملے پلی میں روزانہ 350 زچگیاں ہو رہی ہیں۔ ملے پلی ایریا ہاسپٹل، بارکس ایریا ہاسپٹل اور گولکنڈہ ایریا ہاسپٹل میں ڈاکٹرس وغیرہ کی کئی جائیدادیں خالی ہیں جن کو پر کیا جانا ضروری ہے۔ اسی طرح سروجنی دیوی آئی ہاسپٹل بھی میرے حلقہ میں آتا ہے۔ مجھے خوشی ہے کہ کئی اہم دواخانے میرے حلقہ میں واقع ہیں۔ اگر حکومت تھوڑی دلچسپی لے تو ہم ان دواخانوں کو مزید ترقی دے سکتے ہیں۔ کورونا وائرس کی وجہ سے کل کا لکھوتی آج بھکاری ہو رہا ہے۔ تمام لوگوں کے کاروبار ٹھپ ہو چکے ہیں۔ پوری دنیا میں لوگ سفر کرنے سے گھبرا رہے ہیں۔ باہر سے کچھ بھی لے کر نہیں کھا رہے ہیں۔ آپ اور ہم مل کر ان سرکاری دواخانوں کو ترقی دیں گے۔ آج سروجنی دیوی آئی ہاسپٹل کا آپریشن تھیٹر بالکل خستہ ہو چکا ہے۔ جی او جاری کرنے کے باوجود بجٹ جاری نہیں کیا گیا ہے۔ اس کے لئے میں آپ کے

جائے تو بڑا نقصان ہو سکتا ہے۔ میونسپلٹی جتنی بھی سڑکوں کا کام کر رہی ہے، وہ اچھا کر رہی ہے۔ شہر کے ایم ایل ایز کے حلقوں میں جتنے بھی کام زیر التواء ہیں، کم سے کم اگر آپ ان کاموں کی منظوری دے دیں گے تو اچھا ہوگا۔ میں نے پرسوں آپ سے مل کر آپ کو ایک مکتوب حوالہ کیا۔ اگر آپ اس پر بھی توجہ دیں اور کمشنر جی ایچ ایم سی کو ہدایت دیں تو میں سمجھتا ہوں کہ بہت اچھا ہوگا۔ ٹولی چوکی سے اپولو دواخانہ تک کی سڑک کی توسیع کا کام بھی ضروری ہے۔ اسی طرح ٹولی چوکی سے ایم ڈی لائن تک کی سڑک کی توسیع کا کام بھی ہونا ہے۔ اسی طرح حلقہ چارمینار میں فتح دروازہ کے سڑک کی توسیع کا کام بھی ضروری ہے۔ اسٹریٹ لائٹس کا کام بھی اچھا ہو رہا ہے کہ ایل ای ڈی لائٹس لگائی گئی ہیں، مگر اس میں سپلائیر کوئی اور ہے، ٹائمر والا کوئی اور ہے، کیبل دینے والا کوئی اور ہے اور مینٹیننس کرنے والا کوئی اور ہے۔ اگر اسٹریٹ لائٹ بند ہونے کی شکایت آتی ہے تو مینٹیننس والا کہتا ہے کہ یہ میرا کام نہیں ہے، ٹائمر فیل ہوا ہوگا، آپ ٹائمر والوں کو بولو۔ وہ آنے کے بعد دیکھ کر بولتا ہے کہ ہمارے ٹائمر کا مسئلہ نہیں ہے، کیبل کا مسئلہ ہے، آپ جی ایچ ایم سی کو بولو۔ اس کا سسٹم کچھ ایسا بنایا جائے کہ شکایت آنے پر ایک ہی شخص تمام چیزوں پر توجہ دے کر اس کو درست کرے۔ حلقہ بہادر پورہ میں فاطمہ نگر، فاروق نگر، اچھی ریڈی نگر، حلقہ کاروان میں ابراہیم باغ، گولکنڈہ میں، یاقوت پورہ میں سگریٹی کالونی، چارمینار میں پتھرگٹی، چندرائن گٹہ میں بابا نگر، بنڈلہ گوڑہ اور نامپلی میں وجیا نگر کالونی، شانتی نگر، مراد نگر، حبیب نگر، زیبا باغ وغیرہ میں پانی کی قلت ہے۔

اسمبلی سے بالکل متصل شاہی مسجد باغ عام ہے۔ ہر سال مکہ مسجد اور شاہی مسجد میں رمضان سے پہلے شیڈ ڈالتے ہیں۔ مکہ مسجد میں کام شروع ہو گیا، لیکن شاہی مسجد جو میرے حلقہ میں آتی ہے، اس کے لئے ابھی تک ٹنڈر نہیں بلایا گیا۔ مساجد کے قریب کی سڑکیں جو خراب ہو جاتی ہیں، رمضان سے پہلے ٹنڈر کر کے ان کی مرمت کرواتے ہیں۔ اس سال 25 اپریل 2020ء سے رمضان شروع ہو رہا ہے۔ جتنے بھی ایسے کام ہیں، آپ شارٹ ٹنڈر بلوا کر رمضان سے پہلے ان کاموں کو کروائیے۔

اسی طرح جنگل کٹنگ کروانا بھی ضروری ہے۔

اسی طرح مجھے ایک اور بات کہنا ضروری ہے۔ یہاں پر ہمارے امور مقننہ کے وزیر بھی موجود ہیں۔ کافی عرصہ پہلے ایم ایل ایز کے پلاٹس کے لئے ہر ایم ایل اے کی جانب سے دس لاکھ روپے دیے گئے تھے۔ وہ پیسے ویسے ہی رکھے ہوئے ہیں اور ابھی تک پلاٹس الاٹ نہیں ہوئے۔ اگر یہاں موجود تمام ایم ایل ایز کو پلاٹس دے دیے جائیں تو حکومت کا اچھا نام ہوگا اور ایم ایل ایز کا مطالبہ بھی پورا ہوگا۔ اسی طرح تمام 119 ایم ایل ایز کے لئے سی ایم صاحب نے شہر میں کیامپ آفس الاٹ کرنے کی بات کی۔ اضلاع کے ایم ایل ایز کو کیامپ آفسس دے دیے گئے لیکن شہر کے کسی ایک ایم ایل اے کو بھی اسے مقامی ٹرانسفارمیشن میں ڈال دیتے تھے، لیکن اب ٹرانسفارمیشنس برابر نہیں ہیں۔ اس پر توجہ دیے جانے کی ضرورت ہے۔ ایک اور اہم بات یہ ہے کہ ہمارے جتنے بھی ڈمپر بن پوائنٹس ہیں، خصوصاً گلیوں میں آدھی سڑک کچرے سے بھر جاری ہے۔ آج لوگ بیماریوں سے پریشان ہیں۔ اگر آپ اس پر توجہ دیں گے تو میں سمجھتا ہوں کہ ہم بیماریوں کو ختم کر سکیں گے۔ آپ ایک میٹنگ منعقد کرتے ہوئے اس مسئلہ کو حل کیجئے۔ آج صفائی و ستھرائی کی بہت ضرورت ہے۔ کورونا وائرس کے مدنظر کل سی ایم صاحب نے اعلان کر کے تمام مالس وغیرہ کو بند کروایا۔ مالس والوں کو ہدایت دی جائے کہ وہ ان پندرہ دنوں میں اپنے مالس میں پیسٹ کنٹرول کا انتظام کریں۔ اسپیکر صاحب! میں تھوڑی دیر میں ختم کر دوں گا۔ آج 25 ڈیمانڈس پر بات کرنا ہے، میں اتنا تیز جا رہا ہوں، لیکن آپ گھنٹی بجا رہے ہیں۔ آپ پانچ منٹ کا وقت دیجئے۔ جو جو اہم باتیں ہیں، وہ میں بول کر ختم کر دوں گا۔ صاحب! ہمارے پاس نالوں کی توسیع کا کام زیر التواء ہے۔ اس پر توجہ دینے کی ضرورت ہے۔ مانسون سے پہلے ڈی سلٹنگ پر توجہ دینے کی ضرورت ہے۔ سڑکوں کی توسیع کے کام بھی ضروری ہیں۔ اولیی ہاسپٹل سے آرام گھر تک سڑک کی توسیع کا کام کچھ ہوا، لیکن ابھی بھی کچھ کام زیر التواء ہے۔ خلوت کے پاس پارکنگ لاٹ کا کام بھی زیر التواء ہے۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کی اراضی کو آپ نے میٹرو ریل کے لئے دیا ہے۔ وہاں پارکنگ لاٹ بنایا جا سکتا ہے۔ بنڈلہ گوڑہ میں سڑک کی توسیع کا کام بھی زیر التواء ہے۔ ریاست نگر، اندرا نگر اور حبیب نگر میں بھی سڑک کی توسیع کا کام زیر التواء ہے۔ اس کے علاوہ بہادر پورہ اور اویسی دواخانہ کے پاس فلائی اوور کا کام زیر التواء ہے۔ میرے حلقہ میں رنگ باؤلی کاریڈار اور انڈر پاس کی منظوری دی گئی تھی اور ٹنڈر بھی ہو گیا تھا۔ متعلقہ ایجنسی کے ذریعہ وہ کام جلد سے جلد کئے جانے کی ضرورت ہے۔ آصف نگر سے جھرا روڈ اور نوبل جنکشن سے دارالسلام روڈ، یکمینار مسجد سے بازار گارڈ روڈ وغیرہ پر توجہ دینا بہت ضروری ہے۔ اسی طرح چارمینار پیدل راہرو پراجیکٹ کو بھی تیزی سے مکمل کیجئے۔ موسیٰ ندی کی صفائی کے لئے آپ نے فنڈس دیے ہیں۔ میں سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں جنہوں نے شہر کی ترقی کے لئے 10,000 کروڑ روپے دیے ہیں۔ آنے والا مہینہ رمضان کا مہینہ ہے۔ اس میں پانی کی بڑی قلت ہوتی ہے۔ ہمارے پاس کئی علاقوں میں آلودگی ہے۔ ہر علاقہ میں کم سے کم دو گھنٹے پانی سربراہ کیا جائے تو مناسب ہوگا۔ ہمیں کرشنا فیز-II اور فیز-III سے پانی آ رہا ہے۔ حلقہ نامپلی اور کاروان میں صرف فیز-III سے پانی سربراہ کیا جا رہا ہے۔ میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کرنا چاہتا ہوں کہ وہ زیادہ سے زیادہ پانی سربراہ کرے۔ ایک اور چیز یہ ہے کہ آپ نے مین روڈس کے سلسلہ میں سی آر ایم ایس کے ذریعہ کنٹراکٹر کو ٹنڈر کر کے دیا ہے۔ لیکن نامپلی اور کاروان حلقوں میں ابھی تک کسی کنٹراکٹر نے کام شروع نہیں کیا۔ کمشنر جی ایچ ایم سی کو میں نے ایک مکتوب روانہ کیا ہے۔ گرمی کے بعد آنے والا موسم برسات کا ہے۔ اگر ان مین روڈس کا کام فوری طور پر نہ کیا

ابھی تک الاٹ نہیں کیا گیا۔ سی ایم صاحب نے کہا تھا کہ اگر شہر کے ایم ایل ایز کے کیمپ آفسس کے لئے جگہ نہیں ہے تو نئے ایم ایل اے کوارٹرس میں کیمپ آفسس دیں گے۔ اگر وہ بھی دے دئے جائیں تو بہتر ہوگا۔ میں آپ کے ذریعہ سی ایم صاحب سے گزارش کرتا ہوں کہ اگر ہمیں یہ سہولیات فراہم کی جائیں تو ہم عوام کا کام بہتر سے بہتر انداز میں کرسکیں گے۔

میں آخری بات برقی توانائی کے بارے میں کہنا چاہتا ہوں۔ آنے والا موسم، گرما کا موسم ہے۔ موسم گرما میں برقی کا استعمال بڑھ جاتا ہے۔ اگر ٹرانسفارمر 100 کے وی اے کا ہو، تو اس پر اے سی، ایرکولر وغیرہ کے لوڈ کے بڑھ جانے کی وجہ سے وہ ٹرانسفارمر باربار ٹرپ ہوجاتا ہے۔ اس لئے تمام ٹرانسفارمرس کی capacity کو enhance کرنا ضروری ہے۔ سی ایم صاحب نے باربار کہا ہے کہ چوبیس گھنٹے، ہفتہ کے ساتوں دن برقی سربراہ کی جائے گی، ایک منٹ بھی بند نہ کی جائے گی۔ تو میں چاہتا ہوں کہ کم از کم رمضان میں کوئی یہ نہ کہے کہ ہمارے پاس کرنٹ بند ہوگیا ہے۔ کرنٹ تو ہمیشہ رہنا چاہئے مگر میں رمضان اس لئے کہہ رہا ہوں کہ اس سال رمضان سخت گرمی کے موسم میں آرہا ہے۔ اس کے ساتھ موبائیل ٹرانسفارمرس کا ہونا بھی بہت ضروری ہے تاکہ اگر کبھی برقی منقطع ہوجائے تو اس پر فوری توجہ دی جاسکے۔ اس کے ساتھ ہی ساتھ ہماری پارٹی کے فلور لیڈر ایک زمانہ سے پرانے شہر میں برقی ٹرانسفارمر شیڈ کا مطالبہ کررہے ہیں۔ بنڈلہ گوڑہ میں اس کے لئے جگہ کی بھی نشاندہی کی گئی۔ آج اگر ٹرانسفارمر خراب ہوتا ہے تو ایراگڈہ یا ایل بی نگر سے لانے میں بہت تاخیر ہوتی ہے۔

میں آخر میں یہی کہنا چاہتا ہوں کہ ہمارے جتنے بھی ڈیمانڈس ہیں، آپ ان کو پورا کیجئے۔ سی ایم صاحب نے تمام ایم ایل ایز کی ایک میٹنگ منعقد کی تھی اور کہا تھا کہ جتنے بھی 33 کے وی اے کے برقی لائنس گھروں پر سے جارہے ہیں، ان کو وہاں سے ہٹادیں گے۔ یہ مسئلہ کافی دنوں سے زیر التواء ہے۔ اس پر بھی جلد عمل آوری کی ضرورت ہے۔ ہماری پارٹی کی جانب سے جو جو مسائل اٹھائے گئے ہیں، میں امید کرتا ہوں کہ تمام منسٹرس ان مسائل کے بارے میں نہ صرف مناسب جوابات دیں گے بلکہ ان پر عمل آوری بھی کریں گے۔ مجھے یہ وقت دئے جانے پر اسپیکر صاحب، میں آپ کا شکریہ ادا کرنا چاہتا ہوں اور ہماری پارٹی کے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب کا بھی شکریہ ادا کرنا چاہتا ہوں۔ بہت بہت شکریہ۔

12.40 మ. **మిస్టర్ స్పీకర్:-** గౌరవ సభ్యులకు విజ్ఞప్తి, వివిధ అంశాలపై మాట్లాడేందుకు కనీసం 20 మంది సభ్యులకి పైగా పేర్లు ఇచ్చారు. మీకు ఇచ్చినటువంటి అంశాలపై మాట్లాడాలని అనుకుంటే మీరు మీ అంశాన్ని 5 నిమిషాల్లో ముగించాలి. సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉంది. సభ్యులందరు మాట్లాడిన తరువాత గౌరవ మంత్రులు కూడా సమాధానం ఇవ్వాలి. వారికి కూడా సమయం కావాలి. కాబట్టి, మీకు ఇచ్చిన 5 నిమిషాల సమయంలోనే మీ, మీ అంశాలను ముగించాలి.

శ్రీ డా. మెతుకు ఆనంద్ (వికారాబాద్):- అధ్యక్షా, దొరలు దోచలేరు, దొంగలెత్తుకుపోరు, భ్రాతృజనం వచ్చి పంచుకోరు. విశ్వవర్ధనంబు విద్యా ధనంబురా, లలిత సుగుణ జాల తెలుగు బాలా. అధ్యక్షా, విద్యకున్న విలువ తెలిసినటువంటివారు మన గౌరవ ముఖ్యమంత్రి గారు. కాబట్టి, విద్యను ఎన్నో ఉన్నత స్థానాలకు తీసుకుపోవాలనే ఉద్దేశంతో వారు బడుగు, బలహీన వర్గాలందరికి చాలా బాగా చేస్తున్నారు. ఇంకో విషయం ఏమటంటే, మన దగ్గర ఉన్నటువంటిది ఏదైనా గానీ పంచేకొద్ది తరిగి పోతుంది. కానీ, విద్య మాత్రం మనం ఎంతమందికి పంచుతుంటే అంత ఎక్కువగా మనకు పెరుగుతుంది. అధ్యక్షా, నేను ఒక డాక్టర్‌ని, చాలా ఆపరేషన్స్ చేశాను. నా మిత్రులు కూడా చాలామంది అడ్వకేట్స్, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపిఎస్‌లున్నారు. కానీ, వీరందరు కూడా తమ, తమ వృత్తులల్లోనే ప్రతిభ చూపెట్టగలుగుతారు. కానీ, వందల, వేల, లక్షల కొద్ది డాక్టర్లను, ఇంజనీర్లను ఐఏఎస్, ఐపిఎస్‌లను తయారు చేసేటువంటి కెపాసిటి కేవలం ఒక ఉపాధ్యాయులకే ఉంటుందని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. ఈ పద్యంలోని అర్థం కూడా గన్ను కంటే పదునైంది పెన్ను అనే విషయాన్ని వివరించబడింది.

ప్రభుత్వ పాఠశాలల్లో గానీ, కళాశాలల్లో, విశ్వ విద్యాలయాల్లో గానీ ఖచ్చితంగా క్వాలిఫైడ్ ఉపాధ్యాయులే ఉంటారనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు అదేవిధంగా రాష్ట్రప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ప్రభుత్వ

పాఠశాలల మీద, కళాశాలల మీద రోజు, రోజుకు నమ్మకం పెరుగుతుందని అనడానికి నిదర్శనం ఏమిటంటే, ఉదాహరణకు 2017-18, 2018-19 మరియు 2019-20 విద్యా సంవత్సరాలకు గానూ అడ్మిషన్ల సంఖ్య పెరుగుతూ, డ్రాపవుట్ల సంఖ్య తగ్గుతూ ఉంది. గతంలో మధ్యాహ్న భోజనం ఎలా ఉండేదని గౌరవ సభ్యులు ఆరూరి రమేషన్న చెప్పేది. హాస్టల్లో ఉన్నప్పుడు మధ్యాహ్నభోజనంలో అన్నంలో పప్పు పోసుకుంటే, అన్నం కొట్టుకు పోయేటటువంటిదని, పురుగులను ఏరివేసి అన్నం తినేదని చెప్పేవారు. అలా గత పాలకులు పురుగుల అన్నం పెడితే, గౌరవ ముఖ్యమంత్రి గారు పెరుగన్నం పెడుతున్నాడనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు, రాష్ట్రప్రజానీకానికి తెలియజేస్తున్నాను. గతంలో ఇంగ్లీష్‌మాధ్యమంలో అగ్రవర్ణాల వారు, చాలా డబ్బులు ఉన్నవాళ్లే చదివేవారు అనేదిగా ఉండేది. కానీ, ఈరోజుల్లో ఎస్సీ/ఎస్టీ, బిసి పిల్లలు కూడా ఇంగ్లీష్ మాధ్యమంలో చదువాలనే ఒక మంచి ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ మాధ్యమాన్ని కూడా ప్రారంభించడం జరిగింది.

కెసిఆర్ కిట్ 16 ఐటెమ్స్‌తో ప్రారంభిస్తే ఏవిధంగా ప్రాచుర్యం, ఆదరణ పొందిందో ఉన్నత పాఠశాలల్లో చదివే బాలికలకు 13 ఐటెమ్స్‌తో ఇచ్చేటువంటి Health Hygenic Kit కూడా అంతే ఆదరణ, ప్రాచుర్యం పొందిందని తెలియజేస్తున్నాను. గత పాలకులు త్రాగడానికి, సాగునీటికి చుక్క నీరు ఇవ్వలేదు. కానీ, ఈ 13 ఐటెమ్స్‌లలో నూనె, దువ్వెన, పౌడర్ డబ్బా, ఇతరత్రా అన్నీ కూడా ఇవ్వడం జరిగింది. గత పాలకులు త్రాగడానికి చుక్కనీరు ఇవ్వలేదు, తలకు పెట్టుకోవడానికి చుక్క నూనె కూడా ఇవ్వలేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, రోజు, రోజుకు క్రియేటివిటి పెరిగిపోతుంది అనడానికి చిన్న ఉదాహరణ. ఒక ఉపాధ్యాయుడు ఒక తరగతి గదికి పోయి ఒక విద్యార్థిని అడిగాడంటా, బాబు రెండు, రెండ్లు ఎంతా? అని. అందుకు ఆ విద్యార్థి ఆరు సార్ అని అన్నాడంటా. అరె అదేంది రెండు రెండ్లు ఆరు అంటాడేంటని, పక్క విద్యార్థిని అడిగాడంటా రెండు, రెండ్లు ఎంతా? అని. పక్క విద్యార్థి రెండు, రెండ్లు ఆరు అని మొదటి విద్యార్థి కరెక్టే చెప్పాడని అంటాడంటా. అరె వాడిది కరెక్ట్ అంటావేంటి అని అడిగితే, వాడు కరెక్టే చెప్పాడు సార్. వాన్ని మీరే తప్పు అడిగారు, రెండు ముళ్ల ఎంత? అని అడిగేదుండే మీరు అని ఆ విద్యార్థి చెప్పాడంటా.

అధ్యక్షా, హరితహారం గురించి మనకు తెలుసు. ప్రతి పాఠశాలల్లో, కళాశాలల్లో చాలా మొక్కలు నాటిన విషయం మనకు తెలుసు. నిజంగా కూడా మన రాష్ట్ర ఉపాధ్యాయులందరినీ నేను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. ఇంకా ఏవైనా పాఠశాలల్లో మొక్కలు పెంచేందుకు స్థలాలుంటే, ఆ స్థలాల్లో మొక్కలు నాటాలని కోరుతున్నాను.

12.50 మ. మన ప్రభుత్వ పాఠశాలలు మరియు కాలేజీలకు ప్రైవేటు విద్యా సంస్థల నుండి వలసలు పెరిగినాయి. మొన్న జూన్,జూలై నెలల్లో మా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నేనొక బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించి అడ్మిషన్లకు రికమండేషన్లు చేయబడవు అని ఆ బోర్డులో రాయడం జరిగింది. ఎందుకంటే వాటిలో ప్రవేశాలకు వేల కొద్ది దరఖాస్తులు పెట్టుకోవడం జరిగింది. 40 వేల సీట్లకు గాను 1.50 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ విషయం మన గౌరవ మంత్రిగారే చెప్పారు. కాబట్టి ప్రభుత్వ విద్యా సంస్థల పట్ల ప్రజలకు రోజురోజుకు నమ్మకం, అభిమానం పెరుగుతున్నాయని మనకు దీన్ని బట్టే తెలుస్తున్నది. ఇంతకంటే మనకు వేరే నిదర్శనం అవసరం లేదని ఈ సందర్భంగా నేను చెప్పదలచుకున్నాను.

గత పాలకులు ఎవ్వరూ కూడా అక్షరాస్యత గురించి ఆలోచించలేదు. మన గౌరవ ముఖ్యమంత్రిగారు నిండు సభలో దీని గురించి అనేక సార్లు మదనపడ్డారు. ఎందుకంటే మన తెలంగాణ రాష్ట్రం అక్షరాస్యతలో పై నుండి కాకుండా, కింది నుండి మూడవ స్థానంలో ఉండడం వారికి బాధను కలిగించింది. కాబట్టే ఆ సమస్యను అధిగమించాలనే ఆలోచనతో వారు "Each one, teach one" అనే కార్యక్రమం కొరకు ఆదేశించడం జరిగింది. నాతో సహా గౌరవ సభ్యులందరం కూడా దాన్ని కచ్చితంగా పాటిస్తామని తెలియజేసుకుంటున్నాను. మన రాష్ట్రంలో ఒక విప్లవం

మాదిరిగా రెసిడిన్షియల్ పాఠశాలలు మొదలైనాయి. ఎందుకంటే తెలంగాణలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి విద్యార్థులు ఎంతో ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థల్లో ఓపెన్ కేటగిరిలో సీట్లను సంపాదించుకున్న విషయం తమరికి కూడా తెలుసు.

అదే విధంగా ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల విషయం గురించి చెప్పాలంటే మన గౌరవ మంత్రివర్యులు గంగుల కమలాకర్‌గారు తరచు చెబుతుంటారు- వెనుకబడిన తరగతులని అంటుంటారు. కాని వెనుకబడేసిన తరగతులు అని చెప్పడం కరెక్టు అని. ఇది గత పాలకులు పుణ్యమని కమలాకర్‌గారు చెబుతుంటారు. అటువంటి పిల్లలందరినీ ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్‌ని ప్రవేశపెట్టడం జరిగింది. డాక్టర్ కోర్సులు, బిడిఎస్ మరియు హౌస్ సర్జన్ కోర్సు చేసేవారందరికి కూడా స్టైపెండ్ మొత్తాన్ని పెంచిన విషయాన్ని మరొక్కసారి గుర్తుచేసుకుంటున్నాను. అదే విధంగా ఇంటర్మీడియట్ పిల్లలకు ఆన్‌లైన్ గ్రీవెన్స్ సిస్టం అనే ఒక మంచి వ్యవస్థను పెట్టారు. రాష్ట్రంలో ఏ మూల నుండైనా విద్యార్థి తనకున్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి దీని వలన అవకాశం లభించింది. కొంతమంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం వలన ఈ ఆన్‌లైన్ గ్రీవెన్స్ విధానం పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా నేను కొన్ని మంచి సూచనలు గౌరవ మంత్రిగారికి చేయదలచుకున్నాను.

మిషన్ భగీరథ పథకం వచ్చిన తరువాత మా నియోజక వర్గంలో చాలా స్కూళ్లకు, కాలేజీలకు నీటి కనెక్షను ఇవ్వడం జరిగింది. కాకపోతే కొన్ని చోట్ల పైప్ లైన్ దూరంగా ఉండడం వల్ల , కొంత ఎక్కువ ఖర్చు అవుతుందని చెబుతున్నారు. అందువల్ల తమరి ద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఆ స్కూళ్లకు, కాలేజీలకు భగీరథ కనెక్షను ఇప్పించాలని నా కోరిక. ఎందుకంటే రాబోయేది వేసవి కాలం కాబట్టి, పిల్లలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా మా సొంత మండలమైనటువంటి దారూరులో జూనియర్ కాలేజీ లేదని నేను గత సమావేశంలో కూడా చెప్పడం జరిగింది. అలాగే వికారాబాద్‌లో ఒక డిగ్రీ కాలేజీతో పాటు కోచింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల విషయంలో నియంత్రణ పెడితే బాగుంటుందని మనవి చేసుకుంటున్నాను. అలాగే డిగ్రీలో సెమిస్టర్ సిస్టం పెట్టడంతో, కొంతమంది విద్యార్థులు ఇతర కాంపిటేటివ్ పరీక్షలు రావడంతో, ఈ సెమిస్టర్ పరీక్షకి హాజరయ్యే అవకాశం కోల్పోతున్నారు. కాబట్టి ఈ విషయం గురించి కొంత వెసులుబాటు కల్పించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను.

అలాగే గౌరవ ఆరోగ్య శాఖమంత్రిగారికి నాదొక విన్నపం. మా దగ్గర వంద పడకల ఆసుపత్రి నిర్మాణంలో ఉ. దాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తే బాగుంటుంది. మా దగ్గర డయాలసిస్ సెంటర్ ఉంది. చాలామంది అక్కడ సేవలు పొందుతున్నారు. కాకపోతే అక్కడ గతంలో ఒక బ్లడ్‌బ్యాంకు ఉండేది. కాని నేడు పనిచేయడం లేదు. కిడ్నీ పేషెంట్లు చాలామంది ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వెంటనే ఆ బ్లడ్ బ్యాంకును పునరుద్ధరించాలని మంత్రిగారిని ఈ సందర్భంగా కోరుతున్నాను. అదే విధంగా నేడు కరోనా వ్యాధి ప్రపంచ దేశాలను వణికిస్తున్నది. మన దగ్గర చాలాచోట్ల ఐసోలేషన్ సెంటర్లను పెడుతున్నారు. మా వికారాబాద్‌లో కూడా ఈ విధంగా ఐసోలేషన్ సెంటర్ పెట్టాలని అనుకుంటుంటే, ప్రతిపక్షాలు ధర్నాలు, రాస్తారోకోలు చేయిస్తూ, ప్రజల్లో భయభ్రాంతులు కలిగిస్తున్నారు. ఇది గాలి ద్వారా వ్యాప్తి చెందదనే విషయం మనందరికీ తెలుసు. అక్కడ టిబి హాస్పిటల్ ఉంది. టిబి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది గాని, కరోనా అనేది గాలి ద్వారా వ్యాప్తి చెందదనే విషయం తమరికి తెలుసు. కాబట్టి మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే ప్రజల్లో ఈ భయభ్రాంతులను పోగొట్టే విధంగా, వారిని భరోసా కల్పించే విధంగా ఒక ప్రకటన చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

చివరగా ఇంధన శాఖ మంత్రిగారికి నాదొక విన్నపం. మా దగ్గర మున్నూరు సోమారం, మోమిన్ పేట వంటి చోట్ల

సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయవలసి ఉంది. కాబట్టి పెండింగ్‌లో ఉన్న ఈ సబ్‌స్టేషన్లను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నాను. అలాగే ఆర్ అండ్ బికి సంబంధించి మా దగ్గర రెండు అండర్ బ్రిడ్జిలు రెండు కోట్ల రూపాయల చొప్పున మంజూరు ఇచ్చారు. కాని ఇప్పటివరకు పనులు మొదలు కాలేదు. వీలైనంత త్వరగా వాటిని చేపట్టాలని కోరుతున్నాను.

గౌరవ ఆరోగ్య శాఖ మంత్రిగారిని నా మరొక విన్నపం ఏమిటంటే నేడు మక్కా మూసివేశారు. తిరుపతి దేవాలయం మూసివేశారు. వాటికన్ దేవాలయం కూడా మూసివేశారు. కాని ఆరోగ్య శాఖకు చెందిన డాక్టర్లు కావచ్చు, సిస్టర్లు కావచ్చు, పారామెడికల్ సిబ్బంది లేదా క్లాస్ ఫోర్ సిబ్బంది కావచ్చు, అందరూ నిత్యం ప్రాణాలకు తెగించి కష్టపడుతున్నారు కాబట్టి, ఈ సభ ద్వారా మనందరం వారందరిని అభినందించవలసిన అవసరం ఉందని తమకు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి (మునుగోడు):- అధ్యక్షా, ముందుగా తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నిన్న సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు కరోనా గురించి చెబుతూ, ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఉందని చెబుతూ, మన తెలంగాణ పరిస్థితి గురించి కూడా చెప్పి, ఎమర్జెన్సీ మీటింగ్ పెట్టి, ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది. నేడు మనం 25 డిమాండ్ల గురించి చర్చించడంతో పాటు, రాష్ట్రం మరియు దేశ ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా పీడిస్తున్న సమస్య ఈ కరోనా వ్యాధి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మన రాష్ట్రముఖ్యమంత్రిగారు కూడా అప్రమత్తమై, ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా అప్రమత్తం చేసి ఎంత ఖర్చైనా సరే, ఎంత దూరం వెళ్లైనా సరే, తెలంగాణలో ఒక్కరికి కూడా కరోనా రాకుండా కాపాడుకుందామని చెప్పారు కాబట్టి, తమరి ద్వారా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం టాప్ ప్రయారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

ప్రస్తుత ఎమర్జెన్సీ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, సమయం కూడా తక్కువగా ఉంది కాబట్టి అన్ని విషయాల గురించి జనరల్‌గా మాట్లాడమన్నారు. గతంలో కూడా నేను ప్రస్తావించాను. మళ్లీ చెబుతున్నాను. ఆర్థిక మాంద్యం ఉందని ముఖ్యమంత్రిగారు పదేపదే చెప్పడం జరిగింది. ఇది మన ఒక్కరికే కాదు. దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దృష్ట్యా అనుకున్న పనులు జరగడం లేదు. ఆశించిన విధంగా రాబడులు లేవన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టిన పనులు కూడా చేయలేకపోతున్నాము. కాని ఆరోగ్యం అనేది అతి ముఖ్యమైన అంశం. దానికి మనం అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు ఎటువంటి రోగం వచ్చినా సరే, వారికి చికిత్స అందించి, బతికించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. నేను మొన్న సభలో చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మెరుగుపడాలి.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు ఒక విజ్ఞప్తి. సభ్యులు ప్రస్తావించే అంశాలను మంత్రులు రాసుకోవలసి ఉంటుంది. కాబట్టి గౌరవ మంత్రులను డిస్టర్బ్ చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, తమరి ద్వారా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. మంత్రిగారూ వినండి, ఇది చాలా ముఖ్యమైన అంశం.

1.00 మ. తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తూ, వైద్యానికి ఖర్చు చేయలేని ప్రతి పేదవానికి ఎటువంటి రోగం వచ్చినా ఎమర్జెన్సీ సర్వీసుల కింద ఉచిత వైద్య సేవలను అందించి బతికించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందని ఆరోగ్య వైద్య శాఖ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మంత్రిగారూ ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్టు. మీరొక్కరే మా ప్రాణాలను కాపాడేది. మీ చేతుల్లోనే తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఆరోగ్యకరమైన తెలంగాణ రాష్ట్రం కావాలని అందరమూ అనుకుంటున్నాము. ఎప్పుడైతే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారో ఆరోజే బంగారు తెలంగాణ రాష్ట్రం సాధ్యమౌతుంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకుని 6సంవత్సరాలు గడిచిన తరువాత కూడా, ప్రభుత్వాన్ని

విమర్శించడం కాదు. గానీ, ప్రభుత్వ ఆసుపత్రి పని తీరు బాగుపడలేదు. నేనొక శాసనసభ్యునిగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినప్పుడు, అక్కడ సరైన సిబ్బంది, డాక్టర్లు లేరు. స్టాండర్డ్స్ ప్రకారం అన్ని పనులు జరగాలంటే, కావాల్సిన పరికరాలు, మందులు లేవు అని అక్కడికి వచ్చిన రోగులు, అధికారులు, డాక్టర్లు మమ్ములను ఏమి చేయమంటారు అని అంటున్నారు. 30 పడకల ఆసుపత్రిలో ఉండాల్సిన పరికరాలు చౌటుప్పల్‌లో లేవని వారు చెప్పారు. గర్భిణీ స్త్రీలు ప్రైవేటు ఆసుపత్రికి వెళితే సిజేరియన్ చేస్తారనేది ఒక కారణమైతే, ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే కేసీఆర్ కిట్ వస్తుందనే ఒక కారణంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీల సంఖ్య, డెలివరీల సంఖ్య బాగా పెరిగింది. మిగతా విషయాల్లో ఉదాహరణకు చౌటుప్పల్‌లోని ఆసుపత్రి హైవే మీద ఉన్నప్పటికీ, ఏదైనా ఎమర్జెన్సీ వస్తే మాత్రం అక్కడ ఏ విధమైన సౌకర్యాలు ఉండవు. 30 పడకల ఆసుపత్రిలో జనరల్ ఫిజీషియన్ లేరు. ఒక గైనకాలజిస్టుగా ఉన్న డాక్టరే, సూపరింటెండెంట్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల మీద, ప్రభుత్వ డాక్టర్ల విషయంలో, అధికారుల విషయంలో మన ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్న డబ్బులు వృధాగా పోతున్నాయి. మీరు ఒకవేళ చాలా సీరియస్‌గా తీసుకుని కార్పోరేట్ స్థాయిలో ఖర్చు పెట్టే ప్రతి పైసా ప్రజల ఆరోగ్యం విషయంలో పనికి వచ్చే విధంగా సేవలు చేస్తూ, డిపార్టుమెంటు మొత్తాన్ని ఎలర్ట్‌గా ఉంచండి. లేదా అపోలో, యశోద, కిమ్స్ వంటి ఆసుపత్రులతో 32 జిల్లాలను టైఅప్ చేయండి. ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెడుతూ, ప్రజలకు సరైన వైద్య సేవలను అందించలేకపోతోంది. ప్రభుత్వ డాక్టర్లే ప్రైవేటు ఆసుపత్రులతో టైఅప్ చేసుకుని ప్రాక్టీస్ చేసుకుంటూ, బినామీ పేర్ల మీద ఆసుపత్రులను ప్రారంభించి అక్కడకు వచ్చే రోగులను డైవర్ట్ చేసుకుంటున్నారు. అటువంటప్పుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లక్షల కొద్దీ జీతాలు తీసుకునే డాక్టర్లు, సిబ్బంది, పరికరాలు ఎందుకు? ముఖ్యమంత్రిగారు కొన్ని విషయాల్లో అద్భుతమైన, సాహసోపేతమైన, చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా చేయాలనే నిర్ణయాలు తీసుకుని ముందుకు పోతున్నారు. ఆ విషయంలో ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి మా సహకారం ఎప్పుడూ ఉంటుంది. కానీ, అన్నింటికన్నా ముఖ్యమైన విషయం ఒకటి ముఖ్యమంత్రిగారికి తెలియాలి. తెలంగాణ ప్రజలందరూ మొట్టమొదటగా ఆరోగ్యం కోరుకుంటున్నారు. అంటే, తెలంగాణలోని పేద ప్రజల ఆరోగ్యం విషయంలో తెలంగాణ ప్రభుత్వం టాప్ ప్రయారిటీ ఇచ్చి పని చేయాల్సిన అవసరం ఉంది. ఆ విషయంలో ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ చర్యా తీసుకోలేదు. ఈ బడ్జెట్‌లో కూడా ప్రజల ఆరోగ్యానికి సంబంధించి ఎక్కువ మొత్తం పెట్టలేదు. ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం సమూలమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఈ ఆరు సంవత్సరాల్లో ప్రభుత్వ బడుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వ బడులకు ఏ పేదవాడూ వారి పిల్లలను పంపిచడంలేదు. ప్రతి పేదవాడూ వారి కొడుకును, కూతుర్ని ఇంగ్లీషు మీడియంలో చదివించి, మేము పడిన కష్టాలు మా పిల్లలు పడవద్దు, వారు ఎంతో సమర్థులై, ఎంతో పైకి రావాలని కోరుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, సరైన పరికరాలు, సిబ్బంది, భవనాలు, సరైన మౌలిక సదుపాయాలు కూడా లేవు. కాబట్టి, ఈ విషయంలో ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుని, మండలంలో 60 నుండి 70 మంది విద్యార్థులు ఉన్నా, ఆ పాఠశాలలు పని చేస్తున్నాయి. ఆ విధంగా కాకుండా ఎక్కువ విద్యార్థుల సంఖ్య లేని బడులను మూసివేయాలి. ప్రైమరీ మరియు హైస్కూలు విడి విడిగా కాకుండా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఒకే స్కూలును ఏర్పాటు చేసి మండలంలోని నాలుగు ఊర్లకు ఒక పాఠశాలను నిర్వహిస్తే సరిపోతుంది.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

నా సూచన వినండి. నచ్చితే అమలు చేయండి. ఒకవేళ నచ్చకపోతే, అది మీ ఇష్టం. అధికారం మీ చేతుల్లో ఉంది. కాబట్టి, నేనేమీ అనను. కానీ, ఇంత తక్కువ విద్యార్థుల సంఖ్య గల పాఠశాలలను ఎందుకు నడుపుతున్నారని, గ్రామ ప్రజలు చాలా మంది అడుగుతున్నారు. ఒక పాఠశాలలో 60 నుండి

100 మంది విద్యార్థులు మాత్రమే ఉంటూ, సరైన సిబ్బంది, టీచింగ్ స్టాఫ్, సరైన భవనాలు, మౌలిక సదుపాయాలు లేని పాఠశాలలను ఎందుకు నడపడం. ఈ విషయంలో నిర్ణయం తీసుకునే సామర్థ్యం, శక్తి ప్రభుత్వానికి లేదా? ప్రతి నాలుగు గ్రామాలకు ఒక పాఠశాలను ఏర్పాటు చేసి, చుట్టుపక్కల గ్రామాల నుండి ట్రాన్స్‌పోర్టేషన్ చేసుకోవచ్చు. ఒక్కొక్క గ్రామంలో ఇద్దరు నుండి పది మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను కూడా ప్రభుత్వం నడిపిస్తోంది. ఈ నిర్ణయం తీసుకోడానికి ప్రభుత్వానికి ఆరేళ్ల సమయం కూడా సరిపోలేదా? ఆరోగ్యం మరియు విద్య విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికే ఆలస్యమైనందున, విద్య విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే చాలా ఇంగ్లీషు మీడియం పాఠశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ, ఇంకా డిమాండ్ ఉన్న చోట, ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి ప్రోగ్రామ్ చాలా మంచిది. ఈ ప్రోగ్రామ్ ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి, పచ్చదనం కోసం హరితహారం, శ్మశానవాటికల నవీకరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు చాలా విశాలంగా ఆలోచించి పల్లెల్లో ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తీసుకొచ్చి, పల్లెల్ని పరిశుభ్రంగా చేసి, పల్లెల్లో నివసించే ప్రజలకు కాలుష్యం లేకుండా ఉండే విధంగా మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. నేను జనరల్‌గా మాట్లాడుతున్నాను. కాబట్టి, ఒక విషయం చెప్తున్నాను. బెల్టు షాపుల వలన గ్రామాల్లోని, పల్లెల్లోని వాతావరణం పాడైపోతున్నది. ప్రజలు బాగుండాలని, సంతోషంగా ఉండాలని, కుటుంబాలు బాగుపడాలని ముఖ్యమంత్రిగారు ఎన్నో సబ్సిడీలు ఇవ్వడంతోబాటు, అనేక పథకాలను కూడా అమలులోకి తీసుకువచ్చారు. కానీ, అదే సమయంలో వైన్ షాపులే బార్స్‌గా ఉపయోగించుకుంటూ విపరీతంగా మద్యం సేవిస్తున్నారు. పల్లెల్లోని మంచి వాతావరణాన్ని కాపాడాలంటే, బెల్టు షాపుల విషయంలో మంచి నిర్ణయం తీసుకుని పల్లెల్లో ఉన్న వాతావరణాన్ని కాపాడుతూ, పేద ప్రజల కుటుంబాలను కాపాడాలని మనవి చేస్తున్నాను.

ఉద్యోగాల విషయంలో యువకులు ప్రభుత్వం మీద చాలా ఆశలు పెట్టుకున్నారు. లక్షల మందికి ఉద్యోగాలు ఎక్కడి నుండి తీసుకుని వస్తామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. పరిశ్రమల శాఖ మంత్రిగారు మన రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. రాబోయే పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. యువకులను ఏదో ఒక ఉద్యోగాల్లో పెట్టకపోతే, వారు పెడదారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

1.10 మ. యువకులు ఏదో ఒక పని చేయకపోతే పెడదారిన పడుతారు. నిరుద్యోగం విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని మీ ద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌గారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకునివస్తున్నాను. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు ఉన్నాయి, పాత మున్సిపాలిటీలు ఉన్నాయి. మున్సిపాలిటీలు చేసుకోవడమే లక్ష్యమైతే ఎన్ని మున్సిపాలిటీలనైనా చేసుకోవచ్చు. అది మన చేతిలో పని. ఈరోజుల్లో మున్సిపాలిటీలు ఏ విధంగా ఉన్నాయంటే, ఉదాహరణకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో రోడ్లకు చుట్టుపక్కల అనేక సందులు వద్ద లోపలికి వెళ్లే పరిస్థితి లేదు. అంత భయంకరంగా పరిస్థితి ఉన్నది. మురికి కుప్పలు, సందులు ఉంటున్నాయి. ప్రస్తుతం ఎటువంటి ఎన్నికలు లేవు కాబట్టి కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో, పాత మున్సిపాలిటీలలో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు ఇండ్ల విషయంలో తప్పకుండా చర్యలు తీసుకోవాలి.

పల్లె ప్రగతి కార్యక్రమంతో పాటు పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టారు, ఇది చాలా మంచి కార్యక్రమం. 18 నెలలు క్రితం చౌటుప్పల్ మున్సిపాలిటీకి రూ.20కోట్లు, చండూరు మున్సిపాలిటీకి రూ.10కోట్లు పేపర్ మీద రిలీజ్ అయింది. నేను ఎమ్మెల్యే అయి 14 నెలలు అయింది. టెండర్లు పిలువమంటే నిధులు లేవు అంటున్నారు. 20 కోట్ల రూపాయలు వచ్చాయని చెబుతున్నాము కానీ, 14

నెలలు నుంచి టెండర్లు పిలువమంటే ఈరోజు వరకు టెండర్ పిలువ లేదు. మా జిల్లా మంత్రిగారు కూడా సభలో ఉన్నారు. ఇటువంటి విషయంలో జాప్యం కాకుండా ఎమర్జెన్సీ డ్రైనేజీ సిస్టమ్ వంటి ముఖ్యమైన విషయాలు ఉన్నాయి కాబట్టి టెండర్లు పిలచి డ్రైనేజీ సిస్టమ్ ఎక్కడైతే ఉన్నదో అక్కడ వీలైతే అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టమ్‌ను ఏర్పాటు చేయండి, లేకపోతే డ్రైనేజ్ వాటర్ ఫ్లో అయ్యే విధంగా చూడండి. ఇండ్ల మధ్య వాటర్ వచ్చి ఆగిపోతున్నది.

మిస్టర్ స్పీకర్:- రాజగోపాల్ రెడ్డిగారూ, మీకు సఫిషియంట్ టైమ్ ఇచ్చాము. ముగించండి.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు చివరి రోజు కదా, నాలుగు రోజులు మాట్లాడవలసిన అంశాలను ఒక రోజుకు కుదించారు.

పంచాయతీ రాజ్ మంత్రి కొడతానన్నాడు. కొట్టనంటే మాట్లాడుతాను. ఆయన ఉరికించి కొడతానంటున్నాడు. ఆయన మా మిత్రుడే. కోపం తెచ్చుకోకండి. ఎందుకంటే ఉన్న వాస్తవం మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీ ఇద్దరి స్నేహం బాగుంది కాబట్టే ఆయన ఆ మాట అన్నారు.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి:- నాకు మంచి మిత్రుడు. ఇప్పుడు కాదు 25 సంవత్సరాల నుంచి మిత్రుడు. మిత్రుడు అంటే నాకు పెద్ద అన్న లాంటి వాడు అని అనుకోండి. వాస్తవాలు మాట్లాడుతున్నాము. మొన్న మిషన్ భగీరథ విషయంలో సభలో మాట్లాడిన మాటకు నేను ఈ రోజు కూడా కట్టుబడి ఉన్నాను. మంత్రిగారు వస్తానంటే గ్రామాలకు తీసుకు వెళ్తాను. ఎన్ని గ్రామాలలో ఇంటింటికి నల్లా వచ్చింది ఎక్కడెక్కడ సపరేట్‌గా మిషన్ భగీరథకు ఓవర్‌హెడ్‌ట్యాంక్స్ లేవు, ఈ నీళ్లు ఆ నీళ్లు కలిసి ఏఏ ఊళ్లల్లోకి వస్తున్నాయి, ఇంక ఎంత పైపు లైను కావాలి, వంద శాతం సక్సెస్ కావాలంటే ఇంకా ఏమి చేయాలని అనే దాని మీద మంత్రి గారిని తీసుకెళ్ళి చూపిస్తాను. నేను దానికి రెడీగా ఉన్నాను. నేను హౌస్‌ను మిస్‌లీడ్ చేసినట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు, అది చాలా బాధాకరం. నేను ఉన్నది కళ్లతో చూసిందే చెప్పాను. 334 హ్యాబిటేషన్స్ నా నియోజకవర్గంలో ఉంటే 50 శాతం హ్యాబిటేషన్స్‌లో కూడా వంద శాతం ఇంటి ఇంటికి నల్లా రాలేదు. ముఖ్యమంత్రిగారు కూడా ఆ విషయం మాట్లాడారు. ఈ విషయంలో నేను మాట్లాడేది కరెక్ట్.

మిస్టర్ స్పీకర్:- రాజగోపాల్‌రెడ్డిగారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి :- మంత్రిగారిని ఏమి అడుగుతున్నానంటే, ప్రభుత్వానికి ఈ ప్రాజెక్ట్ ప్రిస్టేజ్ ప్రాజెక్ట్, మిషన్ భగీరథ సక్సెస్ అయి మంచి నీళ్లు రావాలి.

మిస్టర్ స్పీకర్:- వీటన్నింటి గురించి ఇందాకే మాట్లాడారు కదా.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ఐదు ముఖ్యమైన అంశాల గురించి మాట్లాడుతున్నాను. మొత్తం 25 అంశాలు ఉన్నాయి. కానీ వాటన్నింటి గురించి మాట్లాడడం లేదు. ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. అది సక్సెస్ కావాలని ముఖ్యమంత్రిగారి ఆలోచన ఉన్నందున, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీళ్లు ఇవ్వాలి. ఒకప్పుడు మహిళలు బాధపడిన విధంగా ఇప్పుడు బాధపడకుండా చేయాలి. అధికారులు అరకొర పనులు చేసి దులుపుకుని ముఖ్యమంత్రిగారు అడిగితే పూర్తి అయిపోయిందని చెబుతున్నారు. సర్పంచులతో తీర్మానాలు చేసి పేపర్ మీద సంతకం పెట్టించుకుని రమ్మని అందరి సర్పంచులకు ఫోన్ చేసి తీర్మానం ఇవ్వమని అంటే తీర్మానం ఇస్తున్నారు. నా దగ్గరకు కూడా వచ్చి వంద శాతం పూర్తి అయిందని సంతకం పెట్టమని అడిగారు. నేను ఆ ఫామ్ చూసి వంద శాతం పూర్తి అయిందా? అన్ని హ్యాబిటేషన్స్‌కు నీళ్లు వచ్చాయా అని అడిగితే రాలేదు అని అన్నారు. అయితే ఎందుకు సంతకం పెట్టాలి అని నేను అడిగితే, స్మితా సబర్వాల్‌గారు రెవ్యూ చేస్తున్నారు మీరు సంతకం పెట్టాలి అన్నారు. అయితే ఒక పని చేస్తాను వంద శాతం పూర్తి కావాలంటే ఏమి రెకమెండేషన్స్ కావాలో అది రాసి సంతకం పెడుతానని నేను 5 రెకమెండేషన్స్

రాసి ఎంత పైప్ లైన్ కావాలి, ఇంకా ఏమేమి కావాలని రాసి సంతకం పెట్టాను. ముఖ్యమంత్రిగారు ప్రస్తావిస్తూ, నేను సంతకం పెట్టాను అంటున్నారు కానీ నేను అదే పేపరు మీద పెన్నుతో రాసిన రెకమెండేషన్స్ గురించి సభలో ప్రస్తావించకపోవడం చాలా బాధాకరం. ఇప్పటికైనా సరే, ఎక్కడైతే లొసుగులు ఉన్నాయో వాటిని సరిచేసి మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు వంద శాతం వచ్చేందుకు చర్యలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

మిస్టర్ స్పీకర్:- దాసరి మనోహర్ రెడ్డిగారూ, మాట్లాడండి.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంతరాయం చేశారు)

మిస్టర్ స్పీకర్:- రాజగోపాల్ రెడ్డిగారూ, ఒక నిమిషం వినండి. మీ పార్టీ తరపునుంచి మీరొక్కరే మాట్లాడం లేదు, కదా ముగ్గురు మాట్లాడుతామన్నారు. అలాంటప్పుడు మీకు ఒక్కరికే ఎక్కువ సమయం ఏ విధంగా ఇస్తాము? మీరొక్కరే మాట్లాడుతానంటే చెప్పండి అవకాశం ఇస్తాను.

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి:- క్రీడలు మరియు......

మిస్టర్ స్పీకర్:- రాజగోపాల్ రెడ్డిగారూ, మీ ఒక్కరే మీ పార్టీ తరపున మాట్లాడుతానంటే మాట్లాడటానికి సమయం ఇస్తాను. ముగ్గురు సభ్యులు మాట్లాడుతామంటే అరగంట సమయం ఏ విధంగా ఇస్తాము? మీరు ఇప్పటికే 18 నిమిషాలు మాట్లాడారు. దయచేసి ముగించండి.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ గురించి చెబుతాను. నేను కంప్లైట్ చేయడం లేదు. మునుగోడు పట్టణం హెడ్ క్వార్టర్‌లో టెండర్లు అయి నేను ఎమ్మెల్యే అయ్యే నాటికే అగ్రిమెంటు పూర్తయింది. మునుగోడు సెంటర్ కాబట్టి ఇటు పక్క అటు పక్క డ్రైనేజ్ ఉన్నది. వర్షం వస్తే ఇళ్లల్లోకి నీళ్లు వెళుతాయి. ఎందుకు పని చేయలేదని కాంట్రాక్టర్‌ని అడిగితే ఆల్ రెడీ చేసిన వాటికే బిల్లులు రావడం లేదు ఇప్పుడు పనులు మొదలుపెడితే నేను ఇరుక్కొనిపోతాను పని చేయమని చెప్పారు. సంవత్సరం పాటు వందసార్లు ఫోన్ చేసి అడిగాను. నేను చేయను సార్, నన్ను టర్మినేట్ చేసుకోండని అంటున్నారు. ఆర్ అండ్ బి శాఖలో బిల్లులు రావడం లేదు, ఆల్‌రెడీ పని చేసిన వాటికే సంవత్సరం నుంచి బిల్లులు పెండింగులో ఉన్నాయి అంటున్నారు. ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌లో ఎమర్జెన్సీ పనుల కోసం టెండర్లు పిలిపించి, వాళ్ల పెండింగ్ బిల్లులు చెల్లించి, వెంటనే ఆ పనులు పూర్తి చేయాలి. ఇది చాలా ప్రమాదం దీని వల్ల వ్యవస్థ మీదనే నమ్మకం పోతుంది.

మిస్టర్ స్పీకర్:- దాసరి మనోహర్ రెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి (పెద్దపల్లి):- క్రీడలు మరియు యువజన సేవలు చర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చిన మీకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంతరాయం చేశారు)

మిస్టర్ స్పీకర్ :- మీరొక్కరే ఎక్కువ సమయం మాట్లాడితే ఎలా? మిగతా సభ్యులు కూడా మాట్లాడాలి కదా? మీ పార్టీ తరపున ముగ్గురు సభ్యులు మాట్లాడుతామన్నారు. ముగ్గురు అరగంట సేపు మాట్లాడుతామంటే ఎలా?

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి :- తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి. యువజనులకు దిశానిర్దేశం చేయాలి వారిలో ఒక సమభావం జాతీయత నింపాలనే ఆలోచనతో కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థను ఏర్పాటు చేసి ......

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంతరాయం చేశారు)

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, మేము ప్రజా సమస్యల గురించి మాట్లాడుతున్నాము. ఒక్క నిమిషం సమయం కూడా వృథా చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్:- దయచేసి వినండి. మీ పార్టీ తరపున మీరు ఒక్కరే మాట్లాడుతామంటే అన్ని సబ్జెక్టుల మీద

మాట్లాడటానికి సరైన సమయం అవకాశం ఇస్తానని చెప్పాను. ముగ్గురు సభ్యులము మాట్లాడుతామని మీరు అన్నారు. మిగతా సభ్యులకు కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి కదా?

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి:- నాలుగు సబ్జెక్టుల గురించి మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- రాజగోపాల్‌గారూ, మీరు రెండు సబ్జెక్టుల గురించి మాట్లాడుతానన్నారు కదా.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి:- సార్, ఒక్క గ్రూప్‌లో ఆరు ఏడు సబ్జెక్టులు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి:- చివరగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతాను. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో పెద్ద నిర్ణయాలు తీసుకుని ప్రాజెక్టులు చేపట్టింది. ఇందులో పారదర్శకత లేదని మీ ద్వారా సభకు ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వాన్ని ఎందుకు హెచ్చరిస్తున్నానంటే అప్పు తీసుకుని వచ్చిన లక్షల కోట్ల రూపాయలు అడ్డగోలుగా ఇష్టమైన వ్యక్తులకు ఇచ్చి పారదర్శకత లేకుండా చేశారు.

మిస్టర్ స్పీకర్:- దాసరి మనోహర్ రెడ్డిగారూ, మాట్లాడండి.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంతరాయం చేశారు)

1.20 మ. **శ్రీ దాసరి మనోహర్‌రెడ్డి:-** అధ్యక్షా, క్రీడలు మరియు యువజన సర్వీసుల గురించి మాట్లాడే అవకాశమిచ్చినందుకు తమరికి మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది చాలా చిన్న అంశమైనా దీనికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఎందుకంటే, ఈనాటి బాలబాలికలే రేపటి పౌరులు. అలాగే రేపటి యువతకు సరైన నిర్దేశం మరియు ఆలోచన కలిగించినట్లయితే సమాజం ఉజ్వలమైన స్థితిలో ఉంటుంది. అందుకనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత క్రీడాప్రాధికారిక సంస్థను ఏర్పాటు చేసి, కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతోంది. ఈ సంస్థ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో స్టేడియంలు, మిని స్టేడియంలను నిర్మాణం చేసుకోవడం జరిగింది. అలాగే ఒలంపిక్ గేమ్స్, ఏషియన్ గేమ్స్ ఇతరత్రా వాటికి అవగాహన కల్పించడం, వాటికి కోచ్‌లను కూడా ఏర్పాటు చేయడం, క్రీడలలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన క్రీడాకారులకు నగదు బహుమతులను అందించడం వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతోంది.

అదేవిధంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వార్షిక సమ్మర్ కోచ్‌లను ఏర్పాటు చేసుకోవడం జరుగుతోంది. కేవలం ఒలంపిక్ గేమ్స్ మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడలైన కబడ్డీ, కోకో వంటి వాటికి కూడా ప్రాధాన్యతనివ్వడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మండల కేంద్రాలలో ఇటువంటి మిని స్టేడియంలను ఏర్పాటు చేసినట్లయితే తప్పకుండా యువతకు ఉపయోగపడుతుంది. అలాగే అక్కడ అన్ని రకాల కార్యక్రమాలను చేసుకోవడానికి అవకాశముంటుంది. ఆ దిశగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టడం జరుగుతోంది. ఈ విధంగా అన్ని కేంద్రాలలో ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాం. ఈ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన వారికి గౌరవ ముఖ్యమంత్రిగారు నగదు బహుమతులను కూడా అందజేయడం జరుగుతోంది.

ఒలంపిక్స్, పారా ఒలంపిక్స్, స్పెషల్ ఒలంపిక్స్, వరల్డ్ చాంపియన్ షిప్స్, ఆసియా క్రీడలు, కామన్ వెల్త్ క్రీడలు, జాతీయ క్రీడలు, దక్షిణాసియా క్రీడలకు నగదు బహుమతులను ప్రభుత్వం అందజేస్తోంది. అలాగే ఈ క్రీడలలో ప్రతిభను కనబరిచిన వారికి ప్రభుత్వం ఉద్యోగాలలో 2 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతోంది. ఒలంపిక్ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచి రజిత పతకాన్ని కైవసం చేసుకున్న పి.వి. సింధుకు తెలంగాణ ప్రభుత్వం రూ. 5 కోట్ల నగదు ప్రోత్సహకాన్ని ఇవ్వడం జరిగింది. అలాగే ఆమెకు శిక్షణ

ఇచ్చిన గోపిచంద్ గారికి కూడా కోటి రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని ఇవ్వడం జరిగింది. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం Brand Ambassador of Telanganaగా సానియామీర్జాను నియమించింది. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతూ, అక్కడ టీచర్స్ ఇచ్చిన ప్రోత్సాహంతో, ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన గిరిజన ఎస్సీ బిడ్డలైన పూర్ణ, ఆనంద్‌లకు రూ.25 లక్షల పారితోషకాన్ని అందజేయడం జరిగింది.

భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ అయిన మిథాలిరాజ్ గారికి ముఖ్యమంత్రి గారు కోటి రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అలాగే కామన్‌వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ దీక్షితకు కూడా ప్రోత్సహకాన్ని అందజేయడం జరిగింది. ఈ విధంగా తమ అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన క్రీడాకారులకు ప్రభుత్వం నగదు బహుమతులను ఇస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతోంది. గతంలో లేనటువంటి విధంగా రాష్ట్రంలోని యువత మరియు విద్యార్థులకు స్ఫూర్తిని ఇచ్చే విధంగా ఉండాలనే ఆలోచనతో పెద్ద ఎత్తున ప్రోత్సాహకాన్ని ఇవ్వడం సంతోషదాయకం. ఈ సందర్భంగా వారందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా జిమ్నాస్టిక్‌లో అరుణారెడ్డి అనే అమ్మాయికి కూడా రూ.2 కోట్ల నగదు ప్రోత్సాహకాన్ని అందజేయడం జరిగింది.

తెలంగాణ బిడ్డ అయిన నాగ్‌పూరి రమేష్ గారికి ద్రోణాచార్య పురస్కారాన్ని ఇవ్వడం చాలా సంతోషం. వారి ఆధ్వర్యంలో ఎంతో మంది శిక్షణ పొంది, కోచ్‌లుగా తయారు కావడం జరిగింది. మనందరికి తెలుసు. మన జనాభాలో సుమారు 38 శాతం వరకు యువత ఉన్నది. ఆ యువతకు సరైన ఆలోచన ఉండాలి. అందుకు యువజన సర్వీసుల శాఖ ద్వారా ప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమాలను చేస్తున్నది. అలాగే వారికి యువజన ఉత్సవాలు, జిల్లా స్థాయిలో పండుగలతోపాటు వారిలో నైపుణాభివృద్ధి కల్పించడం వంటివి చాలా ముఖ్యమైన అంశాలుగా చెప్పవచ్చు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని యువత నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఉండాలంటే తప్పకుండా వారికి శిక్షణ అవసరం. ఆ శిక్షణా కార్యక్రమాలు సజావుగా జరిగినప్పుడే వారు తమ కాళ్లపై తాము నిలబడి బతకడంతోపాటు సమాజానికి ఉపయోగపడే విధంగా అవకాశం ఏర్పడుతుంది. తద్వారా యువతకు సరైన మార్గాన్ని చూపించినట్లయితే తెలంగాణ సమాజం పురోగమించడానికి అవకాశముంటుంది.

అలాగే నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) సెంటర్ అనే సంస్థ ద్వారా 7 సెంటర్లలో మాత్రమే శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. గౌరవ మంత్రి గారికి మరియు ముఖ్యమంత్రి గారికి నేను మనవి చేసేది ఏమిటంటే, తప్పకుండా ప్రతి జిల్లా కేంద్రంలో ఈ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే యువతకు మేలు జరిగి, వారు చిన్న చిన్న వృత్తులు చేసుకుని బతకడానికి అవకాశముంటుంది. కాబట్టి వారి యొక్క శక్తి సామర్థ్యాలను సమాజానికి ఉపయోగపడే విధంగా ఒక ప్రణాళిక సిద్ధం చేసినట్లయితే బాగుంటుంది. తెలంగాణ సమాజంలో యువకులు మరియు విద్యార్థులే కీలక పాత్ర వహిస్తారని, రేపటి సమాజం భారతదేశంలో గర్వపడే విధంగా తెలంగాణ సమాజం ఉండాలంటే, యువతకు సరైన మార్గాన్ని చూపే విధంగా కార్యక్రమాలు ఉండాలని కోరుతూ, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి మరియు మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ.

(సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రాజగోపాల్‌రెడ్డి గారూ, ఇందాక మీరు చాలా క్లియర్‌గా - నేను అన్ని సబ్జెక్ట్‌ల గురించి మాట్లాడను, కేవలం ఆరోగ్యం మరియు విద్యకు సంబంధించి రెండు సబ్జెక్ట్‌లు మాత్రమే మాట్లాడుతాను, మిగితా సబ్జెక్ట్‌ల గురించి మా సభ్యులు మాట్లాడుతారు అని చెబితే అందుకు నేను ఒప్పుకున్నాను. మళ్లీ మీరు ఒక్కరే అన్ని సబ్జెక్ట్‌ల గురించి మాట్లాడుతున్నారు. ఇక్కడ సభ్యుల సంఖ్యను బట్టి మాట్లాడే సమయం ఇవ్వడం జరుగుతుంది.

(సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్. ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం చేసే పనులలో అవినీతి జరిగితే ప్రజల తరపున తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో ఈరోజు పరిస్థితి చాల అధ్వాన్నంగా తయారైంది. అందులో పని చేసే కాంట్రాక్టర్లకు మరియు అధికారులకు ఎక్కడ ఏమి జరుగుతుందో అన్న ట్రాన్స్‌పరెన్సీ లేదు. ఎక్కడ ఏ ప్రాజెక్టులు నడుస్తున్నాయి, నిధులు ఎప్పుడు వస్తున్నాయి, ఏ బిల్లు ఎప్పుడు వస్తుంది, ఎవరికి చెల్లింపులు చేశారు, ఇలా చాలా విషయాలున్నాయి. ఒక ప్రత్యేక మంత్రి లేకపోవడం వల్ల భూసేకరణ నిధులు, ఎగ్జిస్టింగ్, రన్నింగ్ బిల్స్ విషయంలో ఒక క్లారిటీ లేదు. ప్రభుత్వం పారదర్శకంగా ఎన్ని ప్రాజెక్టులను మొదలుపెట్టింది? వాటికోసం బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయించారు? అప్పు తీసుకొచ్చి ఎన్ని ప్రాజెక్టులను కడుతున్నారు? ఆ పనులు ఎన్ని నెలలకు పూర్తవుతాయి? ప్రభుత్వ నిధులతో ఇంత వరకు ఎన్ని ప్రాజెక్టులను నిర్మించారు?

ఉదాహరణకు 2018-19 ఆర్థిక సంవత్సరంలో పనిచేసిన ఎగ్జిస్టింగ్ కాంట్రాక్టర్లకు, కంపెనీలకు బెనిఫిట్స్ లేవు. ఇప్పటి వరకు వారికి పేమెంట్ ఇవ్వలేదు. కొంతమంది కాంట్రాక్టర్లకు 2019-20 సంవత్సరం జనవరి బిల్స్ కూడా ఇచ్చారు. మీద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించేది ఏమిటంటే, ఈ విషయంలో ఒక పాలసీ ఉందా? సిస్టం ఉందా? గతంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు రిఫండ్ చేస్తే, పేమెంట్స్ ఇచ్చే వారు, ఇప్పుడు ఆ పేమెంట్స్ ఎవరు ఇస్తున్నారు? ఆర్థిక మంత్రిగారా? అసలు ఈ తెలంగాణ రాష్ట్రంలో ఏమి జరుగుతున్నది? ఇది చాలా అన్యాయం, మంచి పద్ధతి కాదు. రాబోయే రోజులలో దీనిని తెలంగాణ సమాజం సహించదని, మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

1.30 మ. **శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు):**- అధ్యక్షా, ఉపాధి మరియు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఒక దేశం పురోగమించాలంటే, ఒక రాష్ట్రం అభివృద్ధి చెందిదని చెప్పాలంటే అక్కడ ఎన్నో కట్టడాలు, ఎన్నో నిర్మాణాలు, ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణాలు జరగాలి. తద్వారా ఆ రాష్ట్రం, ఆ దేశం అభివృద్ధి చెందినట్లుగా గుర్తింపు లభిస్తుంది. కానీ ఈ అభివృద్ధిలో మనకు కనిపించని అంశం ఏమంటే కార్మికుల చెమట చుక్కలు ఎక్కడా కూడా కనిపించవు. ఆ అభివృద్ధిలో మరుగున పడ్డ కార్మికుల చమట చుక్కలను గుర్తించాలనే ఒక గొప్ప ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న ప్రతి కార్మికుని యొక్క సంక్షేమాన్ని ఆశించి, కార్మిక సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి వారి కోసం ఈ దేశంలో అనేక కార్యక్రమాలు తీసుకువచ్చిన రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రం మాత్రమే అని చెప్పుకోవచ్చు. గౌరవ ముఖ్యమంత్రిగారికి కార్మికుల కష్టాలు తెలుసు కాబట్టి అనేక కార్యక్రమాలు తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రసాధన కోసం పోరాటం చేస్తున్నప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లినప్పుడు అక్కడ అనేక మంది కార్మికులు వలస వెళ్లినట్లు గమనించాము. మిగాతా జిల్లాల్లో కూడా కొద్దో గొప్పో వలస వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. పని దొరకక, కుటుంబాలను వదిలి బొంబాయి, దుబాయ్ లాంటి నగరాలకు వలస వెళ్లేవారు. వెళ్లిన వారు వస్తారా? రారా? అని కుటుంబ సభ్యులు ఆరాట పడి, ఇక్కడ తల్లిదండ్రులు చనిపోతే కూడా కొడుకు వచ్చి తల్లిదండ్రులను ఆఖరి చూపుకి కూడా నోచుకోని సందర్భాలు అప్పట్లో ఉండేవి. వలసలు ఎందుకంటే ఆరోజు కరెంటు కష్టాలు, పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రానికి రాకపోవడం మనం గమనించాల్సిన విషయం. అప్పట్లో కరెంటు కోతల వల్ల అనేక పరిశ్రమలు మూతపడ్డాయి. పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. పరిశ్రమలు మూతపడడం వల్ల కార్మికులు రోడ్డున పడ్డారు. తద్వారా వారి కుటుంబం కూడా రోడ్డున పడింది. ఆ విధంగా కొన్ని కుటుంబాలు దీనమైన పరిస్థితికి దిగిజారిపోయిన పరిస్థితులను మనం చూశాము. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు కరెంటు

కష్టాలు లేకుండా పరిశ్రమలకు 24గంటలు కరెంటు ఇవ్వడం వల్ల కార్మికులకు షిఫ్టు విధానంలో పని కల్పించి, ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా పరిస్థితులు నెలకొన్నాయని చెప్పడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు.

సంఘటిత కార్మికులు, అసంఘటిత కార్మికులు రెండు రకాలుగా ఉంటారు. సంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించే విషయంలో మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో రకాల నిర్ణయాలు తీసుకుని వారి సంక్షేమానికి పాటు పడుతున్నారు. ఉదాహరణకు తాజ్‌మహల్, చార్మినార్, అసెంబ్లీ మొదలైన భవనాలు నిర్మించిన కార్మికుల శక్తి ఎంత గొప్పదో మనం అందరం గుర్తించాల్సిన అవసరం ఉంది. ఇతర కార్మికులకు కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారు. గతంలో ఒక కార్మికుడు అకస్మాత్తుగా చనిపోతే రెండు లక్షల రూపాయలు ఇచ్చేవారు. మన గౌరవ ముఖ్యమంత్రిగారు మనసున్న మహారాజు కాబట్టి, కార్మికుల కుటుంబానికి ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం చాలా గొప్ప విషయం. ఒకవేళ కార్మికుడు వికలాంగుడైతే, పని చేయలేని పరిస్థితి వస్తే ఆ కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే మహిళా కార్మికురాలై ఉంటే అమ్మాయి పెండ్లికి 30వేల రూపాయలు ఆర్థిక సహాయం కార్మిక శాఖ ద్వారా అందించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఆ కార్మికురాలు రెండుసార్లు కాన్పుకు వెళితే రెండు సార్లు కూడా 30వేల రూపాయలు ఆర్థిక సహాయం అందే విధంగా, కార్మికుడి ఇద్దరు బిడ్డల పెండ్లిలకు 30 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం కళ్యాణ లక్ష్మీ పథకానికి అదనంగా ఇస్తున్న పథకం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పొరపాటున కార్మికునికి యాక్సిడెంట్ జరిగితే అంబులెన్స్ చార్జీలు కూడా కార్మిక శాఖ ద్వారా చెల్లించే విధంగా నిర్ణయాలు తీసుకుని, పూర్తిగా వారికి వైద్యం అందించడం జరుగుతుంది. ఒకవేళ కార్మికుడు మూడు రోజుల కంటే ఎక్కువ రోజులు చికిత్స తీసుకోవల్సివస్తే ఎన్ని రోజులైతే కార్మికుడు ఉపాధి కోల్పోతాడో అన్ని రోజులు అతనికి రోజుకు మూడు వందల రూపాయల చొప్పున చెల్లించే విధంగా ప్రభుత్వం ఒక పథకాన్ని ఏర్పాటు చేసింది.

అదే విధంగా సింగిల్ విండో సిస్టమ్ ద్వారా అనేక పరిశ్రమలు రావడం వలన ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ పద్ధతిలో కొత్త పరిశ్రమలు తెలంగాణ రాష్ట్రానికి రావడం జరిగింది. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, ఫార్మా కంపెనీలు, ఎలక్ట్రికల్స్ యూనిట్స్, ఎలక్ట్రానిక్ పరిశ్రమలు, సోలార్ ప్రాజెక్టులు, ప్లాస్టిక్ ఇండస్ట్రీస్, ప్రింటింగ్, టెక్స్‌టైల్, ఆటోమొబైల్ ఇండస్ట్రీస్, గ్రానైట్ క్రష్షింగ్ యూనిట్స్ వంటి అనేక పరిశ్రమలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి రావడం వల్ల అనేక మంది కార్మికులకు ఉపాధి దొరికిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానం తీసుకురావడం వల్ల ఈరోజు దేశంలోని అనేక పరిశ్రమలు హైదరాబాద్‌కు తరలివచ్చాయి. అనేక పరిశ్రమలను తీసుకువచ్చిన రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రం అని చెప్పడానికి గర్వంగా ఉంది. అదేవిధంగా నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ద్వారా సుమారు వెయ్యి కోట్ల రూపాయల నిధులు NACలో ఉన్నాయి. భవన నిర్మాణ కార్మికులకు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కోర్సును ఏర్పాటు చేసి వారికి పూర్తిగా ఉపాధి అవకాశాలు కల్పించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. అదేవిధంగా అసంఘటిత కార్మికులకు కూడా భద్రతా బోర్డును జులై 2018వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం ద్వారా అనేక మంది అసంఘటిత కార్మికులకు భరోస కల్పిస్తుంది. అదేవిధంగా ఆటో డ్రైవర్లకు, వర్కింగ్ జర్నలిస్టులు, హోం గార్డ్స్‌కు వారి ఊహించని విధంగా 5లక్షల రూపాయల బీమా పథకాన్ని వారికి వర్తింప చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ సభ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఇక్కడ చదువు పూర్తి చేసుకుని విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే వారికి దళారుల చేతుల్లో మోసపోకుండ ఉండడానికి టామ్‌కామ్ విధానాన్ని మన ప్రభుత్వం 2015వ సంవత్సరంలో ఏర్పాటు చేసింది. విదేశాలకు వెళ్లే ముందు వారికి ప్రీ-డిపార్చర్ ట్రైనింగ్ ఇవ్వడం

జరుగుతోంది. అదే విధంగా మిడ్‌ఈస్ట్ కంట్రీస్‌తో మంచి అనుబంధాలు ఏర్పాటు చేసుకుని డ్రైవింగ్ నేర్చుకున్న వారికి, నర్సు కోర్సు పూర్తి చేసుకున్న వారికి, ఐటీఐ కోర్సు పూర్తి చేసిన వారికి, మెకానికల్ కంప్యూటర్ ఆపరేటర్ కోర్సు పూర్తి చేసిన వారికి భద్రత గల ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పడానికి గర్విస్తున్నాను.

అదేవిధంగా ఆర్టీసి కార్మికుల విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో ఉదారంగా వ్యవహరించిన విషయం మనందరికి తెలుసు. వారిని కార్మికులని కాకుండా ఉద్యోగులుగా పిలవాలని సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టి వారికి రెండు వందల ముప్పై రెండు కోట్ల రూపాయలు కేటాయించడమే కాకుండా సమ్మె కాలానికి క్యాజువల్ లీవ్ గ్రాంట్ చేస్తూ, సమ్మె కాలంలో మరణించిన కార్మికుల కుటుంబాల సభ్యులకు ఉద్యోగాలు కల్పిస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం దేదీప్యమానంగా వెలిగిపోతుందంటే అది విద్యుత్తు సంస్థ వల్ల వెలిగిపోతుంది. అందుకే విద్యుత్తు కార్మికుల డిమాండ్లు తీర్చి కార్మికులకు అండగా నిలిచిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఆ ఘనత మన ముఖ్యమంత్రిగారికే దక్కిందని తెలియజేస్తున్నాను. బాల కార్మిక వ్యవస్థ అనేది ఇంకా అక్కడక్కడ కనబడుతున్నది. తెలంగాణ ప్రభుత్వం దానిని అరికట్టడం కోసం ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. పోలీసు శాఖ మరియు లేబర్ డిపార్ట్‌మెంట్ సహాయంతో ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తూ కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆ పిల్లలను చదివించడానికి కావాల్సిన అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేసి వారిని ప్రభుత్వం ఆదుకుంటుంది. ఈ సందర్భంగా గౌరవ కార్మిక శాఖ మంత్రిగారిని నేను కోరేదేమంటే జాబ్ మేళాలు అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు ఇంకా మెరుగుపర్చడానికి కృషిచేయాలి. ఎందుకంటే మీ దగ్గర చాలా నిధులు ఉన్నాయి. కాబట్టి, ప్రభుత్వం ఈ దిశగా కృషి చేయాలని కోరుకుంటున్నాను.

అదేవిధంగా ఇయస్ఐ హాస్పిటల్స్ చాలా అవసరం కాబట్టి నూతనంగా ఏర్పడ్డ అన్ని జిల్లాలో ఇయస్ఐ హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతూ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో ఆరువేల మంది కార్మికులు అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో ఐదు వేల మంది కార్మికులు ఉన్నారు కాబట్టి, తప్పకుండా యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా ఇయస్ఐ హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను.

1.40 మ. **శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి):-** అధ్యక్షా, మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇంతకు ముందు ఏదైతే రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడారో దాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ప్రతి గ్రామంలో ప్రాథమిక పాఠశాల, మూడు కిలోమీటర్ల పరిధిలో హైస్కూల్, అదే విధంగా మండల కేంద్రంలో జూనియర్ కళాశాల, నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల, ఒక ఇంజినీరింగ్ కళాశాల విద్యకు సంబంధించి ఏదైతే ఒక విధానం నడుస్తోందో దాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరుతున్నాను.

విద్యకు పునాది ప్రాథమిక విద్య. అలాంటి ప్రాథమిక విద్య మీద దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు కలిపి ఒక్క ఎంఇఓ మాత్రమే ఉన్నారు. రాష్ట్రమంతటా అదే పరిస్థితి ఉంది. టీచర్ల పనితీరును పర్యవేక్షించే అధికారులైన ఎంఇఓలను రాష్ట్ర వ్యాప్తంగా నియమించాలని కోరుతున్నాను. టీచర్ల ఖాళీలను కూడా భర్తీ చేయవలసి వుంది. అకాడమిక్ ఇయర్ మధ్యలో మనం విద్యా వాలంటీర్లను తొలగించాం. వాళ్లు పాపం వేరే ఉద్యోగం లేక ఇబ్బంది పడుతున్నారు. ఎంఇఓల తొందరపాటు చర్యల వల్ల మొన్న మా ఖమ్మం జిల్లాలో ఆ పరిస్థితి వచ్చింది. ఆ విషయాన్ని ఒకసారి పరిశీలించాలి. ప్రధానమైన సబ్జెక్టు టీచర్స్ కొరత ఉంది. అవి భర్తీ అయ్యేలా చూడాలి.

ఈరోజు ప్రభుత్వ రంగంలో ఎంతమందైతే పని చేస్తున్నారో, అంతే మంది టీచర్స్ ప్రైవేటు రంగంలో కూడా

పని చేస్తున్నారు. ప్రైవేటు టీచర్స్‌కి చాలా సమస్యలున్నాయి. వారికి ఉద్యోగ భద్రత లేదు. వాళ్లకు సంబంధించిన జీతాలు, డిమాండ్లు, ఇతర సమస్యలు మన దృష్టికి తీసుకొస్తున్నారు. ప్రైవేటు రంగంలో సుమారుగా లక్ష మందికి పైగా టీచర్స్ పని చేస్తున్నారు. వాళ్ల యూనియన్స్‌ను, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను పిలిపించి, చర్చలు జరిపి, ప్రైవేటు రంగంలో పని చేస్తున్న టీచర్స్‌కి ఉద్యోగ భద్రత, ఇతర సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

నా నియోజకవర్గంలో 41 గవర్నమెంటు హైస్కూల్స్ ఉన్నాయి. దాతల సహాయం తీసుకొని రూ.8.5 లక్షలు ఖర్చు చేసి, స్పెషల్ క్లాసులకు హాజరయ్యే పిల్లలకు ఉదయం సాయంత్రం 41 హైస్కూల్స్‌లో అల్పాహారం అందించి పదో తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన స్కూల్స్ హెడ్‌మాస్టర్స్‌ను మేము సన్మానించి, ప్రభుత్వ విద్య పట్ల, అందులో పని చేస్తున్న ఉపాధ్యాయులు పట్ల సమాజంలో ఒక మంచి భావన కలిగేలా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మా జిల్లోలో 400 పాఠశాలల్లో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సహాయంతో డిజిటలైజేషన్ కార్యక్రమం క్రింద టివిలు అందించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిలు క్రింద కూర్చోకుండా, వారికి అనువుగా ఉండేలా బల్లలు అందించడం జరిగింది. 50 శాతం గ్రామ దాతలు, మిగతా 50 శాతం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ద్వారా అందించే కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ప్రతి స్కూల్‌లో లైబ్రరీ ఉండాలని, నా నియోజకవర్గానికి సంబంధించి ఒక ఎన్ఆర్ఐ రూ.30 లక్షలు ప్రభుత్వ పాఠశాలలకు అందించడం జరిగింది. ఇలాంటి సంస్థలను పిలిపించి ప్రోత్సహించాలని, ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్య ప్రాధాన్యతను గుర్తించి, ఇంకా ఎక్కువ ఫలితాలు రావడానికి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను.

ఉన్నత విద్యకి సంబంధించి మండల కేంద్రాలలో జూనియర్ కళాశాలలు లేవు. ఉదాహరణకు మా నియోజకవర్గంలోని వేమ్సూరు మండల కేంద్రంలో జూనియర్ కళాశాల లేదు. ప్రభుత్వం జూనియర్ కళాశాలలు మంజూరు చేస్తే, వాటికి కావలసిన స్థలాలు ఇచ్చి, బిల్డింగులు కట్టించడానికి దాతలు ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం ఆలోచించాలి. మా నియోజకవర్గంలోని తల్లాడ, వేమ్సూరు మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేవు. అదేవిధంగా సత్తుపల్లిలో ఉన్న జూనియర్ కళాశాల పూర్తిగా శిథిలావస్థలో ఉంది. అది ఎప్పుడో నిర్మించిన కాలేజీ. అలాంటి విషయాలపై కూడా దృష్టిపెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

క్రీడా రంగానికి సంబంధించి ప్రతి నియోజకవర్గానికి ఒక మినీ స్టేడియం కట్టాలని మన ప్రభుత్వ ఆలోచన. క్రీడాసంస్థ మా జిల్లా కలెక్టర్‌కి లెటర్ రాస్తే, మాకు కల్లూరులో స్థలం ఉందని మేము ఆల్‌రెడీ క్రీడాసంస్థకి తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ ఆలోచన మేరకు మా నియోజకవర్గంలో మినీ స్టేడియం నిర్మించడంతోబాటు, గిరిజనులు ఎక్కువగా ఉండే మాప్రాంతంలో క్రీడాకారులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఒక ట్రెయినింగ్ సెంటరును ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన ప్రాంతం విస్తృతంగా ఉంది. అక్కడ ఉండే గిరిజన యువత క్రీడల్లో ప్రావీణ్యత సాధిస్తున్నారు కాబట్టి, ఆ ఏరియాని కేంద్రంగా తీసుకొని వారికి ప్రత్యేక తర్ఫీదు ఇచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మెడికల్ అండ్ హెల్త్ విషయానికి వస్తే, కాయ కల్ప చికిత్సకు సంబంధించి ఖమ్మం మరియు భద్రాచలంలో రెండు హాస్పిటల్స్ ఉన్నాయి. ప్రతి బెడ్‌కి కేంద్రానికి సంబంధించిన సంస్థ డబ్బులు ఇచ్చే విధంగా మెరుగైన ప్రమాణాలతో నిర్వహించబడుతున్నాయి. నా నియోజకవర్గం కేంద్రంలో 1970 లో ఒక హాస్పిటల్ కట్టబడింది. ఈరోజు ఆపరేషన్ థియేటర్, వార్డులు మొత్తం శిథిలావస్థలో ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం సింగరేణి కాలరీస్ సంస్థ సహకారం తీసుకొని, ఆ సంస్థ ఉన్న ప్రాంతాలలో ఎక్కడైతే హాస్పిటల్స్ ఉన్నాయో వాటిని పునరుద్ధరించే విషయంపై దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

సత్తుపల్లిలో నేషనల్ హైవే ఉంది. రాజమండ్రికి పోయే కరీంనగర్ హైవే అది, దాని మీద నిత్యం యాక్సిడెంట్స్ అవుతున్నాయి కాబట్టి మా నియోజకవర్గ కేంద్రంలో అంబులెన్స్‌ను ఇవ్వవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

పురపాలక శాఖకు సంబంధించి మొన్న పట్టణ ప్రగతి చాలా అద్భుతంగా జరిగింది. పట్టణ ప్రగతి కార్యక్రమంలో మా జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావడం జరిగింది. అయితే మా ప్రాంతంలో డంప్‌యార్డులు లేవు. పట్టణ ప్రగతి స్ఫూర్తిని కొనసాగించడానికి ఎక్కడైతే డంప్‌యార్డులు లేవో అక్కడ వాటి నిర్మాణం చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. మా సత్తుపల్లి నియోజకవర్గంలో ఎనిమిది వేల కుటుంబాలకు జ్యూట్ బ్యాగులు ఇవ్వాలని కోరుతున్నాను. తడి చెత్త, పొడి చెత్తకు సంబంధించి దాతల నుంచి డస్ట్‌బిన్లను సేకరించడం జరిగింది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత మంత్రిగారు అక్కడికి రాబోతున్నారు. పట్టణ ప్రగతి స్ఫూర్తితో అక్కడ మంచి ఫలితాలు రావడం జరిగింది. ప్రజలు చాలా చైతన్యవంతులై ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్తుపల్లిలో డంప్‌యార్డులు లేవు. ఒక పాలసీగా తీసుకొని ఈ డంప్‌యార్డుల నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

గౌరవ మంత్రివర్యులు హరీష్‌రావు గారు గతంలో ఇరిగేషన్ శాఖామంత్రిగా ఉన్నపుడు వరల్డ్ బ్యాంకు స్కీము క్రింద ఎన్ఎస్‌పి కాలువల ఆధునీకీకరణ చేపట్టడం జరిగింది. ఖమ్మం జిల్లా పైభాగాన నల్గొండ వరకే మోడ్రనైజేషన్ అయింది. ఖమ్మం జిల్లాలో రెండు, మూడు జోన్లున్నాయి. కావున ఆ ఎన్ఎస్‌పి కాలువల ఆధునీకీకరణ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఖమ్మం జిల్లాలో సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు సీతారామసాగర్ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు జిల్లా ప్రజల తరఫున నేను వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్టు మా రైతాంగానికి ఒక వరప్రదాయినిగా ఉంటుంది. దీంతోబాటు ఎన్ఎస్‌పి కాలువలకు సంబంధించిన మోడ్రనైజేషన్ పనులను కూడా చేపట్టాలని కోరుతున్నాను.

1.50 మ. అదే విధంగా ఐడిసికి సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్‌లను కొన్ని మోడ్రనైజేషన్‌లోకి తీసుకున్నాం. గతంలో పెద్ద మనుషుల ఒప్పందంలో భాగంగా ఎడమ కాలువ మీద ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్‌లన్నింటిని రాష్ట్రప్రభుత్వమే కూర్చొని చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఒక మంచి నిర్ణయం వల్ల తెలంగాణ రైతుల మీద భారం పడకుండా ఉంది. ఇంకా కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్‌లు శిథిలావస్థలో ఉంటే వాటిని ఐడిసికి ఇవ్వడం జరిగింది. ఆ లిఫ్ట్ ఇరిగేషన్‌లు తప్పనిసరిగా రైతులకు ఉపయోగపడే విధంగా చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా నీటి పారుదలకు సంబంధించి "మిషన్ భగీరథ" ఒక మంచి పథకమైనప్పటికీ క్షేత్రస్థాయిలో కొన్ని ఇబ్బందులున్నాయి. ఎక్కడైతే పైప్‌లైన్‌లు వేశామో అవి బాగానే ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికీ నల్లాను ఏర్పాటుచేసే సందర్భంలో పరిస్థితి చాలా ఇబ్బందులు వస్తున్నాయి. కొంతమంది కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా పనులు చేసినందున రాష్ట్రప్రభుత్వం తప్పనిసరిగా మిషన్ భగీరథ వంటి గొప్ప పథకాన్ని ప్రజలు కలకాలం గుర్తుంచుకునే విధంగా కింద జరుగుతున్న సాంకేతిక ఇబ్బందులను కూడా ఆయా జిల్లా ఎమ్మెల్యేల ద్వారా గుర్తించి సరి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆర్ అండ్ బి శాఖలో గృహ నిర్మాణాలకు సంబంధించి ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు అద్భుతంగా చేశారు, ఎమ్మెల్యే క్వార్టర్స్ కూడా చాలా అద్భుతంగా చేశారు. వాటిల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని ఇప్పటికే మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే నూతన క్వార్టర్స్‌కు పర్మిషన్ ఇచ్చేందుకు గౌరవ సభాపతిగారు, గౌరవ మంత్రిగారు తక్షణమే స్పందించి తగు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా పరిశ్రమల శాఖకు సంబంధించి ఇప్పటికే గ్రానైట్ పరిశ్రమకు సంబంధించిన అసోసియేషన్ సభ్యులు గౌరవ మంత్రిగారిని కలవడం జరిగింది. మా జిల్లా ఎక్కువగా గ్రానైట్ ఉన్న ప్రాంతం. కాబట్టి వాళ్లకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకం, రాయితీలను వెంటనే ఇవ్వాలి. ఎందుకంటే ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున వెంటనే మంత్రిగారి దృష్టిలో ఉంచిన సమస్యలను కూడా పరిష్కరించడంతోబాటు ఖమ్మం జిల్లాలో ఒక గ్రానైట్ హబ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మా సత్తుపల్లి నియోజకవర్గంలో ఒక ఫుడ్ పార్కు నిర్మాణం కోసం మొన్ననే కేటీఆర్ గారు శంకుస్థాపన చేయడం జరిగింది. కాబట్టి ఆ ఫుడ్ పార్కును కూడా వినియోగంలోకి తీసుకొచ్చి కొంతమంది నిరుద్యోగ యువకులకు ఉపాధి కలిగే విధంగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా ఎండోమెంట్స్‌కి సంబంధించి కూడా దక్షిణ అయోధ్యగా పేరు గాంచిన భద్రాచలం అభివృద్ధి గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక నిధులు ఇస్తామని ప్రకటించడంతోబాటు ఒక మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తామని ప్రకటించడం, చినజీయర్ స్వామి గారు కూడా రావడం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం మెంబరుగా రూ.5 కోట్లతో 40 వసతి రూములను యాత్రీకుల కోసం మంజూరు చేయించి నిర్మాణం కూడా పూర్తి కావచ్చింది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి, ఇంకా ఇతర దేవస్థానాల మీద ఏ రకమైన దృష్టి సారించిందో భద్రాచలం దేవాలయం అభివృద్ధి మీద కూడా అదే రకమైన దృష్టిసారించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అటవీ శాఖకు సంబంధించి కూడా పోడు భూముల సమస్య ఉన్నది. దాని శాశ్వత పరిష్కారం కనుగొనకపోతే చాలా ఇబ్బంది జరిగే అవకాశమున్నందున ముఖ్యమంత్రి గారిచ్చిన హామీ మేరకు ఏదైతే గిరిజన ప్రాంతాలలో ఇబ్బంది పడుతున్నామో ఆ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పర్యావరణాన్ని కాపాడుతూనే గిరిజనులకిచ్చిన హక్కుల మీద కూడా దృష్టి పెట్టి దానికి శాశ్వత పరిష్కారం కనిపెట్టాలని మీద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తిచేస్తూ, ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి కూడా పి.ఆర్‌కు సంబంధించిన రోడ్లను బి.టి రోడ్లుగా మార్చేందుకు ప్రతిపాదన చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి (నారాయణ్ పేట్):- అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ఆధ్వర్యంలో ఆరోగ్య తెలంగాణయే తెలంగాణ నిర్మాణం ఒక లక్ష్యంగా మన ప్రభుత్వం ప్రజా వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడానికి విస్తృత చర్యలు తీసుకున్నది. మనం చూసినట్లైతే మన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటినుంచి కూడా అంటే 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఆరోగ్య రంగానికి ఎక్కువ నిధులను కేటాయిస్తూ వైద్య రంగాన్ని చాలా అభివృద్ధి చేయడం జరిగింది. ఇప్పుడు ఇంత ఆర్థిక మాంద్యం ఉన్నప్పటికీ ఈ సంవత్సరం కూడా సుమారు రూ.5వేల 717 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపుల కోసం పెట్టడం చాలా హర్షనీయం.

హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో వివిధ రకాల శాఖలుంటాయి. అవి కమీషనరేట్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కమీషనరేట్ ఆఫ్ తెలంగాణ వైద్య విధాన పరిషత్, డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ అండ్ ఫుడ్ ల్యాబరేటరీస్, డ్రగ్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్, ఆయుష్, నిజాం ఇన్‌స్టిట్యూషన్, MNJ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ అంకాలజీ వంటివన్నీ వేరువేరు సెక్షన్‌లుగా ఉంటాయి. ఇవన్నీ ప్రైమరీ హెల్త్‌కేర్, సెకండరీ హెల్త్ కేర్ మొదలైన వాటన్నింటిని కంట్రోల్ చేస్తాయి. ప్రైమరీ హెల్త్‌కేర్‌కు సంబంధించి 882 ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్లు, దానికింద అర్బన్ ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్లతోబాటు సబ్ సెంటర్లు 4వేలా 700 సెంటర్లు, ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్ల కింద పనిచేస్తున్నాయి. ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్లలోనే స్టాండర్డైజేషన్ ఆఫ్ లేబర్ రూమ్స్ అని ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫ్ ప్రెగ్నెంట్ ఉమెన్ వంటివన్నీ ప్రైమరీ లెవల్‌లో చేస్తుంటారు.

అలాగే సెకండరీ హెల్త్‌కేర్‌కు సంబంధించి ముఖ్యంగా 90 అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను 30 పడకల నుంచి

50 పడకల వరకు రన్ చేస్తుంటారు. సెకండరీ హెల్త్‌కేర్ ఎవరైతే చేస్తారో దాంట్లో 18 ఏరియా హాస్పిటల్స్, 26 జిల్లా హాస్పిటల్స్ కావచ్చు 100 పడకల నుంచి 350 పడకల లోపల ఉన్న ఆసుపత్రులన్నింటిని సెకండరీ హెల్త్‌కేర్‌లో రన్ చేస్తారు. ఇప్పటివరకు సెకండరీ కేర్‌లో గతంలో ఐసియూ, డయాలసిస్ పరికరాలు మాత్రం ఉండేవి కావు. ఇప్పుడు జిల్లా ఆసుపత్రులలో గానీ ఏరియా ఆసుపత్రులలో గానీ పెద్దఎత్తున ఐసియూలు, డయాలసిస్ పరికరాలను ఏర్పాటుచేయడం జరిగింది. ఐసియూలు ప్రతి జిల్లా హాస్పిటల్‌కి ఇచ్చారు కానీ మా జిల్లా నారాయణ్‌పేట హాస్పిటల్‌లో ఇంకా ఫంక్షనల్‌కి రాలేదు. డయాలసిస్ పరికరాలకు సంబంధించి భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా సింగల్ యూజ్ ఫిల్టర్స్‌ని ఉపయోగించి డయాలసిస్‌ను పెద్దఎత్తున పేదప్రజలకు ప్రతిరోజూ సుమారు 600 డయాలసిస్‌లను చేయడం జరుగుతున్నది. ఇది ప్రతి జిల్లా హాస్పిటల్‌లో కూడా విధిగా మొదలు పెట్టడానికి డయాలసిస్ టెక్నీషియన్స్ కావాల్సి ఉంటుంది. జనరల్ మెడిసిన్ డాక్టర్లు కూడా బాగా పనిచేస్తున్నారు. ప్రైవేట్ దాంట్లో మనకు టైఅప్ ఉన్నందున ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లోని ప్రభుత్వ హాస్పిటల్‌లో డయాలసిస్ సెంటర్‌ను మాత్రం తప్పనిసరిగా ప్రారంభించాలని మీద్వారా ఆరోగ్య శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

ఇందాక కాంగ్రెస్ మిత్రులు మాట్లాడుతూ మన హెల్త్ సిస్టం చాలా అధ్వాన్నంగా ఉన్నదని, హాస్పిటల్స్‌లో మందులు కూడా అందుబాటులో ఉండటం లేదని చెప్పారు. ఏ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందింది, గ్రోత్ అయింది అని అనడానికి హెల్త్ ఇండికేటర్లను బట్టి మనం ఫలానా రాష్ట్రం అభివృద్ధి చెందిన రాష్ట్రమా లేదంటే వెనుకబడిన రాష్ట్రమా అనేది అంచనా వేసుకోవచ్చు. మన మెటర్నల్ మోర్టాలిటీ రేషియోకు సంబంధించి ఇండియా యావరేజ్ 122 ఉంటే మన తెలంగాణ రాష్ట్రం యావరేజ్ 76గా ఉన్నది.

2.00 మ. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఇది 91గా ఉండేది, అది కాస్త ఇప్పుడు 76కు తీసుకువచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖదని మీద్వారా కాంగ్రెస్ సభ్యులకు తెలియజేస్తున్నాను. Infant Mortality Rate మొత్తం దేశంలో సరాసరి చూసుకుంటే ఏదైతే 33గా ఉందో, అది మన రాష్ట్రంలో 29గా ఉంది. The status of "Under Five Age" Mortality Rate in Telangana state is 32 whereas the National status is 37. The Neo-natal Mortality Rate in Telangana is 20 whereas the Neonatal Mortality Rate in India is about 23. The Indian average population growth is 2.3 whereas the Telangana Average population growth is about 1.7. The Indian average immunization is 66% whereas the Telangana average immunization is 97%. Institutional deliveries improved a lot in Telangana state. The Indian average Institutional deliveries rate is 78.9% whereas in Telangana it is 96%.

(BELL)

The health indicators itself is a proof that the Health department is running wonderfully. 102 సర్వీసెస్ మరియు అమ్మ ఒడి వాహనాలు కూడా బ్రహ్మాండంగా పని చేస్తున్నాయి. ఎవరైనా నిరుపేదలు ఆసుపత్రుల్లో చనిపోతే వారిని వారి ఇంటి వరకు తీసుకువెళ్లేందుకు Mortuaries దగ్గర ప్రభుత్వం వాహనాలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ వాహనాలు కొన్ని జిల్లాల్లో లేవు. కాబట్టి, కనీసం ఒక్కొక్క జిల్లా ఆసుపత్రిలో ఒక వాహనమైనా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మీద్వారా గౌరవ ఆరోగ్య శాఖ మాత్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడా కూడా ప్రవేశపెట్టని పథకం కంటి వెలుగు పథకం. తెలంగాణ రాష్ట్రంలో 1.54 కోట్ల మందికి కంటి పరీక్షలు చేసి, అవసరం ఉన్న వాళ్లందరికి మందులు మరియు కళ్ల అద్దాలు కూడా ఇవ్వడం జరిగింది. కళ్లతోపాటు చెవు, ముక్కు, గొంతు పరీక్షలు నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. పబ్లిక్ హెల్త్ కొరకు రూ.1200కోట్లు

బడ్జెట్‌లో కేటాయించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మన రాష్ట్రంలో 5 మెడికల్ కళాశాలలు ఉండగా, వాటిని 9కి పెంచుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 900సీట్లు ఉంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాకా వాటిని 1640కి పెంచుకోవడం జరిగింది. ఉస్మానియా మెడికల్ కళాశాలకు అటాచ్‌గా పని చేస్తున్నటువంటి సరోజిని దేవి కంటి ఆసుపత్రి ఏదైతే ఉందో, అలాగే పిల్లల ఆసుపత్రి అయిన నీలోఫర్ ఆసుపత్రిలో ఒకప్పుడు 500 Neo-natal beds ఉండేది. కానీ, వాటిని ఇప్పుడు 1000 Neo-natal bedsగా పెంచుకోవడం జరిగింది. ఈ ఆసుపత్రిని భారతదేశంలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దారు. కాకపోతే అక్కడ నిధుల కొరత ఉంది. దానికి ఏదైనా CSR Programmeలో నీలోఫర్ మరియు సరోజిని దేవి కంటి ఆసుపత్రులను Industriesకి అటాచ్ చేసి వాటిని అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నాను.

అలాగే ఆయుర్వేద కమీషనరేట్‌కి కూడా రూ.156కోట్లు కేటాయించుకోవడం జరిగింది. టాటా ట్రస్ట్ వారితో టైఅప్ చేసుకొని నిమ్స్ ఆసుపత్రిలో మరియు ఎంఎన్‌జె ఆసుపత్రిలో కూడా ఒక్కొక్క క్యాన్సర్ డిపార్ట్‌మెంట్‌ను ఓపెన్ చేసుకోవడం జరిగింది. గత సంవత్సరం దీనిలో రూ.102కోట్లు కేటాయించుకొని, additional grants రూపంలో వేతనాల కొరకు రూ.99కోట్లు ఇవ్వడం జరిగింది. మొత్తంగా దాదాపు రూ.201కోట్లు అయినప్పటికీ, ఈసారి దానిని పద్దులో కేవలం రూ.119కోట్లుగానే కేటాయిస్తున్నట్లు చూపించడం జరిగింది. Through you Sir, I am asking the Minister as to how they are going to make good?

ప్రతి జిల్లా నుండి ఏ సీరియస్ కేసు ఉన్నా కూడా దాదాపుగా నిమ్స్ ఆసుపత్రికే పంపిస్తుంటారు. ప్రారంభంలో నిమ్స్ ఆసుపత్రులో కేవలం 22 వెంటిలేటర్స్ మాత్రమే ఉంటుండేవి కానీ, వాటిని ఇప్పుడు 122కు పెంచుకోవడం జరిగింది. కానీ, అవి కూడా సరిపోవడం లేదు. వీటిని పెంచుకోవాల్సిన అవసరం ఉందని నేను గత బడ్జెట్ సమావేశాల్లో కూడా గౌరవ మంత్రి వర్యుల దృష్టికి తీసుకురావడం జరిగింది. వాటికి ఎక్కువ ఖర్చు కూడా ఏమీ కాదు. ఇంకొక రూ.5కోట్లు ఖర్చు చేస్తే అదనంగా 60 వెంటిలేటర్స్ పెంచుకునే అవకాశం ఉంది. కాబట్టి, వాటిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అన్ని రోగాల కంటే ఎక్కువగా ఈ decadeలో క్యాన్సర్ రోగాల బారిన పడతారని ఒక సర్వే ఉంది. మన దగ్గర ఉన్న MNJ Cancer Hospital లో గతంలో 250 పడకలు ఉంటే, వాటిని 450 పడకలకు పెంచుకోవడం జరిగింది. PET Scan, Cyberknife అనే రక, రకాల ఎక్విప్‌మెంట్స్‌ని ఈ ఆసుపత్రిలోకి తీసుకురావడం జరిగింది. Tata Instituteతో, ఈ MNJ Cancer Hospitalని Tie-up చేసి, MNJ Cancer Institute ప్రక్కకు ఉన్నటువంటి ఐటిఐ కళాశాలలో రెండు టవర్స్ నిర్మించి అందులో ఒకటి Research కొరకు, మరొకటి మహిళల కొరకు ఏర్పాటు చేయాలని అనుకుంటున్నట్లుగా తెలిసింది, అది మంచి పరిణామం. కాకపోతే దానికి ఈసారి రూ.51కోట్లు కేటాయించుకోవడం జరిగింది. వాటిని ఇంకా కొద్దిగా పెంచితే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

Kaloji Health Universityకి ఈసారి కేవలం రూ.3.25కోట్లు కేటాయించుకోవడం జరిగింది. కాకపోతే యూనివర్సిటీ అనేది కేవలం affiliation ఇచ్చి, admission approval ఇచ్చి, పరీక్షలు నిర్వహించే బాడీ కాదు. అదొక Referral, Knowledge Centre. కాబట్టి, అందులో ఒక Library and Research Centresని అభివృద్ధి చేస్తే, అది అన్ని కళాశాలలకు ఒక మార్గదర్శకంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

(గౌరవ ఉప సభాపతి శ్రీ టి పద్మారావు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అలాగే మా నారాయణ్ పేట్ జిల్లాకి ఒక జిల్లా ఆసుపత్రి మంజూరైందని తెలిసింది. దానికి administrative sanction కూడా ఇస్తున్నట్లుగా గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి గారు ఈ సభ ద్వారా తెలియజేస్తే బాగుంటుందని

కోరుకుంటున్నాను. అలాగే Dialysis Center is also very important for us. అది కూడా ఒకటి ఇవ్వాలని కోరుకుంటున్నాను. అలాగే ఈ నారాయణ్‌పేట్ జిల్లా కొత్తగా ఏర్పడింది. మా జిల్లా హెడ్ క్వార్టర్ పరిధిలోనే 300 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ఐటి మంత్రివర్యులు ఆ స్థలంలో ఒక Industrial Park ఇస్తే మేమందరం కూడా వారికి ఋణపడి ఉంటాం. మాది కొత్తగా ఏర్పడిన జిల్లా కాబట్టి, మాకు ఒక జిల్లా కోర్టు కావాలని లా మినిస్టర్ గారికి ఒక దరఖాస్తు ఇవ్వడం జరిగింది. దానిని కూడా ఇవ్వాలని కోరుతున్నాను. మాకు జిల్లా పోస్టులు ఇంకా శాంక్షన్ కాలేదు. మాకు జిల్లా పోస్టులను మంజూరు చేస్తే మేము కూడా ఇతర జిల్లాలతోపాటు అభివృద్ధి చెందుతామని కోరుకుంటున్నాం. కాబట్టి, జిల్లా పోస్టులను వెంటనే మంజూరు చేయాలని మీద్వారా ఆర్థిక శాఖ మాత్యులను కోరుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

2.10 మ. **శ్రీ కె.పి. వివేకానంద(కుత్బుల్లాపూర్):-** అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో హైదరాబాద్ నగర అభివృద్ధికి రాబోయే ఐదు సంవత్సరాలకుగాను రూ.55 వేల కోట్లు కేటాయించడం చాలా సంతోషకరం. ఇందుకొరకు గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రణాళికలను రూపొందించి, గౌరవ మంత్రివర్యులు కేటిఆర్‌గారి సహకారంతో రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో మన హైదరాబాద్ నగర రూపురేఖలు మారిపోతాయనడంలో ఎటువంటి సందేహం అవసరం లేదని నేను భావిస్తున్నాను. ఈ సంవత్సరంలో రూ.పదివేల కోట్లను హైదరాబాద్ నగర అభివృద్ధి కొరకు కేటాయించినందుకు నగర ప్రజల తరఫున ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గ్రేటర్ హైదరాబాద్ సుమారు 625 స్క్వేర్ కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. గతంలో గ్రేటర్ హైదరాబాద్ ఐదు జోన్లుగా ఉండేది, నేడు దానిని ఆరు జోన్లుగా మార్పుచేశారు. అదే విధంగా గతంలో 18 సర్కిళ్లు ఉంటే, నేడు 30 సర్కిల్స్ అయినాయి. అదే విధంగా ప్రస్తుతం 150 వార్డు డివిజన్లు ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచాలనే కోరిక ఇటు ప్రజల్లో, అటు సంక్షేమ సంఘాల నాయకుల్లో, ప్రజాప్రతినిధుల మనసుల్లో ఉంది. హైదరాబాదు నగరం అంటే తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ వంటిది.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో దూరపు ఆలోచనతో చక్కగా చిన్నచిన్న మండలాలు, రెవెన్యూ డివిజన్లు మరియు జిల్లాలను సిస్టమేటిగ్గా ఏర్పాటు చేశారు. అందువల్ల ఈ రోజు ఆయా గ్రామాల్లో అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలు, గౌరవ ముఖ్యమంత్రిగారు కలలు కన్నట్లు ప్రజలందరికీ అందుతున్నాయి. ఈ ఫలాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూడా ప్రజలకు అందుతున్నాయి. నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్నది. ఇంకా కూడా మెరుగైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి అనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది కాబట్టి, ఈ 150 డివిజన్ల సంఖ్యను పెంచుతారా, లేక ఉన్నవాటినే రేషనలైజ్ చేస్తారా తెలియజేయాలని కోరుతున్నాను. గతంలో ఎంసిహెచ్ ఉన్నప్పుడు వంద డివిజన్లు ఉండేవి. నగర శివార్లలో ఉన్న మున్సిపాలిటీలను విలీనం చేశారు. రోజురోజుకు పెరుగుతున్న నగర జనాభా అంతా ఈ శివారు ప్రాంతాల్లోనే పెరుగుతున్నది. కుత్బుల్లాపూర్‌గాని, శేర్‌లింగంపల్లిగాని, కూకట్‌పల్లిగాని, మహేశ్వరం గాని, ఎల్.బి.నగర్‌గాని, ఉప్పల్‌గాని ఈ ప్రాంతాలన్నిటిలో కూడా జనాభా వేగంగా పెరుగుతున్నది. ఉదాహరణకు సికింద్రాబాద్‌గాని, ఖైరతాబాద్ నియోజక వర్గాలు చూసినట్లయితే 20,30 వేల మంది ఓటర్లు ఉంటారు. మా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చూసినట్లయితే, ఏరియా ప్రకారంగాని, లేదా జనాభా రీత్యాగాని చాలా హయ్యస్ట్. సుభాష్‌నగర్ డివిజన్లో జనాభా లక్ష వరకు ఉంటుంది. ఓటర్లు 50,60 వేల మంది వరకు ఉంటారు.

అదే విధంగా శేర్‌లింగంపల్లిలో 90 వేల మంది ఓటర్లు ఉంటారు. కాబట్టి ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని నేను గౌరవ పురపాలక శాఖ మంత్రిగారిని నేను కోరుతున్నాను. ఈ 150 డివిజన్లను రేషనలైజ్ చేసినా సరే, లేక డివిజన్ల సంఖ్యను పెంచినట్లయితే ప్రజలకు మెరుగైన వసతులను కల్పించడానికి మంచి అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి డివిజన్లను పెంచే విధంగా ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను. అదే విధంగా మిషన్ భగీరథ పథకం ద్వారా

హైదరాబాద్ నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించుకోగలిగాము. వాస్తవంగా నేను 2014లో శాసన సభ్యునిగా గెలిచినప్పుడు ఎన్నో జటిలమైన సమస్యలు ఉన్నాయి. తాగునీటి సమస్య గురించి ప్రతి రోజూ వాటర్ బోర్డు ఆఫీసుకి వెళ్లి, కూర్చోవలసిన అవసరం ఉండేది. కాని 2016లో ఎప్పుడైతే మిషన్ భగీరథ ద్వారా శివారు ప్రాంతాలకు రెండువేల కోట్ల రూపాయలతో, పెద్ద ఎత్తున రిజర్వాయర్లు కట్టి, పైప్ లైన్లు వేసుకుని, 15 రోజులకు వచ్చే తాగునీటిని, రెండు రోజులకొకసారి, సంతృప్తికరంగా ప్రజలకు అందుతున్నాయి. దానికి ప్రజలు సంతోషిస్తున్నారు. అందుకు నేను మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే జనాభా రోజురోజుకి పెరుగుతున్నది. పైప్‌లైన్లు 30,40 సంవత్సరాల క్రితం వేసినవి. వాటిలో కొన్ని మార్చవలసిన అవసరం ఉంది. తొంభై శాతం పనులు పూర్తయినాయి. కేవలం పది, పదిహేను శాతం పనులు మాత్రం మిగిలి ఉన్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాని, శేర్‌లింగంపల్లి, ఇతర నియోజక వర్గాల్లో కూడా కొన్ని పైప్‌లైన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. కాబట్టి ఈ విధంగా మిగిలిపోయిన పనులు కూడా పూర్తి చేసే విధంగా అధికారులను ఆదేశించవలసిన అవసరం ఉంది. వాటర్ బోర్డు కొత్త ప్రపోజల్స్‌ని తీసుకోవడం లేదు. కొన్ని చోట్ల రిజర్వాయర్లు ఉండి కూడా, ఇన్‌లెట్ కనెక్షన్ ఇవ్వకపోవడం వల్ల ప్రజలకు నీటిని అందించలేకపోతున్నాము. ఉదాహరణకు అల్వాల్ మంగగూడా ప్రాంతంలో ఉన్న 15 ఎకరాల స్థలంలో ఐదు మిలియన్ గ్యాలన్ల కెపాసిటీతో రిజర్వాయరును కట్టడం జరిగింది. అంతకు ముందు 5.37 మిలియన్ గ్యాలన్ల రిజర్వాయర్ ఉంది. అయితే వాటిని పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నాము. ఎందుకంటే ఇన్‌లెట్ పైప్‌లైన్ పనిని పూర్తిచేసుకుంటేనే రిజర్వాయర్ పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోగలుగుతాము. ఆ పని చేయకపోవడం వలన మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే సుమారు 30,40 కాలనీలు ఎఫెక్ట్ అవుతున్నాయి. అదే విధంగా కంటోన్మెంట్ ప్రాంతంలో కూడా ఈ ఎఫెక్ట్ ఉంది. చిన్నచిన్న పనులు ఆగిపోయి ఉన్నాయి. వీటి మీద దృష్టి సారించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా గతంలో ఎంసిహెచ్ వాళ్లు సీవరేజ్ సిస్టం మెయింటెయిన్ చేస్తూ వచ్చారు. శివారు ప్రాంతంలో మాత్రం జిహెచ్ఎంసి మెయిన్‌టెయిన్ చేస్తున్నది. మొన్న మార్చి 1న జిహెచ్ఎంసి వాళ్లు మెట్రోవాటర్ వర్క్స్‌కి హేండోవర్ చేశారు. కాని మెట్రోవాటర్ వర్క్స్‌కి పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడం వలన, నిధులు లేకపోవడం మూలాన మాకు రోజురోజుకి సమస్యలు పెరిగిపోతున్నాయి. వాళ్లు చేయలేకపోతున్నారు. మేము మెయింటెనెన్స్ పనులు మాత్రం చేయగలం గాని, క్యాపిటల్ వర్క్స్ చేయలేమంటున్నారు. గతంలో మనకు డ్రైనేజి సిస్టంలో ఆరు ఇంచులు, ఎనిమిది ఇంచుల విధానం ఉండేది. దాన్ని అప్‌గ్రేడ్ చేయాలంటే ఇది మెయింటెనెన్స్ క్రింద సాధ్యం కాదు, క్యాపిటల్ పనుల క్రింద చేయాలంటున్నారు. మాకు జిహెచ్ఎంసి నుండి డబ్బులు వస్తేనే మేము చేయగలుగుతాము తప్ప, లేకపోతే చేయలేమని బోర్డు వాళ్లు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. గౌరవ కార్పొరేటర్లు ఈ విషయమై కొంచెం ఇబ్బంది పడుతున్నారని తమరి ద్వారా నేను గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. దయచేసి ఈ విషయంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతున్నాను.

అలాగే రెవెన్యూకి సంబంధించిన అంశాలు కూడా నేను ఈ సందర్భంగా ప్రస్తావించదలచుకున్నాను. గతంలో అంటే 2017వ సంవత్సరంలో కేటిఆర్‌గారి నాయకత్వంలో టౌన్‌హాల్ మీటింగ్స్ నిర్వహించడం జరిగింది. చాలా చక్కటి ఫలితాలు వచ్చాయి. పెద్దపెద్ద అభివృద్ధి పనులు కళ్లకు కొట్టొచ్చినట్లు కనబడ్డాయి. మొన్నటి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచామంటే పనులు చేయడం వల్లనే గెలవడం జరిగింది. కాబట్టి ఆ టౌన్‌హాల్ మీటింగ్స్‌ని కంటిన్యూ చేయవలసిందిగా తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం వలన అనేక అంశాలు, జిహెచ్ఎంసి కమీషనర్ తీసుకోలేనటువంటి నిర్ణయాలు,

ప్రభుత్వమే నిర్ణయించవలసిన కొన్ని అంశాలు ఆ టౌన్‌హాల్ మీటింగ్స్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలియజేసుకుంటున్నాను.

2.20 ఉదాహరణకు, సూరారం ప్రాంతంలో సర్వే నెంబరు
మ. 107కు సంబంధించిన కేసును ప్రభుత్వం సుప్రీంకోర్టులో గెలిచి, పట్టాలివ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, సి.సి.ఎల్.ఏ వద్ద కేసు పెండింగులో ఉంది. సి.సి.ఎల్.ఏ వారికి మంత్రిగారు ఆదేశాలు జారీ చేసి, కో-ఆర్డినేషన్ కమిటి మీటింగ్ ఏర్పాటు చేస్తే, బాగుంటుంది. అక్కడ ఇళ్లు నిర్మించుకుని ఉన్న వారికి సౌకర్యాలు కల్పిస్తూ, రోడ్లు, వాటర్ సప్లై, పవర్ సప్లై, డ్రైనేజీ ఏర్పాట్లు కూడా చేసినప్పటికీ, వారి వద్ద నుండి ట్యాక్స్ మాత్రం కలెక్ట్ చేసుకోలేకపోతున్నాము. ఇటువంటి రెవెన్యూ సమస్యలు చాలా ఉన్నాయి. ఇటువంటి సమస్యలకు సంబంధించి ఇదివరకు మంత్రిగారు ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది. రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసి, నాన్ ఫైనాన్షియల్ ఇష్యూస్‌ను క్లియర్ చేస్తే ప్రభుత్వానికి (జిహెచ్ఎమ్‌సి) రాబడి పెరిగే అవకాశం ఉంటుంది. సుచిత్ర, బాచుపల్లి, నిజాంపేట్ రోడ్ల మధ్య ఉండే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే విధంగా ఎస్సార్‌డిపి సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నాకు మాట్లాడే అవకాశం ఇచ్చిన గౌరవ డిప్యూటి స్పీకర్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. విద్యాసాగర్‌రావు (కోరుట్ల):- అధ్యక్షా, ప్రతి మనిషికీ గుడి మరియు బడి రెండు నిత్యావసరాలు ఉంటాయి. తెలంగాణ రాష్ట్రంలో పెద్ద దేవాలయాలు లేవనే ఉద్దేశంతో యాదాద్రి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారు. వేములవాడ, ధర్మపురి, కొండగట్టు, బాసర, భద్రాచలం దేవాలయాలను కూడా అభివృద్ధి దిశలో తీసుకుపోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి ఊర్లో చిన్న చిన్న దేవాలయాలు చాలా వెలుస్తున్నాయి. వాటికి కామన్ ఫండ్ కింద కొంత డబ్బు ఇస్తున్నాము. గత ప్రభుత్వాలు గిట్టక సాయిబాబా దేవాలయాన్ని ఎక్కడా నిర్మించలేదు. నా నియోజకవర్గంలో ఒక సాయిబాబా ఆలయాన్ని, గోదావరి పక్కనే గంగమ్మ దేవాలయాన్ని ప్రభుత్వ ఉద్యోగులు ఏడెనిమిది మందికి అప్పజెప్పితే మన ప్రభుత్వం మీద భారం పడకపోవడమే కాకుండా అన్ని విధాలుగా దేవాలయాలను అభివృద్ధి చేసుకునే అవకాశం కలుగుతుంది. ధూప, దీప, నైవేద్యాలకు రూ.6,500 చెల్లిస్తున్నాము. ఆ మొత్తాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలియజేస్తున్నాను.

బడి విషయంలో నా విన్నపాన్ని గౌరవ మంత్రిగారికి విన్నవించుకోవడం జరిగింది. ఎస్సీ, బీసీ, మైనారిటీ పాఠశాలలను ప్రభుత్వం నిర్మిస్తోంది. ప్రతి మండల హెడ్ క్వార్టర్లో పాత కాలం నుండి నిర్వహిస్తున్న పాఠశాలలన్నీ కూలిపోయే దశలో ఉన్నాయి. అందులో విద్యార్థుల సంఖ్య కూడా తక్కువగా ఉంది. కానీ, ఉపాధ్యాయులను మాత్రం నియమించాల్సి వస్తున్నది. అప్పర్ ప్రైమరీ, ప్రైమరీ మరియు హైస్కూలును ఒకే కాంపౌండ్‌లో నిర్మించుకోవడంతోబాటు, ఉపాధ్యాయుల సంఖ్యను కూడా తగ్గించుకునే విధంగా చర్యలు చేపట్టడం ద్వారా పిల్లలను ఎడ్యుకేట్ చేయడంతోబాటు, మాడ్రన్ పాఠశాలలను కూడా ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది. పాఠశాలకు సంబంధించిన సమస్యను ప్రతి శాసనసభ్యుడు గ్రామాల్లో తిరిగినప్పుడు ఎదుర్కొంటున్నాడు.

ఎక్కువ విద్యార్థులు లేని పాఠశాలలను మూసివేసి, ఒకే ప్రాంగణంలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఒకే పాఠశాలను ఏర్పాటు చేసినట్లైతే, ఎక్కువ మంది ఉపాధ్యాయులు కూడా అవసరం లేకుండా ఉంటుంది. ఎస్సీ, బీసీ, జోతీరావుఫూలే మాడల్ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసి ఉచిత విద్యను కూడా అందిస్తున్నది. పాత పాఠశాలలను కూడా మాడ్రేట్ చేయాలని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం చాలా అద్భుతమైనది. దీనికి తోడు పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకురావడం వలన సర్పంచ్‌లు అందరూ భయపడే పరిస్థితి ఏర్పడింది. ఈ నిర్ణయం ద్వారా రోడ్ల మీద వెళ్తున్నప్పుడు చెట్లన్నీ పచ్చగా కనిపిస్తున్నాయి. గత ఐదు సంవత్సరాల నుండి మొక్కలు పెడుతున్నప్పటికీ, రక్షణ లేక బతకలేదు.

కాని, ఈ సంవత్సరం నాటిన మొక్కల విషయంలో సర్పంచ్‌ల మీద భారం పెట్టినందుకు, ప్రతి పల్లె కూడా పచ్చదనంతో నిండిపోయింది. వచ్చే రెండు మూడు సంవత్సరాల్లో ఏ పల్లెలో చూసినా, ఏ వాడలో చూసినా పచ్చదనం నిండిపోతుంది. ఏ దేశంలో చూసినా హరిత కార్యక్రమం జోరుగా జరుగుతున్నందున, మన రాష్ట్రంలో కూడా మొక్కలు నాటించి ఆనాటి అశోక చక్రవర్తి గడించిన పేరును గౌరవ ముఖ్యమంత్రిగారు పొందారు. అదేవిధంగా మున్సిపాలిటీలో చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని పది, పదిహేను రోజులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కర్యక్రమం ద్వారా చాలా అభివృద్ధి జరుగుతుంది. మనం మున్సిపల్ చట్టాన్ని తీసుకురావడం వలన పనులు జరుగుతాయన్నది మన విశ్వాసం. చట్టాలతోనే అధికారులు గాని, నాయకులు గాని భయపడి అభివృద్ధి కోసం తోడ్పడతారని, దేవాదాయ చట్టాన్ని కూడా తీసుకురావాలని కోరుతున్నాను. దేవాదాయశాఖలో ఉన్న భూములు కూడా అన్యాక్రాంతం అవుతున్నాయి. వాటిని పట్టించుకునే నాధుడే లేడు. ఆక్రమణకు గురవుతున్న దేవాదాయ శాఖ భూముల విషయంలో అధికారులను నియమించి, ఆ భూములు దేవాలయాలకే చెందే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ బానోతు హరిప్రియ (ఇల్లందు):- అధ్యక్షా, చెట్లు, నదులు, పర్వతాలు మరియు ప్రకృతిని మన పూర్వీకులు ఆరాధించేవారు. నదులను తల్లులుగా, భూమిని దేవతగా కొలిచిన దేశం మనది. అందుకే పూర్వీకులందరూ ఎంతో ఆరోగ్యకరంగా జీవించారు. కానీ, ఈ నవీన సమాజంలో అనేక మార్పులు పర్యావరణంలో చోటు చేసుకున్నాయి. 33శాతం భూభాగంలో అడవులు ఉండాల్సి ఉంటే మన దేశంలో 21శాతం, మన రాష్ట్రంలో 24శాతం అడవులు ఉన్నాయి. ప్రస్తుతం 33శాతం అడవుల అవసరం ఉన్నందున, మరల అడవుల పునరుత్తేజం తీసుకురావడం కోసం, మన కోసం, మన పిల్లల కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు మొక్కల్ని పెంచే విధంగా హరితహారం కార్యక్రమాన్ని ప్రజలందరికీ పరిచయం చేసి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు విడతల్లో 139కోట్ల మొక్కలను నాటే విధంగా చర్యలను తీసుకోవడం జరిగింది. మన రాష్ట్ర ప్రజలకు ఆక్సిజన్ కొనుక్కుని పీల్చే దుస్థితి రాకూడదని ఎన్నో సార్లు ముఖ్యమంత్రిగారు ఐదవ విడతలో భాగంగా వంద కోట్ల మొక్కలను నాటే విధంగా దాదాపు 10వేల నర్సరీలను ప్రారంభించుకోవడం జరిగింది. మనం బతికితే సరిపోదు. కాబట్టి, we must protect the forest for those speak for themselves such as birds, animals, fish వంటి జీవజాతి కూడా బతకాలి. కాబట్టి, మన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలను తీసుకుంటున్నది. ఈ కారణంగానే పెద్ద పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం మానవుల పట్ల మాత్రమే కాకుండా మూగ జీవాల పట్ల కూడా ప్రభుత్వం ఎంతగా శ్రద్ధ తీసుకుంటున్నదని తెలుస్తుంది. వాతావరణాన్ని సమతౌల్యంగా కాపాడుకుంటేనే, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సాధించుకోగలం. కాబట్టి, మొక్కల పెంపకాన్ని కూడా తప్పనిసరి చేస్తూ, చట్టం చేసి, అందుకు బాధ్యులుగా సర్పంచ్‌లను, సెక్రటరీలను, ప్రజలను సైతం భాగస్వాములను చేస్తూ, గొప్ప నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు తీసుకున్నారు. *జంగిల్ బచావో, జంగిల్ బడావో*, అని చెప్పి ఉన్న అడవిని కాపాడాలి. పోయిన అడవిని పునరుద్ధరించాలి, ప్రస్తుతం ఉన్న అడవిని పూర్తి స్థాయిలో పరిరక్షించుకోవాలి అనే ఉద్దేశంతో అడవులను పెంచే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. దాదాపు మన రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల్లో, 10 శాతం కంటే తక్కువగా, 16 జిల్లాల్లో అటవీ భూములు ఉన్నాయి.

2.30 మ. 33 శాతం అటవీ భూమి కావాల్సి ఉంటే దాదాపు 50శాతం కంటే ఎక్కువగా 5 జిల్లాలలో అటవీ భూములు విస్తరించి ఉన్నాయి. అదిలాబాద్, జయశంకర్ భూపాల్‌పల్లి, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, కొమురంభీమ్, అసిఫాబాద్ జిల్లా వంటి చోట అటవీ భూములు ఉన్నాయి. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో పోడు భూముల సమస్య ఉన్నది. పోడు భూముల సమస్య అతి పెద్ద సమస్యగా అవతరించి ఉన్నది. పోడు భూముల సమస్యను తీర్చడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు తానే స్వయంగా వచ్చి ఈ సమస్యను పరిష్కరిస్తాను అని చెప్పడం

జరిగింది. అక్కడున్న పోడు రైతులకు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ధైర్యం, భరోసా కొండంత ధైర్యం అంతా ఇంతా కాదు. ఈ జిల్లాల్లో ఉండే పోడు భూములను ఎన్‌క్రోచ్ చేస్తూనే పోడు రైతులుగా గుర్తించబడ్డారు. తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమనగా, దాదాపు ఆరు లక్షల ఎకరాల్లో పోడు వ్యవసాయం జరుగుతున్నదని అంచనా వేశారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా మనం అక్కడ ఎలాగో మొక్కలను పెంచాలని అనుకుంటున్నాము కాబట్టి హార్టికల్చర్ విధానాన్ని పోడు రైతులకు దగ్గరగా చేయగలిగితే మనమనుకున్న 33శాతం మొక్కల పెంపకాన్ని కూడా పెంచుకున్నవాళ్లమవుతాము.

పోడు రైతులందరూ గిరిజనులే కాబట్టి హార్టీకల్చర్ ద్వారా అక్కడున్న గిరిజన రైతులందరి ఆర్థిక స్థితిగతులు మారుతాయి. తోటల మధ్య విలువైన కలప సంపదను గిరిజనులు పెంచడం వల్ల వాళ్లకు ఆర్థిక పరిపుష్టి చేకూరుతుంది. పండ్ల తోటల కారణంగా పెద్దగా పెరిగే మొక్కలు ఉంటాయి కాబట్టి పక్షులు, జంతువులు అక్కడున్న పర్యావరణాన్ని రక్షిస్తాయి. పోడురైతులను ఆదుకోవడంతో పాటుగా మనకున్న అతిపెద్ద సమస్యలను తీర్చుకోగలిగిన వారమవుతాము. దీని ద్వారా మల్టీ పర్పస్‌లో సమస్యకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర అకాడమి దూలపల్లిలో ఉన్నది. అటవి ప్రాంతాన్ని ఏ విధంగా కాపాడుకోవాలని విద్యార్థులకు శిక్షణ ఇస్తూనే అటవి శాఖలో ఉద్యోగాలు కలుగజేస్తున్నారు. విత్తన పరిశ్రమను వరంగల్‌లో ఏర్పాటు చేయడం జరిగింది.

చివరగా ఎకో టూరిజంలో భాగంగా ప్రకృతి అందాలను ఎన్నింటినో ప్రజలందరికి అందుబాటులోకి తీసుకునివచ్చారు. ఏడుళ్లబావులు అనే ప్రాంతం ఏవిధంగా ఉంటుందంటే, ఒక వాటర్ ఫాల్ మొదటి బావిలో నుంచి రెండవ బావిలో నుంచి చివరి బావిలో పడి ఇప్పటి వరకు ఆ నీళ్లు ఎక్కడకు వెళుతున్నాయో ఎవరికి కూడా అంతుచిక్కని రహస్యంగానే మిగిలిపోయింది. ఎకో టూరిజంలో భాగంగా ఏడుళ్ల బావుల గురించి తెలుసుకుని ఎంతో మంది యువత అడవుల్లో ప్రయాణించి ప్రమాదకరంగా చనిపోతున్న దృశ్యాలను చాలా చూశాము. ఎకో టూరిజంలో భాగంగా ఏడుళ్ల బావుల ప్రకృతి అందాలను ప్రజల వరకు తీసుకుని రాగలిగితే అలాంటి ప్రమాదాలను నివారించిన వాళ్లమవుతాము. పోడుభూముల విషయం, ఏడుళ్ల బావుల విషయాలను పరిశీలించవలసినదిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.రాజాసింగ్ (గోషామహల్):- అధ్యక్షా, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో ఎడ్యుకేషన్ పట్ల ఎటువంటి తేడా ఉన్నదో అందరికి తెలుసు. ఎక్కువ శాతం పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించకుండా, ప్రైవేటు పాఠశాలల్లోనే చదివిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం దృష్టిపెట్టాలి. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వ్యవస్థ లేక ప్రైవేటు పాఠశాల వైపే చూస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో, కాలేజీలల్లో డొనేషన్లు రూపంలో ఎంత ఫీజు వసూలు చేస్తున్నారన్న దానిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి. గతంలో ఇదే శాసనసభలో ఎడ్యుకేషన్ విషయంలో అధికారులపై సీరియస్ అయ్యారు. ఏ ప్రైవేటు పాఠశాలలోనైనా డొనేషన్లు, ఎక్కువ ఫీజులు తీసుకుంటే వాళ్లపైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీ, ఎటువంటి చర్యలు తీసుకున్నట్లు మాకు కనపడడం లేదు.

నా నియోజకవర్గంలో ఎల్‌బి స్టేడియం ఉన్నది. ఇతర ఏరియాల్లో గచ్చిబౌలి స్టేడియం, ఇతర చిన్న చిన్న స్టేడియాలు ఉన్నాయి. ఎడ్యుకేషన్ పట్ల తెలంగాణ ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ చూపించడం లేదు. తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు రావాలని జూడో, కరాటే, ఎన్నో క్రీడలలో రాష్ట్రవిద్యార్థులు కృషిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు వచ్చే విధంగా క్రీడల పట్ల దృష్టి పెట్టమని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ఆర్థికంగా వాళ్లకు సహాయం చేస్తే రాష్ట్రానికి ఇంకా మంచి పేరు వస్తుంది.

గతంలో నా నియోజకవర్గంలోని కోఠి ఆసుపత్రిలో ఒక చిన్న పాపను ఎత్తుకొని వెళ్లిపోతే రెండు రోజుల్లో ఆ పాప ఆచూకీని తెలుసుకోవడం జరిగింది. ప్రతి ఒక్క ఆసుపత్రి ముఖద్వారం వద్ద పగడ్బందీగా సిసి కెమెరాలను పెట్టాలని నేను ఆరోగ్య శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. పేదలు రోగాలు వస్తే ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రికే వెళుతారు.

ఇప్పుడిప్పుడే ఆరోగ్యశ్రీ కి ఫండ్‌ను ఇస్తున్నారు. ప్రధాన్ మంత్రి ఆయుష్మాన్ భారత్ స్కీమ్ ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో దాన్ని ఇంప్లిమెంట్ చేసుకుంటే బాగుంటుంది. ఈ పథకం పేద ప్రజలకు బాగా ఉపయోగపడుతుంది. ఈ పథకాన్ని ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుందని నేను తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నేను చెప్పే మాటల పట్ల ఆరోగ్య శాఖ మంత్రిగారు దృష్టిపెట్టాలని దండం పెట్టి విన్నవించుకుంటున్నాను. ఆరు నెలల క్రితం సోషల్ మీడియా పరంగా నావరకు ఒక వీడియో వచ్చింది. మీ వరకు వచ్చిందో లేదో నాకు తెలియదు. కేటీఆర్ సార్, ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా పాపులర్ అవుతున్నారు. ఆ వీడియోలో ఏముందంటే, ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఒక అమ్మ తన చిన్న పాపను అడ్మిట్ చేసిన తర్వాత కొన్ని లక్షల రూపాయలు ఫీజు వసూలు చేయించుకున్నారు. కానీ, ఆ పాప ఆరోగ్యం కుదుటపడలేదు. ఫీజు మొత్తం కట్టించుకున్న తర్వాత చనిపోయిన పాపను ఆ తల్లి చేతుల్లో పెట్టారు. మనం గుడిలో ప్రతి ఒక్క దేవుడికి పూజ చేసి నమ్ముతాము. డాక్టర్‌ను రెండవ దేవుడిలాగా భావిస్తాము. కానీ, ప్రస్తుతం ఉన్న డాక్టర్లు రాక్షసుల లాగ తయారవుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రికి ఒక పేషెంటు వెళ్లిన తర్వాత రోగం బాగు చేసే విషయం ఆలోచించకుండా మొట్టమొదట ఆయన దగ్గర ఎన్ని డబ్బులు ఉన్నాయో చూసి అన్నీ తీసుకోవాలనే ఆలోచన ఇప్పుడున్న డాక్టర్లకు ఉంటున్నది.

2.40 మ. నేను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఎవరైనా ఒక పేషెంట్‌కు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స చేసిన తరువాత అనుకోకుండా చనిపోతే, ఆ ఆసుపత్రికి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఆ బాడీని ఇంటి వరకు తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకురావాలి. నేను గుజరాత్‌లో లేను, తెలంగాణలో ఎంఎల్‌ఏగా బాధ్యత వహిస్తున్నాను కాబట్టి రిక్వెస్ట్ చేస్తున్నాను. అందుకు ప్రభుత్వం యాక్సెప్ట్ చేస్తుందా, లేదా అది మీ ఇష్టం. కాబట్టి ఇటువంటి చట్టాన్ని తీసుకువచ్చినట్లయితే తెలంగాణ ప్రజలకు మంచి జరుగుతుంది. ఈనాడు ప్రభుత్వం పేద ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య రంగానికి వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోంది. అలాగే ప్రైవేటు ఆసుపత్రుల పైన కూడా ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అవసరముంది. ఒకవేళ పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లితే, వారి దగ్గర ఎక్కువ డబ్బులు గుంజుకుంటున్నారు. సరైన చికిత్స అందించడం లేదు. అందులో ఎవరైన అనుకోకుండా చనిపోతే, రెండు రోజులో, మూడు రోజులో వెంటిలేటర్‌లో ఉంచి, డబ్బులు గుంజుకున్న తరువాతనే ఆ బాడీని వారి కుటుంబ సభ్యులకు అందజేస్తున్నారు. ఇది న్యాయమా? నేను అడుగుతున్నాను.

రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలను ఆదర్శ మున్సిపాలిటీలుగా తయారు చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే హైదరాబాద్ నగరంలో మున్సిపాలిటీ పరిస్థితి ఏ విధంగా ఉందో మనం చూస్తున్నాం. కొన్ని ఏరియాలలో గుంతలు లేని రోడ్డు లేదు, చాలా అధ్వాన్నంగా ఉన్నాయి కాబట్టి ఎంఎల్‌ఏలు సమర్పించే అభ్యర్థనలు పరిశీలించి, వారు కోరిన నిధులను సమకూర్చి, రోడ్లను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ఇప్పుడు వచ్చేది ఎండాకాలం కాబట్టి ఉన్న నాలాలను డీసిల్టింగ్ చేసి, అందుకు సంబంధించిన మరమ్మతు పనులను పూర్తి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బేగంబజార్ వంటి కొన్ని ఏరియాలలో కొద్దిగా వర్షం పడినా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. అలాగే మోడల్ ఫిష్ మార్కెట్ మన తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమవుతుంది. అయితే నేను మంత్రి గారికి రిక్వెస్ట్ చేసేదేమిటంటే, ఆ ఫిష్ మార్కెట్ పక్కనే హెరిటేజ్ పాత భవనం ఉంది. అది ఎప్పుడు కూలిపోతుందో తెలియదు. కాబట్టి దానిని కూలగొట్టి, పైన పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుంది.

రవాణా శాఖ మంత్రి గారికి నేను రిక్వెస్ట్ చేసేదేమిటంటే, వాహనాలలో ఎద్దులు, ఆవులు, గేదెలను పరిమితికి మించి తరలిస్తున్నారు. నిన్న యానిమల్ హస్బెండ్రీ మినిస్టర్ గారు గోశాలల గురించి మంచిగా మాట్లాడారు. అలాగే ఈ ఎద్దులు, ఆవులు, గేదెల మాంసాన్ని అక్రమంగా పక్క రాష్ట్రాలకు

తరలిస్తున్నారు. కాబట్టి దానిపైన ప్రభుత్వం దృష్టి పెట్టాలని సంబంధిత మంత్రి గారికి నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇప్పుడు మనం తాగే మంచినీరు కలుషితమవుతోంది. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల కలుషిత నీటి సరఫరా జరుగుతోంది. కాబట్టి ఎక్కడెక్కడ పైపు లైన్‌లు డ్యామేజ్ అయ్యాయో, అక్కడ వాటిని మార్చి కొత్త పైప్ లైన్‌లు వేస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర):- డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాలా అంశాలున్నాయి. ఉదాహరణకు ఈరోజు 30 సబ్జెక్ట్స్ మీద మాట్లాడేది ఉంది. నాలుగు రోజులు పెట్టుకున్న డిమాండ్స్‌ను ఒక్క రోజుకు కుదించి, 30 సబ్జెక్ట్స్ మీద ఐదైదు నిమిషాల చొప్పున మాట్లాడమని చెబుతున్నారు. సాధారణంగా ఈ డిమాండ్స్ మీద చర్చ 18 రోజులు జరగాల్సింది. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 6 రోజులకు కుదించుకున్నాం. ఈ 6 రోజుల్లో 4 రోజులు బంద్ చేసి, 2 రోజుల్లో కుదించమంటే కొద్దిగా ఇబ్బంది అవుతుంది. కాబట్టి కొంచెం ఎక్కువ సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

ముఖ్యంగా విద్యా రంగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఏ రాష్ట్రంలోనైతే విద్య, ఆరోగ్యం బాగుంటుందో, ఆ రాష్ట్రంలో సమాజం బాగా అభివృద్ధి చెందడానికి అవకాశాలుంటాయి. మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ రెండు బాగా అభివృద్ధి చెందాలని కోరుకుంటూ, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దురదృష్టం ఏమిటంటే, ఈ విద్య, ఆరోగ్య రంగాల మీద ప్రభుత్వం సరిగా దృష్టి పెట్టడం లేదని నేను భావిస్తున్నాను. రాష్ట్రంలోని ప్రాథమిక విద్యకు సంబంధించి చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతున్నారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ కొన్ని ఉంటే, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అదనంగా కొన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి ఒక 4 లక్షల మంది విద్యార్థులు చదువుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించింది. చాలా సంతోషం. కాకపోతే రాష్ట్రంలో దాదాపు 40 నుండి 44 లక్షల మంది విద్యార్థులు ఉంటారు. అయితే 4 లక్షల మంది చాలా తక్కువ. కాబట్టి మిగతా వారికి మంచి విద్యను అందించాలంటే తప్పనిసరిగా ప్రభుత్వం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఆనాడు యుపిఏ కేంద్ర ప్రభుత్వం రైట్ టు ఎడ్యుకేషన్ చట్టాన్ని తీసుకువచ్చింది. ఆ చట్టాన్ని ఈ రాష్ట్రంలో కూడా అమలు చేసినట్లయితే, 25 శాతం వరకు సీట్లు ప్రైవేట్, కార్పోరేట్ మరియు ఎయిడెడ్ స్కూల్స్‌లో పేద విద్యార్థులు చదువుకోవడానికి అవకాశముంటుంది. ఇది భారత పార్లమెంటు తీసుకువచ్చిన చట్టం కాబట్టి, ఈ చట్టాన్ని మనం సాధ్యమైనంత వరకు అమలు చేస్తే సర్వ శిక్ష అభియాన్ మీద వచ్చే నిధులతో ప్రభుత్వ ఖజానాకు కొంత భారం కూడా తగ్గుతుంది. కాబట్టి ఆ చట్టాన్ని అమలు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానికి సంబంధించి వివరంగా రాసిన లేఖను కాంగ్రెస్ సభాపక్షం నుంచి సభాపతి గారికి రాయడం జరిగింది. తమరు అనుమతి ఇస్తే ఆ లేఖను పంపిస్తాను. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి కూడా ఇదే లేఖ రాశాను. మీద్వారా ముఖ్యమంత్రి గారికి పంపించవలసిందిగా నేను కోరుతున్నాను. విద్యాశాఖ మంత్రి గారిని కూడా నేను పర్సనల్‌గా కలిసి ఆ లేఖను ఇస్తాను.

(ఈ దశలో శ్రీ మల్లు భట్టివిక్రమార్క గారు ఆ లేఖలను అధ్యక్ష స్థానంలో ఉన్న డెప్యూటీ స్పీకర్ గారికి మరియు సంబంధిత మంత్రులకు సమర్పించడం జరిగింది.)

అధ్యక్షా, దీనిని తప్పనిసరిగా అమలు చేయాలని నేను కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యను తప్పనిసరిగా ప్రవేశపెట్టినట్లయితే, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు రానున్న రోజులలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే ఉద్దేశ్యంతో ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు(లేట్) ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. అలాగే మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లవిద్యను పెద్ద ఎత్తున అమలు చేయాలని మీ ద్వారా

ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొన్ని పాఠశాలల్లో 40 నిమిషాల పీరియడ్‌లో ఇద్దరు టీచర్లతో కొద్దిసేపు ఇంగ్లీష్‌మీడియంలో, మరికొద్దిసేపు తెలుగు మీడియంలో చెప్పిస్తున్నారు. అందువల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించలేక పోతున్నారు. నేను ప్రత్యేకంగా కొన్ని పాఠశాలలకు వెళ్లి కూర్చొని, అక్కడ చెబుతున్న పాఠాలు విని వచ్చాను. కాబట్టి మీద్వారా ప్రభుత్వాన్ని కోరేది, ఇంగ్లీష్ మీడియంకి ప్రత్యేక క్లాసులు, దానికి కావలసిన టీచింగ్ స్టాఫ్‌ని రిక్రూట్ చేసి, టీచింగ్ అవర్స్‌ను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

2.50 ప. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాల్లో, ఇతర ప్రాంతాల్లో పర్మిషన్ లేని కార్పోరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. పెరిగిపోవడమే కాకుండా, పర్మిషన్ లేకుండా వేరేదగ్గర ఎక్కడో ఎన్‌రోల్మెంట్ చూపించడం, అపార్ట్‌మెంట్ లాంటి బిల్డింగ్స్ కట్టించి అందులో విద్యార్థులను కుక్కి సఫకేట్ చేయడంతో చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులకు దోహదం చేస్తున్నాయి. ఈ విషయం పత్రికల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి చాలా సందర్భాల్లో వచ్చింది. ప్రభుత్వం దృష్టికి సభ కూడా తీసుకువచ్చింది కానీ, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. దయచేసి మీ ద్వారా మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అటువంటి కార్పోరేట్ పాఠశాలలు ఏవైనా ఉంటే, పర్మిషన్ లేకుండా అడ్డగోలుగా నిర్వహించబడుతుంటే, మనం ఇచ్చిన రూల్స్‌కు వ్యతిరేకంగా ఇనిస్టిట్యూషన్స్ నడపబడుతుంటే ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను. అలా చేయకపోతే రెగ్యూలర్‌గా ఉండే రూల్స్‌ను అమలు చేద్దామని అనుకునే స్కూల్స్ కూడా, రూల్స్ పాటించని స్కూల్స్‌పై ఎటువంటి చర్యా తీసుకోని కారణంగా, వాటిని అమలుచేయడంలో నిర్లక్ష్యం వహించే ఆస్కారం ఉంది కాబట్టి, దానిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవల్సిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేసింది. చాలా సంతోషం. స్టార్ట్ చేశారు కానీ భవనాలు ఎక్కడా లేవు. బిల్డింగ్స్ లేకుండా అక్కడక్కడ చాలా ప్రాంతాల్లో ఫంక్షన్స్ హాల్స్, ఇతరమైన అరకొర భవనాలను తీసుకుని గతంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ కంటే కూడా ఎక్కువగా కుక్కి (క్లాస్ రూమ్స్, పడుకునేది అందులోనే, తినేది కూడా అందులోనే) అలా ఉంచడం వల్ల విద్యార్థులపైన చాలా రకాలైన మానసిక ఒత్తిడి, ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలు కూడా కొన్ని ఉత్పన్నమవుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కి సంబంధించిన నిధులు దాదాపు 16వేల కోట్ల రూపాయలు యస్సీ అభివృద్ధికి, 9–10వేల కోట్ల రూపాయలను ట్రైబల్ డెవలప్‌మెంట్‌కి ప్రతి సంవత్సరం కేటాయించుకుంటూ వస్తున్నాము. నిధులు చాలా ఉన్నాయి. బిల్డింగ్ స్థలాలు సేకరించి వెంటనే బిల్డింగ్స్ అన్ని నిర్మించి దానిలో స్కూల్స్ నడిపితే దానికి అర్థం, పరమార్థం ఉంటుంది. కట్టకుండా కేవలం మనం శాంక్షన్ చేసి అద్దె భవనాలలో పెట్టి వదిలేస్తే చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. నేను స్వయంగా ఆ స్కూల్స్ సందర్శించాను. చాలా బాధాకరంగా ఉంది.

కొన్ని మండలాలలో స్కూల్ మంజూరు చేస్తున్నారు. కానీ, ఆ స్కూల్ మాత్రం ఎక్కడో నిర్వహింపబడుతున్నది. అలా కాకుండా మంజూరు చేసిన మండలాలలోనే ప్రభుత్వ భూములు లేకపోతే భూములను కొని టెండర్ పిలిచి బిల్డింగ్స్ స్టార్ట్ చేయవల్సిందిగా కోరుతున్నాను. కొన్ని బిల్డింగ్స్ అయితే ఎప్పుడో మూడు నాలుగు సంవత్సరాల క్రితమే టెండర్స్ పిలిచారు, కానీ మళ్లీ క్యాన్సిల్ చేసి అలాగే పెట్టారు. దాని వలన చాలా నష్టం జరుగుతుంది. వెంటనే దృష్టి సారించవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రైమరీ ఎడ్యుకేషన్ మీద దృష్టిసారిస్తే అక్కడి నుంచే మానవ వనరులు అద్భుతంగా పెరిగి, భవిష్యత్తు తరానికి ఉపయోగపడుతారు. ఇది మన సంపద. పెట్టుబడి పెడుతున్నట్లుగా భావించాలి తప్పా, ఎవరికో చారిటీ చేస్తున్నాం అనే భావన కూడా ఉండకూడదు. దీని మీద మనం పెట్టుబడి పెడుతున్నాం. ఈ అద్భుతమైన మానవ వనరులను రీఫైన్‌గా మారుస్తున్నాం.

ఈ మానవ వనరుల ద్వారా రాష్ట్రానికి ఆదాయాన్ని, విజ్ఞానాన్ని పొందబోతున్నాం. ఆ రకంగా చూసి వెంటనే దీనిపై దృష్టి సారించవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే హయ్యర్ ఎడ్యుకేషన్‌కి వచ్చే సరికి యూనివర్సిటీస్ అనేది చాలా ప్రధానమైన అంశం. ఇక్కడ హయ్యర్ ఎడ్యుకేషన్‌కి సమాజానికి బ్రాడ్ మైండెడ్‌గా మానవ వనరులు ఎదగడానికి కావాల్సిన ఎడ్యుకేషన్‌ను ఇంపార్ట్ చేస్తుంటారు. కానీ ఈ రోజు మన యూనివర్సిటిలో ఉండే పరిస్థితి ఏమంటే ఏ యూనివర్సిటిలో, ఏ విద్యార్థి కూడా ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించడానికి కావాల్సిన వాతావరణం లేదు. స్ట్రెస్‌ఫుల్ లైఫ్, చదువుకున్న తరువాత ఉద్యోగం వస్తుందో, రాదో అనే ఆవేదన, తెల్లారితే ఈ హాస్టల్స్‌లో ఏ సమస్య వస్తుందోననే భయంతో ప్రతి విశ్వవిద్యాలయంలో విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా కులపతి లేరు. ఐఏయస్ అధికారులను ఇన్‌చార్జీలుగా పెట్టి, వారికి ఉన్న ఇతర వ్యాపకాలను నుంచి ఇన్‌చార్జీలుగా పెడితే వారు అక్కడ సమాన దృష్టితో చూసే సమయం లేక చాలా విశ్వవిద్యాలయాల్లో ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అన్ని విశ్వవిద్యాలయాలకు కులపతులు, ఉప కులపతులు, టీచింగ్ స్టాఫ్ నియామకాలు చేపట్టాలని మరియు బాలికల హాస్టల్స్‌లో టాయిలెట్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున అక్కడ కావాల్సిన వసతులు ఏర్పాటు చేయాలని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మారుతున్న పరిస్థితుల్లో విద్యని ఉద్యోగాలతో ముడిపెట్టి, అందుకు పరిమితం చేసే విధంగా చదువుచెబుతున్నారు. కానీ, విశ్వవిద్యాలయాల్లో వచ్చే ఆర్ట్స్, సోషల్, సైన్స్‌లో స్టూడెంట్స్ ఖర్చు బాగా తగ్గించడం వల్ల భవిష్యత్ తరాలకి, అంటే పొలిటికల్ లీడర్ కావచ్చు, అడ్మినిస్ట్రేటీవ్ లీడర్‌షిప్ కావచ్చు, వాటిని అందించడానికి పనికి వచ్చే రిసోర్సెస్‌ను తయారు చేయలేకపోతున్నాము. కాబట్టి తప్పనిసరిగా దాని మీద దృష్టి సారించాల్సిందిగా తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆరోజు వైయస్ రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఉమ్మడి రాష్ట్రంలో మూడు ఐఐఐటీస్(బాసర, ఇడుపులపాయ, నూజివీడు)లను ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి మార్కులు సాధించిన వారిని ఎంపిక చేసి అక్కడికి పంపించడం జరుగుతుంది. అక్కడ చదువుకున్న వారికి దాదాపు పెద్దఎత్తున ప్రభుత్వ, ప్రైవేటు ఇన్స్టిట్యూషన్స్ వచ్చి క్యాంపస్ ఇంటర్వ్యూ చేసుకుని పెద్ద యెత్తున నియామకాలు చేసుకునే ఇన్స్టిట్యూషన్స్ ఏమైనా రాష్ట్రంలో ఉన్నాయంటే ఐఐఐటీ మాత్రమే. కాబట్టి దీని మీద దృష్టి సారించి ఇంకా పెద్ద ఎత్తున ఇంట్రడ్యూస్ చేసి మరిన్నీ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో ఇంకా చాలా ఇన్స్టిట్యూషన్స్ వస్తున్నాయని చెబుతున్నారు. దానికి కావాల్సిన నియామకాలు చేపట్టడానికి క్యాలిటేటీవ్ స్టూడెంట్స్ కావాలంటే కచ్చితంగా ఇటువంటి ఇన్స్టిట్యూషన్స్ ఉండాలి. తప్పనిసరిగా చేస్తారని నేను ఆశిస్తున్నాను.

ప్రధానమైన మరొక అంశం ఏమంటే మనం అగ్రికల్చర్ మీద బాగా దృష్టి పెడుతున్నాము. కాబట్టి దానికి కావాల్సిన ఎంప్లాయి ఫోర్స్‌కు కావాల్సిన స్టూడెంట్స్ దొరకడం లేదు. అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఒకటే ఉంది. మరిన్ని పెంచండి. అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కళాశాలలు జిల్లాకు ఒకటి చొప్పున పెట్టండి. ఇలాంటివి పెట్టడం వల్ల సాంకేతికతపరమైన విద్యతో వచ్చే ఉద్యోగావకాశాలు మెండుగా దొరుకుతాయి. మనకు కూడా అవసరమైన ఉద్యోగులు దొరుకుతారు. కాబట్టి దయచేసి అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కళాశాలలు పెంచమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

3.00 మ. అలాగే ఎడ్యుకేషన్‌కి సంబంధించి ఒక చిన్న సూచన. ఈ మధ్యన నా నియోజకవర్గం హెడ్‌క్వార్టర్ మధిరకు వెళ్లాను. అక్కడ ఒక డిగ్రీ కాలేజ్, ఒక ఇంటర్మీడియట్ కాలేజ్ దాదాపు 15 ఎకరాల విశాలమైన ప్రాంగణంలో ఉంది. స్టాఫ్ కూడా చాలా మంది ఉన్నారు. కానీ స్టూడెంట్స్ ఎందుకు ఇంత తక్కువ మంది ఉన్నారు, సంఖ్యను పెంచుకోవాలి కదా అని అడిగితే, సార్ అడ్మిషన్స్ తీసుకోవడానికి స్టూడెంట్స్

ఎవ్వరూ రావడం లేదన్నారు. ప్రతి సంవత్సరం మీకు జీతాలు బాగానే వస్తున్నాయి కదా, అసలు మీరేమి చేస్తున్నారన్నాను. అక్కడే ఒక ఫిజికల్ డైరెక్టర్ ఉన్నారు, వారిని పిలిచి మీ జీతమెంత అని అడిగితే నెలకు రూ.1.05 లక్షలని చెప్పారు. ఏమి నేర్పుతారు మీరంటే, నేర్పడానికి స్టూడెంట్స్ ఎవ్వరు లేరు సార్ అని జవాబు చెప్పారు. మన కాలేజీ ఇంత బాగా ఉంది, ఇంత పెద్ద ప్లే గ్రౌండు ఉంది, ప్రైవేటు స్కూల్స్, కాలేజీల్లో అసలు ప్లే గ్రౌండే ఉండదు, విద్యార్థులు మన కాలేజీలకు రాకుండా ఎందుకు ప్రైవేటు కాలేజీలకు పోతున్నారు, అసలు సమస్య ఏమిటని అడిగాను. అప్పుడు వాళ్లొక విషయం చెప్పారు, ఆ విషయం సభ దృష్టికి కూడా తీసుకొస్తున్నాను. ప్రభుత్వంలో ఉన్న మీరు ఆలోచన చేయండి. ఇదే చేయమని నేను చెప్పడం లేదు. Atleast examine it. వాళ్లు చెప్పిందేమంటే – పదో తరగతి, ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థుల ఇంటికి ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు పిఆర్వోలను ఇంటింటికీ పంపించి ముందుగానే ఆ విద్యార్థులకు డబ్బులు ఇచ్చి తమ కాలేజీలల్లో అడ్మిషన్స్ ఇస్తున్నారు, అందువల్ల మనకి స్టూడెంట్స్ దొరకడం లేదన్నారు. జనరల్‌గా ప్రైవేటు స్కూల్స్ కానీ, కాలేజీల్లో కానీ స్టూడెంట్సే ఫీజు కట్టాలి కదా, ఎదురు డబ్బులు ఇచ్చి ఎందుకు అడ్మిషన్స్ ఇస్తున్నారంటే – ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంటులో ఒక ఇన్‌స్టాల్‌మెంటు విద్యార్థికి ఇచ్చి వాళ్ల కాలేజీల్లో జాయిన్ చేయించుకుంటున్నారని, అందుకే మా దగ్గరకి రావడం లేదని చెప్పారు. ఇంత ప్రాంగణం వేస్ట్ అవుతోంది, గవర్నమెంటు కళాశాలలకు కూడా అదే ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తే అప్పుడు ఆటోమేటిక్‌గా ఇక్కడ కూడా విద్యార్థులు పెరుగుతారు, టీచింగ్ స్టాఫ్ బాగా ఉంది, ఇది ప్రభుత్వం సంస్థ, ప్రభుత్వ ఆస్తులను పెంచుకోవచ్చు కదా అని అంటే, గవర్నమెంటు అలా ఇవ్వడం లేదని చెప్పారు. అలాగే ఖమ్మంలో ఉన్న డిగ్రీ కళాశాలకు కూడా వెళ్లాను, అక్కడ కూడా అదే పరిస్థితి ఉందని చెప్పారు. గవర్నమెంటు జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలను బలోపేతం చేసుకోవడానికి – మీరు ఏరకంగానైతే ప్రైవేటు కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంటు చేస్తున్నారో, గవర్నమెంటు కళాశాలల్లో చదివే విద్యార్థులకు కూడా మీరిస్తే, ఆ డబ్బు కళాశాలలను డెవలప్ చేసుకోవడానికి ఉపయోగపడుతుంది, ఆ ఆస్తి ప్రభుత్వానికే ఉంటుంది, బయటకు పోదు. ఆ రకమైన ఆలోచన చేసి మన స్టాఫ్‌ని రక్షించుకుందాం, మన కళాశాలలను రక్షించుకుందాం, మన ప్రభుత్వ ఆస్తులను కాపాడుకుందాం, దీని గురించి ఒకసారి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రైవేటు కళాశాలలకు ఇవ్వకూడదని నేను చెప్పడం లేదు. ప్రభుత్వ కళాశాలలను కాపాడడానికి ఏదైనా ఆలోచన చేయండి, అలా చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది, లేకపోతే చాలా నష్టపోయే పరిస్థితి ఉంది, ఈ విషయంపై దృష్టి సారించాలని కోరుతున్నాను.

మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించి రాష్ట్రంలో చాలా సమస్యలున్నాయి. నేను గతంలో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్‌కి తిరిగి వచ్చాను. పిహెచ్‌సిలలో కానీ, జిల్లా ఆసుపత్రుల్లో కానీ సరిపోయేంత స్టాఫ్ లేదు. డాక్టర్లు లేరు, పారా మెడికల్ స్టాఫ్ లేరు. వీళ్లందరూ లేకపోవడం వల్ల మనం చేయవలసిన సర్వీసు చేయలేకపోతున్నాం . ఉన్న అరకొర సిబ్బందిపై విపరీతమైన ఒత్తిడి పెరిగి, రోగులను ఈసడించుకోవడం, కసురుకోవడం జరుగుతోంది, రోగులను సరిగా చూడలేకపోతున్నారు. వెంటనే ప్రయారిటీ బేసిస్ మీద మన గవర్నమెంట్ హాస్పిటల్స్, పిహెచ్‌సిలలో స్టాఫ్‌ని రిక్రూట్ చేయండి. తద్వారా రోగులకు కావలసిన ట్రీటుమెంటు, మెడిసిన్స్ అందించండి.

(బెల్)

సార్, 30 సబ్జెక్టులున్నాయి, మాట్లాడేది ప్రతిపక్షాల సభ్యులే కదా సార్. మేము సలహాలు, సూచనలే చేస్తున్నాం. ఇది జనానికి వెళ్లాలి. ఈ రాష్ట్రం రాకముందు కొన్ని హాస్పిటల్స్ ఆల్‌రెడీ శాంక్షనై ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో 54 హాస్పిటల్స్ కట్టి ఉన్నాయి, ఈనాటి వరకు అవి ఇనాగురేషన్‌కి నోచుకోలేదు. ఉదాహరణకి నా నియోజకవర్గంలో ముదిగొండ మండలం, వల్లభి గ్రామంలో అలాగే ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం 54 హాస్పిటల్స్‌ను ఇనాగురేట్ చేయండి,

ఫంక్షనింగులోకి తీసుకురండి, జనానికి ఉపయోగపడతాయి. కొత్త జిల్లాలు ఏర్పాటు చేసే సమయంలో గౌరవ ముఖ్యమంత్రి చెప్పారు, అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇంతవరకు ఇచ్చినట్లు ఎక్కడా కనబడడం లేదు. ఈ సంవత్సరమైనా డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌ను శాంక్షన్ చేసి కట్టించాలని కోరుతున్నాను.

హైదరాబాదు నడిబొడ్డున ఉన్న ఉస్మానియా జనరల్ హాస్పిటల్, అదే విధంగా గాంధీ హాస్పిటల్, ఫీవర్ హాస్పిటల్, జజ్జీఖానా, నీలోఫర్ హాస్పిటల్.. వీటన్నింటిని తిరిగి చూశాం. వీటి మోడ్రనైజేషన్‌కి అవసరమైన నిధులు ఇవ్వాలి. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మరీ శిథిలావస్థలో ఉంది. దాన్ని బాగు చేసుకోవడానికి, శుభ్రం చేసుకోవడానికి ఫండ్స్ ఇవ్వాలి లేకపోతే కొత్త బిల్డింగైనా కట్టించి ఇవ్వాలి. ఈ హాస్పిటల్‌కు రోజూ వేల మంది వస్తుంటారు, పోతుంటారు. కుక్కలు, ఎలుకలు బెడ్స్ మీద తిరుగుతుంటాయి. ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్‌లో కుక్కలు తిరుగుతుంటాయి. వీటన్నింటినీ కట్టడి చేయాలి, ఆరోగ్యశాఖా మంత్రి గారి మీద ప్రధాన బాధ్యత ఉంది. మంత్రిగారూ, మీరు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేసి, అన్ని హాస్పిటల్స్‌ను సందర్శించాలి. స్థానికంగా ఉన్న పరిస్థితులకు అనుగుణంగా అవసరమైతే ఈ సంవత్సరం వచ్చిన అనేక సమస్యలను దృష్టిలో పెట్టుకొని, హెల్త్ ఎమర్జన్సీ డిక్లేర్ చేసి, ప్రయారిటైజ్ చేసి కావలసినవి చేసుకోకపోతే ఈ రాష్ట్రం చాలా ఇబ్బందులో పడే ప్రమాదం ఉంది.

104, 108 సర్వీసులు సరిగా పని చేయడం లేదు. అవి మరమ్మత్తులకు కూడా నోచుకోలేదు. 104, 108 సర్వీసుల్లో పని చేసే సిబ్బందికి కొన్ని నెలలుగా జీతాలు రావడం లేదు. కావున వెంటనే ఆ జీతాలు ఇప్పించే కార్యక్రమం చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

ఇప్పుడు మనందరమూ ఆందోళన చెందుతున్నది, ప్రపంచాన్ని, రాష్ట్రాన్ని భయపెడుతున్నది కరోనా వైరస్ అంశం. దీనికి సంబంధించిన వాస్తవాలను ప్రజలకు చెప్పాలి. మీరు జాగ్రత్తలు తీసుకోండి, అలర్ట్‌గా ఉండండి, అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోండి. ఎందుకంటే prevention is better than cure. మన దగ్గరకి రాకుండా, ప్రివెంట్ చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని గట్టిగా ప్రచారం చేయవలసిందే, చెప్పవలసిందే. ఎందుకంటే బాగా అభివృద్ధి చెందిన దేశాలే దీన్ని కంట్రోల్ చేయలేకపోతున్నాయి. మన దగ్గరకు పొరపాటున ఇటువంటివి ఎంటరైతే చాలా ప్రమాదంలో పడిపోతాము. అది రాకుండా ప్రతి పౌరుడు తన బాధ్యతగా భావించేలా మనం ఎడ్యుకేట్ చేయాలి. ఎడ్యుకేట్ చేయడానికి అన్ని చర్యలు తీసుకోవలసిందే. ఆరోగ్య మంత్రి గారికి చెబుతున్నాను, సబ్బులు, మాస్కులు, శానిటైజర్స్ అందుబాటులో ఉండేలా ప్రయత్నం చేయాలి. విరివిగా వీటిని అందుబాటులోకి తీసుకురావాలి. యుద్ధ ప్రాతిపదికన తీసుకొచ్చి వాటిని అందుబాటులో ఉంచాలి. మీరు చేస్తున్నట్లు ప్రజలకు కనబడవలసిన అవసరం ఉంది. అది చేయాలని కోరుతున్నాను. ఇంత భయంకరమైన కరోనా వైరస్‌ను కట్టడి చేయడానికి, కంట్రోల్ చేయడానికి రాష్ట్ర నాయకత్వంగా మీరు తీసుకునే ఏ చర్యకైనా మేము సహకరిస్తాం, ఈ రాష్ట్రాన్ని కాపాడడానికి ప్రతిపక్షంగా మేము కూడా తప్పకుండా సహకరిస్తాం. మీ చేసిన సూచనలన్నీ ఈ రాష్ట్రాన్ని కాపాడడం కోసమే తప్ప మిమ్మల్ని విమర్శించడానికో, ఎత్తిచూపడానికో కాదు. దాన్ని మీరు ఆ రకంగానే అర్థం చేసుకోవాలి. అంతేగానీ మీరు శవాల మీద పేలాలు ఏరుకుంటారంటే అది కరెక్టు కాదు. అది వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాను.

(బెల్)

సార్, 30 అంశాలున్నాయి. 18 రోజుల పాటు చర్చించాల్సిందాన్ని ఆరు రోజులకు కుదించారు, ఆరు రోజులను రోజులకు కుదించారు. నేను చెబుతున్నవన్నీ సూచనలే. మీరు కూడా వినే ఉంటారు.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, ఇంతకు ముందు రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడుతుంటే మీరొక్కరే మాట్లాడుతారా అని తమరు అడిగారు. మొత్తం 25 పద్దులున్నాయి, మేము ముగ్గురం మాట్లాడుతామన్నారు. ముగ్గురు తలా కొన్ని సబ్జెక్టులు పంచుకొని మాట్లాడితే ఎవరికీ

ఏ అభ్యంతరం ఉండదు. రాజగోపాల్ రెడ్డిగారు ఆరు సబ్జెక్టుల మీద మాట్లాడారు. మళ్లీ మూడో సభ్యుడు మాట్లాడుతాడు. భట్టిగారేమో 30 సబ్జెక్టుల మీద మాట్లాడుతున్నారు. సమయం లేదు, అంతే తప్ప వేరే ఇబ్బందేమీ లేదు. వాళ్లు సభ్యులు మాట్లాడిన సబ్జెక్టులను మళ్లీ రిపీట్ చేయవద్దని నా మనవి. దయచేసి వాళ్లు మాట్లాడిన సబ్జెక్టుల మీద మీరు మళ్లీ మాట్లాడకండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- నేను చెప్పేవన్నీ కన్‌స్ట్రక్టివ్‌గా ఉన్నాయనే భావిస్తున్నాను. I am not repeating anything. ఇదెక్కడి అన్యాయం సార్. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వం, ప్రతిపక్షం రెండూ ఉంటాయి. ఇవి ప్రజాస్వామ్యానికి రెండు కళ్లలాంటివి. దీన్ని కాపాడవలసింది మీరే. ఈ రెండింటిలో ఏఒక్కటి మూగబోయినా అది గుడ్డిది అవుతుంది. ఈ ప్రభుత్వం గుడ్డిది కాకూడదనే నేను కోరుకుంటున్నాను. మమ్మల్ని మాట్లాడనీయండి. ప్రభుత్వం, ప్రతిపక్షం ఉండడమన్నది ప్రజాస్వామ్య ప్రాథమిక లక్షణం.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారు, సమయం గురించి మంత్రిగారు ఒక సూచన చేశారు. దయచేసి త్వరగా ముగించండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: Sir, I have not made any wrong comment. సార్, ఈరోజు ముగిద్దామని మీరు చెబితే మేము వెంటనే ఒప్పుకున్నాం.

3.10 మ. **మిస్టర్ స్పీకర్:-** భట్టిగారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సభ్యులను బట్టి సమయం ఉంటుందా, సభ్యులు లేనప్పుడు సమయం ఉంటుందా అనేది కాదు, ప్రధాన అంశం మాత్రం మీరు మర్చిపోకండి. నేను చెప్పేది కొద్దిగ వినండి, రాష్ట్రానికే మేలు జరుగుతుంది. నేను చెప్పే అంశం అన్ని గ్రామాలకు సంబంధించినది. కాబట్టి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు సభలో ఉంటే బాగుంటుంది. దయచేసి వారిని పిలిపించండి. కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో పంచాయతీరాజ్‌కి రోడ్లను మంజూరు చేయడం లేదు. రోడ్లు సరిగా లేకపోవడం వలన చాలా నష్టం జరుగుతున్నది. ఈ సంవత్సరం అరకొరగా ఇంటర్‌నల్ రోడ్లు గ్రామాలలో ఈజీఎస్ ద్వారా ఇచ్చారు తప్ప రాష్ట్రప్రభుత్వం మాత్రం ఒక ఊరు నుంచి మరొక ఊరుకు సంబంధించిన లింక్ రోడ్లను ఇంత వరకు మంజూరు చేయలేదు. ఈ సంవత్సరమైనా దయచేసి రోడ్లకు సంబంధించిన అంశాన్ని టేకప్ చేయమని మీ ద్వారా పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. చాలా నియోజకవర్గాల్లో పెండింగులో ఉన్నాయి. ఉదాహరణకు నా నియోజకవర్గంలోనే పంద్రేచగిపల్లి నుంచి వల్లాపురం ముదిగొండ మండలం కిందకు ఈ గ్రామాలు వస్తాయి. 2014వ సంవత్సరంలో అక్కడ రోడ్డు మంజూరయినప్పుడు మొదలుపెట్టిన పనులు ఇప్పటివరకు పూర్తి కాలేదు. మధిర మండలానికి సంబంధించిన మోటమర్రి నుంచి అల్లీనగరం గ్రామాలకు సంబంధించిన రోడ్ల పనులను కూడా 2014వ సంవత్సరంలో మొదలు పెట్టిన పనులను అలాగే వదిలేశారు. ఏరుపాలెం మండలానికి చెందిన రాజుల దేవరపాడు నుంచి బుచ్చిరెడ్డిపాలెం గ్రామాలకు కూడా 2014వ సంవత్సరంలో మంజూరైన రోడ్డు పనులను మొదలు పెట్టి సగం పనులు చేసి వదిలిపెట్టారు. డోర్నకల్ మండలానికి చెందిన నారాయణపురం నుంచి అళ్లపాడులో కూడా ఇదే విధంగా ఉన్నది. ఒక్క నా నియోజకవర్గంలోనే కొత్త రోడ్లను మంజూరు చేయకపోగా, 2014వ సంవత్సరంలో మంజూరయిన పనులను మొదలు పెట్టి పూర్తి చేయకుండా వదిలివేశారు. Government is a continuous process. రాష్ట్రంలోని అన్ని శాసనసభ నియోజకవర్గాలలో కూడా ఇదే విధంగా ఉన్నది. దయచేసి ఆ పనులన్నింటినీ పూర్తి చేయమని నేను పంచాయతీశాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

సైక్లోన్‌లో దెబ్బతిన్న వాటి సమాచారాన్ని మంత్రిగారికి పంపించాను. దానిపై కూడా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నేను ఒక్కొక్క సబ్జెక్టుపై రెండు మూడు అంశాలు చెప్పి ముగిస్తాను. మిషన్ భగీరథకు సంబంధించి రాష్ట్రప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు అని చెబుతున్నారు. సుమారు రూ.42కోట్లు ఖర్చు పెట్టారు. క్షేత్రస్థాయి పర్యటనకు నా నియోజకవర్గానికి రమ్మని నేను సభాపతిగారిని

ఆహ్వానిస్తున్నాను. పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగారిని కూడా మీ ద్వారా సభాముఖంగా ఆహ్వానిస్తున్నాను. నిన్ననే చింతకాయల మండలంలోని పాతర్లపాడు గ్రామం నుంచి పిచ్చయ్య అనే సర్పంచు ఫోన్ చేసి సభలో ఇంటింటికి నీళ్లు ఇచ్చామని చెబుతున్నారు, మా ఊరికి వారిని తీసుకుని రండి, మా ఊరి పరిస్థితి ఏ విధంగా ఉందో నేను చూపిస్తాను. మరీ ఇంత అన్యాయంగా చెబితే ఎలా? మీరు సభ దృష్టికి తీసుకెళ్లి వారిని ఆహ్వానించండని చెప్పారు. ఏరుపాలెం మండలానికి, చింతకాయల మండలానికి క్షేత్రస్థాయి పర్యటనకు రమ్మని నేను మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ, కంక్లూడ్ చేయండి. మీరు 30 నిమిషాల నుంచి మాట్లాడుతున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మీరు మా మండలాలకు వచ్చి ఇందులో ఉన్న లోటుపాట్లను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తే వాళ్లు సరిదిద్దుకుంటారనే ఉద్దేశంతో నేను చెబుతున్నాను. క్రీడలు మరియు యువజన సేవలకు సంబంధించి 2014వ సంవత్సరం కంటే ముందు ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక ఇన్‌డోర్ స్టేడియంను మంజూరు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ప్రతి శాసనసభ నియోజకవర్గానికి రెండు స్టేడియంలు మంజూరు చేస్తామని చెప్పారు. ఇంత వరకు ఒక్క శాసనసభ నియోజకవర్గంలోనైనా ఇన్‌డోర్ స్టేడియంల పనులు పూర్తి కావడం లేదు. ఇన్‌డోర్ స్టేడియం పనులు ఎక్కడైతే మొదలు పెట్టారో వాటన్నింటిని ఈ సంవత్సరమైనా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాల్సిందింగా క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ శాఖకు సంబంధించి మాట్లాడుతున్నాను. రాష్ట్రంలో మినిమమ్ వేజెస్‌కు సంబంధించి బోర్డు ద్వారా మీటింగ్ పెట్టి రివైజ్ చేయలేదు. దీని వల్ల ఆయా శాఖల్లో పని చేస్తున్న లేబర్‌కు మినిమమ్ వేజెస్ రాకుండా పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. వెంటనే మినిమమ్ వేజెస్‌ను రివైజ్ చేసి ఫిక్స్ చేసి అన్ని శాఖలకు పంపిస్తే దాన్ని అమలు చేయడం వలన కొన్ని లక్షల మంది లేబర్‌కు ఉపయోగపడుతుందని లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ శాఖ మంత్రిగారికి, రాష్ట్రప్రభుత్వానికి నేను సూచిస్తున్నాను. రాష్ట్రంలో నిరుద్యోగ యువత పెద్దఎత్తున ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. నిన్న కొంత మంది విద్యార్థులు వచ్చి నన్ను కలిశారు. ఒక విద్యార్థి మాట్లాడుతూ, గ్రూప్-1 పరీక్ష కోసం నేను ఎదురు చూస్తున్నాను. రాష్ట్రం వచ్చిన తర్వాత నుంచి ఇంత వరకు గ్రూప్-1 పరీక్షలు మొదలుకాలేదు. మాకు వయస్సు అయిపోతుంది. ప్రభుత్వం వెంటనే గ్రూప్-1, గ్రూప్-2 మరియు ఇతర ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరుతున్నాను.

పోలీసు కానిస్టేబుల్స్ రిక్రూట్‌మెంట్ రిజల్ట్ వచ్చినప్పటికీ అందులో డూప్లికేషన్ జరిగింది. ఆల్‌రెడీ అదే ఉద్యోగం చేస్తున్న వాళ్లు మళ్లీ అదే పదవికి సెలెక్ట్ అయితే వాళ్లు ఈ సంఖ్యను వదిలివేసుకున్నారు. మిగిలి ఉన్న పోస్టులను తరువాత ఆర్డర్‌లో ఉన్న వారిని భర్తీ చేయమని ఆ విద్యార్థులు కోరుతున్నారు. విద్యార్థులు పరీక్ష రాసి క్వాలిఫై అయ్యారు కాబట్టి, నెక్స్ట్ ఆర్డర్‌లో ఉన్న విద్యార్థులను భర్తీ చేస్తే వారికి కూడా ఉద్యోగాలు వచ్చి బ్రతుకుతారు కాబట్టి దయచేసి ఈ విధంగా చేయవల్సిందిగా మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ప్రోటోకాల్, జి.ఏ.డి, ఇరిగేషన్‌కు సంబంధించి రాజగోపాల్ రెడ్డిగారు మాట్లాడారు. టెండర్లన్నీ పారదర్శకంగా లేవని, ఇరిగేషన్ ప్రాజెక్టుల టెండర్ల విషయంలో పారదర్శకత ఉండేలా చూడమని వారు చెప్పారు. వర్క్స్ కోసం పిలిచేటప్పుడు ఆర్డర్‌లో పిలిచే విధంగా ఉండాలి తప్ప ఇష్టమైన వాళ్లని క్లియర్ చేసి ఇష్టం లేని వాళ్లను క్లియర్ చేయకపోతే అంటే ప్రయారిటైజ్ చేసి ప్రిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్ ఇస్తున్నట్లుగా అక్కడే నష్టం చేస్తున్నవాళ్లమవుతాము. ఆ విధంగా కాకుండా పారదర్శకంగా న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో ల్యాండ్ యూజ్‌కు సంబంధించిన కేసు ల్యాండ్ సర్టిఫికేట్ల కోసం కాకుండా ఒకటేసారి ఎక్కడైనా మార్చాలని ఆలోచన ఉందనుకుంటే మాస్టర్‌ప్లాన్‌లో మీటింగు పెట్టి సర్టిఫై చేసి అనౌన్స్ చేయండి. అలా చేయకపోవడం వల్ల ఏమవుతుందంటే అభివృద్ధి కోసం

వచ్చిన వాళ్లంతా కన్ఫ్యూజన్‌లో పడి ఆఫీసుల చుట్టూ తిరిగి, సెక్రటేరియట్ వెళ్లాలంటే అది ఎక్కడుందో తెలియక, మంత్రులను కలుద్దామంటే మంత్రిగారి ప్రాంగణం ఎక్కడుందో తెలియక, ముఖ్యమంత్రిగారిని కలవాలంటే వారి ఆఫీసు సెక్రటేరియట్‌లో లేదని ఈ ఆందోళనలో రాష్ట్రఅభివృద్ధి కోసం కాంట్రిబ్యూట్ చేద్దామనుకునే వాళ్లంతా గందరగోళ పరిస్థితిలో ఉన్నారు. దయచేసి మాస్టర్‌ప్లాన్‌ను మరొక్కసారి రెవ్యూ చేసుకోమని మీ ద్వారా వారికి నేను చెబుతున్నాను. మీరు ఇచ్చిన జీ.ఓలకు అనుగుణంగా పర్మిషన్లు ఇవ్వండి. అలా కాకుండా పర్మిషన్లు నోటిమాట ద్వారా కొన్నింటికి ఇచ్చి కొన్నింటికి పర్మిషన్లు ఇవ్వకుండా ఉంటే ఇబ్బంది పడుతారు. అటువంటి సమాచారం మీ ద్వారా నేను మంత్రిగారికి పంపిస్తాను. అలా కాకుండా చూడాల్సిందిగా నేను కోరుకుంటున్నాను.

3.20 మ. అట్లాగే జిఏడికి సంబంధించి మనం బిఏసి సమావేశంలో మాట్లాడుకున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. శాసనసభ్యులకు సంబంధించినటువంటి సమావేశాలు గానీ, ఇతరత్రా వాటిలో ప్రోటోకాల్‌కి సంబంధించి చాలా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వీటి విషయంలో ఆలోచించి మీఆధ్వర్యంలో ఒక సమావేశం ఏర్పాటు చేయమని చెప్పారు. ఈ సభ ఎన్ని రోజులు నడుపుతారో నాకైతే తెలియదు. ఏ రకమైనటువంటి విషయం ఇంతవరకు కమ్యూనికేట్ కాలేదు. సభా సమావేశాలు ఎప్పటివరకు అనే విషయంలో మేము కూడా కన్ఫూజన్‌లో ఉన్నాం. సభ ఎన్నిరోజులు నడిపినా, నడిపేలోపల దీనిని ముగించమని చెబుతున్నాను. కాబట్టి, వీలైనంత తొందరలో సమావేశం ఏర్పాటు చేయండి.

అధ్యక్షా, అట్లాగే ఇప్పుడు మమ్మల్ని ఇంతసేపు మాట్లాడమన్నారు. మాకు కావలసిన సమాచారం కొరకు సపోర్ట్ సిస్టమ్ లేదు. ప్రభుత్వానికి పెద్ద మిషనరీ ఉంటుంది కాబట్టి, సపోర్ట్ సిస్టమ్ ఉంటుంది. ఈ సపోర్ట్ సిస్టమ్ సభ్యులందరికీ కూడా అందుబాటులోకి రావడం కోసం మన పార్లమెంట్‌లో ఏవిధంగానైతే extended Constitutional Club ఉందో, మెంబర్స్ అందరికి సర్వీసెస్ అందించేందుకు కావలసినటువంటి సెమినార్స్, సబ్జెక్ట్స్ రెఫరెన్స్ కొరకు లైబ్రరీ ఉన్నట్లుగా మన రాష్ట్రంలో కూడా ఒక Constitutional Club పెడితే సభ్యులందరికీ కూడా రెఫరెన్స్ కొరకు సమాచారం అందుబాటులోకి వస్తుంది. ఇటువంటి అంశాలు వచ్చినప్పుడు ఇక్కడ సభలో మాట్లాడడానికి కూడా ఉపయోగం ఉంటుంది. కాబట్టి, దానిమీద కూడా ఒక సమావేశం ఏర్పాటు చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. దయచేసి వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మేము ఇచ్చినటువంటి దరఖాస్తులను కూడా సాధ్యమైనంతవరకు ప్రభుత్వం అమలు చేసే విధంగా చూడాలని కోరుతున్నాను.

శ్రీ బిగాల గణేష్(నిజామాబాద్):- అధ్యక్షా, ఐటి మీద మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీకు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు ప్రపంచం అంతా కూడ ఐటి వైపు, సాఫ్ట్‌వేర్ వైపు వడివడిగా అడుగులు వేస్తుంది. సాఫ్ట్‌వేర్‌కి, కామన్ పర్సన్‌కి అసలు కనెక్టివిటీ ఏమిటీ? అని ఒక మిత్రుడు అడిగాడు నన్ను. అప్పుడు ఆయనకు నేను సింపుల్ లాంగ్వేజీలో ఎక్స్‌ప్లెయిన్ చేశాను. సాఫ్ట్‌వేర్ అభివృద్ధితో ఇప్పుడు కొత్త, కొత్తగా Apps వస్తున్నాయి. అదేవిధంగా Artificial Intelligence కూడా అందుబాటులోకి వచ్చింది. నేను ఆయనకు చెప్పినటువంటి ఉదాహరణను ఒకసారి మనం చూస్తే. గతంలో రెస్టారెంట్ నుండి మనం ఫుడ్ ఆర్డర్ చేయాలంటే, ఆ రెస్టారెంట్‌కి ఫోన్ చేసి మన డ్రైవర్‌ను పంపించి ఫుడ్ తెప్పించుకునేవాళ్లం. కానీ, ఇప్పుడు Swiggy, Zomato లాంటి ఏవైతే ఆప్స్ వచ్చాయో, వాటి ద్వారా మన మొబైల్ ఫోన్‌లో మనం ఎక్కడినుండి అయితే ఫుడ్ తెప్పించుకోవాలని అనుకుంటున్నామో ఆ రెస్టారెంట్‌ను సెలెక్ట్ చేసుకొని, మన ఫుడ్ ఐటెమ్‌ని సెలెక్ట్ చేసుకొని మనం క్లిక్ చేసినట్లయితే మన ఇంటికే ఫుడ్ డెలవరీ అవుతుంది. అదేవిధంగా మనం ఎక్కడికైనా బయటకు పోవాలంటే, మనం బయటకు వచ్చి మెయిన్ రోడ్డుకు వెళ్లి ఖాళీగా వెళ్లేటువంటి

ఆటోను చూసి చేయి చూపించి ఆపుకునేటువంటి పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు Uber, Ola లాంటి ఏవైతే మనకు అప్స్ వచ్చాయో, వాటిద్వారా మనం ఇంట్లో కూర్చొని మనం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి బుక్ చేస్తే ఆ లొకేషన్ సర్చ్ చేసుకుంటూ ఆ వాహనం మన ఇంటి ముందుకు వస్తుంది. అలాగే నిన్న మొన్నయితే Dunzo అనే ఒక అప్ వచ్చింది. ఒక వస్తువు మరో ఇంటికి పంపించాలన్నా, మనం తెప్పించుకోవాలన్నా మన మనిషిపోవాల్సిన అవసరం లేదు.

ఆ అప్‌లో మనం బుక్ చేసినట్లయితే ఆ వస్తువును నేరుగా మన ఇంటికి తీసుకొని వస్తారు. ప్రపంచానికి ఐటి రాజధాని Silicon Valley. Silicon Valleyలో ఉన్నటువంటి చాలా మట్టుకు కంపెనీలు హైదరాబాద్ నగరాన్ని వారి రెండవ కార్యాలయంగా ఎన్నుకుంటున్నారు. ఉదాహరణకు Microsoft, Microsoft కంపెనీతోపాటు Google, IBM, Oracle, Deloitte, Dell, Motorola లాంటి కంపెనీలన్నీ కూడా హైదరాబాద్‌లో వారి కార్యాలయాన్నింటినీ పెట్టారు. అదేవిధంగా విదేశీ కంపెనీలతోపాటు మన స్వదేశీ కంపెనీలైన Infosys గానీ, Wipro, TCS, Tech Mahindra కూడా ఇక్కడ ఉన్నాయి. ఈ విదేశీ, స్వదేశీ, చిన్నవి, పెద్దవీ అన్నీ కలిపి దాదాపు 1500 సాఫ్ట్‌వేర్ కంపెనీలు మన హైదరాబాద్‌లో పని చేస్తున్నాయి. ఒక గూగుల్ విషయానికి వస్తే, హైదరాబాద్ నగరంలో, అంటె అమెరికా తరువాత హైదరాబాద్ నగరంలో రూ.1,000కోట్లు పెట్టుబడి పెట్టడమనేది చాలా విశేషం. వాళ్లు ఇంకా ఎక్కడా పెట్టుబడి పెట్టలేదు. అదేవిధంగా Amazon కార్యాలయం కూడా గత సంవత్సరంలోనే హైదరాబాద్‌లో inauguration చేయబడింది. అదేవిధంగా Apple company 2016లో మన గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు మన ఐటి శాఖ మంత్రి గారి చేతుల మీదుగా inauguration చేసుకొని ఇక్కడ iPhone, iPad, iWatches కొరకు మన దగ్గర సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ చేస్తున్నారు.

2013-14లో చూసినట్లయితే, రూ.52,000కోట్ల ఎగుమతులు ఉంటే, 2018-19 నాటికి రూ.1,09,219కోట్ల ఎగుమతులు జరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా ఐటి ఎగుమతుల్లో చూసినట్లయితే 11శాతం మన తెలంగాణ రాష్ట్రం నుండే ఉంది. ఒకవేళ మన తెలంగాణ యొక్క ఎగుమతులు చూసినట్లయితే కేవలం ఐటి ఎగుమతులు 50శాతం ఉన్నాయి. అలాగే ఉద్యోగాలు కూడా డైరెక్ట్‌గా ఎంతమందికి వస్తాయో, ఇన్‌డైరెక్ట్‌గా కూడా చాలామందికి ఉద్యోగాలు వస్తాయి. ఒక ఐటి నిపుణుడు పని చేస్తున్నాడంటే దానిలో non technical jobs కూడా ఉంటాయి. అదేవిధంగా దానికి indirect jobs ఒక క్యాబ్ డ్రైవర్ కావచ్చు, హౌజ్ కీపింగ్ కావచ్చు. ఇదే ఫెసిలిటీ కల్పించే ఉద్యోగాలు కూడా హైదరాబాద్‌లో చాలా వస్తున్నాయి. మరి Silicon County నుండి ఎందుకు హైదరాబాద్ నగరాన్ని ఎన్నుకుంటున్నారు? ఎందుకు వివిధ దేశాల నుండి, వివిధ రాష్ట్రాల నుండి వచ్చి మన హైదరాబాద్ నగరంలో పెట్టుకుంటున్నారు. అంటే, ఏ ఫ్యాక్టరీ అయినా ఒక వ్యాపారవేత్త పెట్టాలనుకున్నప్పుడు మొదలుగా చూసేది అక్కడ raw material దొరుకుందా? లేదా. Skilled Labour ఉన్నారా? లేదా. విద్యుత్, నీటి సౌకర్యం ఉందా? లేదా. ఇటువంటి ప్రధానమైనటువంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని అక్కడ ఫ్యాక్టరీలు పెడుతారు. మరి ఐటి పరిశ్రమలు పెట్టాలంటే, టాలెంట్ ఉందా? లేదా. మరి హైదరాబాద్‌లో ఎందుకు పెడుతున్నారంటే, ప్రపంచవ్యాప్తంగా తెలంగాణకు చెందినటువంటి ఐటి నిపుణులు ఏ దేశానికి పోయినా కూడా అక్కడ పని చేస్తున్నారు. మరి అమెరికా వెళ్లి పని చేసినప్పుడు, అమెరికా వాళ్లే మన హైదరాబాద్‌లో కంపెనీలు పెట్టాలని చెప్పి హైదరాబాద్‌ను ఎన్నుకుంటున్నారు. ఇక్కడికి రావాలంటే వారికి అన్ని వసతులు కావాలి. International connectivity కావాలి, బ్రహ్మాండమైనటువంటి airport మనకు ఉంది. మంచి infrastructure, roads, hospitals, schools. ఇవన్నీ కూడా హైదరాబాద్ నగరంలో ఉన్నాయి.

2016లో గౌరవ ఐటి శాఖ మంత్రివర్యులు ఇక్కడ ఐటి పాలసీని కూడా తీసుకొని వచ్చారు. 2015లో, 65,000 Sq. fts. తో first phaseని IIIT Campus లో ప్రవేశపెట్టడం

జరిగింది. అది బ్రహ్మాండంగా నడుస్తుందని తెలిసి దాని తరువాత Phase-II 3,50,000 Sq. fts. తో నిర్మించబడుతోంది. అతి త్వరలో అది పూర్తి కూడా అవుతుంది. అదేవిధంగా Image City నిర్మాణం కూడా రూ.900కోట్లతో 16,00,000 Sq. fts.తో హైదరాబాద్‌లోని రాయదుర్గంలో నిర్మాణం అవుతుంది. అది త్వరలో inauguration జరగబోతుంది. ఈరోజు ప్రతి ఇంటికి ఇంటర్‌నెట్ కనెక్షన్ కావాలి. ఏవిధంగానైతే మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ పోయిందో దానికి fibre optic cable lay చేసి ఇంటింటికి కనెక్షన్ వచ్చే విధంగా గౌరవ మంత్రివర్యులు దీనిమీద చాలా బ్రహ్మాండమైనటువంటి చర్యలు తీసుకున్నారు.

అదేవిధంగా ఐటి శాఖ మంత్రివర్యులు ఒక అడుగు ముందుకు వేసి, తెలంగాణ అంటే కేవలం హైదరాబాద్ కాదు. Tier 2 citiesకి కూడా తీసుకుపోవాలనే ఉద్దేశ్యంతో నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ లాంటి నాలుగు నగరాల్లో కూడా ఐటిని విస్తరించాలనే ఉద్దేశ్యంతో ఇప్పటికే foundation stone వేసి, నిర్మాణాలు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. వరంగల్ నగరంలోనైతే ఇప్పటికే inauguration కూడా చేయబడింది. అక్కడ Tech Mahindra Company పెట్టింది. Tier 2 citiesలో కూడా పెట్టాలంటే అక్కడ కూడా టాలెంట్ ఉంది. ఒకవేళ అక్కడ అక్కడి వాళ్లకు ఉద్యోగాలు వచ్చినట్లయితే హైదరాబాద్ లాంటి నగరాలకు కూడా రావడానికి వారు ఇష్టపడరు. Tier 2 citiesతో ఆపకుండా, గ్రామాలకు కూడా విస్తరించడం జరుగుతుంది. IT and MA&UD రెండు శాఖలు కూడా inter linked ఉన్నాయి. MA&UDలో Municipal Administration కేవలం ఐటిని ఏవిధంగానైతే Tier two citiesకి విస్తరించారో, అదేవిధంగా Municipal Administrationని కూడా హైదరాబాద్‌తో ఆపకుండా జిల్లా స్థాయికి కూడా తీసుకొనిపోయారు. ఇప్పుడు మొన్న బడ్జెట్‌లో చూసినట్లయితే రూ.12,000కోట్లు Municipal Administrationకి కేటాయించి, హైదరాబాద్ నగరం కోసం రూ.10,000కోట్లు ప్రతి సంవత్సరానికి అంటే, ఐదు సంవత్సరాలకి రూ.50,000కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టి హైదరాబాద్ నగరాన్ని బ్రహ్మాండంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో గౌరవ మంత్రివర్యులు చర్యలు తీసుకున్నారు.

3.30 మ. అదే విధంగా నిజామాబాద్, రామగుండం, ఖమ్మం మరియు కరీంనగర్ నగరాలకు వంద కోట్ల రూపాయల చొప్పున మూడు సంవత్సరాలకు మూడువందల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో ప్రవేశపెట్టి, వరంగల్ నగరానికి ప్రతి సంవత్సరం మూడు వందల కోట్ల రూపాయల చొప్పున తొమ్మిది వందల కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఇంతకుముందు సెంట్రల్ లైటింగ్ అంటే ఒక్క హైదరాబాద్‌నే చెప్పుకునేవారు. కాని ఈ రోజు నిజామాబాద్‌కి వెళ్లి చూసినా సెంట్రల్ లైటింగే, ఖమ్మంలో చూసినా, కరీంనగర్‌లో చూసినా, మా బోదన్, బాన్సువాడ, ఆర్మూర్ నగరాలకు వెళ్లినా బ్రహ్మాండంగా ఈ సెంట్రల్ లైటింగ్‌గాని, సెంట్రల్ డివైడర్‌గాని మనకు కనబడుతుంది. అదే విధంగా స్మశాన వాటికలు నిర్మిస్తున్నాము. కూరగాయల మార్కెట్లు, చేపల మార్కెట్లు నిర్మిస్తున్నాము. ఇలా చాలా డైనమిక్‌గా మన రాష్ట్రంలో పనులు జరుగుతున్నాయి.

ఖైరతాబాద్ ఫ్లై ఓవర్‌మీద మనం చూసినట్లయితే ఒక మంచి వర్టికల్ గార్డెన్ మనకు కనబడుతుంది. కాని ఈ రోజు సుచిత్ర దగ్గరకాని, జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి దగ్గరగాని, లక్‌డీకాపూల్ దగ్గర కాని, ఎక్కడ వంద, రెండువందల జాగా దొరికినాగాని అక్కడ మంచిమంచి ఫౌంటెన్లు ఏర్పాటుచేసి, బ్యూటిఫికేషన్ చేస్తున్నారు. దానివలన నగరం అంతా చాలా అందంగా తయారవుతున్నది. ఫుట్‌పాత్‌లు వేయడం, మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో చెట్లు పెంచడం వంటి పనులు చాలా గొప్పగా జరుగుతున్నాయి.

చివరగా నేను మంత్రిగారికి ఒకటి, రెండు సూచనలు ఇవ్వాలనుకుంటున్నాను. మన నగరం ఐ.టి. వలన చాలా వేగంగా పెరుగుతున్నది. కేవలం మాదాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌కే పరిమితం చేయకుండా, వంద కిలోమీటర్ల రేడియస్‌లో నాలుగు శాటిలైట్ సిటీస్‌ని డెవలప్ చేయాలి. అది నల్గొండ కావచ్చు, మహబూబ్‌నగర్ కావచ్చు, సిద్దిపేట కావచ్చు, మెదక్‌కావచ్చు, లేదా సంగారెడ్డికావచ్చు. ఈ విధంగా

శాటిలైట్ సిటీస్‌ని క్రియేట్ చేసి, అక్కడ అన్ని వసతులతో పాటు, స్పీడ్ ట్రెయిన్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టం కూడా ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది. హైదరాబాద్ నగరం మీదన్ భారం పడకుండా ఉంటుందని సూచిస్తూ, అదే విధంగా నేడు మన దగ్గర 32, 34 అంతస్తుల భవనాల నిర్మాణం జరుగుతున్నది. మన దగ్గర మంత్రిగారు ఇప్పటికే డిజాస్టర్ మేనేజ్‌మెంటు విధానం ప్రవేశపెట్టారు. దానితోపాటు ఫైర్ ఫైటర్స్‌ని కూడా ఒకసారి చూసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రకృతి వైపరీత్యాలు లేనప్పటికీ, ప్రమాదాలు ఎప్పుడో ఒకసారి జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి, దానికి తగ్గట్లుగా ఈ ఫైర్ ఫైటర్స్ ఉండాలి. ఈ రోజు మాదాపూర్ ప్రాంతంలో ఎక్కువగా ట్రాఫిక్ జాం జరుగుతున్నది కాబట్టి, అక్కడ ఎమర్జెన్సీ లేన్ ఏర్పాటు చేయగలిగితే చాలా బాగుంటుందని మరొక సూచన చేస్తున్నాను.

చివరగా మరొక సూచన. మాసాబ్‌ట్యాంక్ దగ్గర ఫ్లై ఓవర్ ఎక్కినట్లయితే, రాజేంద్రనగర్ రోడ్ దగ్గర మనం దిగుతాము. అక్కడ దిగిన తరువాత ఎయిర్‌పోర్టుకి చేరుకునే పరిస్థితి ఇంతకుముందు ఉండేది. కాని నేడు అక్కడ చాల పెద్దపెద్ద ఫంక్షన్ హాల్స్, కన్వెన్షన్ సెంటర్లు రావడం వలన చాలా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పి.వి.నర్సింహారావు ఫ్లై ఓవర్‌ని ఎయిర్‌పోర్టు వరకు పొడిగించి, ఎలివేటెడ్ ఫ్లై ఓవర్‌ని నిర్మించినట్లయితే చాలా బాగుంటుందని సూచిస్తూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ మర్రి జనార్ధన్‌రెడ్డి (నాగర్ కర్నూల్):– అధ్యక్షా, పరిశ్రమలు మరియు వాణిజ్యం మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. Agriculture reflects our culture. Industrialisation moulds our civilization. వ్యవసాయం మన సంస్కృతి అయితే, పారిశ్రామికీకరణ మన నాగరికతను సూచిస్తుంది. వ్యవసాయం అభివృద్ధి జరిగితేనే మన పునాదులు గట్టిపడతాయి. పారిశ్రామికంగా అభివృద్ధి జరిగితేనే భవిష్యత్తు సుస్థిరంగా ఉంటుందని మన పెద్దలు చెప్పిన మాట సత్యం. మన ముఖ్యమంత్రిగారు ఒక విషయం చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ఈ దేశాన్ని ఎలా ముందుకు తీసుకుపోవాలి అనే విషయంలో సందిగ్ధం ఏర్పడింది. మనది వ్యావసాయిక దేశం. కాని ఆనాడు పారిశ్రామిక అభివృద్ధితోనే దేశం ముందుకు పోతుందనే ఒక అభిప్రాయం ఉండేది. అప్పటి కేంద్ర ప్రభుత్వం దేనికి ప్రాధాన్యం ఇవ్వాలో తెలియని స్థితిలో ఉంది. అందుకని మొదటి మరియు రెండవ పంచవర్ష ప్రణాళికకు మధ్య కొంత తేడా వచ్చింది. నేనీ విషయాన్ని ఇప్పుడు ఎందుకు చెబుతున్నానంటే స్వాతంత్ర్యం సంపాదించిన కొత్తలో భారతదేశ ప్రభుత్వం ఎదుర్కొన్న సందిగ్ధం ఆనాడు హైదరాబాద్ స్టేట్ ఎదుర్కొనలేదు. అప్పటి పాలకులు ముందుచూపుతో వ్యవసాయం మరియు పారిశ్రామిక అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ఫలితంగానే అప్పటి హైదరాబాద్ రాజ్యం ప్రపంచంలోనే ఒక సంపన్న దేశంగా వెలుగొందింది. ప్రజలు ఏదో ఒక పని చేసుకుంటూ, సుఖంగా బతికారు. అందుకే ఆంధ్రావాళ్లు హైదరాబాద్‌మీద పడి, విశాలాంధ్ర కొరకు కుట్ర చేశారు. అది వేరే విషయం. వివరాల్లోకి నేను పోదలచుకోలేదు.

నేను చెప్పదలచుకున్నది ఒకటే. తెలంగాణ ప్రాంతం మొదటినుండి పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందినటువంటి ప్రాంతం. నిజాం కాలంలో పారిశ్రామిక నగరాలలో హైదరాబాద్ ఒకటిగా పేరు తెచ్చుకున్నది. ఆజామాబాద్, సనత్‌నగర్, ముషీరాబాద్ వంటి చోట్ల పారిశ్రామిక వాడలు వెలసి, పెద్దపెద్ద పరిశ్రమలు ఏర్పాటయినాయి. హైదరాబాద్, వరంగల్, కాగజ్‌నగర్ వంటి ప్రాంతాలలో వందలాది చిన్నతరహా పరిశ్రమల స్థాపన జరిగింది. ఆజంజాహి కావచ్చు, ఆల్విన్ కావచ్చు, ప్రాగాటూల్స్ కావచ్చు, ఆస్‌బెస్టాస్ కావచ్చు, దక్కన్‌గ్లాస్ ఫ్యాక్టరీ, డిబిఆర్ మిల్, గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీ, హైదరాబాద్ ల్యామినేషన్ కావచ్చు, ఇవన్నీ కూడా 1947కి ముందు స్థాపించినవే. కాగజ్‌నగర్ పేపర్‌మిలు, నిజాం షుగర్ ఫ్యాక్టరీ, హెచ్‌ఎంటి, ఇలా వందలాది పరిశ్రమలు ఆనాడు ఉండేవి.

దేశంలో మరెక్కడా లేనటువంటి విధంగా నిజాం ప్రభుత్వంలో పరిశ్రమల స్థాపన జరిగింది.

పరిశ్రమలకు, ఇళ్లకు కరెంటు ఇవ్వడానికి గత ప్రభుత్వాల కాలంలో ఎంతో సమస్యగా ఉండేది. ఇది చరిత్ర. మొన్న భట్టిగారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో అనేక పరిశ్రములు నెలకొల్పాం, తెలంగాణ ప్రభుత్వం ఒక్క పారిశ్రామిక వాడ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. వాస్తవం ఏమిటంటే 1958కి ముందు తెలంగాణ పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం, మరల 2014 తరువాత మనం పారిశ్రామికంగా పుంజుకున్నదని ఈ సభాముఖంగా నేను తెలియజేసుకుంటున్నాను. కాంగ్రెస్ పార్టీ పుణ్యమా అని సమైక్య రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగలేదు. ఇంతకు ముందు నేను చెప్పిన పెద్ద పరిశ్రమలన్నీ మూసేశారు. నేడు అజంజాహి మిల్లు ఎక్కడుంది? ఆల్విన్ ఎక్కడా, ప్రాగా టూల్ ఎక్కడా, ఆస్‌బెస్టాస్ ఎక్కడా, దక్కన్ బటన్ ఫ్యాక్టరీ, దక్కన్ గ్లాస్ ఫ్యాక్టరీ ఎక్కడా? డిబిఆర్ మిలు, గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీ ఎక్కడా? ఇవన్నీ ఎవరి ఆధ్వర్యంలో మూతబడినాయి? కాంగ్రెస్ పార్టీ పుణ్యమే. పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం వలన, ఈ పరిశ్రమలన్నీ ధ్వంసం అయిపోయినాయి. ఆ మూతబడ్డ పరిశ్రమల భూములు ఆంధ్రా పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించి,పప్పుబెల్లాలు పంచినట్లు పంచారు. పెద్ద పరిశ్రమలతో పాటు, మధ్య, చిన్న తరహా పరిశ్రములు కూడా ప్రోత్సాహకాలు లేక, కుదేలైపోయినాయి. అటు వ్యవసాయం దెబ్బతిన్నది, ఇటు పారిశ్రామిక ప్రగతి కూడా కుంటుపడింది. అన్ని విధాల మన ప్రాంతం దివాలా తీసింది.

అలాంటి పరిస్థితిలో ఉన్న పారిశ్రామిక రంగాన్ని మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఐదేళ్ల తక్కువ సమయంలోనే చాలా గొప్పగా తీర్చి దిద్దారు. ఎంతో కష్టపడి, మధించి, చర్చలు జరిపి, రోజుల తరబడి మేధోమథనం చేసి టిఎస్ ఐపాస్ అనే ఒక చట్టం తీసుకురావడం జరిగింది. గతంలో పరిశ్రమల అనుమతి కావాలంటే గ్రామపంచాయతీ కార్యాలయం నుండి సెక్రటేరియట్ వరకు 57 చోట్ల అనుమతులు తీసుకోవలసి వచ్చేది. ప్రతి చోట చేయి తడపనిదే పని జరిగేది కాదు. ప్రతి శాఖ నుండి ఫైలు బయట పడాలంటే ఎంతో కష్టపడాల్సి వచ్చేది. అటు ఫ్యాక్షనిస్టులు, ఇటు రౌడీలు, రాజకీయ నాయకులకు, అధికారులకు డబ్బులు ముట్టచెప్పనిదే పనయ్యేది కాదు. ఈ గొడవంతా ఎందుకనుకుని పారిశ్రామికవేత్తలు అటు మద్రాసుకో ఇటు బెంగుళూరుకో వెళ్లిపోయేవారు. కాని నేడు మన ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యాలనే లక్ష్యంతో టిఎస్ ఐపాస్ అనే చట్టం తేవడం వల్ల, ఇక్కడ దళారీలకు, మధ్యవర్తులకు తావు లేకుండా పోయిందన్నారు. ఉదాహరణకు నేను మొన్నటి ఎన్నికల్లో మా ప్రాంతంలో తిరుగుతున్నాను. రమేష్ అనే ఒక వ్యక్తి ఆ సందర్భంగా నాకు పరిచయమయ్యాడు. నేను మిమ్మల్ని నాగర్‌కర్నూల్‌లో కొత్తగా చూస్తున్నాను అని అంటే, ఆయన చెప్పాడు ఇంతకుముందు నేను సెక్రటేరియట్‌లో పనిచేసేవాడినని. ఏం ఉద్యోగం అని నేను అడిగితే, ఏం లేదండి, ఎవరన్నా పారిశ్రామికవేత్తలు వస్తే, వారికి సంబంధించిన పనులు చేసి పెట్టి, ఫైల్స్ క్లియర్ చేయించి బతికేవాణ్ణి. కాని ఈ రోజు తెలంగాణ రాష్ట్రం వచ్చింది, టిఎస్ ఐ పాస్ చట్టం వచ్చింది. అందరూ ఆన్ లైన్లో అప్లయ్ చేసుకుంటున్నారు. అనుమతులు కూడా వారికి ఆన్‌లైన్‌లోనే దొరుకుతున్నాయి. మాలాంటి వాళ్లని ఎవరూ కలవడం లేదు. దళారి వ్యవస్థనే మొత్తం లేకుండా పోయింది. ఇదొక పెద్ద ఉదాహరణ. యావత్ తెలంగాణ రాష్ట్రం గర్వపడే విధంగా టిఎస్ ఐపాస్ చట్టం వచ్చింది.

3.40 మ. నేడు పెట్టుబడిదారులు ఎక్కడా తిరగాల్సిన అవసరం లేదు. దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోనే పర్మిషన్ వస్తుంది. ఒకవేళ పర్మిషన్ రాకపోతే, 16వ రోజు తరువాత పర్మిషన్ వచ్చినట్లుగానే భావించే పద్ధతిని తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చింది. దేశంలోని 29రాష్ట్రాల్లో మనది 29వ రాష్ట్రం. మన రాష్ట్రం కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైనప్పటికీ భారతదేశానికి ఒక మదర్ స్టేట్‌గా ఉన్నందుకు నేను ఒక తెలంగాణ బిడ్డగా, తెలంగాణ నాయకునిగా చాలా గర్వపడుతున్నాను.

ఈరోజు ఏ ఉదాహరణ తీసుకోవాలన్నా మొదటగా మిషన్ భగీరథ ఏ విధంగా అమలు చేస్తున్నారు, ఇరిగేషన్ వంటి సంక్షేమ పథకాల గురించి తెలంగాణ రాష్ట్రం మదర్

స్టేట్ అయ్యిందంటే, ఇది ఒక అంకుఠ దీక్షతో అయ్యింది. తప్ప వేరే విధంగా కాదని సెల్ఫ్ సర్టిఫికేట్ అన్ని ప్రాంతాల్లో ముందుకు తీసుకువెళుతున్నారు. గతంలో ఫ్యాక్టరీలు పెట్టాలంటే, కరెంటు, నీళ్ల ఉండేవి కాదు. విపరీతమైన ఇబ్బందులు ఉండేవి. నేనొక పారిశ్రామికవేత్తను. గతంలో కరెంటు కావాలంటే ఇందిరాపార్కు ముందు, విద్యుత్తు సౌధ ముందు ధర్నాలు చేసేవాళ్లం. అయ్యా మేము వ్యాపారాలు చేసుకోవాలి మాకు కరెంటు ఇవ్వండని అంటే పట్టించుకునే నాధుడు ఆరోజు లేడు. మాకు 24గంటల కరెంటు వద్దు, 12 గంటల కరెంటు చాలని మొన్న రాజగోపాలరెడ్డి గారు ఒక మాట మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 6 సంవత్సరాల్లో ఈ పరిస్థితి ఉంటుందని నేను ఊహించలేదు. కరెంటు కావాలని కొట్లాడిన ప్రాంతంలో కరెంటు ఎక్కువైంది, కరెంటు మాకు వద్దు అనే విధంగా ఉంది. దీక్షతో పారిశ్రామిక రంగాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి, ఏ విధమైన మౌలిక వసతులు కల్పిస్తే రాష్ట్రం ముందుకు పోతుందనే విషయాన్ని గమనించిన ముఖ్యమంత్రిగారు విద్యుత్తు, టిఎస్ఐపాస్, రైతాంగం విషయంలో ఒక ప్రధానమైన పాత్రను పోషించగలిగాం. గతంలో ఐదు నుండి ఆరు రోజులు పవర్ హాలీడేస్ ఉండేవి. తెలంగాణలో పవర్ హాలీడేస్ పెట్టి రకరకాలుగా ఇబ్బంది పెట్టిన రోజులు చూశాము. ఈరోజు ఏ ఒక్కపారిశ్రామికవేత్త ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో 24 గంటల విద్యుత్తును ఇవ్వడం జరుగుతున్నది. మిషన్ భగీరథ ద్వారా ఫ్యాక్టరీలకు నీళ్ల ఇవ్వడం వల్ల ఎంతోమంది పారిశ్రామికవేత్తలు ఈరోజు మన రాష్ట్రం వైపు చూస్తున్నారు. టి.ఎస్.ఐపాస్ చట్టం ద్వారా ఇప్పటికే 12,427 పరిశ్రమలు అనుమతులు పొందాయి. రూ.2,04,000కోట్లు రాష్ట్రానికి పెట్టుబడుల రూపంలో వచ్చాయి. సుమారు 14 నుండి 15 లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభ్యమయ్యాయి. ఫుడ్ ప్రాసెసింగ్, ఐటి, ఫార్మా, పవర్, ప్లాస్టిక్, గ్రానైట్, స్టోన్ క్రషింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, పేపర్, ప్రింటింగ్, టెక్స్‌టైల్స్, సిమెంటు, ఏరోస్పేస్, సోలార్, ఆటోమొబైల్ వంటి రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం అనేది చాలా సంతోషకరమైన విషయం. అతి పెద్ద ఫార్మాసిటీ మన రాష్ట్రంలో నిర్మించబడుతోంది. గుజరాత్‌కే ఒక కొలమానంగా మారబోతోంది. నేనొక వస్త్ర వ్యాపారిని. నేనెప్పుడు సూరత్ వెళ్లినా, మీ వద్ద టెక్స్‌టైల్ పరిశ్రమ బాగుంది. మీ టెక్స్‌టైల్ పార్కులో నేనొక పరిశ్రమ నెలకొల్పాలని నాకు ఉందని వారు చెప్పిన సందర్భాలు ఉన్నాయి. 2014 సంవత్సరం అంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 20 శాతం మాత్రమే పారిశ్రామికాభివృద్ధి రేటు ఉండేది. 2018-2019 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 79 శాతం పారిశ్రామికాభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో నమోదు అయ్యింది.

గతంలో పారిశ్రామికవేత్తలు అంటే, పెద్ద కులాల్లో పుట్టి, ఆర్థికంగా ఎదిగినవారే అని ఉండేది. ప్రస్తుతం ఆ విధంగా కాకుండా సమాజంలో అత్యంత పేదరికం అనుభవిస్తున్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వం టిఎస్‌ప్రైడ్, టిఎస్‌ప్రైమ్, టిఇటి వంటి పథకాలను తీసుకుని వచ్చి వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తున్నందున 6వేల మందికి పైగా ఎస్సీ, ఎస్టీలు పారిశ్రామికవేత్తలుగా మారడం అనేది తెలంగాణ రాష్ట్రం సాధించిన గొప్ప విజయంగా తెలియజేస్తున్నాను. సమైఖ్యాంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలోని పరిశ్రమల స్థాపన కోసం భూములు కేటాయించారు. కానీ, ఫ్యాక్టరీలు తెరువబడలేదు. పరిశ్రమలు స్థాపించని భూమిని ప్రభుత్వాధీనం చేసుకుని అమ్మడం వలన ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వచ్చింది. వ్యవసాయం మరియు పారిశ్రామిక రంగాలను అనుసంధానం చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుంది. పెద్ద ఎత్తున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు పూనుకుంది. గౌరవ మంత్రిగారిని నేను ఒకటే కోరుతున్నాను. మన రాష్ట్రంలో ముడి సరకుల వస్తువులుగా మార్చే యూనిట్లను మండల స్థాయిలో స్థాపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తే, ఇటు హైదరాబాదు నగరంలోనే కాకుండా గ్రామాల్లో కూడా పరిశ్రమలను స్థాపించడం ద్వారా ఎంతో మందికి ఉపాధి కలుగుతుందనేది నా ప్రధాన ఉద్దేశం. అదే విధంగా మార్కెట్‌లో వినియోగదారులకు సరకులు నాణ్యమైన ధరలకు లభిస్తాయి. ఇతర ప్రాంతాల నుండి సరకులు దిగుబడి చేసుకోవాల్సిన పరిస్థితి మన రాష్ట్రానికి రాకపోవచ్చు. రాష్ట్రంలో

పారిశ్రామికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న మంత్రిగారికి రెండు మూడు సూచనలు చేయాలని అనుకున్నాను. డిక్కీ సంస్థ ద్వారా దళితులకు అందుతున్న సహాయ సహకారాల్లో ప్రభుత్వం పారిశ్రామికంగా అన్ని విధాలుగా ఎదిగే విధంగా చేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. పూర్తి స్థాయిలో హరితహారం కార్యక్రమం కొనసాగించే విధంగా చట్టాన్ని తీసుకురావాలని, తెలంగాణలోని ఏప్రాంతం ఏ పరిశ్రమకు అనుకూలంగా ఉంటుందో, ఆయా పరిశ్రమలను పారిశ్రామికవేత్తలు ఏర్పరచే విధంగా ప్రభుత్వం కృషిచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మా పాలమూరు జిల్లా కేంద్రం అయ్యింది. నాగర్‌కర్నూలు జిల్లా వెనుకబడిన జిల్లా కాబట్టి, మా ప్రాంతంలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎమ్. సంజయ్ (జగిత్యాల):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా ఎన్నో పర్యాటక కేంద్రాలను ఏర్పాటు చేశారు. హోటళ్లలో భోజనాలు, రవాణా ప్యాకేజీలు, విహారానికి పడవలు, టూరిజం ఏర్పాట్లు చేయడంలో తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ముందు ఉంది. యాంత్రిక యుగంలో చిన్న చిన్న కుటుంబాలుగా ఎక్కడెక్కడో జీవిస్తున్న సమయంలో అందరూ మళ్లీ కలవాలంటే, కొన్ని టూరిజం ప్రాంతాలు ఉండాలి. ప్రభుత్వం నిర్వహిస్తున్న కడెంలోని కాటేజీలకు పది కుటుంబాలను తీసుకుని వెళ్లడం జరిగింది. ఈనాటి యాంత్రిక యుగంలో మానసిక ఉల్లాసం ఉండాలన్నా, కుటుంబాలు కలిసి తిరగాలన్నా టూరిజం వ్యవస్థ అవసరం ఎంతైనా ఉంది. టూరిజం ద్వారా ఎన్నో దేశాలు అభివృద్ధి చెందుతున్నాయి. చాలా మందికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తున్నాయి. కాబట్టి, ఈ టూరిజం వ్యవస్థను ఇప్పటికే బలోపేతం చేస్తున్నారు. ఇంకా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

3.50 మ. నేను జగిత్యాల నియోజవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నాను. జగిత్యాల పేరు ఒకఖిలా పేరు నుంచి వచ్చింది. కులికుతుబ్‌షా 400 సంవత్సరాల క్రితం జగిత్యాలలో ఒక నక్షత్ర ఆకారంలో ఇద్దరి ఫ్రెంచ్ ఆర్కిటెక్చర్స్ అయిన జాక్ అండ్ టెల్‌లను పిలచి అక్కడ పెద్ద ఖిలా ఏర్పాటు చేశారు. ఆ పేరు మీదనే జగిత్యాల పేరు ఏర్పడింది. ఆ ఖిలా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆగస్టు15, జనవరి26 దినోత్సవాలు అక్కడే జరుపుతున్నాము. గోల్కొండ ఖిలాలో ఏ విధంగా అయితే ముఖ్యమంత్రిగారు జెండా ఎగరవేస్తున్నారో అదే విధంగా జగిత్యాల ఖిలాలో జెండా ఎగరవేయడం జరుగుతున్నది. జగిత్యాల ఖిలా చాలా పెద్దది. గతంలో కేటీఆర్‌గారు ఆ ఖిలాను చూసి ట్వీట్ చేయడం జరిగింది. అది చాలా అందమైన ఖిలా. అది నిర్లక్ష్యానికి గురైంది. దానిపైన దృష్టి పెట్టాలి. జగిత్యాల ఆదిలాబాద్ జిల్లాలు కలిసే ఉంటాయి. గోదావరి నది మధ్యలో ఉంటుంది. మాజీ పార్లమెంట్ సభ్యురాలు కవితగారు ఆదిలాబాద్ తెలంగాణ కాశ్మీరం అని అనేవారు. ఆ పక్కన నా నియోజకవర్గం గోదావరి పక్కన బీర్‌పూర్ మండలం రోలవరం ప్రాజెక్టులు వంటివన్నీ ఉంటాయి. అది అటవి ప్రాంతం. ముఖ్యమంత్రిగారు చెట్లు పెంచాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత అక్కడ రికార్డు అయి ఉన్నది. అక్కడ ఎకో టూరిజాన్ని డెవలప్ చేయాలి. ముఖ్యమంత్రిగారు అక్కడ రోలవరం ప్రాజెక్టును మంజూరు చేశారు. అక్కడ బోటింగ్ వంటివి ఏర్పాటు చేసి టూరిజాన్ని డెవలప్ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

తెలంగాణ సంస్కృతి విషయానికి వస్తే గతంలో పూర్తిగా ఉమ్మడి పాలనలో అణగదొక్కబడింది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు గొప్ప కవి, సాహిత్యంపైన ఎంతో మక్కువ ఉన్నవారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 60ఏళ్ల కల నెరవేరింది. ప్రపంచ తెలుగు మహాసభలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి అందరూ అబ్బురపడే విధంగా ఆంధ్రులు అసూయపడే విధంగా ఎంతో గొప్పగా నిర్వహించుకున్న సంగతి మనందరికి తెలుసు. ఏ తారతమ్యం లేకుండా ఆంధ్ర కవులను కూడా పిలచి హైదరాబాదులో సన్మానించుకోవడం జరిగింది. హైదరాబాద్‌లో మాత్రమే కాకుండా జిల్లా, మండల కేంద్రాలలో ప్రతి చోట తెలుగు మహాసభలను

నిర్వహించుకోవడం జరిగింది. జానపద కళలు గిరిజన కళలు,సాహిత్యం, కవిత్వం, శాస్త్రీయం, చిత్రలేఖనం, నాటకాలు వంటివన్నీ తెలంగాణలో ప్రాచుర్యం చేశారు. జగిత్యాల జిల్లాలో గుస్సాడి అనే నృత్యం ఉంటుంది. గోండులు గిరిజనులు ఆడుతూ, పాడుతూ ఉంటారు. వాళ్లు చాల బీద స్థితిలో ఉంటారు. వాళ్లు నెమలి ఈకలు పెట్టుకుని వస్తే రూ.3000 నుంచి రూ.5000లు ఇస్తారు. దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల నియోజవర్గానికి లక్ష రూపాయలు కేటాయిస్తే, నాలుగు గ్రామాలకు సుమారు రూ.25000లు ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొట్టమెదటగా గుస్సాడి నృత్య కళాకారులకు నా చేతుల మీద అందించే భాగ్యం కల్పించిన ముఖ్యమంత్రిగారికి, టూరిజం, క్రీడల శాఖ మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో గిరిజన కళలను, బతుకమ్మ పండుగ, బోనాలు పండుగలను ఎన్నడూ పట్టించుకోలేదు, నేడు వీటన్నింటిని గొప్పగా నిర్వహించుకుంటున్నాము. రాష్ట్రీయ పండుగగా బతుకమ్మ, బోనాల పండుగను గుర్తించడం జరిగింది.

మైనారిటీ సోదరులు, క్రైస్తవ సోదరుల పండుగలను కూడా రాష్ట్రంలో చాలా గొప్పగా జరుపుతున్నాము. ఇంతకు ముందు చెప్పినట్లు జగిత్యాలలో కులికుతుబ్‌షా గారు కట్టించిన ఫోర్ట్‌లో కవితగారు మేమందరం కలిసి ఒక ముషాయిరాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రకంగా ఏన్నో కార్యక్రమాలు చేశాము. కళాకారులకు ఇప్పటికే రూ.1500లు చొప్పున 3750 మందికి పెన్షన్ ఇస్తున్నాము. ఇంకా కొంతమంది తెలంగాణ కళాకారులు మరుగునపడి ఉన్నారు. వాళ్లకు కూడా కొంత ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. జగిత్యాలలో టౌన్ హాల్ కట్టి 25 సంవత్సరాల అవుతున్నది అది పూర్తిగా మూలపడిపోయింది. దానికి గౌరవ మంత్రివర్యులు కేటిఆర్‌గారు మున్సిపల్ ఫండ్ నుంచి కోటి రూపాయలు మంజూరు చేస్తే దానితో రెనోవేషన్ చేశాము. ఆ హాలు 1500మంది కూర్చునే విధంగా ఉన్నది. జగిత్యాల జిల్లా కేంద్రానికి నడిఒడ్డున ఉంటుంది కాబట్టి దానిని ఒక కళాక్షేత్రంగా తీర్చిదిద్దితే బాగుంటుంది. జగిత్యాల జిల్లా చుట్టూ ఏడు జిల్లాలకు సెంటర్‌గా ఉంటుంది. ఎక్కడా అంత పెద్ద హాల్ లేదు. దాని కోసం కొంత అదనపు నిధులు ఇచ్చి కళాక్షేత్రంగా తీర్చిదిద్దాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

నేను డాక్టరుగా కొన్ని విషయాలు చెబుతాను. ఇంతకు ముందు కరోనా విషయంలో చాలా మంది భయపడుతున్నారు. నిన్న ముఖ్యమంత్రిగారు కూడా మీడియా కొంత సంయమనం పాటించాలని ప్రెస్ మీట్‌లో చెప్పారు. జగిత్యాల విషయం కూడా ప్రస్తావించారు. దాదాపు పది రోజు క్రితం జగిత్యాలలో ఒక సస్పెక్ట్ కేసు వస్తే వెంటనే నేను ఇక్కడ నుంచి ఆర్ఎంఓతో మాట్లాడారు, పిఆర్ఓ శ్రీహరి అని ఉంటారు ఆయనకు చెప్పగానే వెంటనే అడ్మిట్ చేసుకున్నారు. ఆ వ్యక్తికి నెగిటివ్ అని రిపోర్టులో తేలింది. గౌరవ మంత్రివర్యులు ఈటల రాజేందర్‌గారితో ఆ విషయాన్ని తెలియజేయడం జరిగింది. నిన్న కూడా జగిత్యాల నుంచి కరోనా కేసు అని చెప్పి మీడియాలో వచ్చింది. అది చూసి సార్ ఇలాంటివి అనవసరంగా ప్రసారం చేయవద్దు అన్నారు. రిపోర్టర్లు అనవసరంగా ప్రజలను భయభ్రాంతులను చేయవద్దని అన్నారు.దానిపైన గౌరవ ముఖ్యమంత్రిగారు కఠినంగా ఉన్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి కానీ భయభ్రాంతులను చేయవద్దు. నిన్న కౌన్సిల్‌లో సభ్యులు మాట్లాడుతూ, శానిటైజర్స్ లేవు, మాస్కులు లేవు అని అన్నారు. శానిటైజర్స్‌లో ఉండేది కొంత క్లోరైడ్ లేదా అల్కాహాల్ మాత్రమే. స్పిరిట్ ఏ షాపులోకి వెళ్లినా దొరుకుతుంది. అంతేకానీ శానిటైజర్ అని కలర్ కలర్ డబ్బాల కోసం ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. ఎన్–95 మాస్కులు ఖర్చు ఎక్కువగా ఉంటాయి. వాటి అవసరం కూడా ప్రజలకు లేదు, పేషెంట్లకు మాస్కులు పెట్టాలి. డాక్టర్లతో నేను మాట్లాడితే మాస్కులు పెట్టడం వల్ల వాళ్లకు బ్రీతింగ్ ప్రాబ్లమ్ ఎక్కువగా అవుతుందని అంటున్నారు. వీలైనంత వరకు రెండు ఫీట్ల దూరాన్ని పాటించాలి. మాస్కులు కావాలంటే క్లాత్‌తో కుట్టించుకోవచ్చు.

రాజాసింగ్‌గారు డాక్టర్ల గురించి కామెంట్ చేశారు. కొంతమంది డాకర్లు, హాస్పిటల్స్ కమర్షియల్‌గా ఉండవచ్చు. నేను ఒక డాక్టరుగా ఐఎమ్ఏ అధ్యక్షునిగా 5 సంవత్సరాలు ఉన్నాను. రాష్ట్రస్థాయిలో నేను ఎన్నో పదవులు చేశాను కాబట్టి జనరలైజ్ చేయవద్దని చెబుతున్నాను. రోగం వచ్చినప్పుడు డాక్టరు దేవుడిలాగ కనపడుతాడు. బిల్లు కట్టమంటే దయ్యంలాగ కనపడుతాడు. కొంత మంది డాక్టర్లు ఫీజు ఎక్కువగా తీసుకుంటున్న మాట వాస్తవమే. అందరూ అలా ఉండరు. సేవ చేసే వాళ్లు కూడా ఉన్నారు. నేను ఈ రోజు ఈ స్థానంలో కూర్చున్నానంటే గౌరవ ముఖ్యమంత్రిగారు కేసీఆర్‌గారు నేను డాక్టరును కాబట్టే టికెట్ ఇచ్చారు. డాక్టర్లను ఎంకరేజ్ చేస్తే మరింత ఎక్కువ సేవ చేస్తారని తెలియజేస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- దయచేసి గౌరవ సభ్యులకు విజ్ఞప్తి. ఇప్పుడు సమయం నాలుగు గంటలు అవుతున్నది. ఇంకా ఐదారుగురు గౌరవ సభ్యులు మాట్లాడాల్సి ఉన్నది. 25 డిమాండ్లపైన 11మంది మంత్రులు సమాధానం ఇవ్వాలి. కాబట్టి సమయాన్ని దృష్టిలో పెట్టుకుని, సమయాన్ని కుదింపు చేసుకుని 5 నిమిషాల్లో మీరు ఏ సబ్జెక్టు మాట్లాడదలచుకున్నారో స్పష్టంగా పూర్తి చేయండి.

శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం):- అధ్యక్షా, నేను మున్సిపాలిటీ మరియు పట్టణాభివృద్ధి విషయం మీద మాట్లాడాలనుకుంటున్నాను. 2019 మున్సిపల్ చట్టం తీసుకువచ్చిన ఘనత గౌరవ పెద్దలు రాష్ట్ర అభివృద్ధి నేత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి, మున్సిపల్ మంత్రి అయిన కేటీఆర్‌గారికి దక్కింది. 1965వ సంవత్సరంలో ఈ చట్టం వచ్చింది. అంటే సుమారు 55 సంవత్సరాలు అవుతున్నది. ఇప్పటి వరకు ఎటువంటి కొత్త చట్టం తీసుకుని రాలేదు. కార్పోరేషన్లకు సంబంధించిన చట్టం 1994వ సంవత్సరంలో 1965 సంవత్సరంలో రావడం జరిగింది. కొత్తగా నూతన చట్టం తీసుకుని వచ్చిన ఘనత కేసీఆర్‌గారికి దక్కింది.

4.00 సా. ఇటువంటి ఆలోచన రావడానికి కారణం మేధావులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు సంక్షేమ సంఘాలతో జరిపిన అనేక సమావేశాలే ఇందుకు బీజం వేశాయి. ఈ సమావేశాల్లో అనేక విషయాలు చర్చించి, ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి గారికి దక్కుతుంది. దీనికి రూపకల్పన చేసిన తరువాత బడ్జెట్‌లో ఎప్పుడూ లేని విధంగా రూ.12,232కోట్లు కేటాయించడం ఒక గొప్ప విషయంగా నేను మనవి చేస్తున్నాను. దీనికోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. ఇలా ఎన్ని కార్యక్రమాలు చేసినా అక్కడక్కడా కొన్ని లొసుగులు ఉంటాయి. దానివలన ఇబ్బందులు ఏర్పడి, అభివృద్ధి సాధించే విషయంలో ముందుకు పోలేనటువంటి పరిస్థితులు ఎదురవుతాయి. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు క్రింది స్థాయి సిబ్బంది ఎవరైనా అవకతవకలు చేసినట్లయితే కఠినమైన చర్యలు తీసుకునేటట్లు కలెక్టర్‌కి అధికారాలు ఇచ్చే విధంగా ఈ చట్టంలో పొందుపరచబడింది.

ముఖ్యంగా నేను మనవి చేసేది ఏమిటంటే, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఆలోచనతో, 100 గజాల లోపు స్థలం ఉన్న వారికి ఉచితంగా ఇల్లు కట్టుకోవడానికి 15 రోజుల్లో అనుమతి ఇచ్చే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగింది. అలాగే 150 గజాలు ఉన్న స్థలాలకు ప్రభుత్వం వంద రూపాయలు ట్యాక్స్ రూపంలో కట్టించుకుని అనుమతి ఇవ్వడం జరుగుతున్నది. ఈ చట్టం వలన అన్ని గ్రామాలకు కలిపి వారికి ఒక మున్సిపాలిటీ తయారైనది. 140 మున్సిపాలిటీలలో పాతవి కొన్ని కొత్త మున్సిపాలిటీలుగా మార్పు చెందడం జరిగింది. టౌన్ ప్రకారంగా గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా చేయడం జరిగింది. వీటికి తగిన సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. దీంట్లో పనిచేసే సిబ్బంది చాలా తక్కువగా ఉంది కాబట్టి తొందరగా ప్రభుత్వం ఆర్డర్స్ ఇచ్చి, కొత్త సిబ్బందిని అపాయింట్ చేసుకుని పారిశుధ్యం విషయంలో చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. ఒక ప్రణాళిక లేకుండా ఈరోజు మున్సిపాలిటీలు ఉన్నాయి. డిటేయిల్డ్ ప్రాజెక్ట్

రిపోర్ట్(డిపిఆర్) అనేది ప్రతి ఒక్క మున్సిపాలిటీకి ఇచ్చి, ఒక ప్రణాళికబద్ధంగా రూపకల్పన చేసినట్లయితే రాబోయే 5 సంవత్సరాలలో బ్రహ్మాండమైన మున్సిపాలిటీలు తయారవుతాయి. కాబట్టి మంత్రి గారు ఆదేశాలు ఇవ్వవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో 40 రోజులపాటు పల్లె ప్రగతి అవగాహన చైతన్య కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. పట్టణ ప్రగతి కార్యక్రమం క్రింద కేటీఆర్ గారు అన్ని జిల్లాలకు సంబంధించిన మున్సిపాలిటీలలో పది రోజులు సందర్శించడం జరిగింది కాబట్టి వాటిపై అవగాహన ఉంటుంది. అలాగే ఈ కార్యక్రమాన్ని మరొక పది రోజులపాటు పొడిగించి దానిని కంటిన్యూ చేయాలని నేను కోరుతున్నాను. మిషన్ భగీరథకు సంబంధించి 38 మున్సిపాలిటీలకు మంచినీటి విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. కాబట్టి వచ్చే వేసవికాలం వరకు రిపేరులో ఉన్న ఆ పైప్‌లెన్స్ అన్ని పూర్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కమ్యూనిటీలు గ్రామ కమిటీలుగా చేసుకోవడం జరిగింది. ఒక్కొక్క వార్డుకు 60 మందిని నియమించుకోవడం జరిగింది. కాబట్టి వారందరితోపాటు సంక్షేమ సంఘాలను కూడా ఉపయోగించుకుని అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేసే బాధ్యత మనందరి మీద ఉంది.

నేను ఒక్కటే అడుగుతున్నాను. మున్సిపాలిటీలలో ఇరిగేషన్‌కు సంబంధించిన ట్యాంకులు పేరుకు మాత్రమే ఉన్నాయి కాని చెరువు కట్టలు, కుంటలు ఎక్కడా లేనటువంటి సందర్భాలున్నాయి. కొంతమంది బిల్డింగ్స్ కట్టుకుందామంటే అక్కడ కొంత ఇబ్బందిగా ఉన్న సందర్భాలున్నాయి. ఎందుకంటే, ప్రభుత్వ భూములు లేని చోట ఎఫ్‌టిఎల్ గాని లేకపోతే బఫర్ జోన్‌గా ప్రకటించడం వంటి కార్యక్రమం ఏర్పాటు చేసుకుని, అటువంటి వాటికి అనుమతి లేకుండా భవనాలు నిర్మించుకోలేని పరిస్థితి ఉన్నది. ఎందుకంటే వాస్తవంగా అక్కడ నీరు నిలిచినా, లేక ఎఫ్‌టిఎల్ ఉన్నా అలాంటి వాటికి ప్రభుత్వం అనుమతి ఇవ్వకున్నా నడుస్తుంది. ఎందుకంటే రూల్స్ అలా ఉన్నాయి. ప్లెయిన్‌గా ఉన్న స్థలాలను భవన నిర్మాణాలకు లేదా మున్సిపాలిటీకి గాని కేటాయించుకోవడానికి అవకాశం కల్పించాలని మంత్రిగారిని నేను కోరుతున్నాను.

మున్సిపాలిటీ కార్యక్రమాలకు సంబంధించి రంగారెడ్డి జిల్లాలో 12 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్‌లు ఉన్నాయి. సిటీ ఆవరణలో ఉన్న మున్సిపాలిటీలలో జనాభా పెరిగిపోతుంది కాబట్టి మౌలిక సదుపాయాలు పెంచుకునే బాధ్యత అందరి మీద ఉన్నది. కాబట్టి ప్రభుత్వం దానికోసం అత్యధిక నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలి. గౌరవ కేటీఆర్ గారు మంత్రిగా అన్ని మున్సిపాలిటీలకు నిధులు గత నాలుగు సంవత్సరాలుగా ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా ఈ బడ్జెట్‌లో కూడా ఆ అంశాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ శాశ్వత భవనాలు, పరిపాలన నిర్వహణకు మరియు మిగతా సమస్యలను పరిష్కరించడం కోసం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే వివిధ కమ్యూనిటీస్ వాళ్లు కొన్ని కార్యక్రమాలు చేస్తున్న సందర్భంలో వారికోసం నగర శివార్లలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఉన్న చోట వారికి సౌలభ్యం కల్పించాలి. ఉదాహరణకు మురికి వాడలలో చాలా వరకు పందుల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అన్ని మున్సిపాలిటీలకు ఇది పెద్ద సమస్యగా తయారైంది. ఇప్పుడు వచ్చిన కరోనా వైరస్ వల్ల గాని, లేకపోతే ప్లేగు వంటి వ్యాధులు వచ్చే పరిస్థితులు ఉంటాయి కాబట్టి ప్రభుత్వ స్థలాలు ఎక్కడ అందుబాటులో ఉంటే, వాటిని వారికి కేటాయించి ఆ పందుల బెడద లేకుండా చూడాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఇక్కడ ఉన్న ఆసుపత్రులకు గాని, పశు సంరక్షణకు సంబంధించి గాని ఆధునిక పద్ధతిలో ప్రభుత్వం కార్యక్రమాలు తీసుకోవలసి ఉన్నది. ఎందుకంటే మున్సిపాలిటీ విస్తీర్ణం పెరుగుతుంది కాబట్టి అన్ని వసతులు కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మొన్ననే చీఫ్ సెక్రటరీ గారు, ప్రిన్సిపల్ సెక్రటరీ గారు పట్టణ ప్రగతి కార్యక్రమం కోసం ఇబ్రహీంపట్నం వచ్చి, అక్కడ ఆసుపత్రిని విజిట్ చేశారు. రోజుకు 300 మంది పేషెంట్లు ఓపికి రావడం జరుగుతోంది. కాని అక్కడ మాత్రం సరైన మౌలిక వసతులు లేవు. ఈ ప్రాంతం నగర హెడ్ క్వార్టర్‌లో ఉంది కాబట్టి అక్కడ డయాలసిస్ మరియు ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు త్వరలో మంజూరు చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. హైదరాబాద్ జిహెచ్ఎంసిలో ఉన్న మురుగు నీరు అంతా కూడా మా పట్టణం మీదుగా పోతూ ఉంటుంది. 3 సంవత్సరాల క్రితం కేటీఆర్ గారు బ్రహ్మాండమైన నిర్ణయం తీసుకుని, హెచ్ఎండిఏ ద్వారా రూ.14 కోట్లను మంజూరు చేసినందువల్ల నేడు ఆ మురుగు నీరు తక్కువై, రెండున్నర కిలోమీటర్ల వరకే పరిమితం కావడం జరిగింది. ఇంకా రెండున్నర కిలోమీటర్లు మూసీలోకి వెళ్లడానికి అవకాశం ఉంది కాబట్టి మరొక రూ.14 కోట్లు మంజూరు చేసినట్లయితే దోమల బెడద నుండి గాని, దుర్వాసన గాని రాకుండా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారందరు కూడా క్షేమంగా ఉంటారు. కాబట్టి ఆ నిధులు వెంటనే మంజూరు చేయాలని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

4.10 సా. మా నియోజకవర్గంలో త్వరలో ఫార్మాసిటీ రాబోతుంది. ఐటి పరిశ్రమలు, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు రాబోతున్నాయి. ఈ నియోజకవర్గాల్లో ఉన్న మున్సిపాటీలకు అత్యధికంగా ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా రాబోయే కాలంలో ప్రతి ఒక్క శాఖకు సంబంధించిన కార్యక్రమాల్లో నియోజకవర్గాలకు సంబంధించినవే కాకుండా 140 మున్సిపాలిటీలకు కూడా అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మరొక్కసారి మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ (నిజామాబాద్ (రూరల్)):- అధ్యక్ష, రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్ మరియు మిషన్ భగీరథ డిమాండ్స్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇది నాకు చాలా ఇష్టమైన సబ్జెక్టు. ఎందుకంటే 1981వ సంవత్సరంలో నేను మా గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొబడ్డాను. అప్పుడు నాతోపాటు చాలా మంది సర్పంచ్‌లు ఉండేవారు. మాది చాలా మారుమూల ప్రాంతం. మా గ్రామపంచాయతీలో కనీసం మూడు, నాలుగు గ్రామాలు ఉండేవి. అప్పుడు నిధులు కూడా అరకొరగా ఉండేవి. కొద్దిగా చురుగ్గా ఉన్న సర్పంచ్‌లు ప్రభుత్వం ద్వారానో, ఎమ్మెల్యే ద్వారానో డబ్బులు తీసుకువచ్చి ఆ గ్రామాన్ని అభివృద్ధి చేసేవారు. కానీ ఇన్‌యాక్టీవ్ సర్పంచ్‌లు ఉన్న గ్రామాలు అభివృద్ధిలో వెనుకబడి ఉండేవి. ఆ గ్రామాన్ని అందరి సహకారంతో అభివృద్ధి పరచడం జరిగింది. తరువాత ప్రభుత్వాలు మారుతూ వస్తున్నాయి. వస్తున్న నిధులను సక్రమంగా వాడుకునే విధానాన్ని ఏ ప్రభుత్వాలు గాని, మంత్రులు సూచించిన దాఖలాలు లేవు. ఒకవేళ సూచించినా ఆ గమనంలో డంప్‌యార్డ్స్, గ్రేవ్‌యార్డ్స్, డ్రైనేజీ, రోడ్లు, సీసీ రోడ్లు చాలా తక్కువగా ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు వచ్చే నిధులే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిధులు సమకూర్చి గ్రామాలకు అందించడం జరుగుతున్నది. అంతేకాకుండా, గ్రామ పంచాయతీ చట్టాన్ని కూడా మార్చి సర్పంచ్‌లు విధుల నిర్వహణలో విఫలమైతే కఠినమైన చర్యలు తీసుకునే విధంగా చట్టాన్ని తీసుకురావడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాక ముందు 8368 గ్రామ పంచాయతీలు మాత్రమే ఉండేది. ఆ తరువాత గ్రామం కింద ఉన్న తండాను, హామ్లెట్ వెళ్లకపోతుండేది. కానీ ముఖ్యమంత్రిగారి యొక్క ఆదేశం వల్ల 8368 పాత గ్రామపంచాయతీలకు అదనంగా మరో 4383 గ్రామ పంచాయతీలు అదనంగా ఏర్పాటు చేయడం వల్ల 14వ ఫైనాన్స్ కమిషన్ నిధులు కానీ, స్టేట్ ఫైనాన్స్ నిధులు పూర్తిగా ఐదు సంవత్సరాలకు 1390కోట్ల రూపాయలు విడుదల చేస్తున్న సందర్భంలో, మొదటి సంవత్సరానికి 270కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు విడుదల చేయడమే జరిగింది. గ్రామ పంచాయతీలకు కావాల్సిన ట్రాక్టర్లు, ట్యాంకర్, ట్రాలీ మొదలైనవి కొనుగోలు చేసి హరిత హారం ద్వారా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు.

కనీసం 80శాతం చెట్లు బతికి ఉండేటట్లుగా చర్యలు తీసుకుంటున్నారు.

ఉదాహరణకు నా నియోజకవర్గంలో ఒక గ్రామానికి కలెక్టర్‌గారు వెళుతున్నారని తెలిసింది. కలెక్టర్ వెళ్లలేదు. కానీ, ఆదరాబాదరాగా ఆ గ్రామ సర్పంచ్ సిబ్బంది అందుబాటులో లేకపోతే స్వయంగా తానే ట్రాక్టర్ నడిపించుకుంటూ ట్రాలీ తీసుకెళ్లి చెట్లకు నీళ్లు నింపాడు. కారణం ఏమంటే సస్పెండ్ చేస్తారనే భయం. అలాంటి వాతావరణం గతంలో లేకుండేది. గతంలో సస్పెండైన సర్పంచ్ ఎమ్మెల్యే దగ్గరికి రావడం అక్కడి నుంచి పంచాయతీ రాజ్ మంత్రి దగ్గరికి వెళ్లి స్టే తీసుకుని తిరిగి విధుల్లో హాజరుకావడం జరిగేది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా చేశారు. సర్పంచ్‌కి కలెక్టర్ ద్వారా మెమో వచ్చిందంటే ఎమ్మెల్యేల దగ్గరికి వచ్చే పరిస్థితి కూడా లేదు. సర్పంచ్ తన విధులను తాను సక్రమంగా నిర్వర్తించే పరిస్థితి గ్రామాల్లో ఏర్పడింది. కాబట్టి నిధులు, విధులు సక్రమంగా చేసే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాల్లో చెత్త లేకుండా, డ్రైనేజీలు శుభ్రంగా ఉంచడం, డంప్‌యార్డు, గ్రేవ్‌యార్డుల పనుల్లో నిమగ్నమై గ్రామాలు శుభ్రతలో పోటీ పడుతు పనులు చేసుకుంటున్నారు. ఇలాంటి ప్రయత్నం మరే ఇతర రాష్ట్రాల్లో కూడా జరగడం లేదు. గతంలో మహారాష్ట్రలో బిజేపి ప్రభుత్వం ఉన్నప్పుడు మహారాష్ట్ర బార్డర్ గ్రామాలకు వెళ్లితే చెత్త, చెదారం, రోడ్లు బాగు లేకపోవడం, డ్రైనేజీ లేకపోవడం ఈ విధమైన అధ్వాన పరిస్థితి మహారాష్ట్రలో ఉండేది. ఈ రోజు అక్కడి ప్రజలు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి సార్ మీ గ్రామాలు బాగున్నాయి, కరెంటు సరఫరా బాగుంది, అమ్మిన ధాన్యానికి మద్ధతు ధర వస్తుంది, మా పరిస్థితి బాగోలేదు సార్ అని చెబుతున్నారు. నాకు ఉన్న అనుభవంతో చెబుతున్నా. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నంతగా మరే ఇతర రాష్ట్రంలో జరగడం లేదు. దానికి కారణం కేవలం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉన్నారు కాబట్టి ఇవన్నీ జరుగుతున్నాయి. నేను సర్పంచ్‌గా ఎన్నికైనప్పుడు మా గ్రామంలో లంబాడి గుడిసెకు కేవలం 50పైసలు మాత్రమే ట్యాక్స్ వసూలు చేసేవారు. 25 సంవత్సరాలు ఒకే ఒక వ్యక్తి సర్పంచ్‌గా ఉండేది. దాని తరువాత నేను సర్పంచ్‌గా ఎన్నికయ్యాను. అప్పుడు మా గ్రామ పంచాయతీ సంవత్సరపు ఆదాయం 1270 రూపాయలు మాత్రమే ఉండేది. నేను సర్పంచ్‌గా ఎన్నికైన తరువాత 50 పైసలు ఉన్న గుడిసెకు 5రూపాయలు ట్యాక్స్ పెంచడం జరిగింది. అలా పెంచడం వల్ల గ్రామ పంచాయతీ సంవత్సరపు ఆదాయం 14,000 రూపాయలకు పెరిగింది. దానితో గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలు, వీధి దీపాలు, బోర్లు మొదలైనవి గ్రామపంచాయతీకి సమకుర్చుకోవడం జరిగింది. ట్యాక్స్ పెంచిన మొదట్లో ప్రజలు కొత్త సర్పంచ్ వచ్చి ట్యాక్స్ పెంచి ఇబ్బంది పెడుతున్నారని చాలా బాధ పడ్డారు. తరువాత మూడు నాలుగు సంవత్సరాల్లో నన్ను మెచ్చుకోని వారే లేరు. ఆ విధంగా చేయడం వల్ల పక్క గ్రామాల వారు కూడా మా గ్రామానికి వచ్చి చూడడం జరిగింది. అప్పుడు పోటితత్వం ఉన్నా కానీ, తెలివైన వారే అభివృద్ధి కార్యక్రమాలు జరుపుతుండేవారు. కానీ ఈరోజు లంబాడి తండాలు గ్రామపంచాయతీలుగా అయిన తరువాత ఆ గ్రామ సర్పంచ్ విద్యలేని వాడైనా, అనామకుడైన ప్రతి గ్రామానికి డైరెక్టుగా నిధులు మంజూరవుతున్నాయి. అది గర్వించదగ్గ విషయం.

పియంజీయస్‌వై రోడ్ల పథకంలో 75శాతం కేంద్ర ప్రభుత్వం వాటా, 25శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులతో ఈ సంవత్సరం మొదటి విడతలో 1400 కిలోమీటర్ల రోడ్లు, రెండవ విడతలో 1600 కిలోమీటర్ల రోడ్లు శాంక్షన్ కానున్నాయి. దానివల్ల మూడువేల కోట్ల రూపాయలు మనకు రాబోతున్నాయి. అదేవిధంగా యంజీఎన్ఆర్ఈజీఏ పథకం కింద సంవత్సరానికి మన రాష్ట్రానికి నాలుగువేల కోట్ల రూపాయల నిధులు వస్తున్నాయి. దానిలో నలభైశాతం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రావడం వల్ల గ్రామాల్లో హరిత హారం కార్యక్రమం మొదలైనవి సక్రమంగా జరుగుతున్నాయి. అదేవిధంగా ఈ సంవత్సరంలో ఆరు వందల కోట్ల రూపాయల సీసీ రోడ్లు విడుదల చేయడం వల్ల గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు సక్రమంగా జరుగుతున్నాయి. నా అభ్యర్థన ఏమంటే, మనం నిధులు ఇస్తున్నాం, ఆ పనులు సక్రమంగా నాణ్యతతో జరుగుతున్నాయా, లేదా? చూడాల్సిన

అవసరం చాలా ఉంది. సీసీ రోడ్లసరిగ్గా వేయకపోడం, వాటర్ క్యూరింగ్ సరిగ్గా చేయకపోడం వల్ల తొందరగా పాడైపోయే పరిస్థితి ఉంది. డ్రైనేజీ కూడా వంకరటింకరగా నిర్మాణాలు జరుగుతున్నాయి కాబట్టి, దానికి కూడా ఒక సిస్టమ్ పెట్టి చూడడానికి ఇంపుగా ఉండేటట్లు నిర్మిస్తే బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను.

4.20 సా. గ్రామాలలో ఉన్న చిన్న చిన్న వెటర్నరీ హాస్పిటల్స్ కూలిపోయే స్థితిలో ఉన్నాయి. అంగన్‌వాడీ భవనాలు చాలా వరకు లేవు. వాటి నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తే బాగుంటుంది. సంక్షేమ పథకాల క్రింద గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రామాలలో పేదలకు కళ్యాణలక్ష్మీ పథకం అమలు చేస్తున్నారు. దీని క్రింద రూ.1,16,000లు కట్నంగా ఇస్తున్నారు. గ్రామాలలో పేదవాళ్లు పెళ్లి చేయాలంటే ఇంటి దగ్గర పందిరి వేసుకునో, మరో రకంగానే చేస్తుంటారు. చిన్న చిన్న తండాలు, గ్రామాలలో పెళ్లిళ్లు చేయాలంటే కొంత ఇబ్బందికర పరిస్థితి ఉంది కాబట్టి 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా గ్రామాలలో చిన్న చిన్న ఫంక్షన్ హాల్స్ నిర్మిస్తే బాగుంటుంది. ఈ విషయాన్ని పి.ఆర్. మినిస్టర్ గారు అమలు చేస్తే బాగుంటుందని నా రిక్వెస్ట్.

గ్రామాలలో బస్సులు తిరుగుతున్నాయి కానీ అక్కడ బస్టాండ్లు లేవు. గ్రామాలలో బస్ షెల్టర్స్ నిర్మిస్తే బాగుంటుంది. హెల్త్ సబ్ సెంటర్స్ చాలా వరకు కూలిపోయాయి. వాటిని నిర్మాణం చేయాలని కోరుతున్నాను. ఈ 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ క్రింద చాలా పనులు చేయవచ్చు. లేబర్ కాంపోనెంటు క్రింద మనకి రూ.2400కోట్లు వస్తున్నాయి. మన గ్రామాలలో ఒక వంద మంది ఒకచోట గుమిగూడి పని చేస్తున్నట్లుగా నటిస్తుంటారు. నేను చూస్తున్నాను, కోట్ల నిధులు వేస్ట్ అవుతున్నాయి. నరేగా క్రింద ఒక స్ట్రక్చర్ కానీ, ఒక పని గానీ మన కళ్లకు కనబడడం లేదు. దీన్ని సిస్టమేటిక్‌గా చేసి, రూ.2400కోట్లను సక్రమంగా వాడాలి. అక్కడ ఉండే ఫీల్డ్ అసిస్టెంట్స్, మిగతా వాళ్లు ఈ నిధులను దుర్వినియోగం చేసే పరిస్థితి ఉంది. పని చేయకున్నా చేసినట్లు అటెండెన్స్ రాసుకో అని గ్రామాలలో డామినేట్ చేసే వాళ్లు కూడా ఉన్నారు. అలా గాకుండా రూ.1600 కోట్ల మెటీరియల్ కాంపోనెంటును ఏవిధంగా సిస్టమేటిక్‌గా వాడుతున్నారో అదే విధంగా ఈ రూ.2400 కోట్ల లేబర్ కాంపోనెంటును కూడా సిస్టమేటిక్‌గా వాడేటట్లు చేస్తే బాగుంటుంది.

మన ఇండస్ట్రీస్ మినిస్టర్ గారు యువకులు, చాలా డైనమిక్. దేశంలో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి. అధ్యక్షా, మాప్రాంతం నుంచి దాదాపు లక్షన్నర మంది గల్ఫ్ దేశాలకు ఉపాధి నిమిత్తం పోతున్నారు. వాళ్ల జీవితాలు ఎంత అస్తవ్యస్థంగా ఉన్నాయో చెప్పడానికి వీలులేదు. వాళ్లకు ఎలాంటి స్కిల్ డెవలప్‌మెంటు లేదు. చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. వాళ్ల కోసం మా ప్రాంతానికి రెండు ఐటిఐలు కేటాయిస్తే బాగుంటుంది. మా దగ్గర నిజాం కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఉంది. ఆ ఫ్యాక్టరీని మూసేసి దాదాపుగా 20 సంవత్సరాలు అవుతోంది. దానికి దాదాపు వంద ఎకరాల భూమి, గోడౌన్స్, మిషనరీ ఉంది. షుగర్ ఫ్యాక్టరీ పెట్టే పరిస్థితి లేకపోతే ఏదైనా ఒక పరిశ్రమ పెట్టండి. ఇప్పటికే ఎన్నోసార్లు అడిగాము, మళ్లీ రిక్వెస్ట్ చేస్తున్నాను. ఒక మంచి ఇండస్ట్రీని మాకు ఏర్పాటు చేస్తే, ఒకవెయ్యి మంది నిరుద్యోగ యువకులు అందులో పని చేసే అవకాశం ఉంది కాబట్టి ఆ పని చేస్తారని మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి):- అధ్యక్షా, బడ్జెట్ పద్దుల్లో భాగంగా విద్యుత్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్న చీకట్లను తొలగిస్తూ, తమస్సు నుంచి ఉషస్సులోకి ప్రవేశించినట్లుగా, కెసిఆర్ గారి సారథ్యంలో, కెసిఆర్ గారి నాయకత్వంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే చీకట్లు వస్తాయని భయపెడుతూ ఏదైతే వాతావరణం క్రియేట్ చేశారో, దాన్ని చీల్చుకుంటూ, కెసిఆర్ గారు చాలా అద్భుతంగా ఆరు నెలల అనతి కాలంలోనే విద్యుత్‌కి ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకుపోయిన ప్రయత్నాన్ని మనం చూశాం. దాంతోబాటు విద్యుత్ సంస్థలను నడిపించే

బాధ్యతను ఆ శాఖలో పని చేసిన, సుదీర్ఘ అనుభవం ఉన్న ప్రభాకర్‌రావు గారిని జెన్కో, ట్రాన్స్‌కోలకు సిఎండిగా నియమించి, వారి సారథ్యంలో ముందుకు పోయే ప్రయత్నం చేశారు. ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొని వారికి బాధ్యతలను అప్పజెప్పారు. ఇచ్చిన బాధ్యతలకు అనుగుణంగా వారు కూడా రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో సంక్షోభం నుంచి బయట పడేసే విధంగా కెసిఆర్ గారి నాయకత్వాన, జగదీష్‌రెడ్డి గారి ఆలోచన సరళికి అనుగుణంగా వ్యవహరించారు. ప్రధానంగా స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక అనే మూడు రకాల ప్రణాళికలు తయారు చేసుకున్నారు. స్వల్పకాలిక ప్రణాళిక క్రింద – సత్వరమే సమస్యను పరిష్కరించుకునే విధంగా, బయట ఎక్కడ కరెంటు దొరికే అవకాశం ఉంటుందో అక్కడ రెండు వేల మెగావాట్లు కొని సమస్యను పరిష్కరించడం జరిగింది. ఒకటి, రెండు సంవత్సరాలు కంటిన్యూగా ఇచ్చే అవకాశం ఉంటే, లేకపోతే నాలుగైదు సంవత్సరాలైనా మధ్యకాలిక ప్రణాళిక క్రింద టేకప్ చేసి తదనుగుణంగా చర్యలు చేపట్టే విధంగా కొన్నింటిని తీసుకోవడం, తర్వాత దీర్ఘకాలిక ప్రణాళిక క్రింద సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించడం కోసం అవసరమైతే జెన్కో నుంచే ప్లాంట్లను ఏర్పాటు చేసి, ఉన్నటువంటి విద్యుత్పత్తిని పెంచే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ రకంగా మూడు రకాల ప్రణాళికలు రూపొందించుకొని, పూర్తి స్థాయిలో రాష్ట్రంలో ఎలాంటి విద్యుత్ కొరత లేకుండా, చెప్పిన మాటకు కట్టుబడి అందరికీ కరెంటు ఇచ్చే ప్రయత్నం కొనసాగుతోంది.

ప్రధానంగా 2014 జూన్‌లో రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రంలో దాదాపు 2700 మెగావాట్ల తక్కువ విద్యుత్ ఉన్నప్పటికీ ఆరు నెలల్లో దాన్ని అధిగమించడంతోబాటు, ఇచ్చిన మాటకు కట్టుబడి, ముందు 9 గంటలు ఇచ్చి, తర్వాత 24 గంటల కరెంటును రైతాంగానికి, వ్యవసాయానికి ఉచితంగా ఇస్తే బాగుంటుందని ప్రతిపాదిస్తే దానికి అనుగుణంగా నిర్ణయం తీసుకొని, మొదట 2015 లో మూడు జిల్లాలకు పరిమితం చేస్తూ ఒక పైలట్ ప్రాజెక్టు క్రింద తీసుకొని, తర్వాత 2018 జనవరి ఒకటి నుంచి భారతదేశంలో మొదటిసారిగా రైతులకు వ్యవసాయం కోసం 24 గంటల ఉచిత కరెంటును ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ గారు. ఎంత పీక్ డిమాండున్నా ఇప్పటి వరకు వెనకడుగు వేయకుండా విజయవంతంగా దాన్ని కొనసాగిస్తున్నారంటే మన ప్రణాళికలు ఏవిధంగా ఉన్నాయో మనం అర్థం చేసుకోవచ్చు. మీరు కొత్తగా చేపట్టిన ప్రాజెక్టులు ఏమీ లేవు, మేము కట్టిన ప్రాజెక్టులతోటే మీరు ఇస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మాట్లాడే ప్రయత్నం చేశారు. ప్రణాళికలు ఏవైనా సరే, మీ సొంత ప్రయోజనాల కోసం రూపొందించుకున్నారు తప్పితే ప్రజల ప్రయోజనాలు మీ ప్రణాళికలలో లేకుండె. ప్రణాళికన్నది లక్ష్యం చేరినప్పుడే సదరు ప్రణాళిక సక్సెస్ అయినట్లు లెక్క. మేము లక్ష్యం చేరేలా ప్రణాళికలను రూపొందించుకున్నాం. మీరు ప్రణాళికలను మాత్రమే రూపొందించుకున్నారు. కెసిఆర్ గారు ఏ ప్రణాళిక చేపట్టినా దాని చివరి వరకు చూస్తారు. అవకాశం ఉన్నంత వరకు ఈ ఐదు సంవత్సరాల కాలంలో 8444 మెగావాట్ల అదనపు విద్యుత్ సమీకరించారంటే, ప్రణాళికల లక్ష్య సాధనలో ముందుకు సాగారు కాబట్టే కెసిఆర్ గారికి సాధ్యమైంది.

ఈరోజు కరెంటు వల్ల వస్తున్న కాంతులు ప్రజలకు ఆనందం కలిగిస్తుంటే, ప్రక్కన ఉన్న కాంగ్రెసోళ్లకు మాత్రం కరెంటు షాకు తగులుతోంది. తెలంగాణ వస్తే ఏమొస్తుందన్న దానికి – ఇళ్లు చీకటిగా ఉన్నపుడు మొదట ఇంట్లోకి పోగానే మనం స్విచ్ వేసుకొని లైటు వెలుగుతేనే ఆ ఇంట్లో మిగతా కార్యక్రమాలు చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. అలాగే కెసిఆర్ గారు చీకట్లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదట కరెంటు అంశాన్నే టేకప్ చేశారు. ప్రగతి సాధించాలంటే దీన్ని నుంచే స్టార్ట్ చేయాలని, అన్ని డిపార్టుమెంట్లతో లింకై ఉండేది కాబట్టి కరెంటు విషయంలో సక్సెస్ సాధించి తద్వారా వ్యవసాయ రంగం, తద్వారా ఇరిగేషన్, తద్వారా ఇండస్ట్రీస్, తద్వారా మిషన్ భగీరథ.. అన్నింటినీ కనెక్ట్ చేసుకుంటూ, ఈ కరెంటు ద్వారా మిగతా రంగాలలో అభివృద్ధి సాధిస్తూ, తెలంగాణ ఈరోజు అత్యద్భుతంగా ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోతున్న

పరిస్థితి మనకు కనిపిస్తోంది. వాస్తవంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశంలో కేవలం 1100 మెగావాట్ల విద్యుత్ మాత్రమే అందుబాటులో ఉండేది. కానీ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో 16 వేల మెగావాట్ల విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత కెసిఆర్ గారికే దక్కుతుందని ఈ సభలో స్పష్టంగా చెప్పదలుచుకున్నాను.

4.30 సా. 1948 సంవత్సరంలో డా.బి.ఆర్ అంబేద్కర్ గారు ఎలక్ట్రిసిటీ యాక్టును రాయడం జరిగింది. కానీ ఇక్కడ జరుగుతున్న పరిస్థితులను కూడా మనం గమనించు కోవాలి. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉండే ఎలక్ట్రిసిటీ యాక్టును కూడా వివిధ రూపాలలో పరిణామం చెందుతున్న క్రమంలో దానికి సవరణలు తీసుకొచ్చి పూర్తి స్థాయిలో రానున్న రోజు లలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటునే నిర్వీర్యం చేసే కుట్ర కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్నదనే అనుమానం కలుగుతు న్నది. మిగతా రాష్ట్రాలకంటే మన రాష్ట్రంలో ఉన్న జెన్‌కో గానీ ట్రాన్స్‌కో గానీ డిస్కమ్స్ గానీ పూర్తి స్థాయిలో పనిచేస్తూ గతంలో ఉన్న నష్టాలను పూడ్చుకుంటూ లాభాల బాటన పయనించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో భారత దేశానికే దిక్సూచిలాగ ఉండే విధంగా మన రాష్ట్రప్రభుత్వం ఇంకా వీటికి కావలసిన సపోర్టునిస్తూ వీటిని నిలబెట్టి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను భగ్నం చేసే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని నేను ఆశిస్తున్నాను. ఇప్పటికే అవన్నీ కనబడుతున్నాయి, గొప్పగా ముందుకు సాగుతున్నాము. పూర్తి స్థాయిలో నెరవేర్చే ప్రక్రియ కనబడుతున్నది. ఎందు కంటే ఇప్పుడు సుమారు 1680 యూనిట్లు పర్ క్యాపిటా కంజంప్షన్ కనబడుతుంటే దేశానికి మాత్రం 1200 మాత్రమే కనబడుతున్నది. అంటే భారతదేశంలోని వినియోగదారుడి పర్ క్యాపిటా కంజంప్షన్ ప్రకారం దేశం కంటే మనం అగ్రస్థా నంలో ఉన్నాము. వృద్ధి రేటులో కూడా చాలా అద్భుతంగా ముందుకు పోతున్నది. ఇది ఎందుకు చెబుతున్నానంటే ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి సూచికలకు సంబంధించి ఎక్కడైనా సరే తీసుకున్నప్పుడు ఆ దేశంలో ఉపయోగిస్తున్న టువంటి కరెంటుకు సంబంధించి ఒక వినియోగదారుడు ఎంత విద్యుత్తును వినియోగిస్తున్నాడనేది ప్రాతిపదికగా తీసు కొని అభివృద్ధి సూచికను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం కనిపిస్తున్నది. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్రం చాలా అద్భు తంగా ముందుకు పోతున్నది. ఇప్పటివరకు ఉన్న 16వేల మెగావాట్లతోబాటుగా రానున్న రోజులలో అల్ట్రా మెగా పవర్ ప్లాంటుగా మా దగ్గరే ఉమ్మడి నల్గొండ జిల్లా యాదాద్రి పవర్ ప్లాంటు పేరుతో దామరచర్లలో ఏర్పాటు చేస్తున్న సంగతి తెలుసు. అది దాదాపు 4వేల మెగావాట్ల ప్లాంటు. ఇప్పటివ రకు భారతదేశంలో ఎక్కడా లేదు. మొట్టమొదటిసారిగా మన దగ్గర జరుగుతున్న ప్రయత్నమని అందరికీ తెలుసు. వీటన్నింటిని ఉపయోగించి ఇంకా 11వేల మెగావాట్ల విద్యు త్తును తీసుకొచ్చే ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నది. దానికి కారణమేమంటే ఇప్పటివరకు వినియోగిస్తున్న వినియో గులతోబాటుగా లిఫ్ట్ ఇరిగేషన్‌కు కావలసిన సుమారు 9వేల మెగావాట్ల విద్యుత్తును గురించి ముందే ప్రణాళికలు రూపొందించుకొని ఎక్కడ తయారు చేస్తే అనువుగా ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆలోచన చేసి ఇప్పటివరకు వచ్చిన 8వేలా 444 మెగావాట్లు కాకుండా అదనంగా ఇంకా 12వేల మెగావాట్ల విద్యుత్తుకు కావలసిన ప్రణాళికలను రూపొందించి ముందుకెళ్లే ప్రయత్నం చేస్తు న్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి 2వేలా 700 మెగా వాట్ల విద్యుత్తు అవసరమైతే అంత సరఫరా లేకపోవడం వలన 4 నుంచి 8 గంటల కరెంటు కోతలు రెగ్యులర్‌గా ఉండేవి. పవర్ హాలిడేస్ 2, 3 రోజులు ఉండేవి. దానిని అధిగమిస్తూ పూర్తిస్థాయిలో ఈరోజు ఉన్నటువంటి అవసరాన్ని, అవకా శాన్ని సద్వినియోగం చేసుకుంటూ కొత్త ప్రాజెక్టులు నిర్మించ కపోయినా ఇంత గొప్పగా తీసుకరాగలిగినామంటే అంత నేర్పు, అంత నైపుణ్యం ఎవరికుంటుందనేది దయచేసి మనం కూడా అర్థం చేసుకోవాలని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. దాంతో బాటుగా ఇప్పటివరకు జరుగుతున్న జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలు గానీ మన దగ్గర వ్యవసాయ రంగానికే పూర్తి స్థాయిలో ఉండే కంజంప్షన్ దాదాపు 25 నుంచి 30 శాతం.మన రాష్ట్రంలో ఎక్కువ మంది వ్యవసాయ రంగం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. వ్యవసాయ బోర్లు ఎక్కువగా ఉన్నాయి. వ్యవ సాయ రంగానికి ఉపయోగపడే 24 లక్షల పంపుసెట్లకు ఉచిత

విద్యుత్తును అందిస్తున్న సంగతి అందరికీ తెలుసు. గృహ వినియోగదారులు 92 లక్షల మంది ఉంటే దాంట్లో 100 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించుకునేవారు దాదాపు 60 లక్షల మంది వినియోగదారులు మాత్రమే మనకు కనబడుతున్నారు. మిగిలిన 30 లక్షల మంది వినియోగదారులే ఎక్కువ పేమెంట్లు చేసే పరిస్థితి ఉన్నది.

గృహ వినియోగదారులు ఉపయోగిస్తున్న 100 యూనిట్లకు సంబంధించి ఎందుకు ప్రస్తావించాల్సి వస్తున్నదంటే దీంట్లో కూడా ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి దీనిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని అందరికీ తెలుసు.

అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉదయ్ పథకంలో మనం చేరని కారణంగా మన వాళ్ల మీదనే దాదాపు రూ.9వేల కోట్ల భారం పడితే దానిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో భరించి దాని నుంచి బయటపడే ప్రయత్నం చేసి ఈ సంస్థను బ్రతికించి ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచనతో మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిర్ణయం తీసుకొని దానిని కూడా భరించే ప్రయత్నం కనబడుతున్నది. గత బడ్జెట్‌లో మొదటిసారి సబ్సిడీకి సంబంధించి దాదాపు రూ.8వేల కోట్లు ప్రతిపాదించడం జరిగింది. అది చరిత్రలో ఎన్నడూ జరగని పరిస్థితి. ఈ సంవత్సరం కూడా మరలా రూ.8వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయించుకొని ప్రజలకిచ్చిన మాట ప్రకారం ఈ విద్యుత్తు సంస్థలను కాపాడుకోవడంతో బాటు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తును అందించాలని, నాణ్యమైన నిరంతర సరఫరాను గృహావసరాల కోసం ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నారు. కానీ చాలా గ్రామాలకు వెళ్లినప్పుడు 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా వద్దు, వ్యవసాయానికి సంబంధించి రాత్రి 6 గంటలు, ఉదయం 6 గంటల విద్యుత్తు సరఫరా చేస్తే బాగుంటుందని కొంత మంది రైతులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కానీ ఇప్పుడున్న వ్యవసాయ సాగుకు కావలసిన అవసరాలను తీర్చుకునేందుకు గ్రౌండ్ వాటర్ లెవల్స్ పెరగడంతో మిగతా అన్ని గ్రామాలలో కూడా అదే డిమాండు ఉన్నందున ప్రభుత్వం ఇచ్చినట్టువంటి మాటకు కట్టుబడి 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరాను కొనసాగిస్తూ ముందుకుపోతే మిగతా వారందరికీ లాభం ఉంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇప్పటికే విద్యుత్తు సంస్థలకు సబ్సిడీ కింద సుమారు రూ.20వేల కోట్లు చెల్లించడం జరిగింది. గ్రేటర్ హైదరాబాదు పరిధిలో గతంలో ఉన్న బకాయిలను మాఫీ చేయడం జరిగింది. దాంతోబాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సందర్భంలో ఇచ్చిన మాటకు కట్టుబడి దాదాపు మన రాష్ట్రంలోని విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న 23వేల మంది ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్‌ను క్రమబద్ధీకరించాలని నిర్ణయం తీసుకుంటే ఇతర పార్టీలకు చెందిన నాయకులు దానిని అడ్డుకునే ప్రయత్నం చేసి ఎన్ని రకాల కేసులు వేసినా చివరికి మన ప్రభుత్వం కోర్టులో వాదనలు వినిపించి ఒప్పించి దాదాపు 23వేల మంది ఔట్ సోర్సింగు ఎంప్లాయిస్‌ను క్రమబద్ధీకరించడం కేవలం విద్యుత్తు శాఖలోనే జరిగింది. వీటితోబాటుగా నూతనంగా ఏర్పడిన దాదాపు 13వేల 357 నూతన పోస్టులను కూడా ఈ విద్యుత్తు శాఖలో తీసుకోవడం జరిగింది. మొత్తంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వచ్చిన ఉద్యోగాలలో దాదాపు 30 శాతం ఉద్యోగాలు కేవలం విద్యుత్తు శాఖలోనే భర్తీ చేయడం జరిగింది. ఇప్పటికే జెఎల్ఎమ్ గానీ సబ్ ఇంజనీర్ గానీ జేపీఓ వంటి రకరకాల స్థాయిలలో ఉండే 13వేలా 357 పోస్టులకు సంబంధించి రిక్రూట్‌మెంటు జరుగుతున్నది. ఇప్పటికే రాత పరీక్ష పూర్తయ్యి రిజల్ట్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఇదంతా కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి కృషి వల్లనే సాధ్యమైందని తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వోద్యోగులకు తెలంగాణ రాష్ట్రసాధన ఇంక్రిమెంటు ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా రిటైర్ అయిన అధికారులను మరలా ఉద్యోగంలోకి తీసుకోవడం జరిగింది. 5 సంవత్సరాల సర్వీసు లోపల ఉన్న వారికి ఒక ఇంక్రిమెంటు, 5 నుంచి 15 సంవత్సరాల సర్వీసు ఉన్నవారికి రెండు ఇంక్రిమెంట్లు, 15 సంవత్సరాలు

దాటి సర్వీసు ఉన్న వారికి మూడు ఇంక్రిమెంట్లు ఇస్తూ ఉద్యోగుల మీద ఎంతైతే భారం పెట్టి పని చేయించుకుంటున్నామో అంత గౌరవంగా వారి జీతాలను పెంచడం జరిగింది.

గృహావసరాల కోసం ఇస్తున్న రేటునే సెలూన్ షాపులకు కూడా అమలు చేస్తున్నాము. సెలూన్ షాపు యజమానులకు ఈ రాష్ట్రంలో లాభం జరిగిందంటే అది కేసీఆర్ గారి పుణ్యమే.

అదే విధంగా సబ్ స్టేషన్‌లకు సంబంధించి 32 కెవి గానీ 200 కెవి గానీ దాంతోబాటుగా ఎక్కడ అవసరమనుకుంటే అక్కడ మంజూరు ఇవ్వడంతోబాటుగా వాటికి కావలసిన ఆపరేటర్ల విషయంలో కొద్దిగా కన్ఫ్యూజన్ ఉన్న మాట వాస్తవం. నా నియోజకవర్గమైన తుంగతుర్తిలో నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలనే ఉద్దేశంతో 15 సబ్‌స్టేషన్‌లను అవసరమున్న దగ్గర కొత్తగా ఏర్పాటు చేయడం కోసం ఏఇల నుంచి రిపోర్టు తెప్పించుకొని ఏర్పాటు చేయడం జరిగింది. ఇఎస్‌టి సబ్ స్టేషన్‌లు 348, 33 కెవి సబ్‌స్టేషన్స్, 3వేలా 23 డిస్ట్రిబ్యూషన్‌కి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షలా 25వేలా 103 ఇచ్చుకున్న పరిస్థితి కనబడుతున్నప్పటికీ వాటన్నింటిని ప్రారంభించుకొని ముందుకు సాగాలంటే సబ్‌స్టేషన్ల ఆపరేటర్ల సమస్య కనబడుతున్నందున ఆపరేటర్ల విషయంలో వెంటనే నిర్ణయం తీసుకొని నూతనంగా ఏర్పడిన సబ్‌స్టేషన్‌లను ప్రారంభించడం కోసం అవకాశం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. సబ్‌స్టేషన్‌ల నిర్మాణం కోసం చాలామంది నుంచి ఉచితంగా భూమిని ఇప్పించడం జరిగింది. లోకల్‌గా ఉండేవారు గతంలో ఉన్న ప్రాక్టీసును ఉద్దేశించి ఎవరైనా భూమిని ఉచితంగా ఇస్తే వారికి సదరు సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా అవకాశం కల్పించవచ్చని చెబితే చాలామంది ఎకరం, రెండెకరాల భూమి ఉన్నవారు పరిస్థితులకు అనుగుణంగా డిపార్టుమెంటుకు ఉచితంగా భూమిని ఇవ్వడం జరిగింది. దాని తరువాత ప్రభుత్వంలో జరిగిన పరిణామాల వల్ల వారెవ్వరికీ న్యాయం చెయ్యలేకపోయాము. కాబట్టి ఈ విషయాన్ని గమనంలోకి తీసుకుని గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు సబంధిత మంత్రిగారు సానుకూలంగా స్పందించి అందరికీ న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

4.40 సా. నూతనంగా ఏర్పడిన మండలాలకు ఏఈలు లేరు, పాత ఏఈలు పాత మండలాలకే పరిమితమైనారు. కొత్తగా ఏర్పడిన మండలాలకు అక్కడ ఉన్నటువంటి అవసరాల దృష్ట్యా నూతన ఏఈ పోస్టులను క్రియేట్ చేసి సర్కిల్స్‌లను బైఫర్‌కేట్ చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఏడిఇ పోస్టులను క్రియేట్ చేయకుండా ఒదిలివేశారు. వాటిని కూడా గమనంలోకి తీసుకొని ఏడిఇ పోస్టులను క్రియేట్ చేసి ఆ ఏడిఇ పోస్టులకు కూడా అధికారులను ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. అలాగే, ప్రీపెయిడ్ మీటర్లు ఇచ్చేందుకు పరిశీలిస్తున్నట్లుగా మేము వార్తాపత్రికల్లో చూస్తున్నాం. అలాంటి విషయాల్లో ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశ్యంతో సంస్థలు బాగుపడేవిధంగా ముందుకు సాగితే ఆ నిర్ణయాలను కూడా స్వాగతించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లుగా మేము వివిధ గ్రామాల్లో పర్యటించినప్పుడు తెలుస్తుంది. దానిని కూడా గమనించాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఒకటే ఇంటో ఒకే మీటరుంటే బిల్లు ఎక్కువ వస్తుందని నాలుగైదు మీటర్లుగా బైఫర్‌కేట్ చేసి వాడుకుంటున్న కుటుంబాలు మనం చూస్తున్నాం. కుటుంబాలు వేరుగా ఉంటే వేరు పడితే పరవాలేదు గానీ, ఒకటే ఇంట్లో బిల్లులు తక్కువ వస్తాయనే క్రమంలో విడదీస్తున్నటువంటి మీటర్లను దయచేసి గమనించాలి. వాటన్నింటినీ యూనిట్‌గా ఒకటే దగ్గరకు తీసుకొని వస్తే సంస్థలకు కూడా లాభం జరిగే అవకాశం ఉంటుంది. ఆ విషయాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నాను. అదేవిధంగా ఎక్కడికి పోయినా తీగలు ఇండ్ల మీదనుండి పోతున్నాయని చెబుతున్నారు. అలాంటి సందర్భంలో విద్యుత్తు అధికారులను ఎంక్వైరీ చేస్తే, తీగలు పోయిన తరువాత ఇండ్లు నిర్మించుకున్నారా? ఇండ్లు నిర్మించుకున్నాక తీగలు తీసారా? అని ఆలోచిస్తే, ఎక్కడైనా తీగలు పొయినాకనే ఇండ్లు నిర్మించుకుంటారు. అందులో ఎటువంటి అనుమానం అవసరం లేదు. కార్పొరేషన్ అయినా,

ప్రభుత్వం అయినా ఎవరో ఒకరు నిర్ణయం తీసుకొని వాటిని చేయించాలని అడుగుతున్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోతే వారు కూడా సానుకూలంగా స్పందించారు. గ్రామాల్లో గానీ, మున్సిపాలిటీల్లో గానీ ఎక్కడైనా ఇండ్లమీద నుండి పోతున్న విద్యుత్తు తీగలను మార్పు చేసి పక్కనుండి తీసుకువెళ్లే ప్రయత్నం ప్రభుత్వం ఒక పాలసీగా తీసుకొని చేస్తే తప్ప, ఈ సమస్య పరిష్కారం అయ్యేటువంటి పరిస్థితి కనిపించడం లేదు. కాబట్టి, దానిగురించి ప్రభుత్వం ఒక ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

విద్యుత్తు శాఖకు సంబంధించిన ఉద్యోగుల ప్రమోషన్స్ విషయంలో ఏఈ నుండి ఏడిఇ గానివ్వండి, ఏడిఇ నుండి డిఈఈ గానివ్వండి, ధర్మాధికారి రిపోర్ట్ రాలేదని పెండింగ్ పెట్టడం జరిగింది. అలాగే ఎస్.ఈ. నుండి సి.ఈ.గా ప్రమోషన్ పొందే వారి గురించి దాదాపు మూడు సంవత్సరాలుగా ఎనిమిది ఖాళీలు కనబడుతున్నాయి. దానికి ధర్మాధికారి రిపోర్టు వచ్చినా కూడా ఇక్కడినుండి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లినటువంటి కేవలం ముగ్గురు మాత్రమే ఆ ముగ్గురిలో ఒకాయన అక్కడే పదవీ విరమణ పొందారు. మిగతా ఇద్దరు వెనక్కివచ్చినా కూడా ఇంకా ఆరు ఖాళీలు ఉంటాయి. కాబట్టి, ఆ రిపోర్టుతో సంబంధం లేకుండా వారికి ప్రమోషన్ ఇచ్చుకునేటువంటి అవకాశం ఉంది. దయచేసి ఆ విషయాన్ని గమనంలోకి తీసుకొని ఆరుగురిని గనుక ప్రమోట్ చేస్తే ఎస్.ఈ. నుండి సి.ఈ. దాకా క్రింద ఉన్న అధికారులకు ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. దానిని గమనించి ఈ రాష్ట్రప్రభుత్వం, మంత్రివర్యులు స్పందించి ఉద్యోగస్తులకు కూడా న్యాయం జరిగే విధంగా ముందుకు తీసుకుపోతారని ఆశిస్తున్నాను.

ఈ ప్రభుత్వం రైతాంగం విషయంలో గానీ, పరిశ్రమల విషయంలో గానీ మిగతా అన్ని విషయాల్లో ఏవిధంగా కట్టుబడి ఉందో, వాటన్నింటికి అనుబంధంగా ఉండేటువంటి విద్యుత్తు వెలుగులు, విద్యుత్తు కాంతుల్ని కూడా ముందుకు తీసుకొని పోయేవిధంగా ప్రభుత్వం ఆలోచిస్తుందని నేను ఆశిస్తున్నాను. కాబట్టి, ఉన్నటువంటి అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని, ఇప్పుడు చెప్పినటువంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకొని సానుకూలంగా స్పందించడం ద్వారా ఇంకా లాభం జరిగే అవకాశం ఉందని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నాను.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి (నర్సంపేట్):- అధ్యక్షా, మొదటగా ఇరిగేషన్ అంశంపైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా మలిదశ ఉద్యమం ప్రారంభం 2001 సంవత్సరాన్ని గుర్తు చేస్తూ, 2002లోనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఆనాడు ఉద్యమ నేతగా జల సాధన ఉద్యమాన్ని చేపట్టారు. 2002లో ప్రారంభించిన ఆనాటి జలసాధన ఉద్యమాన్ని గుర్తు చేయకుండా ఈరోజు పద్దుపై మాట్లాడుతున్నామంటే, ఆనాడు వారికున్న సంకల్పం. ఆనాడే వారు ప్రజలకు, రైతులకి ఏవిధంగా గోదావరి, కృష్ణా నదులను మళ్లించాలన్న సంకల్పం ఆనాడే భగవంతుడు వారి కల్పించారని తెలియజేస్తున్నాను.

గోదావరి, కృష్ణా నదులపై మన రాష్ట్రానికి రావలసిన అన్ని రకాల హక్కులు, కేటాయించబడినటువంటి మొత్తం కేటాయింపులు కూడా తక్కువ సమయంలో ఒకే టర్మ్‌లో కేవలం ఐదేళ్లు నిండినటువంటి సందర్భంగా ఇవాళ్ల నీటి గోసను తీర్చినటువంటి జల సాధకుడు మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారని తెలియజేస్తున్నాను. అందులో ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టును మూడు సంవత్సరాల రికార్డు సమయంలో ప్రపంచంలోనే అత్యంత గొప్ప ప్రాజెక్టును నిర్మాణం చేసినటువంటి గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి, ఆనాటి మంత్రివర్యులు శ్రీ టి. హరీష్‌రావు గారు, ఇంజనీర్లు, కార్మికులు మిగతా చాలామందికి అందులో భాగస్వామ్యం ఉంది వారందరికీ పేరు పేరునా నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

రాష్ట్రఅవసరాలను అలాగే పాత జిల్లాల వారిగా ఒక్కసారి నీటి అవసరాల గురించి మాట్లాడితే, అన్ని జిల్లాలను సమ

దృష్టితో చూస్తూ సాగునీళ్ల కోసం కెసిఆర్ గారు పడ్డటువంటి శ్రమ ఎన్నో వేల గంటలు తానే ఒక ఇంజనీరుగా అవతారం ఎత్తి, వారి యొక్క మేధస్సును కరిగించి ఈ ప్రాజెక్టులను రీ డిజైన్ చేయడం, కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేయడం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. అత్యంత బలమైన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కాబట్టే, ధైర్యం, గుండెబలం ఉంది కాబట్టి, న్యాయబద్ధమైనటువంటి నీళ్ల కోసమే ప్రాజెక్టులను నిర్మాణం చేస్తున్నాం. ఇతర రాష్ట్రాలకి ఎక్కడా అడ్డు పోలేదు కాబట్టే తక్కువ సమయంలో ఎలాంటి చిన్న రిస్క్ లేకుండా చుట్టూర ఉన్నటువంటి రాష్ట్రాలతో ఎక్కడా పంచాయతీల వైపు అడుగులు వేయకుండా ఇవాళ్ల ప్రతిది కూడా అన్ని రకాల అనుమతులతో సాగునీరు సాధించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా మన చుట్టూర ఉన్నటువంటి రాష్ట్రాలతో మనం నెలకొల్పినటువంటి సత్సంబంధాలు ఇవాళ్ల ఈ సక్సెస్ రేటుకు ప్రధానమైనటువంటి గీటు రాయి అని నేను భావిస్తున్నాను. వరంగల్ రూరల్ జిల్లాకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నటువంటి ప్రాజెక్టులను దాదాపు పూర్తి దశకు తీసుకువచ్చారు. అవి నేడో, రేపో ప్రారంభించుకునేటువంటి పరిస్థితులున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆనాడు కాకతీయులు త్రవ్వించినటువంటి పాకాలా, రామప్ప, గణపురం, లక్నవరం చెరువులతోపాటు ఇతర చెరువులను వెయ్యి ఏళ్ల పాటు ఎవరు పట్టించుకోలేదు. మొట్టమొదటిసారి గోదారమ్మ తల్లి అడుగులు అందులో అడుగుపెట్టేటువంటి గొప్ప అవకాశం గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పబలంతో సాధ్యమయింది. ఇవాళ్ల మనం వాటిని ప్రారంభించుకునే దశకు రావడం నాకు చాలా సంతోషం వేస్తుంది.

ఒకప్పుడు గొలుసుకట్టు అనే పదమే తెలియనటువంటి పాలకులు 2014వరకు పాలించారు. గొలుసుకట్టు చెరువులంటే తెలియదు. కెసిఆర్ గారు నోరెత్తి సభలు పెట్టి ఆనాడు చెప్పేవరకు కూడా గొలుసుకట్టు విధానం ఉంటుదనేటిది విధాన పరమైనటువంటి అంశాలు తెలియనటువంటి పాలకులు పాలించడం వల్లనే చెరువులన్నీ కూడా ధ్వంసం అయిపోయాయి. తక్కువ సమయంలో 46,000 చెరువులను మిషన్ కాకతీయ పథకం ద్వారా పునరుద్ధరణ చేసుకోవడం వల్ల దాని క్రింద 15 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడటం, పునరుద్ధరించడం అనేటిది ఒక చరిత్రాత్మకమైనటువంటి అంశం.

అవే కాకుండా మహబూబ్‌నగర్ గురించి ఒకసారి మనం స్మరించుకోవాలి. ఒకప్పటి, ఆనాటి మహబూబ్ నగర్ జిల్లా దేశంలో అత్యంత పేదరిక, వెనుకబడినటువంటి, కరవు జిల్లాల్లోని పది టాప్ జిల్లాల్లో మహబూబ్‌నగర్ జిల్లా ఉండడం దురదృష్టకరం. అలాంటి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా, దాదాపు వెయ్యి చెరువులకు కృష్ణా జలాలను తరలించి నింపడం, అదే కాకుండా అతి తక్కువ సమయంలో రెండు పంటల సాగునీటిని అందించడం ద్వారా దేశ వ్యాప్తంగా వలస వెళ్లినటువంటి ప్రజలందరి వలసలన్నీ కూడా వాపస్ అయ్యాయి. వలసలు వాపస్ రావడమనేది ఒక చరిత్ర. మళ్లీ ఎవరు కూడా మహబూబ్ నగర్ జిల్లా నుండి తిరిగి వెళ్లేటువంటి పరిస్థితి లేదు. అదేవిధంగా నల్లగొండ ప్రాంతంలోని దిండి ప్రాజెక్టు గురించి గానీ, ఖమ్మం జిల్లాకు నీళ్లు అందించేటువంటి సీతారామ ప్రాజెక్టు గురించి గానీ, దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసేటువంటి విషయంలో గానీ, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అనుబంధ ప్రాజెక్టు అయిన రంగనాయక సాగర్ ప్రాజెక్టు గానీ, మల్లన్నసాగర్ గానీ, అలాగే దాని క్రింద అనేక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్ ఏవైతే ప్లాన్ చేశారో అవన్నీ కూడా పూర్తి చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని నేను అభినందిస్తున్నాను.

ఇంత పెద్ద మహా సంకల్పంతో పోరాటం చేసి తెలంగాణ తెచ్చినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో రెండవసారి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత చుట్టు ప్రక్కల ఉన్నటువంటి రాష్ట్రాల యొక్క పాలకులు నీళ్లను తక్కువ సమయంలో ఏవిధంగా మళ్లించుకోవచ్చు, నీటి సాధన ఏవిధంగా సాధ్యం అవుతుంది అనే విషయంలో తెలంగాణ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధినేత కెసిఆర్ గారి యొక్క సలహాలు సూచనలు తీసుకునేటువంటి సక్సెస్ రేటు తెలంగాణ

ప్రభుత్వానికి వచ్చిందంటే గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క చొరవను, వారియొక్క మేధస్సును మరొక్కసారి తలచుకొని వారికి ప్రత్యేకమైన అభినందనలు మరియు రైతుల పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

4.50 సా. ఇక్కడ ఒక విషయాన్ని మనం ఈ సభ ద్వారా గుర్తుచేసుకోవలసిన అవసరం ఉంది. మలి దశ ఉద్యమం 2001లో ప్రారంభమైనది. తొలిదశ ఉద్యమం 1969లో మొదలైంది. మన ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు గారు అప్పటి ఉద్యమానికి నాయకత్వం వహించి ఉండి ఉంటే, నలభై ఏళ్లు దోపిడి కాబడినటువంటి తెలంగాణ భవిష్యత్తు ఈరోజు ఎంత ఉజ్వలంగా, కంటినిండుగా ఎలా ఉండేదో గుర్తుచేసుకోవాలని నేను కోరుతున్నాను. తెలంగాణ సాధనలో కేసీఆర్‌గారు ఎన్నో అపవాదులు, ఎన్నో అవమానాలు, ఎన్నో ఇబ్బందులు ఎదురైనా సరే, మొక్కవోని దీక్షతో ముందుకు సాగారు. ఏ స్థితిలో కూడా వారు వెనుకడుగు వేయకుండా, వారి సంకల్ప బలం గొప్పది కాబట్టి, నెర్రెలుబారిన నేలకు పచ్చటి బొట్టు పెట్టినట్లు, ఏ గ్రామానికి, ఏ పల్లెకు వెళ్లినా, భూగర్భ జలాలు ఉబికిరావడం మనం కళ్లారా చూస్తున్నాము. అదే విధంగా మన దగ్గర రెండు పంటలు పండే అదృష్టం తెలంగాణ రైతులకు దక్కిందంటే అందుకు కారణం తెలంగాణ ప్రభుత్వం యొక్క ఇరిగేషన్ ప్లాన్ ఎంత గొప్పదో ఈ సందర్భంగా నేను గుర్తు చేయదలచుకున్నాను. ఒక మాట చెప్పక తప్పదు. మనం ప్రాజెక్టుల విషయంలో విజయం సాధించాము. కాని దానివెనుక కుట్రలు కూడా ఉన్నాయి. ఈ కుట్రలు చేయబట్టే మనం ఇంకా ఒక రెండు సంవత్సరాలు వెనుకబడి ఉన్నామని అనుకుంటున్నాను. కొంతమంది ప్రతిపక్షాల ముసుగులో అనేక కేసులు వేశారు. దానికి రికార్డు ఉంది. కేసులు వేయడమే కాదు. అనేక తప్పుడు ప్రచారాలు చేశారు. రైతులను ఉసిగొల్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఇరిగేషన్ పాలసీ ప్రకారం కొత్త జీఓలు తీసుకువచ్చి, ప్రజలకు, రైతులకు భూసేకరణ విషయంలో మంచి గిట్టుబాటు ధర చెల్లించడం జరుగుతున్నది. అందువల్లనే తక్కువ సమయంలో వేలాది ఎకరాల భూసేకరణ సాధ్యమయింది కాబట్టే, తక్కువ సమయంలో మనం ప్రాజెక్టులు పూర్తిచేసుకోగలిగాము.

ఇదే కాకుండా, మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించి ఎంత గొప్ప సంకల్ప బలమో ఒక్కసారి మనం ఆలోచించాలి. ఆనాడు సభలో ఉన్నవారితోపాటు, నేడు ఇక్కడ కొత్తగా వచ్చిన సభ్యులు కూడా ఉన్నారు. 2014కి ముందు ఉమ్మడి రాష్ట్రంలో ముప్పై సంవత్సరాల క్రితం ఒక జీఓ తీసుకురావడం జరిగింది. అది జీఓ నెం.9. తెలంగాణ ప్రాంతంలో ఉండే వాగులు, వంకలపైన ఆరు కిలోమీటర్ల లోపు చెక్‌డ్యాం ఉండడానికి వీల్లేదట. ఒక చెక్‌డ్యాంకి మరొకదానికి ఆరుకిలోమీటర్లు దూరం దాటి ఉంటేనే దానికి అర్హత కలిగి ఉంటుందని ఆ జీఓలో పేర్కొన్నారు. పూర్వ పాలకుల మహా పుణ్యం. దాని ఉద్దేశం ఏమిటంటే తెలంగాణ ప్రాంతంలో పడిన ప్రతి వర్షపు చుక్క ఈ ప్రాంతం దాటిపోవాలి, ఎక్కడా కూడా నీటికి అడ్డం కట్టకూడదు అనే కుట్రలో భాగమే ఈ జీఓ నెం.9 అని నేను చెప్పదలచుకున్నాను. అలాంటి జీఓ 9 ఇప్పుడు లేదు. దానికి బదులు జీఓ నెం. 8 వచ్చింది. ఈ రోజున ఎవరూ అడగకుండానే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు 1200 చెక్‌డ్యాంలను దాదాపుగా రూ.4వేల కోట్లు ఖర్చుపెట్టి, వాటి నిర్మాణానికి అంకురార్పణ చేశారంటే, అది మామూలు విషయం కాదు అధ్యక్షా. ఇప్పటికే ఆరొందల చెక్‌డ్యాంలు మంజూరైనాయి. అందుకొరకు రూ.2,500 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ వేసవినాటికే మనం వాటిని నిర్మించుకోబోతున్నామంటే అది మామూలు విషయం కాదు.

తక్కువ ఖర్చుతో, భూసేకరణ లేకుండా, ఎక్కడా ముంపు కూడా లేకుండా ఈ రోజు 15 టిఎంసిల నీళ్లను, దాదాపు మూడు లక్షల ఎకరాల పై చిలుకు భూములకు ఉపయోగపడే విధంగా నీళ్లను ఈ రోజు మనం ఆపుకోగలిగి, సాగు భూములకు మళ్లించుకోగలిగే ఒక గొప్ప కార్యక్రమం మైనర్ ఇరిగేషన్‌లో చెక్ డ్యాంల కార్యక్రమం కొనసాగుతున్నది.

ఈ సందర్భంగా నేను ఒకటే మనవి చేసుకోవాలనుకుంటున్నాను. ఇక్కడ హరీష్‌రావు గారున్నారు, కేటీఆర్‌గారున్నారు. పూర్వ వరంగల్ జిల్లా సమస్యలను

ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ఇక్కడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల అవసరం ఉన్నది. మా ప్రాంతంలో నెక్కొండ, నెల్లికుదురు, కేసముద్రం వంటి చోట్ల గ్యాప్ ఆయకట్టు ఉంది. కాకతీయ మెయిన్ కెనాల్‌ను ప్రధాన సోర్స్‌గా పెట్టుకొని, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటుచేయడానికి అనువైన స్థలంగాని, టెక్నికల్ ఫీజిబిలిటీగాని, తక్కువ ఖర్చుతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించడానికి అక్కడ అవకాశం ఉంది. దీనిని పరిశీలన చేయాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. అదే విధంగా ఘనపురం, జనగామ, పాలకుర్తి ప్రాంతాలలో ఇప్పటికే కేసీఆర్‌గారి దయవల్ల అన్ని చెరువులు నింపుకొని ప్రజలు బాగున్నారు. కాని శాశ్వతంగా నీటిని నిల్వ చేసుకోవడానికి బ్యాలెన్సింగ్ కావాలని గతంలో ప్రతిపాదించారు. మల్కాపూర్ రిజర్వాయర్ పనులను కూడా త్వరగా చేపట్టి, తక్కువ సమయంలో పూర్తిచేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, ముగిస్తున్నాను. థాంక్యూ.

శ్రీమతి డి. అనసూయ (ములుగు):- అధ్యక్షా, మొదటగా తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ రోజు మనిషికి గాలి, నీరు ఎంతైతే అవసరముందో ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం, విద్య కూడా అంతే అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించినట్లయితే మనకు ఈ విషయం బోధపడుతుంది. ఇవి నేడు ప్రాథమిక హక్కుగా, ప్రాథమిక అవసరాలుగా ఉన్నాయి. విద్య కొరకు రూ.12,127.55 కోట్లు కేటాయిస్తే, నిర్వహణ పద్దుకే దాదాపుగా 90 శాతం వినియోగిస్తున్నారు. ప్రగతి పద్దు క్రింద కేవలం 10 శాతం మాత్రమే ఉంది. ఆరోగ్య రంగానిది కూడా అదే పరిస్థితి ఉంది. మనం ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాలంటే ప్రతి పల్లెకు, ప్రతి గ్రామానికి ఉచితంగా విద్య, వైద్య సౌకర్యం కావాలి. అప్పుడే సమాజం ఆర్థికంగా కాని, సామాజికంగా కాని ముందంజలో ఉంటుంది. మిగతా రాష్ట్రాలకు దీటుగా, అభివృద్ధి పథంలో ముందుంటుంది. ఈ రోజు మనం ఆసుపత్రులను చూసినట్లయితే చాలావరకు పాత భవనాల్లోనే కొనసాగుతున్నాయి. అయితే డయాలసిస్ సెంటర్లు కావచ్చు, కేసీఆర్ కిట్లు కావచ్చు, కొన్ని పథకాలు వచ్చినప్పటికీ నూతన భవనాలు రానటువంటి పరిస్థితులతో పాటు, ఆసుపత్రుల నిర్వహణ కూడా చాలా కష్టంగా ఉంది. బడ్జెటు పెంచవలసిన అవసరం ఉంది. కొత్త ఆసుపత్రులను నిర్మించాలి. గతంలో కట్టినవాటిలో కొన్ని ప్రారంభం కాకుండా ఉన్నాయి. స్టాఫ్ కొరత కూడా ఉంది. వారిని కూడా నియమించాలని కోరుతున్నాను.

గతంలో కూడా అనేక సందర్భాలలో ఆసుపత్రులలో ఉన్న ఖాళీల గురించి ప్రస్తావించడం జరిగింది. కాని ఇప్పటివరకు ఆ ఖాళీలను భర్తీ చేయలేదు. ఆశా వర్కర్లు అనేకసార్లు ధర్నాలు చేశారు. ముఖ్యమంత్రిగారు స్వయంగా వారితో ప్రగతి భవన్‌లో సమావేశం పెట్టుకుని, వారికి ఏడువేల ఐదొందల రూపాయల చొప్పున ఇస్తామని చెప్పారు. కాని ఇవ్వకపోవడం వల్ల, వారు నిన్నగాక మొన్న ధర్నాకి వచ్చారు. ఈ విషయం గురించి పరిశీలించాలని కోరుతున్నాను. ఏజెన్సీ ప్రాంతాలలో డాక్టర్లు, నర్సులు, ఇతర ఖాళీలను భర్తీ చేయాలని కోరుతున్నాను. రోగాలకు అనుగుణంగా వైద్య సౌకర్యం ఉంటేనే ఫలితం ఉంటుంది. మనం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, ఆరోగ్య శాఖలో ఖాళీలను భర్తీ చేయకుండా ఉంటే ప్రయోజనం ఉండదు. ప్రాణాంతక సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోతే ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుంది కాబట్టి, ఖాళీలను త్వరలో భర్తీ చేయాలని కోరుతున్నాను.

ఈ రోజు పేషెంట్ల సంఖ్య కూడా పెరుగుతున్నది. ఈ సంఖ్య పెరగకుండా ఉండాలని, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని మనం కోరుకోవాలి. కాని రోజురోజుకి వస్తున్న రోగాలను చూస్తుంటే రకరకాల జబ్బులతో ప్రజలు బాధపడుతున్నారు. ఆసుపత్రులకు కేటాయించిన సర్జికల్ బడ్జెట్‌గాని, మెడికల్ బడ్జెట్‌గాని ఆ మొత్తాలను పెంచాలని గతంలో కూడా మేము చెప్పడం జరిగింది. తప్పకుండా ఈ బడ్జెటుని పెంచవలసిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను. ఏజెన్సీ ప్రాంతాలలో అంబులెన్సులు లేక, రోడ్లు సరిగా లేక ప్రజలు ఇబ్బంది

పడుతున్నారు. ఉన్న ఒకటి, రెండు అంబులెన్సులు కూడా ప్రజల దరిదాపుల్లోకి వచ్చే పరిస్థితి లేదు. ఐటిడిఏ ప్రాతిపదికన రెండు మండలాలకు ఒక అంబులెన్సును కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను.

ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రజల ఆరోగ్య ప్రదాయిని ఎంజిఎం ఆసుపత్రి. దీనిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మారుస్తామని ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది. కాని అక్కడ కూడా వేకెన్సీలు అలాగే ఉన్నాయి. సౌకర్యాల కొరత కూడా ఉంది. ప్రజలు ఈ ఎంజిఎం ఆసుపత్రిని మరిచిపోయే పరిస్థితి వచ్చింది. నాలుగు జిల్లాలకు కేంద్రంగా ఉన్న ఈ ఎంజిఎం ఆసుపత్రిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉంది కాబట్టి, తగినన్ని నిధులు కేటాయించాలి. దీనిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ప్రైమరీ హెల్త్ సెంటర్లలో తగినన్ని బెడ్స్ లేవు. వాటి సంఖ్య కూడా పెరుగుతున్నది. వాటిని అప్‌గ్రేడ్ చేయవలసిన అవసరం ఉంది. మా కొత్తగూడెం ప్రాంతంలో గిరిజన ప్రజలు ఎక్కువగా ఉన్నారు కాబట్టి అక్కడ ఉన్న ఆసుపత్రిని కూడా అప్‌గ్రేడ్ చేయాలని ఇంతకుముందే ఆరోగ్య శాఖామాత్యులను కోరడం జరిగింది. అందుకు అనుగుణంగా వారు చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను.

5.00 సా. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అన్ని ఆసుపత్రులను, పిహెచ్‌సిలను బెడ్స్ ఉండే విధంగా అప్‌గ్రేడ్ చేసి కావాల్సిన మందులను అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని కోరుతున్నాను. విద్యకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల్లో సెంట్రల్ మరియు స్టేట్ గవర్నమెంటులో చాలా పూర్‌గా ఉన్నాము. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలను మానవ వనరులుగా భావించి ప్రైమరీ పాఠశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులకు కావాల్సిన విద్యను అందించడంతోబాటు, భవనాలు, టాయిలెట్లు, నీళ్ల వంటి మౌలిక సదుపాయాలను అందించాలి. 1:20 రేషియో ప్రకారం పాఠశాలలు నడుస్తున్నాయి. కానీ, మా జిల్లాలో అది సరిపోదు. పాఠశాలకు ఊరుకు 10 కిలోమీటర్ల దూరం ఉంటుంది. కిలో మీటరు దూరంలో ఒక పాఠశాలను ఏర్పాటు చేస్తామని విద్యాశాఖకు సంబంధించిన పుస్తకంలో ఉంది. ఆ పాఠశాలలు మూత పడే పరిస్థితి వస్తోంది. ఐదు మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను కూడా కొనసాగించాలని కోరుతున్నాను. మావద్ద ఉన్న 30 పాఠశాలలను సేవా సంస్థవారు నడిపించారు. ఇప్పుడు వాళ్లు చేతులెత్తేయడం వలన నేను స్వయంగా దత్తత తీసుకుని, అక్కడ ఇక్కడ అడుక్కుని పాఠశాలలను నడిపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి, ఈచ్ వన్ టీచ్ వన్ ప్రణాళికలో భాగంగా ఆయా పాఠశాలలను ప్రభుత్వమే నిర్వహించి విద్యను అందించినప్పుడే సంపూర్ణ అక్షరాస్యతను సాధిస్తామని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో గురుకులాలను ఏర్పాటు చేసుకున్నాము. కానీ, వాటికి సంబంధించిన భవనాలు మాత్రం లేవు. మంచి వాతావరణం విద్యార్థులకు అందించినప్పుడే, మంచి విద్యను అభ్యసించి, భవిష్యత్తులో మేధావులుగా తీర్చిదిద్దబడతారు. గతంలో శతాబ్ది ఉత్సవాల సందర్భంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ప్రకటించిన నిధులు విడుదల కాలేదు. రూ.700కోట్లకు గాను జీతాలకు సరిపోయే విధంగా బడ్జెట్ విడుదల చేయడం జరిగింది. ఆ విషయంలో పునరాలోచించాలని కోరుతున్నాను. కాంట్రాక్టు ఉపాధ్యాయులందరినీ రెగ్యులరైజ్ చేయాలి. బీసీ గురుకులలాలకు సంబందించి నేను అక్కడి ప్రత్యక్ష బాధితురాలిని. జ్యోతీరావుపూలే పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల హనుమకొండలో ఉన్నాయి. మరో ఎస్సీ పాఠశాలను కూడా హనుమకొండ ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి లేఖను ఇమ్మని అడుగుతున్నారు. ప్రాక్టికల్‌గా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుంతో అదే చెప్తాము. కానీ, అబద్ధాలు చెప్పి అద్భుతంగా ఈ సభను తప్పు దోవ పట్టించేంత జ్ఞానం మాకు లేదు. ఉన్న వాస్తవాలనే చెప్పలేని జాతి మాది. ఉన్న ముచ్చటనే ఉన్నట్టుగా చెప్పలేని మేము కొత్తగా సృష్టించేంత గొప్ప అద్భుతాలు మాకు రావు, మేము నేర్చుకోము కూడా. కళాశాలల్లో ఫిజికల్ డైరెక్టర్లు, పిఇటిలు లేరు,

స్టేడియంలు కూడా లేవు. క్రీడలకు సంబంధించి డివిజన్ స్థాయిలో జరుగుతున్న క్రీడోత్సవాల్లో టీచర్లందరూ డొనేషన్లు కలెక్ట్ చేసుకుని క్రీడలు నిర్వహిస్తున్నారు. ఆ భారం టీచర్ల మీద పడకుండా ప్రభుత్వమే కొంత నిధిని క్రీడలకు కేటాయిస్తే బాగుంటుంది. బీసీలకు సబంధించి కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

మాకు నీళ్లొచ్చాయని అందరూ చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు. గోదావరి నదిని ఆనుకుని మా మండలాలు ఉన్నాయి. గోదావరి ఉధృతి వస్తే, మూడు మండలాలు మొత్తం కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడుతుంది. తుపాకులగూడెం, దేవాదుల బ్యారేజీలు అక్కడే ఉన్నాయి. కానీ, ఒక్క చుక్క నీరు కూడా మా ప్రాంతాలకు గోదావరి నది నుండి ఇవ్వలేకపోయారు. రామప్పలో స్టోరేజ్ చేసుకుంటే, నర్సంపేట, తపాసుపల్లి, హైదరాబాదు, భూపాలపల్లి ప్రాంతాలకు నీళ్లు పోతున్నాయి. మరి మా పరిస్థితి ఏమిటి? ప్రభుత్వం వచ్చిన తరువాత 110 చెక్‌డ్యాములు కావాలని ముఖ్యమంత్రిగారికి లేఖ ఇచ్చాము. కానీ, నాలుగు కంటే ఎక్కువ చెక్‌డ్యాములు మాకు రాలేదు. ట్రైబల్ ఏరియాల్లోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చెక్‌డ్యాముల రూపకల్పన చేయండి. ఒక పంట పండించే దగ్గర రెండు పంటలకు నీళ్లు ఇస్తే, ఇంకొక ఎకరం వైపు అడవి కొట్టడానికి ఎవరూ వెళ్లరు. ఫారెస్ట్‌కి సంబంధించి మళ్లీ అటవీశాఖవారు కంచెలు కొడుతున్నారు. అటవీశాఖ వారు ఎందుకు ఇంత దారుణంగా కంచెలు కొడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు పోతే, మరల కొత్త భూములు ఇస్తే, వాళ్లు తిరగబడే పరిస్థితి ఉంది. మా ప్రాంతంలో చెక్‌డ్యాములు కట్టండి, రోడ్లు, వేయండి, విద్యను అందించండి. అడవుల్లో అక్కడక్కడ ఖాళీగా ఉన్న చోట (చెట్లు లేని చోట) మొక్కలను పెంచండి. అందుకు మేము సహకరిస్తాము. కానీ, సాగులో ఉన్న భూములను లాక్కోవడం సరైన పద్ధతి కాదు.

వరంగల్ నుండి హైదరాబాదు వరకు ఐటి కారిడార్ చేస్తామని చెప్పారు. మా వద్ద ఉన్న రేయాన్స్ ఫ్యాక్టరీకి సంబంధించి ప్రభుత్వం గతంలో జీఓలు ఇచ్చింది. ప్రారంభిస్తామని మంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. ప్రారంభించనందున యాజమాన్యం కోర్టుకు వెళ్లింది. ఆ కార్మిక బాధితులను మంత్రిగారు పెద్ద మనసు చేసుకుని, ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఉంది. వారికి ఆరు సంవత్సరాలుగా జీతాలు రావడం లేదు. పిల్లల పాఠశాలలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. కాబట్టి, రేయాన్స్ ఫ్యాక్టరీ వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది.)

శ్రీ చంటి క్రాంతి కిరణ్ (ఆంధోల్):- అధ్యక్షా, తెలంగాణ వస్తే, ఏమౌస్తుంది, కరెంట్ తీగల మీద బట్టలు ఆరేసుకుంటారా అని ఎగతాళి చేసే పరిస్థితి నుండి స్వయం పాలనలో ఆత్మ గౌరవ దిశగా ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ అద్భుతంగా ఉంది. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలిపే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడమే కాకుండా, ఆర్థిక మాంద్యం ఉన్నప్పటికీ, ఏ పథకాల్లో కూడా కోత లేకుండా ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్‌ను తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ బడ్జెట్ అని తెలియజేస్తున్నాను. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అనేక సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయడానికి సమాచార శాఖ చాలా కృషి చేస్తున్నది. పౌర సంబంధాలే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ, అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రచారం చేయడంలో సమాచార శాఖ పూర్తి స్థాయిలో సఫలం చెందిందని సంతోషం వ్యక్తం చేస్తున్నాను. పూర్తి స్థాయిలో ప్రభుత్వం పత్రికల్లో, మీడియాలో ప్రకటనలు ఇచ్చుకుంటూ, విస్తృతంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుంటూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుంది.

5.10 సా. తెలంగాణ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలందరూ మెచ్చుకుంటున్నారు. చాలా పత్రికలు నిర్లక్ష్యానికి గురి అయ్యాయి. గతంలో తెలంగాణలోని పత్రికలను పట్టించుకోలేదు. చిన్న పత్రికలను అసలే పట్టించుకోలేదు. కేసీఆర్‌గారి నాయకత్వంలో తెలంగాణ

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిన్న పత్రికలు కూడా ఆదుకోవడం జరుగుతున్నది. జర్నలిస్టుల కోసం బడ్జెట్‌ను కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టులు పాల్గొన్నప్పుడు మీరు తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటే మీకు ఏమి వస్తుంది? ఐమాక్స్‌ను తీసివేసి మీకు ఇళ్లు ఇస్తారా, మీకు ఉద్యోగాలు ఇస్తారా అని గత పాలకులు ఎకతాలి చేసినా, తెలంగాణ జర్నలిస్టులు ఉద్యమంలో పాల్గొన్నందుకు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారు జర్నలిస్టుల కోసం అద్భుతమైన పథకాలను రూపొందించడం జరిగింది. ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను రూపొందించడం జరిగింది. జర్నలిస్టులు అంటే అక్రిడిటేషన్ ఉంటే చాలు అని ఉండేది. అక్రిడిటేషన్ మాత్రమే కాదు జర్నలిస్టుల బాగోగులు కూడా మేము చూసుకుంటామని ముఖ్యమంత్రిగారు జర్నలిస్టుల సంక్షేమం కోసం కొన్ని కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వంద కోట్ల రూపాయలను మీడియా అకాడమికి ఇచ్చి వారి సంక్షేమం కోసం పూర్తి శాతం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వాటి నుంచి వచ్చే ఇంట్రస్ట్‌తో ప్రెస్ అకాడమి ద్వారా ఎవరైతే జర్నలిస్టులు విధి నిర్వహణలో మరణిస్తారో వారందరికి సహకారం అందించడానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అనేక రకాలుగా సహాయాన్ని అందిస్తున్నది. ఈ సంవత్సరం కూడా మరో పది కోట్ల రూపాయలు జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో పొందుపరచినందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మొదటి నుంచి కేసీఆర్‌గారు జర్నలిస్టుల పక్షపాతిగా ఉన్నారు. వారు ఉద్యమంలో ఉన్నప్పటి నుంచి మేమందరం వారితో కలిసి పని చేస్తేనే తెలంగాణను సాధించుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. నేను ఎంఎల్ఏ అయిన తర్వాత కూడా ముఖ్యమంత్రిగారిని ఎప్పుడైనా కలిసినప్పుడు మనం జర్నలిస్టులకు తప్పకుండా ఏదైనా చేయాలి, ఇండ్ల స్థలాల విషయంలో ఏమి చేస్తే బాగుంటుందనే వారు అడగడం జరిగింది. ఇప్పటి వరకు జర్నలిస్టుల సంక్షేమం గురించి చాలా మంది మాట్లాడారు. జర్నలిస్టులకు ఏమి జరగలేదని ప్రభుత్వం మీద కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం చూస్తే ఏ ప్రభుత్వం చేయని విధంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం హెల్త్ కార్డుల కోసం 22 కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. కొందరు నాయకులు ఇటీవల ఒక చోట ప్రెస్ మీట్ పెట్టి జర్నలిస్టుల హెల్త్ కార్డు నాలుక గీసుకోవడానికి కూడా పనికి రాదని కామెంట్ చేయడం జరిగింది. 22కోట్ల రూపాయలు జర్నలిస్టులు హెల్త్ కోసం ఉపయోగించారంటే ఈ ప్రభుత్వం 22కోట్ల రూపాయలు మాత్రమే కాదు ఏ సందర్భంలోనైనా సరే ఎవరైనా జర్నలిస్టులు మేము ఆపదలో ఉన్నామంటూ ముఖ్యమంత్రిగారిని కానీ, కేటీఆర్‌గారిని కానీ సంప్రదిస్తే వెంటనే వారికి ఎల్‌ఓసి ఇవ్వడం జరుగుతుంది. సుమారు 22లక్షల ఎల్‌ఓసిని మేము జర్నలిస్టుల కమ్యూనిటీకి ఒక వ్యక్తి కోసం తీసుకున్నాము. సభ్యులు బాలరాజు గారు గుర్తు చేస్తున్నారు. అచ్చంపేటకు సంబంధించిన ఒక జర్నలిస్టు లివర్ ట్రాన్స్‌ప్లాన్‌టేషన్ కావాలంటే ముఖ్యమంత్రిగారితో, కేటీఆర్‌గారితో మాట్లాడి 22 లక్షల ఎల్‌ఓసిని ఇప్పించడం జరిగింది. ఒక కేసు మాత్రమే కాదు ఎవరైతే ప్రభుత్వం దృష్టికి, మీడియా అకాడమి దృష్టికి వస్తున్నారో వాళ్లందరికి ఎల్‌ఓసిలు, సిఎమ్ రిలీఫ్ ఫండ్ ఇప్పించడం జరుగుతున్నది. జర్నలిస్టులకు సంబంధించిన హౌసింగ్ సమస్య మాత్రం సుప్రీమ్‌కోర్టులో పెండింగులో ఉన్నప్పటికీ అనేక నియోజకవర్గాలలో ఎమ్ఎల్ఏలు ఇండ్లను కేటాయించడం జరిగింది. మనకున్న సమాచారం ప్రకారం, మెదక్, సిరిసిల్ల, సిద్ధిపేట, వరంగల్, మహబూబ్‌నగర్, అదిలాబాద్, కామారెడ్డి, భూపాలపల్లి, జనగాంలో ఎమ్ఎల్ఏలు చొరవ చూపించి అక్కడ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. సిరిసిల్లలో కేటీఆర్‌గారు దాదాపు 250 మంది జర్నలిస్టులకు ఇండ్లు కట్టించడం జరిగింది. సిద్ధిపేటలో హరీష్‌రావుగారు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ఇవ్వడం జరిగింది. ఇటీవల శ్రీనివాస్‌గౌడ్‌గారు మహబూబ్‌నగర్ టౌన్‌లో ఇండ్ల స్థలాల కోసం శంకుస్థాపన చేయడం జరిగింది. ఎర్రబెల్లిగారు కూడా

జర్నలిస్టులకు ఇండ్ల సహాయం చేసే ప్రయత్నంలో ఉన్నారని అక్కడి జర్నలిస్టులు చెప్పడం జరిగింది. బహుశా మరో సంవత్సరంలోపు ఈ ప్రక్రియ పూర్తి అవుతుందని నేను అనుకుంటున్నాను. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వం మొదటి నుంచి చెబుతుంది. మండల స్థాయి నుంచి నియోజకవర్గాల వారీగా అందరికి ఇండ్లను ఇచ్చే విధంగా ప్రయత్నం మొదలు పెట్టినందుకు ఎమ్ఏల్ఏలందరికి నేను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మొట్టమొదటిసారిగా సిరిసిల్లలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చినందుకు కేటీఆర్‌గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఒక పాలసీ తీసుకుంటే బాగుంటుంది. సుప్రీం కోర్టులో కేసు ఉంది అన్నప్పుడు డబుల్‌బెడ్ రూమ్‌లను కానీ వేరే రకంగానో దీన్ని చేద్దామని అనేక మంది ఎమ్ఏల్ఏలు కూడా ఇంట్రస్ట్‌తో ఉన్నారు కనుక వీటన్నింటిని త్వరగా పూర్తి చేస్తే పేద జర్నలిస్టులందరికి తోడ్పాటును అందించిన వాళ్లమవుతాము.

దేశంలో ఏ రాష్ట్రంలో అమలు పరచని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నాను. మిగతా రాష్ట్రాల నుంచి మీడియా అకాడమి ఛైర్మన్లు ఇక్కడకు వచ్చి ఇక్కడ జరుగుతున్న పని తీరును చూసి ఆశ్చర్యపోతున్నారు. నేను ఇటీవల ఢిల్లీకి వెళ్లినప్పుడు జాతీయస్థాయి నాయకురాలు తెలంగాణ భవన్‌లో కలిసింది. మా జర్నలిస్టులు నేను ఎమ్ఎల్ఏని అని చెప్పిన తర్వాత ఆమె చాలా ఇంప్రెస్ అయింది. మన రాష్ట్రంలో చేస్తున్న కార్యక్రమాల గురించి నేను చెబితే ఆమె చాలా ఆశ్చర్యపోయింది. తెలంగాణ రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరుగుతుందా? ఆ విషయం నాకు తెలియదు, మా ఢిల్లీలో తప్పుడు ప్రచారం ఉన్నదని ఆమె ఈ విషయాన్ని నాతో చెప్పడం జరిగింది. మన ప్రభుత్వం జర్నలిస్టుల కోసం చేస్తున్న పనిని ఇంకా జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసుకోవాలి. మీ ద్వారా ప్రభుత్వానికి నా ఒక చిన్న విన్నపమేమంటే, ముఖ్యమంత్రిగారు అద్భుతమైన డిజైన్లతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. కాళేశ్వరం నీళ్లు తెలంగాణలోని ప్రతి చెరువును, ప్రతి గడపను ముద్దాడనున్నాయి. ఇంకా విస్తృతంగా ప్రచారం చేసుకోవాలి. ప్రతి నియోజవర్గంలోని, ప్రతి మండలంలోని జర్నలిస్టులను కాళేశ్వరం ప్రాజెక్టు వద్దకు టూరుకు తీసుకుని పోయే విధంగా సమాచార శాఖ ముందుకు వస్తే బాగుంటుందని నేను కోరుకుంటున్నాను. అనేక మంది ఈ కాళేశ్వరం ప్రాజెక్టు చూసిన తర్వాత ఈ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ఏ విధంగా జరిగింది దీని తీరుతెన్నులు వంటివన్ని తెలుసుకుంటున్నారు. ఇంకా అనేక రకాలుగా అక్రిడిటేషన్లు అందజేయడంలో కానీ, మిగతా రకాలుగా సమాచార శాఖ చేస్తున్న కృషిచాలా అభినందనీయమని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ జర్నలిస్టుల పక్షపాతిననే అంటుంటారు. ఇప్పటికీ కూడా ఇంకా అనేకసంక్షేమ పథకాలు తన మదిలో ఉన్నాయి కనుకు తప్పకుండా ఈ సమాచార శాఖ ద్వారా జర్నలిస్టుందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తారని ఆశిస్తున్నాను.

ప్రభుత్వం ప్రకటనల ద్వారా యాజమాన్యాలకు రూ.867.45 కోట్లు వివిధ పత్రికలు ఛానెల్లకు ఇవ్వడం జరిగింది. కానీ, యాజమాన్యాల నుంచి మాత్రం జర్నలిస్టులకు జీతాలు ఇవ్వడం తప్ప మిగతా ప్రయోజనాలు ఏమి అందడం లేదు. వీరి సంక్షేమం కోసం ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటే బాగుంటుంది. సమాచార శాఖ మీద నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

5.20 సా. గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ప్రజలకు చెప్పడం జరిగింది. ఏకగ్రీవంగా పంచాయతీ సర్పంచులను ఎన్నుకుంటే మీ గ్రామానికి ప్రోత్సాహకం క్రింద రూ.20 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని చెప్పడం జరిగింది. ఈ ప్రతిపాదనకు చాలా గ్రామాలు సిద్ధపడి ఏకగ్రీవమైయ్యాయి. అయినా ఇప్పటి వరకు ఆ గ్రామాలకు ఆ నిధులు అందలేదు. ఈనాడు బ్రహ్మాండంగా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. సర్పంచులు బాగా రిస్క్ తీసుకుని వారి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు. కాబట్టి మీ ద్వారా పంచాయతీరాజ్ మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు రూ.20లక్షలు విడుదల చేసినట్లయితే వారిని ప్రోత్సహించిన వారమవుతాం. కాళేశ్వరం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నీరు అందుతున్నది. కాని మా సింగూరుకు నీళ్లు రావడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి ఎద్దడి ఎక్కువ అయ్యే అవకాశం ఉంది కాబట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నుండి సింగూరుకు నీరు వచ్చే విధంగా ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకోవాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, ములుగు నియోజకవర్గంలో ఉన్న రామప్ప, లక్నవరం, బొగత వాటర్ ఫాల్, గోదావరి, సమ్మక్క-సారలమ్మ, ఫారెస్ట్ ఏరియాలలో టూరిజం పెరుగుతోంది. కాబట్టి అక్కడి స్థానిక ప్రజల యొక్క కళలను, సంస్కృతిని కాపాడే విధంగా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానికులకు కల్పించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. గోవిందపేట్ దగ్గర లక్నవరం వెళ్లే దారిలో 5th Battalion ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ భూములు కోల్పోతున్న వంద మందికి ఎలాంటి ఉపాధి కల్పించకుండా ఖాళీ చేయించడం జరిగింది. ఆ విషయం గురించి మా జిల్లా మాత్యులు దయాకర్‌రావు గారికి కూడా తెలుసు. కాబట్టి వారిని ఆదుకోవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను.

ప్రభుత్వం గిరిజన కళలకు మరియు పండుగలకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. అయితే మాకు ఉండే పండుగలు వేరు కాబట్టి ఆ పండుగల దృష్ట్యా ఒక క్యాలెండర్‌ని విడుదల చేసి ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐటిడిఏ) కేంద్రంగా సెలవు దినములు ప్రకటిస్తే బాగుంటుంది. విత్తనం పండుగ, కొత్తల పండుగ, పెద్దల పండుగ అని ఇట్లా ప్రకృతిని ఆరాధించే జాతులు కాబట్టి, ప్రకృతి సహజంగా వచ్చే పంటలకు మేము పండుగ చేసుకోవడానికి, ఇతరత్రా పండగలు జరుపుకునే విధంగా ఒక క్యాలెండర్‌ను విడుదల చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా కోరుతున్నాను.

దేవాలయాల్లో పని చేసే పూజారులకు ఎలాగైతే గౌరవ వేతనం ఇస్తున్నారో అదే విధంగా గ్రామ దేవాలయాల్లో బహుజనుల దేవుళ్లను శివశక్తులు పూజిస్తారు. అలాగే ప్రజలకు పూజారులుగా ఉంటారు కాబట్టి వారికి కూడా గౌరవ వేతనం ఇవ్వాలని కోరుతున్నాను. అన్ని రకాల శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు పిఆర్‌సి తొందరలోనే ఇచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా మా ప్రాంతంలో గోదావరి, అడవులు, వాగులు-వంకలు ఉన్నాయి. పాకాలలో నీళ్లు నిండితే మునిగిపోయేది మా కొత్తగూడెం మండలం. కాని వేసవికాలం వస్తే అక్కడ ఒక్క చుక్క నీరు ఉండదు. కాబట్టి పాకాల చెరువు, కొత్తగూడెంలోని గంగారం, గోదావరి పరివాహక ప్రాంతాలలో లిఫ్ట్‌లు ఏర్పాటు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

అలాగే రామప్పలో నీరు వచ్చి, అక్కడి పంట పొలాలన్నీ మునిగిపోయాయి. అందువల్ల నష్టపోయిన బాధితులు ఎవరైతే ఉన్నారో, వారు ఇక్కడి వచ్చి అడుగుతామని అంటున్నారు. ఆ ప్రాంతంలో నీరు రావడం లేదు కాని మునగడానికి మాత్రం మేము పనికి వస్తాం. కాబట్టి మీద్వారా ప్రభుత్వానికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను. నీళ్లు, నిధులు, నియామకాల కోసం అనుకున్న తెలంగాణలో తలాపునే మాకు గోదావరి, వనరులు ఉన్నాయి. కాబట్టి మాకు రెండు పంటలకు నీరు వచ్చే విధంగా పెద్దలు, ముఖ్యమంత్రి గారు ఆలోచించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నన్నపునేని నరేందర్ (వరంగల్ ఈస్ట్):- అధ్యక్షా, నాకు ఈ అవకాశం కల్పించినందుకు తమరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉద్యమ నాయకుడే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం, అదే విధంగా రాష్ట్రంలో సగభాగం ఉన్న పట్టణ మున్సిపల్ శాఖకు ఉద్యమ నాయకుడే మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ గారు ఉండటం తెలంగాణ రాష్ట్ర ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు, మున్సిపల్ శాఖ మంత్రి గారి మది నుండి జాలు వారిన ఆలోచనే పట్టణ ప్రగతి కార్యక్రమం. దశాబ్దాల కంపును కడిగి

వేసే కార్యక్రమం పట్టణ ప్రగతి కార్యక్రమం. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం, ప్రజల ద్వారా మాత్రమే ప్రగతి సాధించగలమనే దృఢ సంకల్పంతో భాగస్వామ్యం చేయడం జరిగింది. ప్రజలను నాలుగు రకాలుగా చేసి, అంటే యువత, వయోజన, మహిళ, సీనియర్ సిటిజన్స్‌గా చేసి ప్రజలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రజల నుండి పట్టణ ప్రగతి కార్యక్రమంలో మంచి ఫలితాలు రావడం జరుగుతున్నది. ప్రజలను భాగస్వామ్యం చేయడమే కాకుండా అధికారులు, మేయర్‌లు, ఛైర్మన్‌లు, కార్పొరేటర్‌లు మరియు కౌన్సిలర్‌లకు రోజు వారి వారి బాధ్యతలను గుర్తు చేసే విధంగా ఈ చట్టం ఉండటం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. పట్టణ ప్రజలు మాత్రమే కాదు పల్లెలు మరియు ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల కోసం పట్టణాలలో వారి యొక్క అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుని పట్టణ ప్రగతిని ఈ విధంగా రూపకల్పన చేయడం చాలా సంతోషదాయకం. అందుకుగాను మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గారికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

పట్టణ ప్రగతి రూపకల్పనలో భాగంగా క్రింది స్థాయి, సూక్ష్మస్థాయిలో గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ మున్సిపల్ శాఖ మంత్రి గారు చేసిన రూపకల్పనలో ఏదైతే ఒక సామాన్యుడి యొక్క అవసరాలు ఉంటాయో, దాన్ని ఒక సామాన్యుడిగా ఆలోచన చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. శానిటేషన్ గాని, వాటర్ సప్లై, ఎలక్ట్రిసిటీ, స్మార్ట్ నోట్స్, టాయిలెట్స్, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్స్, ఎస్‌టిపిలు, 5 రూపాయలకు భోజనం, పార్కింగ్ ప్లేసెస్, బస్టాండ్స్, బస్టాప్స్, రైల్వేస్టేషన్‌లు ఈ విధంగా ఒక సామాన్యుడి చుట్టూ ఓ సాలె గూడు లాగా చుట్టూ అల్లుకుపోయిన అవసరాలు ఏవైతే ఉంటాయో, అవన్నీ కూడా ఒక సామాన్యుడిగా ఆలోచించి, ఈ పట్టణ ప్రగతి కార్యక్రమానికి రూపకల్పన చేయడం చాలా సంతోషం.

అదే విధంగా కొత్త చట్టం ద్వారా 75 గజాలు ఉన్న పేద ప్రజలకు వంద రూపాయల అప్లికేషన్‌తో ఇల్లు కట్టుకోవడానికి అవకాశం కల్పించినందుకు ప్రజలందరూ చాలా సంతోష పడుతున్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఫలితాలు సాధించడానికి కావలసిన మ్యాన్‌పవర్, మిషన్ పవర్ గాని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ శాఖ నుండి రూ.144 కోట్లు ఇవ్వడం నిజంగా హర్షించదగిన విషయం. గత ప్రభుత్వాలు కార్మికుల గురించి గాని, వారి యొక్క శ్రేయస్సు గురించి గాని పట్టించుకున్న చరిత్ర లేదు. ఈనాడు కార్మికులకు జీతాలు పెంచడమే కాకుండా, పట్టణ ప్రగతి కార్యక్రమంలో శానిటేషన్ కార్మికులను మాత్రమే కాకుండా అధికారులను, ప్రత్యేక అధికారులను, సూపర్‌వైజర్‌లను, నోడల్ అధికారులను అక్కడ ఉన్న ముఖ్యులందరినీ భాగస్వాములుగా చేయడం జరిగింది. రూ.144 కోట్లలో భాగంగా వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రతి నెల రూ.7.20 కోట్లు ఇవ్వడం జరుగుతోంది. అందుకు నేను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా టియుఎఫ్ఐడిసి (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా, రూ.2,000 కోట్లతో నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీలకు కొత్తగా రూపొందించిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక విజన్‌తో నిధిని ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

5.30 సా. పట్టణ ప్రగతిని స్ఫూర్తిగా తీసుకుని పట్టణానికి కావాల్సిన మిషనరీ మరియు ఇతర అవసరాల కోసం ప్రభుత్వం దాతలను అప్పీల్ చేస్తే దాతలు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి వారి వారి డివిజన్లను బాగు చేసుకోవడానికి ముందుకు వస్తారని మీ ద్వారా కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు, మున్సిపల్ శాఖామాత్యులు లక్షలాది పేద ప్రజలకు జీవో నెం. 58,59 ద్వారా పట్టాలు ఇవ్వడం జరిగింది. పట్టణాల్లో, పల్లెలో పేదలు ప్రభుత్వ భూముల్లో పక్కా ఇండ్లు నిర్మించుకున్నారు. స్వంత స్థలాలు ఉన్న వారికి ఇళ్లు ఇచ్చే పద్ధతిలో కాకుండా యాజమాన్య హక్కు కల్పిస్తే చాలు అని ప్రజలు కోరుకుంటున్నారు. దయచేసి దీన్ని గతంలో ఎలా పూర్తి చేశారో అదే విధంగా మిగతా గుడిసె వాసులకు కూడా

ఇవ్వాలని తమరి ద్వారా మున్సిపల్ శాఖామాత్యులను కోరుతున్నాను.

అదేవిధంగా లూజ్ వైర్లు, బ్రోకెన్ పోల్స్ మరియు 19 కాంపోనెంట్స్‌తో కూడుకున్న విద్యుత్తుకు సంబంధించి ఇప్పటివరకు నగరాలలో విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి. కరెంటు షాక్‌కు గురై చాలా మంది చనిపోయిన చరిత్ర ఉన్నది. దానిని కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ పురపాలశాఖ మంత్రిగారు సూక్ష్మస్థాయిలో ఆలోచించి 13 కాంపోనెంట్స్‌తో స్వయంగా దాని నిధులు కూడా బడ్జెట్‌లో ఏర్పాటు చేసి దానిని పూర్తిగా అటువంటి పరిస్థితులు ఉండకుండా నిర్మాణం చేయాలని కోరుతున్నాను.

హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరమైన వరంగల్ జిల్లాకు అడగకుండానే 2016వ సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్మాణాత్మకమైన సూచనలు చేసి వాటి అమలు కోసం ప్రతి సంవత్సరం మూడు వందల కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగింది. వరంగల్ నగరం అభివృద్ధికి రూపకల్పన జరుగుతుంది. మున్సిపల్ శాఖామాత్యులు ఇన్నర్ రోడ్డును ప్రతిపాదన చేశారు. ప్రస్తుతం భూములు సేకరణ, టెండరు ప్రక్రియ పూరైంది. నిర్మాణానికి పూర్తిగా సంసిద్ధంగా ఉంది. హైదరాబాద్ నగరం తరువాత వరంగల్ నగర నిర్మాణానికి ఒకవైపు టెక్స్‌టైల్ పార్కు, మరొక వైపు ఐటీ పార్కు, ఇన్నర్ రోడ్డు మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, పురపాలకశాఖమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. 2016వ సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు వరంగల్ నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కావాలి దానికి రూపకల్పన, డీపీఆర్ చేయమని సూచనలు చేయడం, పురపాలకశాఖమంత్రిగారు దానిని ఆదేశించడం ద్వారా ఈరోజు సిద్ధంగా ఉంది. రాబోవు రోజుల్లో వరంగల్ నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను. అడగనిది అమ్మ అయిన పెట్టదు. వరంగల్ నగరంపై, నగర ప్రజలపై పెద్దమనసు చేసుకుని మీరు సూక్ష్మమంగా ఆలోచించి నగర ఎదుగదలను కోరుకున్న తమరు దీనిని కూడా సంపూర్ణంగా పూర్తి చేయాని కోరుతున్నాను. పట్టణ ప్రగతి కార్యక్రమం పట్టణాలకే కాకుండా పల్లె ప్రజలకు ఉపయోగపడే విధంగా నిత్యం జరిగే మనిషిదినచర్యలో భాగంగా పట్టణాల రూపకల్పనలో సఫలీకృతమై దేశానికే ఆదర్శంగా నిలిచిన పట్టణ ప్రగతికి గౌరవ కేటీఆర్ గారు పురపాలక శాఖమంత్రిగా ఉండడం గౌరవ ముఖ్యమంత్రిగారికి తమరి ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కాలేరు వెంకటేష్ (అంబర్‌పేట్):- అధ్యక్ష, ఎన్నో విభాగాల్లో భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి సాధించడంలో ముందంజలో ఉండడం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఉన్న అనుభవం మన తెలంగాణ ప్రజలందరికి అదృష్టంగా భావిస్తున్నాను. ప్రగతి విద్యుత్తు విషయంలో గానీ, వ్యవసాయ రంగంలో గానీ, హరిత హారం, రైతు బంధు, ఇతరత్ర విభాగాల్లో ప్రగతి చాలా బాగుంది. కాకపోతే మన ప్రభుత్వం న్యాయశాఖ విషయంలో కొద్దిగా వెనుకబడి ఉన్నామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. మూడు సంవత్సరాల క్రితం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రజల వద్దకు పాలన తీసుకువెళ్లాలన్న ఉద్దేశంతో 33 జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ 33 జిల్లాల్లో మూడు సంవత్సరాల నుంచి కలెక్టరు గారు, ఎస్పీగారు, వ్యవసాయశాఖ, ఆరోగ్యశాఖ మరియు అన్ని శాఖలు ఆ జిల్లాల్లో ఏర్పడడం జరిగింది. జిల్లా కోర్టులను ఏర్పాటు చేయలేదు. ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లా ఐదు జిల్లాలుగా విభజించడం జరిగింది. త్వరలో 33 జిల్లాల్లో జిల్లా కోర్టులు ఏర్పరిస్తే కేసులు పరిష్కరించబడడమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు జరుగుతాయి. కక్షిదారులు మిగతా జిల్లాల నుంచి 60-70 కి.మీ దూరం ప్రయాణం చేయడం కూడా తగ్గుతుంది. ప్రాథమిక సూత్రం ఏమంటే న్యాయ వ్యవస్థలో **Justice delayed is Justice denied** ఈ ప్రాథమిక సూత్రాన్ని అనుసరించి మన రాష్ట్రంలో చెక్‌బౌన్స్ కేసులు లక్షల్లో పెండింగ్‌లో ఉన్నాయి. భార్యభర్తల వివాదాలు, అట్రాసిటీ కేసులు కొన్ని లక్షల సంఖ్యలో పరిష్కార కాక పెండింగ్‌లో ఉండడం వల్ల ప్రజల్లో న్యాయ వ్యవస్థ మీద ఒక అపనమ్మకం ఏర్పడుతుంది. ఐదారు నెలల క్రితం

హైదరాబాదులో జరిగిన దిశ కేసులో అది ప్రస్ఫుటంగా ఏర్పడింది. అత్యాచారం జరిగిన తరువాత ప్రజలు ఏ నాయకునికి అనుసరించకుండా ప్రజలందరు గుమిగూడి వారు స్వయం ఘటనా స్థలానికి వచ్చి నేరస్థులను వెంటనే శిక్షించాలని వాదించారు. ఆ తరువాత వారిని ఏ విధంగా సమాజం నుంచి తొలగించడం జరిగిందో మనందరికి తెలిసిన విషయమే. అటువంటి సంఘటనలు జరగడానికి ప్రధాన కారణమేమంటే న్యాయవ్యవస్థ మీద ప్రజలలో అపనమ్మకం ఏర్పడడం, కోర్టులకు వెళ్లితే న్యాయం జరగడం లేదు. కొన్ని సంవత్సరాలు మేము వేచి చూడడం జరుగుతుంది. కాబట్టి, తక్షణమే న్యాయం కావాలని ప్రజలు ఆ రోజు ప్రజలు ఆ రోజు పోరాటం చేయడం జరిగింది.

5.40 సా. ఇటువంటివి రిపీట్ కాకుండా ఉండాలంటే మన న్యాయ వ్యవస్థ చాలా పటిష్టంగా ఉండాలని నేను కోరుతున్నాను. జిల్లా కోర్టుల్లో జడ్జెస్ లేకపోవడం, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ లేకపోవడం, కోర్టుల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం గమనించవలసిన విషయం. ఈ మధ్య కోర్టుల్లో మహిళా క్లైయింట్స్ సంఖ్య పెరగడం జరుగుతోంది. అటువంటి మహిళా క్లైయింట్స్‌కు కోర్టుల్లో సెపరేటుగా రూములు లేకపోవడం, బాత్రూములు లేకపోవడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. మన మినిస్టర్‌గారు వీటన్నింటి మీద దృష్టి సారించి తగిన బడ్జెటు కేటాయిస్తే ఒక సంవత్సరం లోపల మన తెలంగాణలో చాలా అత్యున్నత స్థాయిలో కోర్టులను ఏర్పాటు చేసుకోవచ్చు.

అంబర్‌పేట నియోజకవర్గంలో కాచిగూడ గవర్నమెంటు జూనియర్ కాలేజీ ఉంది. పది, పన్నెండు ఎకరాలలో ఉన్న పాత జూనియర్ కాలేజీ అది. దాన్ని డిగ్రీ కాలేజీకి అప్‌గ్రేడ్ చేయాలని నేను తమరి ద్వారా ఎడ్యుకేషన్ మినిస్టర్ గారికి అప్పీల్ చేస్తున్నాను. మా నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు. దాన్ని కన్సిడర్ చేస్తే చాలా మంది పిల్లలకు డిగ్రీ చదివే అవకాశం వస్తుంది.

శ్రీ బీరం హర్షవర్ధన్‌రెడ్డి (కొల్లాపూర్):- అధ్యక్షా, రోడ్లు భవనాల శాఖకు సంబంధించిన బడ్జెట్ పద్దులపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. Roads indicate the culture అని అంటారు. రహదార్లు ప్రగతికి చిహ్నాలు. మెరుగైన రహదార్లు దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయి. రవాణ సౌకర్యం బాగా ఉన్న సమాజాలు త్వరితగతిన పురోగమిస్తాయి. ప్రజా మరియు సరుకుల రవాణా అవసరాలలో దాదాపు 90 శాతం రోడ్లు తీరుస్తున్నాయి. తెలంగాణ రాకముందు రోడ్ల విషయంలో తీవ్ర అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రహదార్లు అత్యంత దారుణంగా ఉండేవి. జాతీయ రహదార్ల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఆర్ అండ్ బి రోడ్లలో 70 శాతం సింగిల్ లేన్ రోడ్లు మాత్రమే ఉండేవి. ఉదాహరణకు మా నియోజకవర్గమైన కొల్లాపూర్ నుంచి హైదరాబాదుకు 160 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే సుమారు నాలుగు గంటలకు పైనే పట్టేది. కానీ ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాల వల్ల మేము కేవలం రెండు, రెండున్నర గంటల్లో హైదరాబాదు చేరుతున్నామంటే ఏ రకంగా రోడ్ల అభివృద్ధి జరిగిందో ప్రతి ఒక్కరూ ఒకసారి గమనించాలి. గతంలో ఉన్న పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం మొదటి రోజుల్లోనే గ్రహించి రహదారుల పరిస్థితి మెరుగుపరచడం ద్వారా ప్రగతికి బాటలు నిర్మించాలని నిర్ణయించింది. రహదారుల అభివృద్ధి అత్యంత ప్రాధాన్యత గల అంశంగా గుర్తించి, రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచే జాతీయ రహదారుల విస్తరణకు అత్యధిక నిధులు ఆర్ అండ్ బి శాఖకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తూ వచ్చింది.

గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి రాజకీయ నేతృత్వం వహించిన నాయకుడు. కెసిఆర్ గారు స్వరాష్ట్రం సాధించిన అనంతరం సొంత రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం గర్వకారణం. రాష్ట్ర రాజధాని నుంచి ప్రతి జిల్లా కేంద్రానికి ఖచ్చితంగా నాలుగు లేన్ల రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రానికి రెండు లేన్ల రోడ్లు, అలాగే మండల కేంద్రం నుంచి ప్రతి గ్రామానికి పక్కా రోడ్ల నిర్మాణం చేయాలనే ఆలోచన చేసి రూ.2518 కోట్లు వ్యయం చేసి నిర్మించినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన

ధన్యవాదాలు. అదే విధంగా రాష్ట్రంలో ఆర్ అండ్ బి పరిధిలో 511, పంచాయతీ రాజ్ పరిధిలో 631 వంతెనలను నిర్మాణం చేసిన ఘనత రాష్ట్రప్రభుత్వానిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గతంలో గతుకుల రోడ్లు ఉండేవి. కానీ ఈరోజు రోడ్లస్వరూపం పూర్తిగా మారిపోయింది. గతుకులు లేని రోడ్ల మీద ప్రయాణిస్తూ ప్రతి ఒక్కరూ చాలా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. 57 ఏళ్లసమైక్య రాష్ట్రచరిత్రలో మొత్తం 2527 కిలోమీటర్ల జాతీయ రహదార్లు మంజూరైతే, కేవలం నాలుగేళ్లలో అంత కంటె ఎక్కువగా 3150 కిలోమీటర్ల నిడివి గల 36 జాతీయ రహదార్లు మంజూరు చేయించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వం మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి దక్కుతుందని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఆర్ అండ్ బి పరిధిలో 24495 కిలోమీటర్ల రహదారులుంటే, ఈ మొత్తం రహదారుల్లో 16864 కిలోమీటర్లు అంటే 70శాతం రహదారులు సింగిల్ రోడ్లుగా ఉంటే, పెరుగుతున్న రవాణా అవసరాలను తీర్చలేకపోతే, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత 9731 కిలోమీటర్లను డబుల్ రోడ్లుగా మార్చగా మిగతా పనులు పురోగతిలో ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మా నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన సోమశిల - సిద్ధేశ్వరం బ్రిడ్జ్‌ను కృష్ణానది మీద నిర్మించవలసివుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఈ బ్రిడ్జ్ కోసం భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఆ బ్రిడ్జ్ పూర్తయితే హైదరాబాదు నుంచి తిరుపతి, చెన్నై లకు కనీసం 40 నుంచి 50 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. కర్నూలు, రాయలసీమ ప్రాంతానికి పోవడానికి మాకు 50 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. కాబట్టి నేను మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని, గౌరవ మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను, ఖచ్చితంగా మా ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి ఆ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ సందర్భంగా ప్రభుత్వానికి చిన్న సూచన. నేషనల్ హైవేస్ అథారిటీ మరియు స్టేట్ హైవేస్ అథారిటీ కలిసి కోఆర్డినేట్ చేసుకొని, విదేశాలలో ఉన్న విధంగా నేషనల్ హైవేస్‌పై రెస్ట్ హౌసెస్, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ కార్లు వస్తున్నాయి కాబట్టి ఛార్జింగ్ కోసం నేషనల్ హైవేస్ మరియు స్టేట్ హైవేస్‌లో ఛార్జింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అలాగే ఆర్ అండ్ బి రెస్ట్ రూమ్స్ కూడా ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER:- Discussion on Demands for Grants is over. Now, replies by the Hon'ble Ministers. I request the Minister for Education to reply on Demands for Grants pertaining to School Education, Higher Education and also Technical Education.

శ్రీమతి పి. సబిత (మహేశ్వరం):- అధ్యక్షా, ఈరోజు విద్యాశాఖ పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు శ్రీ జాఫర్ హుస్సేన్ గారు, శ్రీ మెతుకు ఆనంద్ గారు, శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు, శ్రీ పోడెం వీరయ్య గారు, శ్రీ కె. విద్యాసాగర్ గారు, శ్రీ రాజాసింగ్ గారు, శ్రీ భట్టి విక్రమార్క గారు, శ్రీమతి అనసూయ గారు, శ్రీ కాలె వెంకటేష్ గారు మంచి సలహాలు, సూచనలు ఇచ్చారు. వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

పేద పిల్లలే ప్రభుత్వ పాఠశాల్లో చేరుతుంటారు. వారి ఉన్నతికి మనందరమూ కలిసి పని చేద్దాం, శ్రమిద్దామని మీద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దేది, అంతర్గత శక్తులను వెలికితీసేది, విలువలను పెంచేది, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేది విద్య. విద్య ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, వ్యక్తి నిర్మాణం జరుగుతుందని రాష్ట్రప్రభుత్వం ఆశిస్తోంది. నైతికవిలువలతో కూడిన, నాణ్యమైన, గుణాత్మకమైన విద్యను అందించాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ముందుచూపుతో భవిష్యత్ తరాల గురించి ఆలోచించి విద్యా రంగంలో అనేక మార్పులు చేస్తున్నారు. విద్యపై ఖర్చు చేస్తున్న

ప్రతి పైసాను ఖర్చుగా కాకుండా వారిపై పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం పెంచేలాలని, డ్రాపవుట్స్ తగ్గించి హాజరు శాతం పెంచాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

విద్యాశాఖ పరిధిలో కస్తూర్బా పాఠశాలలు, మోడల్ స్కూల్స్, గురుకులాలు మొత్తం కలిపి 29275 స్కూల్స్ నడుస్తుంటే దీంట్లో 25,51,052 మంది చదువుతున్నారు. అదే విధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా బడుగు, బలహీన వర్గాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనారిటీలు, ఇతర వర్గాల బిడ్డల కోసం నాణ్యమైన విద్యను అందించాలని ఇంగ్లీష్ మీడియంలో 959 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారికి దక్కుతుంది. ఈ 959 రెసిడెన్షియల్ స్కూల్సే గాకుండా వాటికి 475 కస్తూర్బా గురుకుల పాఠశాలలు కలిపితే మొత్తం 1434 గురుకులాలు అవుతాయి. వాటిల్లో దాదాపు 5.20 లక్షల మంది చదువుతున్నారు.

5.50 సా. సంక్షేమ గురుకులాల్లో చదువుతున్న ఒక్కొక్క విద్యార్థిపై లక్షా ఇరవై అయిదు వేల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. మిగతా రాష్ట్రాల్లోని ఏ ప్రభుత్వాలు కూడా ఈ విధంగా ఖర్చు చేయడం లేదు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం వల్ల ఈ విధంగా ఖర్చు చేయగలుగుతున్నామనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అక్కడక్కడ కొన్ని గురుకులాలు చిన్నచిన్న భవనాల్లో నడుస్తున్నాయని గౌరవ సభ్యులు చెప్పారు. పెద్దపెద్ద ఇంజనీరింగు కళాశాలల్లో నడుస్తున్న గురుకులాలు చాలా ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకోకుండా గురుకులాలలో అడ్మిషన్లు కావాలని ప్రతినియోజకవర్గ శాసనసభ్యుల వద్దకు ప్రజలు వస్తున్న సందర్భాన్ని మనం చూస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫామ్స్ ఇవ్వడం జరుగుతున్నది. ఇందులో మోడల్ స్కూల్స్, కస్తూర్బా గురుకుల పాఠశాలల్లో కూడా రెండు జతల యూనిఫామ్స్ ఇవ్వడం జరుగుతున్నది. వీటి కోసం రూ.110కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది.

ప్రభుత్వ పాఠశాలల్లో 1,22,892 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. అదే విధంగా వారితోపాటు 15,000మంది విద్యావాలంటీర్లు కూడా పని చేస్తున్నారు. ఇటీవల 7,419మంది కొత్తగా ఉపాధ్యాయులు చేరడం జరిగింది. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందించే కార్యక్రమంలో భాగంగా సంవత్సరానికి రూ.75కోట్లు ఖర్చు చేస్తూ, కోటి నలభై ఆరు లక్షల పుస్తకాలను ఉచితంగా అందించడం జరుగుతున్నది. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం 467 భవిత కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటిపై సంవత్సరానికి రూ.17కోట్లు ఖర్చు చేయడం జరుగుతున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధనను అందుబాటులోకి తీసుకుని రావడం జరిగింది. ఇవన్నీ చేస్తున్నా తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలవైపు మొగ్గు చూపుతున్నారనే విషయాన్ని పరిశీలిస్తే ప్రైవేటు పాఠశాలల్లో అయితే ఇంగ్లీషు మీడియం ఉంటుంది ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో పిల్లలను ఇంగ్లీషు మీడియం చదివించాలనే తాపత్రయం తల్లిదండ్రుల్లో కనిపించింది. ఆ దిశగా మొదలుపెట్టాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న టీచర్లను, విద్యార్థుల సంఖ్యను అంతా చూసి నిర్ణయం తీసుకోవడం జరిగింది. తల్లిదండ్రుల కోరిక మేరకు రాష్ట్రంలో 9,537 పాఠశాలలు ఇంగ్లీషు మీడియంలోకి మార్చడం జరిగింది. గత 5 సంవత్సరాల నుంచి అంచల వారీగా ఒక్కొక్క పాఠశాలలను ఇంగ్లీషు మీడియంలోకి మార్చడం జరిగింది. ఇందుకోసం 11,894 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. దీని వల్ల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపైన నమ్మకం, విశ్వాసం కలిగి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడానికి ముందుకు రావడం జరుగుతున్నది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏ పాఠశాలల్లోనైనా ఊడవడానికి, నీళ్లు పెట్టడానికి, గంట కొట్టడానికి ఎవరూ

ఉండేవారు కాదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారి సూచన మేరకు ప్రతి పాఠశాలల్లో విద్యార్థులను బట్టి మెయింటెనెన్స్ గ్రాంట్ ఇవ్వడం జరుగుతున్నది. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్‌కి ఒక్కొక్క రకంగా గ్రాంట్‌ను ఇవ్వడం జరుగుతున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో మరొక బృహత్తర పథకం మధ్యాహ్న భోజన పథకం. బాలబాలికలను ఆకలి బాధ నుంచి దూరం చేయడమే కాక పాఠశాలల్లో చేరే వారి సంఖ్యను పెంచడం, హాజరయ్యే వారి సంఖ్యను పెంచడం, పిల్లలల్లో సామాజిక సమభావన పెంచడం, పేద కుటుంబాల్లోని పసి వాళ్లకు పోషకాహారాన్ని అందించడంతోబాటు బడి పిల్లలకు శారీరక, మానసిక ఎదుగుదలకు ఈ పథకం భరోసాను ఇస్తున్నది. ఈ పథకం కేంద్ర ప్రాయోజిత పథకమైనా కూడా గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రత్యేక శ్రద్ధ వల్ల రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యంతో భోజనం పెడుతున్నది. అదే విధంగా ఒక్కొక్క విద్యార్థికి వారానికి మూడు గుడ్లను ఇవ్వడమనేది అందరూ అభినందించాల్సిన విషయంగా నేను గుర్తు చేస్తున్నాను. దేశం మొత్తంలో ఒకటో తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు మధ్యాహ్న భోజనం అమలవుతుంటే తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు కూడా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికే దక్కింది. ఈ పథకానికి 2019-20వ సంవత్సరంలో రూ.429కోట్లు ఖర్చు పెట్టి ఇరవై రెండు లక్షల డెబ్బై మూడు వేల మందికి మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరిగింది. దీనికి అదనంగా వారానికి మూడు గుడ్లను అందజేయడం వలన రూ.80కోట్లు రాష్ట్రప్రభుత్వం అదనంగా ఖర్చును భరిస్తున్నది. మధ్యాహ్న భోజనాన్ని ఒకటో తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు సన్న బియ్యంతో పెడుతున్నందున రాష్ట్రప్రభుత్వం మీద అదనంగా 162 కోట్లా 58లక్షల రూపాయల భారాన్ని భరిస్తున్నది. ఇది భారం అనుకోలేదు, పేదవారికి కడుపు నిండా సన్న బియ్యంతో అన్నం పెడుతున్న తృప్తి కలుగుతున్నదని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి సందర్భంలోనూ గుర్తు చేస్తుంటారు. తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెట్టాలని ముఖ్యమంత్రిగారు మరో నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. దీని కోసం దాదాపు రూ.155కోట్లు ఖర్చు చేయడం జరుగుతున్నది. మధ్యాహ్న భోజనంలో వంట చేస్తున్న వారికి అక్కడ గ్యాస్ స్టవ్‌లు, వంట పాత్రలు ఇవ్వడానికి ఈ సంవత్సరం 23కోట్ల 76లక్షల రూపాయలు గత సంవత్సరం బడ్జెట్‌లో మంజూరు చేయడం జరిగింది.

సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లు, రెసిడెన్షియల్ హాస్టళ్లు, మైనారిటీ రెసిడెన్షియల్ హాస్టళ్లు, కస్తూర్బా గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూళ్లు విద్యార్థుల మధ్య వ్యత్యాసం ఉండకూడదు అని ఒకే మెనూను ఏర్పాటు చేసి అదే రకంగా అందించడం జరుగుతున్నది. రాష్ట్రంలో ఉన్న 1628 రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలకి ఎక్కడికెళ్లినా ఒకే రకమైనా మెనూ ఉంటుంది. ఆ మెనూ ఏ విధంగా ఉన్నదో ప్రతి ఒక్క శాసనసభ్యుడికి తెలుసు. ఎందుకంటే మనమందరం అక్కడకు వెళ్లినప్పుడల్లా చూస్తుంటాము. గురుకులాల్లో వారంలో 5సార్లు కోడిగుడ్డును, నెలలో నాలుగుసార్లు చికెన్, నాలుగుసార్లు మటన్‌తో, ఉదయం పూట హార్లిక్స్ కానీ, బూస్ట్ కానీ ఇవ్వడం జరుగుతున్నది. ఇంట్లో కూడా ఎవరూ మన పిల్లలకు కూడా అంత మంచి భోజనం అందించలేకపోతామేమో, ఆ విధంగా ఏర్పాటు చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. ఈ ఆర్థిక సంవత్సరానికి 474కోట్ల రూపాయలు మధ్యాహ్న భోజన పథకం కోసం ప్రతిపాదిస్తున్నాము.

గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్న 190 మండలాలల్లో ఇంగ్లీషు మీడియంలో మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా బాలబాలికల డ్రాపవుట్ శాతం బాగా తగ్గడం జరిగింది. మోడల్ స్కూళ్ల నిర్వహణ కేంద్ర ప్రభుత్వం చూస్తుండేది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన కొత్తలో కేంద్రప్రభుత్వం మోడల్ స్కూల్స్ నిర్వహణ నుండి ప్రక్కకు తప్పుకుంటామని చెపుతున్నప్పుడు వీటిని రద్దు చేయకుండా పేద విద్యార్థుల కోసం వాటిని కంటిన్యూ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రం మీద ఎంత

భారం పడినా పర్వాలేదని నిర్ణయం తీసుకోవడం ద్వారా ప్రతి సంవత్సరం రూ.300కోట్లు భారం పడుతున్నది. మోడల్ స్కూళ్లలో వంద మంది విద్యార్థులు ఉండే విధంగా హాస్టళ్లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విద్యార్థులకు ఇంటర్మీడియట్ తర్వాత ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు కలగాలని ఇంటర్మీడియట్‌లోనే టూరిజం, హాస్పిటాలిటీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, వ్యవసాయం, మార్కెటింగ్ కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. మోడల్ స్కూల్ విద్యార్థులు మంచి రిజల్ట్‌ను కూడా సాధించడం జరుగుతున్నది. 2019-20 విద్యా సంవత్సరంలో బాసర ఐఐటిలో 1500 సీట్లు ఉంటే మోడల్ స్కూళ్లకు చెందిన విద్యార్థులే 530 మంది అందులో ఎంపిక కావడం జరిగింది. 7మంది విద్యార్థులకు ఎమ్.బి.బి.ఎస్‌లో సీటు రావడం జరిగింది. రాష్ట్రంలో 2,732మంది అభ్యర్థులు నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు హాజరైతే అందులో 873మంది విద్యార్థులు మోడల్ స్కూల్ వాళ్లు ఉండడం గొప్ప విషయం. ఈ విద్యార్థులకు తొమ్మిదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం వరకు ప్రతి ఏటా రూ.12,000లు స్కాలర్‌షిప్ వస్తుంది. ఇటీవల మోడల్ స్కూళ్లలో పనిచేసే టీచర్లకు సర్వీసు రూల్స్ ఫ్రేమ్ చేసి అమలు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

6.00 సా. అదేకాకుండా ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకి 10వ తరగతి తరువాత మెడిసిన్ కోర్సుల్లోకి వెళ్లాలా? ఇంజనీరింగ్ కోర్సుల్లోకి వెళ్లాలా? అనే ఆలోచన తట్టదు వారికి. కాబట్టి, వారు ఎటువైపు వెళ్లాలనే నిర్ణయం తీసుకునే విధంగా వారికి "My Choice My Future" (MCMF) పేరుతో ఒక పరీక్ష నిర్వహించడం జరిగింది. తదుపరి వారి ఆసక్తినిబట్టి వారికి అందులో శిక్షణను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

కస్తూర్బా గురుకుల పాఠశాలలు: రాష్ట్రం ఏర్పడే నాటికి 391గురుకుల పాఠశాలలు నడుస్తుంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అదనంగా మరొక 84 కస్తూర్బా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇందులో మొత్తం 475 బాలికల పాఠశాలలు ఉంటే, అందులో 172 పాఠశాలలని ఇంటర్‌మీడియట్ వరకు upgrade చేయడం జరిగింది. ఈ పాఠశాలల్లో 1,12,000 బాలికలు విద్యను అభ్యశిస్తున్నారు. అయితే, అన్ని పాఠశాలలని upgrade చేస్తే విద్యార్థినులు అందరు ఇంటర్‌మీడియట్ వరకు చదువుకునే అవకాశం ఉందని. కాబట్టి, అన్ని పాఠశాలలను upgrade చేయవలసిందిగా పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఎందుకంటే 10వ తరగతి పూర్తయి ఇంటికి పంపగానే సామాజిక అంశాలను ముడిపెట్టి వారికి తొందరగా పెళ్లిల్లు చేయడం జరుగుతుంది. ఇటువంటి వాటన్నింటికి అడ్డుకట్ట వేయాలంటే ఇంటర్‌మీడియట్ వరకు ఉంటే బాగుంటుందని చాలాసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం జరిగింది.

గౌరవ ప్రధాన మంత్రి గారు "Beti Bachao, Beti Padao" అనే నినాదాన్ని వినిపిస్తే, కస్తూర్బా గురుకుల పాఠశాలలకు మహర్దశ వస్తుందని అనుకున్నాం. కానీ, అది నినాదం వరకు మాత్రమే పరిమితమైందని తెలియజేస్తూ ఇప్పటికీ చాలాసార్లు అడుగుతున్నా కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు. కస్తూర్బా గురుకుల పాఠశాలలను ఇంటర్‌మీడియట్ వరకు మనమే చేస్తే ఎట్లా ఉంటుందని ఈ మధ్య గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యా శాఖ పైన రెవ్యూ నిర్వహించినప్పుడు మాతో మాట్లాడడం జరిగింది.

అలాగే తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ పాఠశాలలు నడుస్తుంటాయి. అందులో 37 పాఠశాలలు విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. ఇందులో చాలా మంచి ఫలితాలు వస్తున్నాయి. ఇందులో చదువుతున్న పిల్లలు గత సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థికి 98.57శాతం మార్కులు రావడం జరిగింది. ఇంటర్‌మీడియట్ చదువుతున్న విద్యార్థికి 96శాతం వచ్చింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూ.160కోట్లు ఖర్చు చేస్తుంది. ఈ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు గత సంవత్సరం తొమ్మిది మంది మెడిసిన్‌కి ఎన్నిక కాబడ్డారు. ఇద్దరు ఐఐటిలో, నలుగురు ఐఐఐటిలో ఎన్నిక

కాబడ్డారు. 52మంది జాతీయ స్థాయిలో గేమ్స్ ఆడితే 52మంది మెడల్స్ సాధించడం జరిగింది. ఈ పాఠశాలలకి ఒక మంచి ఘనత కూడా ఉంది. ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఐఏఎస్, ఐపిఎస్‌లుగా ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వారు ఈ రాష్ట్రానికే సేవలు అందిస్తున్నారు. ఇది ఈ సంస్థకి గర్వకారణమని తెలియజేస్తున్నాను.

ఇంటర్మీడియట్ : అధ్యక్షా, ప్రతి విద్యార్థినీ/ విద్యార్థులకు వారి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా కీలకం. రాష్ట్ర వ్యాప్తంగా 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయి. ఇందులో 2016-17 విద్యా సంవత్సరానికి మొదటి, రెండవ సంవత్సరం కలిపి 1,63,800 మంది విద్యార్థినీ/విద్యార్థులుంటే ఈ 2019-20 విద్యా సంవత్సరానికిగాను 1,71,048 మందికి పెరిగింది. అధ్యక్షా, దేశంలో ప్రప్రథమంగా జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్య ప్రవేశపెట్టిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది, గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారిదని తెలియజేస్తున్నాను. ఉచిత విద్యనే కాకుండా ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వడం వల్ల కూడా ప్రవేశాలు పెరిగాయని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఏర్పడిన తరువాత కెసిఆర్ గారి చలవ వల్ల 394 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పక్కా భవనాలు నిర్మించడం జరిగింది. మిగిలిన కొన్నింటినీ తొందరలోనే పూర్తి చేయాలనే ఆలోచన ఉంది.

ఈ ఇంటర్మీడియట్‌లో రెండు సంవత్సరాల వృత్తివిద్యా కోర్సు ఉంటుంది. ఇందులో 49,000 మంది చదువుతుంటారు. అందులో 20 కోర్సులతో క్లాసులను రన్ చేస్తున్నాం. జాబ్ మేళాలు నిర్వహించినప్పుడు ఇందులో చదివిన పిల్లలకి గత సంవత్సరం 5వేల మందికి ఉద్యోగాలు రావడం జరిగింది. ఇందులో నలభై రకాలైన స్వల్పకాలిక వృత్తివిద్యా కోర్సులుంటాయి. బీటెక్ చదివిన పిల్లలు కూడా ఇందులో జాయిన్ అయి, మూడు నాలుగు మాసాలు శిక్షణా పొంది ఉద్యోగాలు సంపాదించిన సందర్భాలున్నాయి. మొత్తంగా ఇందులో కూడా 4వేల పైచిలుకు ఉద్యోగాలు రావడం జరిగింది.

ఇంటర్మీడియట్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిసారి మమ్మల్ని ఆదేశిస్తూనే ఉంటారు. ఏ సందర్భం వచ్చినా కూడా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మాకు చెబుతూనే ఉన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని పరీక్షలు నిర్వహణలో గానీ, ఫలితాల వెల్లడిలో గానీ ఎలాంటి సందర్భంలో కూడా ఏవైనా సమస్యలు ఉత్పన్నం అయినా అవసరమైన చర్యలు చేపట్టడం అవుతుంది. ఇందులో భాగంగా పరీక్షల నిర్వహణలో పాల్గొనే అధికారులకు కూడా ప్రత్యేక శిక్షణను ఇవ్వడం జరిగింది. అలాగే పరీక్షల సమయం వస్తుందంటే, ప్రతి చిన్నదానికి విద్యార్థులంతా ఒత్తిడిని ఎదుర్కొంటారు. అలాంటి ఒత్తిడులను దూరం చేసేందుకు వాళ్లకి ఏవైనా సమస్యలున్నా సాల్వ్ చేసుకొనేందుకు అవకాశం ఏర్పడుతుందన్న ఆలోచనతో వారికి అందుబాటులో ఉన్నటువంటి Lecturersని 2,500 మందిని కౌన్సిలర్స్‌గా నియమించడం జరిగింది. వీళ్లందరికీ కూడా శిక్షణను ఇవ్వడం జరిగింది. అదేరకంగా పరీక్షల సమయంలో విద్యార్థులకు ఏవైనా సందేహాలు వస్తే నివృత్తి చేసుకునేందుకు బోర్డు ఆధ్వర్యంలో ప్రతేకంగా ఒక ఐటి సెల్ కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అందులో కూడా చాలామంది నిపుణులను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఎప్పుడైనా విద్యార్థులు ఫీజులు చెల్లించకపోతే మేనేజ్‌మెంట్ హాల్‌టికెట్స్ ఇవ్వడం లేదని complaints వస్తుంటాయి. అయితే ఈసారి ఆ హాల్ టికెట్స్ సమస్యలు లేకుండా నేరుగా నెట్‌నుండే విద్యార్థులు హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకునే విధానాన్ని తీసుకురావడం జరిగింది. విద్యార్థులు పరీక్షా కేంద్రాలు ఎక్కడున్నావనేది తెలుసుకోవడానికి center locator app కూడా రూపొందించడం జరిగింది. పరీక్షల సందర్భంగా బోర్డ్ కార్యాలయంలో ఒక కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి చిన్న సమస్య కూడా ఉత్పన్నం కావద్దని గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా గట్టిగా చెప్పడం జరిగింది. వారి ఆదేశాలతో ఆవిధంగా ఏర్పాటు చేయడం జరిగింది.

ఇంటర్మీడియట్ బోర్డ్ ఒక మంచి పని చేయడం జరిగింది. విద్యార్థులు సాధారణంగా పరీక్షలు పూర్తయిన

తరువాత competitive exams preparation కొరకు శిక్షణా సెంటర్స్‌కి వెళ్తుంటారు. అటువంటి వారి కొరకు బోర్డ్ ఆధ్వర్యంలోనే శిక్షణా సెంటర్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా గత వేసవిలో 20 కేంద్రాల్లో 1000 మందికి శిక్షణను ఇవ్వగా, 750 మంది మంచి ర్యాంకులు సాధించడం జరిగింది. ఈ సంవత్సరం కూడా 40 కేంద్రాల్లో 4వేల మందికి ఈ శిక్షణను ఇవ్వడం జరుగుతుంది. ఇది గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా చెప్పడం వల్ల తీసుకోవడం జరుగుతుంది. పేద, మధ్యతరగతి పిల్లలే శిక్షణను తీసుకోవడానికి వస్తారు కాబట్టి, వారికి మధ్యాహ్న భోజనం కూడా అక్కడే పెట్టడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది. ఎవరి పిల్లలైనా ఉంటే ఈ విధంగా ఉందని తెలియడానికి ఆస్కారం ఉంటుందనే ఆలోచనతో చెప్పడం జరుగుతుంది.

డిగ్రీ కళాశాలలు : అధ్యక్షా, మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తు అవసరాలను తీరుస్తూ ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకువస్తున్నాం. ప్రస్తుతం ఉన్న B.A., B.Sc., B.Com. కోర్సులను బలోపేతం చేస్తూనే Journalism, Sociology, Psychology, Geography మొదలైన కోర్సులను ప్రవేశపెట్టడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాం. మన రాష్ట్రంలో 132 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలుండగా, అందులో 83 డిగ్రీ కళాశాలలకు స్వంత భవనాలున్నాయి. మరో 33 డిగ్రీ కళాశాలల పక్కా భవనాల కొరకు రూ.81కోట్లు విడుదల చేయడం జరిగింది. వాటిలో పనులు జరుగుతున్నాయి.

ప్రస్తుతం ఉన్న 132 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 78 కళాశాలలను Telangana Skill and Knowledge Centresగా తీర్చి దిద్దడానికి రూ.2.53కోట్లు ప్రతిపాదించడం జరిగింది. దీనితోపాటు డిగ్రీ కళాశాలల్లో పారదర్శకత, భద్రతా పెంపొందించడానికి అన్ని మెజర్స్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. Digital classes కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా 2014-15 సంవత్సరంలో 81వేలు అడ్మిషన్స్ ఉంటే, ఈ సంవత్సరం 42శాతం అంటే, 1,15,000 మంది చేరడం జరిగింది. 50శాతం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు NAAC Accreditation పొందాయి. మిగతా వాటికి కూడా ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నాం. అడ్మిషన్స్ కూడా DOST అనే online system ద్వారా చేయడం జరుగుతుంది.

పాలిటెక్నిక్ కళాశాలలు : గతంలో తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటికి చాలా పాలిటెక్నిక్ కళాశాలల హాస్టల్స్‌కి భవనాలు లేవు. వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్ణయంతో రూ.169కోట్లతో 30 పాలిటెక్నిక్ కళాశాలలకు భవనాలు, రూ.66కోట్లతో 22 హాస్టల్ భవనాల నిర్మాణాలను మంజూరు చేసుకోవడం జరిగింది. అవన్నీ కూడా పూర్తయ్యే దశలో ఉన్నాయి. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 12 పాలిటెక్నిక్ కళాశాలలను మంజూరు చేయడం జరిగింది. వీటన్నింటిలో కూడా E-Classes గానీ, E-Libraries, labs గానీ ఏర్పాటు చేయడం జరుగుతుంది. భవిష్యత్తు మార్కెట్ అవసరాలను అధ్యయనం చేసి, వాటికి అనుగుణంగా కోర్సులను ప్రవేశపెట్టడం జరుగుతుంది.

గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రత్యేక శ్రద్ధ వల్ల ఇంజనీరింగ్ విద్య నియంత్రణలోకి వచ్చింది. క్వాలిటీ మెయింటెన్ చేస్తూ, నార్మ్స్ అన్నీ ఫాలో అవుతూ, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. AICTE నిబంధనలు పాటించని నాసిరకం ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలను వారే మూసివేసుకోవడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

6.10 సా. పేద విద్యార్థులు ఉన్నత విద్య కొరకు విదేశాలకు వెళ్లాలనేది వారికి ఒక కల. కాని వారికి చేతిలో తగిన డబ్బులు ఉండవు. అటువంటి వారి కలను నిజం చేసినవారు మన కేసీఆర్‌గారు. విదేశాలకు వెళ్లి, ఉన్నతమైన యూనివర్శిటీలలో విద్యను పొందడానికి ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ ద్వారా ప్రతి విద్యార్థికి రూ.20 లక్షలు ఇవ్వడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు సంబంధించి ఇప్పటివరకు 3,191 మంది

విద్యార్థులు విదేశాలకు వెళ్లి, విద్యను అభ్యసిస్తున్నారు. ఇందుకొరకు దాదాపు రూ.500 కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టడం జరిగిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

యూనివర్శిటీలలో నాణ్యమైన విద్యను అందించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధపెడుతూ, పటిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా మాకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఇంతకుముందు మాట్లాడిన గౌరవ సభ్యులు యూనివర్శిటీలలో టాయ్‌లెట్లు వంటి సౌకర్యాలు లేవని చెప్పారు. గత సంవత్సరం ఉస్మానియా యూనివర్శిటీకి రూ.20 కోట్లు మంజూరు చేశాము. అలాగే జెఎన్‌టియుకి కూడా రూ.20 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మిగతా విశ్వవిద్యాలయాలకు కూడా వారివారి అవసరాలను సూచిస్తూ సమగ్ర ప్రణాళికలను రూపొందించమని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. అధికారులు వాటిని రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నారు. అన్ని యూనివర్శిటీలకు ఒకే పి.జి.సెట్ నిర్వహించడం జరుగుతుంది. యూనివర్శిటీలకు వైస్ ఛాన్స్‌లర్లను నియమించడానికి ఇప్పటికే సెర్చ్ కమిటీలను వేశాము. ఎగ్జిక్యూటివ్ కమిటీలను కూడా వేయడం జరిగింది. త్వరలోనే వి.సి.ల నియామకం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ప్రకటన చేసి ఉన్నారు.

ఉద్యోగాల భర్తీ గురించి గౌరవ సభ్యులు అడిగారు. సంవత్సరం క్రితమే పేపర్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ, న్యాయపరమైన సమస్యల వల్ల భర్తీ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఇంచుమించు 1060 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినప్పటికీ ఖాళీలు ఫిలప్ చేయలేకపోయాము. ఇటీవలే లీగల్ ప్రాబ్లమ్స్ కూడా తొలగిపోయాయి కాబట్టి, త్వరలోనే ఈ పోస్టులు భర్తీచేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందు ఉన్నా, అక్షరాస్యత విషయంలో వెనుకబడి ఉన్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు మధనపడుతూ ఉంటారు. నిజంగానే వింటున్నప్పుడు మనకు కూడా బాధగానే ఉంటుంది. బాధనే కాదు, ప్రతి ఒక్కరికి బాధ్యతను కూడా గుర్తుచేస్తుంది. ఇన్ని రంగాల్లో మనం ముందున్నప్పుడు విద్యలో ఎందుకు వెనుకబడి ఉన్నామనేది కచ్చితంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రిగారు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ, ఈచ్ వన్, టీచ్ వన్ అనే ఒక స్లోగన్‌ని కూడా చెప్పడం జరిగింది. అప్పటి నుండి ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. కచ్చితంగా మేము కూడా ఈ బాధ్యతను నిర్వహిస్తామని ముందుకు రావడం మంచి పరిణామం. అనేక మహిళా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, పదవి విరమణ చేసిన ఉద్యోగులు ఇలా ఎందరో మా వంతు కృషి మేము చేస్తామని ముందుకు వస్తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు పల్లె ప్రగతి రెండవ విడత జరిగినప్పుడు, ప్రతి గ్రామం నుండి అక్షరాస్యత గురించి సమాచారం తెప్పించారు. మొత్తం 33 లక్షల మంది నిరక్షరాస్యులు మన రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. రాష్ట్రప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా, వాళ్లందరినీ అక్షరాస్యులు చేసే దిశగా, దీనికి బడ్జెట్‌లో రూ.వంద కోట్లు ప్రతిపాదించారంటేనే ముఖ్యమంత్రిగారి కమిట్‌మెంటు ఏమిటో మనకు అర్థమవుతుంది. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నాను.

ఈ విషయంలో విద్యాశాఖ తరపున కూడా ఓ చిరు ప్రయత్నం చేసింది. చదువుకునే పిల్లలు వారివారి ఇళ్లలో ఉండే తాతలు, బామ్మలు, అమ్మమ్మలు వంటి చదువుకోని పెద్దవాళ్లు ఉన్నట్లయితే వారికి చదువు చెప్పమని చెప్పాము. మోడల్‌గా కొన్ని స్కూల్స్ తీసుకుని, ఇప్పటికే ఈ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. దీనికి గాను 1700 స్కూల్స్ తీసుకుని, 1.38 లక్షల మంది విద్యార్థులు 1.68 లక్షల మంది పెద్దలకు చదువు నేర్పిస్తామని చెప్పి, నమోదు చేసుకోవడం జరిగింది. అయితే దీనిలో అందరి భాగస్వామ్యం కావాలి. మన రాష్ట్రం అక్షరాస్యతలో ముందు ఉండాలంటే గౌరవ శాసన సభ్యులందరూ కూడా ఈ అక్షర యజ్ఞంలో పాల్గొనాలని

ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఈ పిలుపుని స్వీకరించాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

విద్య విషయంలో ముఖ్యమంత్రిగారు మరొక విషయం కూడా చాలా స్పష్టంగా చెప్పారు. విద్య అనగానే పరీక్షలు, మార్కులు అంటూ అందరూ పరుగెడుతున్నారు కాని, నైతిక విలువలని బోధించడంలో ఎక్కడో లోపం ఉందని వారు చెబుతుంటారు. అందరూ ఎదగాలి, అందరూ చదువుకోవాలి, నేటి బాలలే రేపటి పౌరులు అనే సంకల్పంతో ముఖ్యమంత్రిగారు విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువస్తున్నారు. నైతికవిలువల గురించి పాఠ్య పుస్తకాలలో పొందుపరచమని వారు మాకు ప్రత్యేకంగా ఆదేశించడం జరిగింది. ఈ విషయంలో తగు చర్యలు చేపడుతున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. విద్యాశాఖ అనగానే కేవలం ఆ శాఖకు చేసిన కేటాయింపులనే మనం చూస్తున్నాము. కాని మన రాష్ట్రంలో మిగతా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న పథకాల కొరకు చేస్తున్న ఖర్చుని కూడా విద్యాశాఖకు చెందిన ఖర్చుగా గుర్తించాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం విద్యాశాఖ మరియు వివిధ సంక్షేమ శాఖల ద్వారా విద్య కొరకు రూ.16,450 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

గౌరవ శాసన సభ్యులు జాఫర్ హుస్సేన్‌గారు ఉర్దూ మీడియం స్కూల్స్ మూతపడుతున్నాయని చెప్పారు. వాటిని మూతవేసే ప్రసక్తే లేదు, ఇంకా వాటిని బలోపేతం చేయడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. వారు మౌలిక వసతుల గురించి కూడా అడిగారు. టీచర్లు, హెడ్‌మాస్టర్ల కొరత గురించి కూడా ప్రస్తావించారు. అటువంటి చోట కొంతమంది విద్యా వాలంటీర్లను ఇవ్వడం జరిగింది. హెడ్‌మాస్టర్ల విషయంలో వాటిని ప్రమోషన్ల ద్వారానే నియమించాలి. కొన్ని న్యాయపరమైన సమస్యల వల్ల ఖాళీలను భర్తీ చేయలేకపోయాము. అలాగే వారు బయో మెట్రిక్ పెట్టాలని చెప్పారు. విద్యార్థులతోపాటు టీచర్లకు కూడా, పాఠశాలలు, కాలేజీల్లో ఈ విధానం పెట్టడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. శానిటేషన్ విషయం గురించి కూడా వారు ప్రస్తావించారు. పాఠశాలల్లో వాటర్ చార్జీలు, కరెంటు బిల్లుల గురించి కూడా అడిగారు. వాటర్ చార్జీలకు గాను బడ్జెట్‌లో రూ.3.15 కోట్లు కేటాయించడం జరిగింది. కరెంటు చార్జిలకు గాను గతంలో ఎప్పుడూ ప్రత్యేకంగా ఆ పేరుతో కేటాయించలేదు గాని, ఈ సారి రూ.10.24 కోట్లు కేటాయించడం జరిగిందని తమరి ద్వారా వారికి తెలియజేసుకుంటున్నాను. ఇందులో కొంత మొత్తం ఫర్నీచర్ కొరకు కూడా పెట్టడం జరిగింది. అలాగే వారు ఫలక్‌నుమా, చంచల్‌గుడా డిగ్రీ కళాశాలల గురించి కూడా అడిగారు. వాటికి పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే ఆ పనులను పూర్తిచేయడం జరుగుతుంది.

ప్రతి నియోజకవర్గంలో ఒక కాలేజీ ఉండాలని గౌరవ సభ్యులు జాఫర్ హుస్సేన్‌గారు చెప్పారు. వారు చెప్పిన ఆ అంశాలను కూడా పరిశీలించడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. అందుకు సంబంధించిన ఫైలు ఫైనాన్స్ డిపార్టుమెంటులో ఉందని వారు చెప్పారు. తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

అదే విధంగా గౌరవ శాసన సభ్యులు ఎం. ఆనంద్‌గారు మాట్లాడుతూ ప్రభుత్వం చాలా బాగా పనిచేస్తున్నదని అభినందించారు. వారికి నా ధన్యవాదాలు చెబుతున్నాను. డ్రాపౌట్స్ బాగా తగ్గారని, హరితహారంలో పిల్లలు బాగా పాల్గొంటున్నారని వారు చెప్పారు. ఈ హరితహార కార్యక్రమంలో విద్యార్థులే కాదు, సమాజంలోని అన్ని వర్గాల వారు ఉత్సాహంతో పాల్గొంటున్నారంటే, ఆ క్రెడిట్ మొత్తం గౌరవ ముఖ్యమంత్రిగారికే దక్కుతుందని తెలియ జేసుకుంటున్నాను. అలాగే శ్రీ ఆనంద్‌గారు పాఠశాలలకు నీటి వసతి గురించి చెబుతూ, భగీరథ కనెక్షన్ కావాలని చెప్పారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రతి విద్యాసంస్థకు, పాఠశాలలు మరియు కళాశాలలకు మిషన్ భగీరథ కనెక్షన్ ఇచ్చి తీరాలని చాలా స్పష్టంగా చెప్పారు. టాయ్‌లెట్ల నిర్వహణ గురించి కూడా ఈ బడ్జెట్‌లో ఐదు

కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను.

గౌరవ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిగారు కొన్ని సలహాలు ఇచ్చారు. వాటిని తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేసుకుంటున్నాను.

అలాగే గౌరవ సభ్యులు సండ్ర వెంకటవీరయ్యగారు ఎంఇవోల గురించి ప్రస్తావించారు. ఆ విషయం కోర్టులో పెండింగ్‌లో ఉండడం వలన, ప్రమోషన్లు ఇవ్వలేకపోయాము. ఆ విషయంలో కొంత ఇబ్బంది ఉంది. త్వరలోనే దానిని పరిష్కరించి, ఎంఇవోల ఖాళీలను భర్తీ చేస్తామని మనవి చేసుకుంటున్నాను.

గౌరవ శాసనసభ్యులు విద్యాసాగర్‌రావు గారు సమీప ప్రాంతంలో ఉన్న పాఠశాలలను ఒకే ఆవరణలోకి తీసుకువస్తే బాగుంటుందని సూచించారు. విద్యాశాఖ అధికారులతో చర్చించి, ఈ సూచనని పరిగణనలోకి తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను.

6.20 సా. అల్పాహారాన్ని అందిస్తున్నామని గౌరవ సభ్యులు పోడెం వీరయ్య గారు చెప్పారు. ప్రత్యేకంగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రైవేటు పాఠశాలలను ప్రారంభిస్తున్న టీచర్ల గురించి కూడా పరిశీలించమన్నారు. తప్పకుండా పరిశీలిస్తాము. ఎస్.ఆర్.ఐల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నామని వారు అన్నారు. ఇది ఒక శుభ పరిణామం. పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని ఏ విధంగా అనుకుంటారో, అదే విధంగా చదువుకున్న బడి రుణం కూడా తీర్చుకోవాలని అందరూ ఆలోచించాలని సభాముఖంగా కోరుతున్నాను. జూనియర్ కాలేజి కావాలని వారు అడిగారు. తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు చాలా మంచి సలహాలు ఇచ్చారు. వాటన్నింటినీ పరిశీలిస్తాము. రైటు టు ఎడ్యుకేషన్ యాక్ట్‌ను కఠినంగా అమలు చేయాలని వారు అన్నారు. తప్పకుండా పరిశీలిస్తాము. ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం విద్యార్థులను ఒకే క్లాసు రూములో కూర్చోపెట్టి, బోధించడం వలన విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు. ఆ విధంగా జరిగితే తప్పకుండా చర్యలు చేపడతాము. అనుమతులు లేని కార్పొరేట్ కళాశాలల మీద చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వాటిని ఉపేక్షించం. ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి అయినా వాటిపై చర్యలు తీసుకుంటాము. గురుకులాలకు సంబంధించిన భవనాల విషయం మంత్రిగారికి తెలియజేస్తాను. యూనివర్సిటీలకు వైస్‌ఛాన్స్‌లర్ల నియామకం విషయంలో సెర్చ్ కమిటి, ఎగ్జిక్యూటివ్ కమిటి వేయడం జరిగింది. యూనివర్సిటీల్లోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి సంబంధించి ప్రపోజల్స్ సిద్ధం చేస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీకి రూ.20కోట్లు, జె.ఎన్.టి.యుకి రూ.20కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ట్రిపుల్ ఐటి బాసర వంటివి ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. తప్పకుండా ఆలోచించడం జరుగుతుంది. అగ్రికల్చర్, పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేస్తే, బాగుంటుందని సలహా ఇచ్చారు. తప్పకుండా పరిశీలిస్తాము. భట్టి విక్రమార్కగారి నియోజకవర్గంలో డిగ్రీ కాలేజి మరియు జూనియర్ కలేజీల్లో సంఖ్య చాలా తక్కువగా ఉందని అన్నారు. అధికారులు ఇక్కడే ఉన్నారు. వారు నోట్ చేసుకోవడం జరిగింది. మౌలిక సదుపాయాలు ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గిందనే విషయంలో విచారణ జరిపిస్తాము. ఫీజు రీ–ఇంబర్స్‌మెంటు చేయడంతోబాటు కొత్త కొత్త కోర్సులు కూడా ఏర్పాటు చేస్తున్నాము. కాబట్టి, విద్యార్థుల సంఖ్యను పెంచుకునే ప్రయత్నమే చేస్తామని తెలియజేస్తున్నాను.

అసలు ప్రభుత్వం విద్యాశాఖ మీద దృష్టి పెట్టడంలేదని గౌరవ సభ్యులు రాజాసింగ్‌గారు అన్నారు. అది వాస్తవం కాదు. ఇన్ని కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు ఏదో విమర్శ చేయాలని చేసినట్టుగా ఉంటుంది. మేము ప్రతివిమర్శ చేయాలంటే చేయవచ్చు. మోడల్ స్కూల్స్‌కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయాలి. కానీ, చేతులెత్తేశారు. రాష్ట్రప్రభుత్వమే నిధులను కేటాయించడం జరుగుతున్నది. కస్తూర్బా పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు అడిగినా, కనీసం స్పందించడం లేదు. కాబట్టి, రాష్ట్రప్రభుత్వం చేసిన పనులను అప్రిషియేట్

చేస్తే బాగుంటుంది. మన రాష్ట్రంలో 1620 గురుకులాలు నడుస్తున్నాయి. ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున గురుకులాలు నడవడంలేదు. ఇందులో చదువుతున్న పిల్లలందరూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించిన విద్యార్థులే. కాబట్టి, రాజాసింగ్‌గారు మాట్లాడింది కరెక్టు కాదని తెలియజేస్తున్నాను.

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు ఎక్కువగా ఉన్నాయి. వాటిని నియంత్రించమని చాలా మంది సభ్యులు కోరారు. వాస్తవంగా ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని కమిటి వేసి ఒక ఎక్సర్‌సైజ్ చేస్తున్నాము. కానీ, దానికి సంబంధించి కోర్టులో కేసు ఉండడం వలన, అది లీగల్‌గా క్లియర్ అయిన తరువాత చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్కడక్కడ కొన్ని డిగ్రీ కాలేజీలకు స్థలం ఉండి, భవన నిర్మాణ నిమిత్తం మంజూరు చేసిన తరువాత కూడా భవనాలు లేవని అన్నారు. రాష్ట్రంలోని కొన్ని కళాశాలకు భవనాలు లేవు. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.5కోట్లను కళాశాల భవన నిర్మాణాలకు సంబంధించి కేటాయించడం జరిగింది. ఆ భవనాలను నిర్మించడానికి ప్రయత్నం చేస్తాము.

గౌరవ శాసనసభ్యురాలు డి. అనసూయగారు తప్పు బడ్జెట్ అని మాట్లాడారు. అది తప్పు బడ్జెట్ కాదు. సంక్షేమ శాఖ ద్వారా నడుస్తున్న విద్యాలయాలు విద్య గురించి చేస్తున్న ప్రయత్నవేమ అని గుర్తు పెట్టుకోవాలి. మౌలిక వసతులైనటువంటి టాయిలెట్స్ వంటి వాటికి, పాఠశాల మెయింటెనెన్స్, ఎలక్ట్రిసిటి బిల్లులు కట్టడానికి ఈ విధంగా అన్నింటికీ కొంత కొంత బడ్జెట్ కేటాయించుకోవడం జరిగింది. విశ్వవిద్యాలయాలకు సంబంధించిన సమస్యల గురించి తొందరలోనే పరిశీలించే ప్రయత్నం చేస్తున్నాం. కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయమని అడిగారు. ఇది ఎందుకు ఆగిందనే విషయం రాష్ట్రంలోని అందరికీ తెలిసిన విషయమే. కాంట్రాక్టు ఉద్యోగులు అన్ని శాఖల్లో ఉన్నారు. అదే విధంగా విద్యా శాఖలో కూడా ఉన్నారు. జీఓ నెం.16 ఏ విధంగా స్ట్రక్ అయ్యిందనే విషయం అందరికీ తెలుసు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయలేని పక్షంలో, కనీసం వారి జీతాలనైనా పెంచితే వాళ్లు పడే కష్టానికి ఫలితం ఉంటుందనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు వారి జీతాలను పెంచడం జరిగింది. విద్యా వాలెంటీర్స్‌కి రూ.8000/- నుండి రూ.12,000/-, కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లకు రూ.18,000/- నుండి రూ.37,000, కాంట్రాక్ట్ డిగ్రీ లెక్చరర్లకు రూ.27,000 నుండి రూ.40,079, పాలిటెక్నిక్ లెక్చరర్లకు రూ.19,000 నుండి రూ.40,000 వరకు పెంచడం జరిగింది. వారిని రెగ్యులరైజ్ చేయాలనే ఆలోచన ప్రభుత్వం ఇప్పటికీ చేస్తున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని నిరంతరం గుర్తు చేసుకుంటూనే ఉంటావు. యూనివర్సిటీలకు సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గాని, స్కూల్స్ మరియు కాలేజీలకు సంబంధించిన అంశాలను అంచెల వారీగా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తాము. 30 పాఠశాలలను ఒక స్వచ్ఛంద సంస్థ నడిపిస్తోందని, వాళ్లు వదిలేసి పోతే మేము డబ్బులు కలెక్ట్ చేసి ఆ పాఠశాలలను నడిపిస్తున్నామని గౌరవ శాసన సభ్యురాలు డి. అనసూయగారు అన్నారు. అంటే, అవి ప్రభుత్వ పాఠశాలలా లేక ప్రైవేటు పాఠశాలలా అనే విషయంలో క్లారిటీ ఇస్తే, వాటిని తప్పకుండా విద్యా శాఖ తరపున టేకప్ చేసి నడిపిస్తాము. విద్యా శాఖ ద్వారా నేను కోరేది ఒక్కటే. ప్రతి విద్యార్థినీ చదివిస్తూ, క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికే నిరంతరం ప్రభుత్వం పని చేస్తున్నది. మన రాష్ట్రాన్ని అక్షర క్రమంలో ముందు ఉంచాలంటే, మీరందరూ సహకరించండని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మానవ వికాసానికి విద్య పునాది వంటిది. జాతి భవిత తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది. నాణ్యమైన విద్య అందరికీ అందినప్పుడే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయి. గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు వినూత్నమైన మార్పులు తెచ్చారు. పిల్లలందరికీ కేజీ టు పీజీ ఉచిత విద్య అందించడానికి ముఖ్యమంత్రిగారు విద్యారంగానికి దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి తన విజ్ఞానంతో ప్రపంచంలో ప్రత్యేకంగా గుర్తింపు పొందాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యమని తెలియజేస్తున్నాను. ఈ చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యుల సలహాలు సూచనలు తప్పకుండా స్వీకరిస్తాము. వారు

చర్చించిన సమస్యలను కూడా బాధ్యతగా నోట్ చేసుకున్నాము. స్కూల్ బిల్డింగ్, జూనియర్ కాలేజి, డిగ్రీ కాలేజి ఈ విధంగా వేటినైనా బాధ్యతగా నిర్వహించడం జరుగుతుంది.

రాజగోపాల్ రెడ్డిగారు ప్రస్తావించిన అంశం వాస్తవంగా అందరం ఆలోచించాల్సిన అంశం. ఢిల్లీ తరహా పాఠశాలలను ఏర్పాటు చేయాలంటే ఒక చిన్న ఎక్సర్‌సైజ్ చేయాల్సి ఉంటుంది. జిహెచ్‌ఎంసి పాఠశాలల్లో ఎంత స్ట్రెంత్ ఉంది, ఏ విధంగా అకామడేషన్ ఉంది, ఎంత మంది టీచర్లు ఉన్నారనే అంశంపై ఒక రిపోర్టు సబ్మిట్ చేయమని ఆర్డర్స్ ఇచ్చాము. అర్బన్ ఏరియాలో ఉన్న పాఠశాలలను స్టడీ చేయడానికి ఆ లెవెల్లో నిధులు కేటాయించి మార్పులు తీసుకొచ్చే ప్రయత్నం చేయడానికి సిద్ధమైన మరుసటి రోజే 12వేల పాఠశాలలు మూత పడుతున్నాయి అని రోజూ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి తిట్టడం మొదలుపెట్టారు. ప్రతి ఊర్లో స్కూలు ఉండాలని ప్రతి వారు కోరుకుంటారు. కానీ, ముగ్గురు విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఏడుగురు టీచర్లు ఉంటున్నారు. పది మది పిల్లలకు ఆరు మంది టీచర్లు ఉంటున్నారు. ఆ విధంగా ఉండడం వల్ల క్వాలిటీ ఎడ్యుకేషన్ ఏ విధంగా అందుతుందనేది ఆలోచించాలి. రాజగోపాలరెడ్డిగారు స్ట్రెంత్ తక్కువగా ఉన్న పాఠశాలలను మూసివేసి మరోద్గగర ఏర్పాటు చేయమంటున్నారు. అటువంటి నిర్ణయం తీసుకునే సమయంలో గౌరవ శాసనసభ్యులందరినీ పిలిచి గౌరవ ముఖ్యమంతిగారి వద్దనే సమావేశం ఏర్పాటు చేస్తాము. అది ఒక పాలసీ నిర్ణయం కాబట్టి, అందరం కూర్చునే నిర్ణయం తీసుకుందాము.

6.30 సా. **శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):-** అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రాజాసింగ్‌గారు, భట్టి విక్రమార్కగారు, రాజగోపాల్‌రెడ్డిగారు, పోడెం వీరయ్యగారు, సంజయ్‌గారు, అనసూయగారు టూరిజం, కల్చర్, స్పోర్ట్స్, యూత్ సర్వీసుల గురించి మాట్లాడడం జరిగింది. ప్రతి మనిషి ఆహ్లాదకరంగా గడపాలంటే మంచి ప్రాంతాలకు వెళ్లి సేద తీర్చుకుని వస్తాడు. అలాంటి ప్రదేశాలు తెలంగాణ రాష్ట్రంలో అనేకం ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఒకప్పుడు ప్రసిద్ధిగాంచిన సంపన్నమైన చరిత్రకలిగి ఉన్నది. అనేక చారిత్రాత్మక కట్టడాలు, ఎంతో చరిత్ర గల అవశేషాలు ఇక్కడ ఉన్నాయి. దురదృష్టమేమంటే, తెలంగాణలో ఉన్న కట్టడాలు, చరిత్ర గురించి ప్రపంచానికి తెలియజేయలేదు. దాని మూలంగా మనం ఆర్థికంగా నష్టపోయాము. తెలంగాణ గడ్డ చరిత్రను మనం అనుకున్న విధంగా ప్రపంచానికి తెలియజేయలేకపోయాము. అనేక రకాలుగా నష్టపోయాము. కృష్ణా, గోదావరి నదీ తీరాలలో చూస్తే మానవుడు పుట్టినప్పటి నుంచి ఇక్కడ మనుషులు ఉన్నారనే అవశేషాలు ఉన్నాయి. సమాదులు కావచ్చు, ఇటీవల పురావస్తు శాఖ ద్వారా త్రవ్వుతున్న కట్టడాలు ఫణిగిరి లాంటివి చూస్తే క్రీస్తు పూర్వం నాటి చరిత్ర ఈ ప్రాంతానికి ఉన్నది. దట్టమైన అడవులు, అనేక రకాల సంపద రామప్ప గుడి వంటివి ఉన్నాయి. టూరిజాన్ని అభివృద్ధి చేయాలనే ప్రయత్నం అప్పుడు చేయలేదు. మా నాయకుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నారు. అనేక దేశాల్లో అక్కడ ఏమీ లేకున్నా క్రియేట్ చేసుకుని సింగపూర్, మలేషియా వంటి చిన్న చిన్న దేశాలు కూడా టూరిజం మీదనే బ్రతుకుతున్నాయి. వాళ్లు కృత్రిమంగా క్రియేట్ చేసుకుని అక్కడ నిరుద్యోగులకు ఎంప్లాయిమెంట్ కల్పిస్తూ వారి దేశ ఆర్థిక స్థితిని కూడా పైకి తీసుకుని వస్తున్నారు.

గతంలో మనం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోలేకపోయాము. ముఖ్యమంత్రిగారికి అన్ని విషయాలలో పూర్తి అవగాహన ఉన్నది కనుక ఈ ప్రాంత చరిత్ర ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయం వివక్షతను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకుని వచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగింది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేస్తాము. హైదరాబాదు పెద్ద మెట్రోపాలిటన్ సిటీ. శర వేగంగా అభివృద్ధి అవుతున్నది. అనేక పరిశ్రమలు వస్తున్నాయి. అనేక రకాలుగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన పరిశ్రమలు కూడా పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌గారి ఆధ్వర్యంలో అనే సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి. కోట్ల మంది జనాభా ఇక్కడ ఉన్నారు.

ఐటి ఇండస్ట్రీ వాళ్లు కానీ, మిడిల్ క్లాస్ ఎంప్లాయిస్ కానీ సాధారణంగా సెలవులు వస్తే చాలా మంది గోవా, సింగపూర్, దుబాయ్‌కి వెళుతుంటారు. అక్కడ ఏ విధంగా ఉన్నాయో ఇక్కడ కూడా అదే విధంగా అభివృద్ధి చేసుకోవడానికి గొప్ప అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడిప్పుడే అవన్నీ ప్రారంభించుకోవడం జరుగుతున్నది. ఉన్న వనరులతోనే హైదరాబాద్ టు శ్రీశైలం, హైదరాబాద్ టు నాగర్జునసాగర్, సోమశిల, వరంగల్, రామప్పగుడికు డైలీ ప్యాకేజీగా కానీ, వీక్లీ ప్యాకేజీగా కానీ ఏర్పాటు చేసి సందర్శకులను తీసుకుని వెళ్లడం జరుగుతున్నది. కుంటాల జలపాతం, లక్నవరం, బొగతా జలపాతం, ఇవేకాకుండా తిరుపతికి కూడా స్పైస్ జెట్, ట్రూజెట్ విమానాల వాళ్లతో మాట్లాడి తిరుపతికి వెళ్లి దర్శనం చేసుకునే ప్యాకేజీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ నుంచి ప్రతి రోజు 300 మంది దర్శనం చేసుకుని మళ్లీ సాయంత్రం వరకు వచ్చే విధంగా ప్యాకేజీ ఏర్పాటు చేయడం జరిగింది.

ఇవే కాకుండా టూరిజం ఆధ్వర్యంలో ఇతర దేశాలలో కూడా ప్రమోట్ చేయడానికి మన ప్రాంతంలోని టూరిజాన్ని డెవలప్ చేసుకోవడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. సాధారణంగా సముద్రంలోనే బోటింగ్ సౌకర్యం ఉంటుంది. గతంలో చిన్న చిన్న చెరువుల్లో, జలపాతాల్లో ఎక్కడా ఆ సౌకర్యం లేకుండెను. హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్ మినహాయిస్తే ఎక్కడా ఈ సౌకర్యం లేదు. ఇప్పుడిప్పుడే గద్వాల్‌లో, బాన్సువాడలో, సింగవట్నం, సోమశిల ఇంకా అనేక ప్రాంతాలలో విస్తరింపచేస్తున్నాము. ఇవే కాకుండా సౌండ్ అండ్ లైట్ సిస్టమ్‌ను కూడా గోల్కొండ కోట దగ్గర, వరంగల్ ఖిల్లా దగ్గర, కరీంనగర్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా ఇతర ప్రాంతాలలో ప్రతి జిల్లా కేంద్రాలలో టూరిజం స్పాట్‌ను ఏర్పాటు చేయాలి. ప్రతి కేంద్రంలో అర్బన్ లంగ్‌స్పేస్‌ను కూడా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ప్రతి అర్బన్ లంగ్‌స్పేస్‌లో టూరిస్టులు ఎక్కువ మంది వచ్చి వెళ్లే వారికి కూడా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో కేటీఆర్‌గారు ప్రత్యేక నిధులు కేటాయించి టూరిజంకు అనుసంధానంగా అర్బన్ లంగ్‌స్పేస్‌ను అభివృద్ధి చేస్తున్నాము.

టూరిజం ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ మరియు ఇంకా అనేక పండుగలను ప్రమోట్ చేయడం జరుగుతున్నది. 2014వ సంవత్సరం తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి జిల్లాకు ఒక చరిత్ర ఉన్నది, ప్రతి జిల్లాలో ఒక చారిత్రాత్మకమైన కట్టడాలు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి రెండు మూడు గంటలలో ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి మంచి రోడ్లు వేశారు. నిన్ననే పత్రికల్లో కూడా చూశాను. ఫ్యూచర్‌లో నాలుగైదు ప్రదేశాలలో విమానాశ్రయాలు కూడా వస్తాయి. అన్ని ప్రాంతాలలో టూరిజాన్ని ఇంకా ఎక్కువగా అభివృద్ధి చేయవచ్చును కనుక జిల్లాల వారీగా అభివృద్ధి చేయాలనే ప్రణాళిక జరుగుతున్నది. కరీంనగర్‌లో 15కోట్ల రూపాయలతో మంచి థీమ్ పార్కును ఏర్పాటు చేయడం జరుగుతున్నది. కొత్తగూడెం కిన్నెరసాని వన్యప్రాణి సంరక్షణ కేంద్రం వద్ద ఎకో టూరిజం క్రింద పది కోట్ల రూపాయలతో అభివృద్ధి జరుగుతున్నది. కొత్తగూడెంలో బడ్జెట్ హోటల్‌కు సంబంధించి 12కోట్ల రూపాయలతో వర్క్ జరుగుతున్నది. నాగార్జునసాగర్‌లో జెట్టీ ఏర్పాటు చేసి బోటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ కాళోజీ కేంద్రాన్ని 50కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతున్నది. నాగార్జునసాగర్‌కు పెద్ద చరిత్ర ఉన్నది. కొన్ని వందల వేల సంవత్సరాల క్రితం బుద్ధుని తర్వాత మరో బుద్ధుడు నాగార్జునుడు, ఆ నాగార్జుడు స్వయంగా వచ్చినటువంటి ప్రాంతం అది. బుద్ధవనం ప్రాజెక్టును 25కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నాము. సిద్ధిపేట జిల్లాలోని కోమటి చెరువు, పాండవుల చెరువు, దుబ్బాక ప్రాంతంలో జనగామ వంటి అనేక ప్రాంతాలలో ఎక్కడెక్కడ చెరువులు ఉన్నాయో ఆ చెరువు చుట్టూ టూరిజాన్ని డెవలప్ చేయడం జరుగుతున్నది. మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 91కోట్ల రూపాయలతో సోమశిల, సింగోటం, అక్కమహాదేవి గుహలు, కదళివనం, ఈగలపెంట, వరహబాద్, మల్లెలతీర్థం, మహేశ్వరం, వంటి చోట్ల ఎకో టూరిజాన్ని డెవలప్ చేయడం జరుగుతున్నది. దాదాపు 80శాతం పనులు పూర్తి కావడం జరిగింది.

హైదరాబాద్ నుంచి అనేక సందర్శకులు అక్కడకు వెళ్లడం జరుగుతున్నది. ఇటీవల గువ్వల బాలరాజుగారు కూడా ఆ ప్రాంతంలో అడవి ఉంది నైట్ సఫారీ అయితే కష్టం అవుతుంది డే సఫారీకి ఏమైనా అవకాశం ఉందా అని ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది.

6.40 సా. ఒక నాలుగైదు వందల ఎకరాలు తీసుకుని ఆ ప్రాంతాన్ని భేషుగ్గా చేద్దాం, ఆ రకంగా ప్రతిపాదనలు తయారు చేయండి, ఆలోచన చేద్దామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. వరంగల్ జిల్లాను కొన్ని సర్క్యూట్‌లుగా ఏర్పాటు చేసి, దాదాపు రూ.83 కోట్లతో అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ములుగు జిల్లాలోని గట్టమ, లక్నవరం, మేడారం, తాడ్వాయి, బొగత జలపాతం, మల్లూరు, దమరవాయి ప్రాంతాలన్నీ నిన్న మొన్న ఉన్నవి కావు. సమ్మక్క-సారక్క ప్రాంతం అనేది వేల సంవత్సరాల కాకతీయుల కాలం నాటిది. ఆ ప్రాంతాలలో చూసినట్లయితే, ఆ జాతర అయిపోయిన తరువాత ఆ ప్రాంతానికి ఎవరైనా వెళితే కనీసం మంచినీళ్లు ఇచ్చే నాథుడే ఉండడు. అక్కడ హోటల్స్ కూడా ఉండేవి కావు. టెంపరరిగా గుడిసెలు వేసుకుని, ఆ జాతర అయిపోయిన తరువాత గుడిసెలు తీసేసి వెళ్లిపోయేది. ఈనాడు జాతర అయిపోయినా కూడా సెలవులు వస్తే 4 వేల నుండి 10 వేల వరకు పర్యాటకులు అక్కడికి రావడం జరుగుతోంది. ఆ విధంగా ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. ఆ ప్రాంతంలోనే కాకుండా చుట్టుప్రక్కల అనేక ప్రాంతాలలో వసతులు ఏర్పాటు చేయడం జరిగింది. గొప్ప దేవతలు ఉన్న చరిత్ర గల ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఆలోచన గతంలో ఎవరూ చేయలేదు. ఈరోజు బ్రహ్మాండంగా వివిధ దేశాలు మరియు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

బొగత జలపాతం నాచురల్‌గా వచ్చే వాటర్‌ఫాల్స్. అలాగే మల్లెల తీర్థం, అచ్చంపేట ప్రాంతంలో కూడా 365 రోజులు వాటర్ ఫాల్స్ ఉంటుంది. ఈ జలపాతం కోటి జనాభా ఉన్న హైదరాబాద్ నగరానికి దగ్గరలో ఉంది. అయినా దానిని అభివృద్ధి చేయాలనే ఆలోచన గతంలో ఏ ప్రభుత్వం చేయలేదు. ఈరోజు అటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేయడం జరిగింది. ఇంకా ఎన్నో కార్యక్రమాలను చేయవలసి ఉంది. హైదరాబాద్‌లో కుతుబ్‌షాహి టూంబ్స్, హయత్‌బక్షి పైగర్ టూంబ్స్, రేమాండ్స్ టూంబ్స్ వంటి హెరిటేజ్ స్ట్రక్చర్స్ దాదాపు రూ.99 కోట్లతో అభివృద్ధి చేయడం జరుగుతోంది. దాదాపు 50 శాతం పనులు పూర్తయ్యాయి. తొందరలోనే అవన్నీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కచ్చితంగా చేస్తాం.

ఇవే కాకుండా కరీంనగర్ జిల్లాలోని ధర్మపురి దగ్గర హరిత రెస్టారెంట్, ఆదిలాబాద్‌లో కడెం దగ్గర రెస్టారెంట్స్, నల్గొండ జిల్లాలోని బోటింగ్ యూనిట్స్ ఇలా 20,30 ఉన్నాయి. వీటన్నింటిని అభివృద్ధి చేసే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. గత ప్రభుత్వాల పాలనలో 30 సంవత్సరాల నుండి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయలేదు. ఒక చిత్తశుద్ధితో ఈ ప్రాంతం సస్యశ్యామలం కావాలి, వలస బతుకులు పోవాలంటే, ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి కులం, వర్గం అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు బాగుపడాలంటే, ఈరోజు మనకు సాగునీరు కావాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు ఒక ఇంజనీర్‌గా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టడం జరిగింది. ఈరోజు దారి పొడవునా చూసినట్లయితే, గోదావరి మొత్తం 300 కిలోమీటర్ల వరకు నీళ్లు ఉంటాయి. ఇక్కడ నదులు, అడవులు ఉన్నాయి కాని అవి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. చెట్లు నరికినా ఎవరూ పట్టించుకోలేదు. నీళ్లు ఉన్నా ఉపయోగించుకోలేదు. ఈనాడు మూడు సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, దానిద్వారా మిడ్‌మానేరుతోపాటు ఇంకా అనేక ప్రాజెక్టులను నిర్మించడం జరుగుతోంది. దాదాపు రూ.260 కోట్లతో వాటన్నింటిని అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి గారు స్వయంగా చెప్పడం జరిగింది.

మేడిగడ్డ, కన్నేపల్లి, అన్నారం ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటున్నాం. ఒకప్పుడు సిరిసిల్ల ప్రాంతంలో ఎండాకాలం వస్తే ఒక చుక్క నీరు ఉండేది కాదు. ఇవ్వాళ

కరీంనగర్, వేములవాడ ప్రాంతానికి వెళ్లి చూసినట్లయితే ఆ ప్రాంతంలో ఒక నది లాగా నీళ్లు వచ్చినవి. దాదాపు 33 కిలోమీటర్ల వరకు నీళ్లు ఉన్నాయి. అక్కడ కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందని అక్కడి ప్రజలు చెప్పడం జరిగింది. ప్రకృతి సిద్ధమైన గుట్టలున్నాయి. వేములవాడ గుడి ఉంది. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం డెవలప్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం వీటికోసం బడ్జెట్‌లో కేటాయించిన రూ.250కోట్లతో అక్కడ కూడా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది. ఒక ప్రాంతాన్ని మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాల్లో కూడా టూరిజాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రి గారికి ఉన్నది.

ఈనాడు నాగార్జునకొండ మీద ఉన్న బుద్ధవనం ప్రాజెక్టు కూడా పూర్తయితే, విదేశాల నుండి కూడా పర్యాటకులు వస్తారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద బుద్ధుని బౌద్ధక్షేత్రం. బ్రహ్మాండమైన ప్రణాళికలు తయారు అవుతున్నాయి. అతి తొందరలోనే ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు వాటిని కూడా ఇనాగ్యురేషన్ చేసుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. ఆ ప్రాంతంలో దాదాపు మూడు, నాలుగు వందల ఎకరాల స్థలం ఉంది కాబట్టి బౌద్ధ యూనివర్శిటీ గాని, ఇంకా రకరకాల కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. కచ్చితంగా ఆ పనులు అన్ని పూర్తవుతాయని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అక్కడక్కడ టూరిజం అభివృద్ధి కావడానికి మా ఎంఎల్‌ఏ నిధులు నుంచి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవడానికి, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం దృష్టి పెట్టినట్లయితే చరిత్రలో గొప్పగా చెప్పుకోవడానికి మనకు అవకాశముంటుంది. పది మందికి ఉపాధి అవకాశం దొరుకుతుంది. సినిమాల్లో వెక్కిరించే విధంగా మన భాషను, యాసను వాడేవారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మన హైదరాబాద్‌లో బిర్యాని విషయంలో గాని, మన ఫుడ్ విషయంలో గాని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. మనకు భాష, సంస్కృతి ఉన్నా కూడా మన పండుగలు గాని, మన సాంప్రదాయాలు గాని ఎక్కడా కూడా పేరు తీసుకురాలేదు. మన కళాకారులను కూడా చాలా చీప్‌గా చూసే వారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ధూమ్‌ధామ్ కళాకారులకు పేరు వచ్చింది. ఈరోజు వేరే ప్రాంతాలలో ఏ ఉద్యమాలు జరిగినా, మనలాగే పాటలు పాడి ఉద్యమాలు చేయాలనే స్థాయికి రావడం జరిగింది. రకరకాల కళలు, క్రీడలు ఉన్నా కూడా మన సంస్కృతి, సాంప్రదాయాలను మంట కలిపేసి, ఎక్కడా పైకి తీసుకు రాలేదు.

ఈరోజు కళాకారులకు వృద్ధాప్య పింఛను ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది. అలాగే మరొక 550 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి మన కళలను, సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడటం జరిగింది. గతంలో ఊర్లల్లో ప్రతి ఒక్క అమ్మ పొలంలో నాట్లు వేసేటప్పుడు గొబ్బెమ్మ పాటలు పాడుకుంటూ, మన యొక్క సాంప్రదాయాలను పాటల ద్వారా తెలియజేసేది. అవన్నీ ఈరోజు కనుమరుగై పోయాయి. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి దక్కుతుంది. ఈ విధంగా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా రవీంద్రభారతి నుంచి మొదలుకొని జిల్లా కేంద్రాల్లో ఆడిటోరియంలను ఏర్పాటు చేసి, అక్కడ అందరికి అందుబాటులోకి తెచ్చే విధంగా ఈ శాఖ ద్వారా పని చేయడం జరుగుతోంది.

అలాగే మన రాష్ట్రంలో దాదాపు 6 సంగీత నాటక కళాశాలలు ఉన్నాయి. కళలను, కళాకారులను, పండుగలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ, అంతరించి పోయిన మన సంస్కృతిని కాపాడుకునే రీతిలో గొప్పగా మా శాఖ పని చేస్తోంది. నాట్యమంటే భరతనాట్యం, కథక్ తప్ప వేరేది లేదు. కాని కాకతీయుల కాలం నాటి పేరిణి నృత్యాన్ని యుద్ధ సమయంలో కూడా ఆడిన చరిత్ర ఉంది. అటువంటి చరిత్ర ఉన్న నృత్యాన్ని ఎక్కడా కూడా పైకి తీసుకురాలేదు. ఈరోజు పేరిణి నృత్యం చేస్తున్న వాళ్లకు కూడా గుర్తింపు ఇచ్చి, వాటిని కూడా కళాశాలల్లో కోర్సులు పెట్టే విధంగా మన ప్రభుత్వం

చర్యలు చేపడుతుంది. అదేవిధంగా సంగీత నాటక అకాడమి, సాహితి అకాడమి ఈ విధంగా నాలుగైదు శాఖలకు ఛైర్మన్‌లను నియమించి, ఆ శాఖల్లో అనుభవం ఉన్న అధికారులను నియమించి, వారికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చి మన యొక్క సంస్కృతిని కాపాడే విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది.

ఆ రోజుల్లో రవీంద్ర భారతిలో కార్యక్రమాలు జరిగినప్పుడు చాలా గొప్పగా ఉండేది. మన తెలంగాణకు సంబంధించిన ఆటలే కాకుండా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ఆటలు గాని, సాంప్రదాయాలు గాని, ఉత్సవాలు గాని ఈరోజు రవీంద్రభారతిలో వేదికగా జరుపుకుంటున్నాం. ఎన్నో సంవత్సరాల నుంచి అన్ని దేశాల వారు ఇక్కడ ఉంటున్నారు. కాబట్టి ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఈరోజు ఆ సంస్థ కూడా సమర్థవంతంగా పనిచేస్తోంది. అలాగే క్రీస్తుపూర్వం నాటి చరిత్ర మనకు ఉన్నది. మొన్న ఫణిగిరిలో ఒకటవ శతాబ్దం నాటి పురాతన వస్తువులు దొరకడం జరిగింది. ఇలా పురాతన వస్తువులన్నీ ఒక దగ్గర ఏర్పాటు చేసి వాటికోసం ఒక మ్యూజియంను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉన్నది.

ఈరోజు మన రాష్ట్రంలో ఎంతో మంది క్రీడాకారులు ఉన్నారు. స్వతహాగ చిన్న చిన్న గ్రౌండ్‌లలో క్రికెట్ నేర్చుకుని జాతీయ స్థాయికి వెళ్లిన వాళ్లు ఉన్నారు. ఇలా కబడ్డీ గాని, వాలీబాల్ ఆటల్లో ఎలాంటి ఆదరణ లేకపోయినా కూడా గొప్ప గొప్ప క్రీడాకారులుగా మారిన చరిత్ర ఉన్నది. గత ప్రభుత్వాలు క్రీడల పట్ల ఎక్కడా కూడా శ్రద్ధ వహించలేదు. కాని ఈనాడు మా ముఖ్యమంత్రి గారు అటువంటి వారికి ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఎడ్యుకేషన్ మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించారు. ఉద్యోగాలలో 2 శాతం, ఎడ్యుకేషన్‌లో 0.5 శాతం రిజర్వేషన్ ఇచ్చి ఆ క్రీడాకారులను ప్రోత్సహించిన చరిత్ర మన ప్రభుత్వానికి ఉన్నది.

గౌరవ సభ్యులు వారి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో ఒక స్టేడియంను ఏర్పాటు చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రి గారికి ఉన్నది. చాలా వరకు మంజూరు కూడా అయ్యాయి. అంచెలంచెలుగా అవన్నీ కూడా పూర్తి చేయడం జరుగుతుంది. ప్రభుత్వానికి క్రీడల పట్ల చిత్తశుద్ధి ఉంది. అన్నింటికంటే ఒక మనిషికి అనుకోకుండా ప్రమాదం జరిగినప్పుడు కాలికి గాని, చేతికి గాని దెబ్బ తగిలిన దానికంటే ముందు ఆ మనిషికి శ్వాస ఆగిపోకుండా ఆక్సిజన్ పెడతారు. అలాగే ఈరోజు తెలంగాణలో వలసలు పోతూ, కష్టాలు పడుతూ, తిండి లేకుండా అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు మొదట నీరు కావాలి. త్రాగు నీరు వచ్చింది కాబట్టి ఇప్పుడు పూర్తి స్థాయిలో సాగు నీరు కూడా రైతులకు అందించాలి.

6.50 సా. ఇవి రెండు వచ్చిన తరువాత మిగతా అంశాలను ఒక్కొక్కటిగా చేసుకుంటుపోదామనే ఉద్దేశం ఉంది. సాగునీటి సమస్య పరిష్కరింపబడిన తరువాత టూరిజం, కల్చర్, స్పోర్ట్స్ మొదలైన అనేక అంశాలపైన అపారమైన ప్లానింగ్ గౌరవ ముఖ్యమంత్రిగారి ఉంది. . వారి ఆధ్వర్యంలో అపారమైన అభివృద్ధి జరుగుతుంది. పేదలకు కావాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాము. వృద్ధులు గతంలో మూడు పూటలు తిండి తినే పరిస్థితి లేకుండేది. ప్రస్తుతం మా పెద్దకొడుకు కేసీఆర్ నెలకు ఆసరా పథకం ద్వారా రెండువేల రూపాయలు పంపిస్తున్నాడు మూడు పూటలు తృప్తిగా తింటున్నామని వృద్ధులు అంటున్నారా, లేదా అడగండి. పెండ్లికి వెళ్లి అక్షింతలు వేసేటప్పుడు మీకు కళ్యాణ లక్ష్మీ ద్వారా డబ్బులు వచ్చాయా అని అడగండి వారే చెబుతారు. గర్భిణీ స్త్రీలను పాలు, గుడ్లు తీసున్నారా, లేదా అని అడగండి వారే చెబుతారు. ప్రతి పేద వారి ఇంటికి వెళ్లి దోమతెర, సబ్బులు మొదలైనవి ఉన్నాయో లేదో చూడండి. ప్రతి పేదవాడికి ఏం కావాలో అంచలంచెలుగా చేసుకుంటూ వస్తున్నాము. 20 సంవత్సరాలు మా ప్రభుత్వం అధికారంలో ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్, గౌరవ మంత్రి కేటీఆర్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే నమ్మకం ప్రజలకు ఉంది. ఎక్కడ వెళ్లినా టీఆర్‌యస్ పార్టీకి ప్రజాదరణ ఉంది. ఏ ఎన్నికలు

నిర్వహించిన ప్రజలు తీర్పు ఇస్తున్నారు కనుకా, వందశాతం సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి చేసే వరకు వదిలేది లేదు. దానిలో మీకు సందేహమే లేదు. హకీంపేట్‌లో, కరీంనగర్‌లో, వరంగల్‌లో, ఉస్మానియా యూనివర్సిటి క్యాంపస్‌లో స్పోర్ట్ స్కూల్‌లు ఉన్నాయి. అదేవిధంగా ఖమ్మం, వనపర్తి జిల్లాల్లో కూడా అకాడమీ ఉంది. ఇలాంటి అకాడమీలు భవిష్యత్తులో ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్‌గారూ, నా నియోజకవర్గంలో కూడా స్టేడియం పూర్తైంది మంత్రిగారే ప్రారంభించారు. బ్రహ్మాండంగా నిర్మించారు.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్:– అధ్యక్ష, ఆ రోజు స్టేడియం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాలేకపోయాను. ఐటీ మినిస్టర్‌గారు మొన్న మీటింగ్‌లో పెద్దపెద్ద ఐటీ కంపెనీలను పిలిచి ఒక్కొక్క ఆటని ఒకరు స్పాన్సర్ చేయాలని చెప్పారు. కోచ్‌లను, ఇంటర్నేషనల్ కోచ్‌లను వారి పేర్లమీద అకాడమీలను ఏర్పాటు చేసి ఇచ్చేస్తే వారి బ్రాండ్ పెరుగుతుందని, మనకు కూడా మంచి జరుగుతుందని వారి ఆలోచనను చెప్పడం జరిగింది. కచ్చితంగా అన్నీ అకాడమీలు ఏర్పాటు అయ్యే విధంగా, సీయస్ఆర్ ఫండ్స్ కింద పెద్ద, పెద్ద కంపెనీలకు ఇచ్చి వారి బ్రాండింగ్ ఉండే విధంగా మేము ప్లాన్ చేస్తున్నాము. క్రీడాకారులను ఆదుకుంటాము. వివిధ నియోజకవర్గాల్లో 94 స్టేడియంలు నిర్మించడం జరిగింది. దాదాపు 20 స్టేడియంలు పూర్తైనవి. ఇంకా కొన్ని 50 శాతం వరకు పనుల పూర్తైనవి. అదేవిధంగా హైదరాబాద్ నగరంలో జీహెచ్‌యంసీ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ వింగ్, అడిషనల్ కమీషనర్ అన్ని క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తున్నారు. వారితో అనుసంధానం చేసుకుని అన్ని చేస్తాము. ఖేలో ఇండియా క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి 21 పథకాలు వచ్చాయి. ఇవే కాకుండా చాలా మంది క్రిడాకారులు ఎల్బీ స్టేడియం, జింఖాన స్టేడియంలో, హకీంపేటలో ఆడిన వారు ముఖేష్ కావచ్చు, పద్మశ్రీ గ్రీత గోపిచంద్, అరుణ, సానియామీర్జా మొదలైన జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వారు కూడా మన ప్రభుత్వ క్రీడా మైదానంలో శిక్షణ పొందిన వారే. హాస్టల్స్‌లో మెస్ చార్జీల కోసం ఈ బడ్జెట్‌లో ఎనిమిది కోట్ల రూపాయలు కేటాయించి క్రీడాకారులను పౌష్టికాహారం ఇచ్చి మంచిగా తయారు చేయాలని ప్రవేశ పెట్టడం జరిగింది. గతంలో అంతర్జాతీయ స్థాయిల్లో ఆడి బంగారు పథకాలు సాధించిన వారికి కేవలం 20 లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చేవారు. తెలంగాణ ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. సిల్వర్ మెడల్ సాధించిన వారికి కోటీ రూపాయలు ఇవ్వాలని, కాంస్య పథకం సాధించిన వారికి 50లక్షల రూపాయలు నిర్ణయించడం జరిగింది. దేశానికి, రాష్ట్రానికి పేరు రావాలంటే క్రీడాకారుడు అంతర్జాతీయ స్థాయిలో మెడల్ సాధిస్తే వస్తుంది. సాధారణంగా వేరే పోటీల్లో ఒక వ్యక్తికి రావచ్చు కానీ, క్రీడల్లో కన్న తల్లిదండ్రులకు, సొంత ఊరుకి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు వస్తుంది. క్రీడాకారులకు మంచి ఆలోచన ఉంటుంది, వారు ఆరోగ్యంగా ఉంటారు. ఆరోగ్యకరమైన తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యోగాల్లో రిజర్వేషన్లే కాకుండా, ఇన్సెంటీవ్స్ కూడా ఎక్కువగా ఇస్తూ మా ప్రభుత్వం ముందుకు పోతుంది.

ఉపాధి అవకాశాలు కల్పించడానికి సెట్విన్ అనే సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో దాదాపు 26 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. 47 కోర్సుల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అనేక రకాలుగా కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఇతరత్రా విభాగాల్లో 15వేల మందికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నాము. మెట్రో స్టేషన్ నుంచి కాలనీలకు వెళ్లడానికి ఎలక్ట్రికల్ బస్సులు గానీ, ఎలక్ట్రికల్ ఆటోలు ప్రవేశ పెట్టాలనే ఆలోచన చేస్తున్నాము. వాటి ద్వారా ఎంప్లాయిమెంట్ జనరేట్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఇతర జిల్లాలో కూడా యూత్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఇలాంటి సెట్విన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని మహబూబ్‌నగర్, ఖమ్మం, యాదాద్రి జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగింది. అదిలాబాద్, కరీంనగర్, మేడ్చల్, సిరిసిల్లా మరియు మిగతా జిల్లాల్లో కూడా ఈ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రపోజల్ తీసుకువచ్చాము. దీని ద్వారా

ఒక్కొక్క జిల్లాలో సంవత్సరానికి కనీసం రెండువేల మందికి 47కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రైవేటు కంపెనీలతో ఒప్పందం చేసుకుని జాబ్‌మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలనే ప్లాన్ జరుగుతుంది.

అదేవిధంగా ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న క్యాంప్‌లో కూడా నిధులు ఇచ్చి భోజనాలు, గూడారాలకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన కూడా ప్రభుత్వం చేస్తున్నది. ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. చాలా మంది గౌరవ సభ్యులు సూచనలు చేశారు. కొంత మంది గౌరవ సభ్యులు నాంపల్లి హెరిటేజ్ బిల్డింగ్ గురించి మాట్లాడారు. అది మన పరిధిలో లేదు. జీహెచ్‌యంసీ పరిధిలో ఉంది. నిర్మించడానికి వారి దగ్గర ప్రపోజల్ ఉంది. గోల్కొండ గోల్ఫ్ కోర్టు కన్‌స్ట్రక్షన్ కోర్టు కేసులో ఉంది. దానిని మా శాఖ పరిశీలిస్తుంది. వెయ్యి స్తంభాల గుడి పురావస్తు శాఖ భారత ప్రభుత్వం ఆధర్యంలో ఉంది. దానిని కూడా మేము పరిశీలిస్తాము. రామప్ప గుడి యునెస్కో గుర్తింపు పొందడానికి అవసరమైన పత్రాలు మేము సమర్పించాము. అతి త్వరలోనే యునెస్కో గుర్తింపు వస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో టూరిజం వెబ్‌సైట్‌లో వచ్చినట్లైతే తెలంగాణ రాష్ట్రం మొట్టమొదటి యునెస్కో గుర్తింపు పొందిన ప్రాంతంగా అవుతుంది. ఎంతో మంది టూరిస్టులు అక్కడికి రావడానికి అవకాశం ఉంటుంది. మొన్ననే ఆ ప్రాంతం వినయ్ భాస్కర్ గారు, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డిగారు, ఎమ్మెల్యే గారు యునెస్కో గుర్తింపు వస్తే అక్కడ ఒక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని, అక్కడ చెరువులను అనేక రకాలుగా అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. వాటన్నింటిని ఆలోచన చేసి కచ్చితంగా అభివృద్ధి చేస్తాము. ఎమ్మెల్యే గారు అడిగిన విషయంలో రామప్ప అభివృద్ధి చెందుతుంది. సమ్మక్క సారక్క, తాడ్వాయి అభివృద్ధి చేశాము. ఈ మూడింటిని బాగు చేసినా కూడా మెచ్చుకోవడానికి మీకు నోరు రాకపాయే.

7.00 రా. ఎవ్వరూ చేయనిది, ఏ నాయకుడు చేయనిది, ఏ ముఖ్యమంత్రి చేయనిది ఈ ముఖ్యమంత్రి చేశారు, శభాష్ అని ఈ వేదిక ద్వారా చెబితే ఆ సమ్మక్క-సారక్క దేవతలు కూడా మిమ్మల్ని దీవిస్తారమ్మా. ఆ దేవతల సాక్షిగా అన్నీ అనుభవించిన తర్వాత మనం మనసులో పెట్టుకుంటే ఎలామ్మా? ఈ వేదిక ద్వారా చెప్పాలి, పబ్లిక్‌లో చెప్పాలమ్మా. సమస్యలతోబాటు జరుగుతున్న కార్యక్రమాల గురించి కూడా చెబితే బాగుంటుంది. ఖచ్చితంగా మాకు ఎలాంటి వివక్ష లేదు. పెన్షన్లు ఇచ్చినా, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా అందరినీ సమానంగా చూడమని మా ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇళ్లు ఇచ్చినా, పెన్షన్లు ఇచ్చినా వాళ్లు పేద వాళ్లా కాదా అని మాత్రమే చూడండి, గతంలో మాదిరిగా ముఖం చూసి బొట్టు పెట్టకండని ముఖ్యమంత్రి గారు మాకు చెప్పారు. మీరు అన్నా అనకపోయినా తెలంగాణ మొత్తం కేసీఆర్ గారిదే. నూటికి నూరు శాతం చేస్తాం. ఉపాధి అవకాశాలు లోకల్ వాళ్లకే దక్కేలా చూడమని గౌరవ సభ్యులు కోరారు. తాడ్వాయి కావచ్చు, మేడారం కావచ్చు. మేడారానికి 365 రోజులు కంటిన్యూగా భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఒక గొప్ప పుణ్యక్షేత్రంగా దాన్ని తీర్చిదిద్దాలని మా ముఖ్యమంత్రి గారి ఆలోచన. అక్కడ స్థానికులకే ఉపాధి అవకాశాలు దక్కేలా చర్యలు తీసుకుంటాం. బొగత జలపాతం దగ్గర నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలు ముగిసిన తర్వాత టూరిజం వాళ్లతో మాట్లాడి అవి కంప్లీటు చేస్తాం.

ప్రతిరోజు సభ వాయిదా పడిన తర్వాత బయటకెళ్లి కాంగ్రెసోళ్లు ప్రెస్ మీట్ పెట్టి ఏదేదో చెబుతున్నారు. కనీసం ఇవన్నీ చేశారని మీరు చెబితే, మేము మా ముఖ్యమంత్రి గారి దగ్గరికెళ్లి, సార్ – మంచిని మంచి అని చెప్పింది, ధైర్యంగా గట్టిగా చెప్పింది సార్, ఇంకా కొన్ని పనులు చేద్దామని అడిగి ఖచ్చితంగా చేస్తామమ్మా. అక్కడికి వచ్చినప్పుడేమో శభాష్ అని, ఇక్కడేమీ చెప్పకుండా , ఏమి చేశారని మాట్లాడితే మాకు చేయడానికి మనసు రాదమ్మా. నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. పర్యాటక స్థలాలు పబ్బులకు ఇచ్చారని అంటున్నారు. అటువంటివి ఎక్కడా లేవు. టూరిజం ప్లాజాలో ఒకటి ఇచ్చాం. ఊరకే బట్ట కాల్చి ముఖం మీద వేస్తే ఎలా? మన పర్యాటక ప్రాంతాల గురించి మనమే చెడుగా మాట్లాడుతూ, అసభ్యకరమైన అశ్లీలమైన సంఘటనలు జరిగాయని లిఖితపూర్వకంగా ఇస్తే, మనల్ని మనం తక్కువ

చేసుకున్నట్లు అవుతుంది. అలా చేయకుండి, అలాంటివేమీ లేవు. ఎక్కడైనా జరిగితే తప్పకుండా చర్యలు తీసుకుంటాం . భట్టి గారు ఇండోర్ స్టేడియం గురించి అడిగారు. వీలైనంత త్వరగా దాన్ని కంప్లీట్ చేయడానికి ప్రయత్నం చేస్తాం. అందులో ఎలాంటి సందేహం లేదు.

డాక్టర్ సంజయ్ గారు మాట్లాడుతూ, వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలని అడిగారు. దానికి బడ్జెట్లో నిధులు కేటాయించాం, రూ.500 ఉన్న మొత్తాన్ని రూ.1500 చేయడం జరిగింది. ఖచ్చితంగా వారందరికీ పెన్షన్లు ఇస్తాం. జగిత్యాల జిల్లాలో కూడా టూరిజం డెవలప్ చేయాలని వారు కోరారు. జగిత్యాల కోట కాకతీయుల కాలం నాటిది. అక్కడ సౌండ్ అండ్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఆసఫ్‌జాహీల పాలనలో ఆ కోట వెలుగులోకి వచ్చింది. వరంగల్, గోల్కొండ కోటల తరహాలో అక్కడ కూడా ఆ సిస్టంను ఏర్పాటు చేస్తాం. కొత్తగూడెంలో పని మధ్యలో ఆగిపోయింది, పూర్తి కాలేదు. అక్కడ ఆంధ్రా కాంట్రాక్టర్ పని చేయకుండా వెళ్లిపోయాడు. మళ్లీ ఓపెన్ టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయిస్తాం.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు బెల్ట్ షాపుల గురించి చెప్పమని అడిగారు.)

బెల్ట్ షాపులు ఎక్కడున్నాయి, చాలా కేసులు పెట్టాం. ఇవన్నీ ఎక్సైజ్ పద్దుల్లో చెప్పాం. సార్, ఎక్సైజ్‌లో వాళ్లకు కేవలం బెల్ట్ షాపులే కనబడుతున్నాయి. దాంట్లో గీత కార్మికులు, ఈత చెట్లు, తాటి చెట్లు ఉన్నాయి, లక్షల మంది బతుకుతున్నారు, వాళ్ల గురించి మాట్లాడండి. అవి మాట్లాడకుండా బెల్ట్ షాపులున్నాయని చెబుతున్నారు. బెల్ట్ షాపులను అంచెలంచెలుగా బంద్ చేస్తున్నాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్ని వైన్ షాపులున్నాయో ఇప్పుడు కూడా అన్నే ఉన్నాయి, పెంచలేదు. ఇతర రాష్ట్రాలలో చాలా పెరిగాయి. అక్రమంగా బెల్ట్ షాపులు ఓపెన్ చేసిన వాళ్ల మీద యాక్షన్ తీసుకుంటున్నాం, దాదాపు నాలుగు వేల కేసులు బుక్ చేశాం, మాదృష్టికి వస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. గుడుంబా నిర్మూలించాం, దానికి మీరు శభాష్ అనాలి. వాళ్ల కాలంలో క్లబ్బులు, పబ్బులుండేవి, వాళ్లు వాటికి అలవాటు పడ్డారు. ఇప్పుడవేమీ లేవు, మాదృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటాం, ఆవిషయంలో సహకరించిన అధికారుల మీద కూడా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తూ, సభ్యులు తాము ఇచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని ఈ పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ మంత్రివర్యులందరికీ నా విజ్ఞప్తి. 25 డిమాండ్స్‌లో ఇప్పటి వరకు కేవలం ఐదు డిమాండ్స్ మాత్రమే పూర్తయ్యాయి. 12 మంది మంత్రులు సమాధానం చెప్పాల్సి ఉండగా, ఇప్పటి వరకు ఇద్దరు మంత్రులు మాత్రమే సమాధానం ఇచ్చారు. ఇంకా 20 డిమాండ్స్ ఉన్నాయి, పది మంది మంత్రులు సమాధానం చెప్పాల్సి ఉంది. దయచేసి సమయాన్ని దృష్టిలో పెట్టుకొని, సమాధానాన్ని కుదింపు చేసుకుంటూ స్పష్టంగా చెప్పమని విజ్ఞప్తి చేస్తున్నాను. Now, I request the Minister for Medical and Health to give reply on Demands for grants relating to Medical and Health.

శ్రీ ఈటల రాజేందర్ (హుజురాబాద్):- స్పీకర్ సార్, నేను మాత్రం మీరు నిర్దేశించిన టైములో పూర్తి చేస్తాను. కానీ ఇక్కడ ఉన్న మిగతా మంత్రులందరూ అంటున్నారు, ఆనాడు మీరు మంత్రిగా ఉన్నపుడు రాత్రి ఒంటి గంట వరకు మాట్లాడారని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- నేను ఆరు డిమాండ్స్‌కి సమాధానం చెప్పవలసి ఉండె కాబట్టి ఆనాడు కొంత ఎక్కువ సమయం తీసుకున్నాను.

7.10 రా. **శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, ఇది అందరికీ సంబంధించిన శాఖ కాబట్టి నేను 15 నిమిషాలలో నా ప్రసంగాన్ని ముగిస్తాను. ఈ పద్దు మీద జరిగిన చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులు జాఫర్ హుస్సేన్ గారు, డా.ఆనంద్ గారు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు, వెంకట వీరయ్య గారు, రాజేందర్ రెడ్డి గారు, రాజాసింగ్ గారు, భట్టి విక్రమార్క గారు, డా.సంజయ్ గారు, సీతక్క గార్లతోబాటు మిగతా సభ్యులు కూడా అక్కడక్కడ ప్రస్తావించారు. నేను ఈ

బాధ్యతలు స్వీకరించిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు పది, పదిహేను అంశాల మీద ఇది నీ డెస్టినేషన్, ఇది నీ కర్తవ్యమని చెప్పిన తరువాత ఆ కర్తవ్యంలో భాగంగా గత నాలుగున్నర సంవత్సరాలుగా మా సహచర మంత్రివర్యులు లక్ష్మారెడ్డి గారి నాయకత్వంలో దేశంలోనే అతి తక్కువ కాలంలో అతి ఎక్కువ పనులు పూర్తి చేసి ప్రజల ప్రేమను పొందినటువంటి మంత్రిగా వారు ఉండేది. వారి వారసత్వాన్ని నేను కొనసాగిస్తున్నాను.

రెండవది కొత్తగా ఆసుపత్రులు ఏర్పాటు చేయడం గానీ అప్‌గ్రేడేషన్ చేయడం వంటివన్నీ నా కర్తవ్యం కాదు. వారు ఎస్టాబ్లిష్‌చేసిన వాటిని సంపూర్ణంగా పరిపుష్టిగా గొప్పగా నడిపి ప్రజలకు సేవలు అందించడమే నా కర్తవ్యంగా నేను భావిస్తున్నాను. ఇవ్వాళ ఆశా వర్కర్ నుంచి మొదలుపెట్టి పిహెచ్‌సి స్థాయివరకు, సెకండరీ స్థాయి ఆసుపత్రి నుంచి వివిధ రకాల ఆసుపత్రుల వరకు మా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం పిహెచ్‌సిలు ఉదయం 9 గంటలకు ఓపెన్ కావాలి, దాంట్లో డాక్టర్లు ఉండాలి, సదరు పిహెచ్‌సిలకి ప్రజలు తండోప తండాలుగా రావాలి, ఇది మా పిహెచ్‌సి, మా కోసమే ఏర్పాటు చేశారు కాబట్టి దానికే వెళ్లాలనే భావన ప్రజలకు రావాలని వారు చెప్పారు. అదే పద్ధతిలో అన్ని పిహెచ్‌సిల మీద ఆశా వర్కర్ నుంచి మొదలుపెట్టి సబ్‌సెంటర్ల వరకు ఉన్న క్లస్టర్ మాదిరిగా ఉన్న వాటన్నింటిని పూర్తి చేయడం కోసం ఒక ప్రణాళికను రూపొందించుకొని అన్నింటికి ఈ బడ్జెట్ సమావేశాల తరువాత మంజూరు ఇచ్చుకొని పూర్తి స్థాయిలో ప్రజలకు విశ్వాసం కల్గింపజేస్తామని సభ్యులందరికీ మాట ఇస్తున్నాను.

సెకండరీ స్థాయి ఆసుపత్రులకు సంబంధించి హైవేల మీద గానీ ఇంకా ఎక్కడైనా గానీ యాక్సిడెంట్లు జరిగిన సందర్భంలో వారిని హైదరాబాదుకు తీసుకరావాలంటే వారు మధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్న తరుణంలో మొదటి గంటలోనే ట్రీట్‌మెంటు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించినట్లుగా అక్కడ కూడా పూర్తి స్థాయిలో ఆ ఆసుపత్రి స్థాయిని బట్టి అప్పటివరకు ఉన్న సదుపాయాలను బట్టి అవి పూర్తిగా ప్రజలకు అక్కరకు వచ్చే విధంగా వినియోగించుకోవడం మా కర్తవ్యంగా భావిస్తున్నాము.

మూడవది అనేక మంది సభ్యులు ప్రతిరోజూ సి.ఎం రిలీఫ్ ఫండ్స్ కోసం దరఖాస్తు పట్టుకొని తిరుగుతుండటమే కాకుండా ప్రతి నిత్యం ప్రైవేట్ ఆసుపత్రులకు ఫోన్‌చేసి మా పేషెంటు మీ ఆసుపత్రిలోఉన్నాడు, బిల్లుకు సంబంధించి ఒక యాభై వేలరూపాయలు తగ్గించండి, ముప్పై వేల రూపాయలు తగ్గించమని అడిగే పరిస్థితులలో ఉండేవారు. నిమ్స్‌లో ఆక్సీజన్ అందుబాటులో లేదంటే సభ్యులు సదరు ఆసుపత్రి అధికారులకు ఫోన్‌చేసి మా పేషెంటు అంబులెన్స్‌లో ఉన్నాడు కొంచెం చెప్పమని చెప్పే పరిస్థితులు, పైరవీలు వంటివి అంతం కావాలన్నదే మా ఆశయంగా మేం భావిస్తున్నాము. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు దోపిడీ చేస్తున్నాయని చెప్పారు, ఇటువంటి సందర్భంలో మన ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతమైతే ప్రైవేటు ఆసుపత్రుల గురించి మనం పట్టించుకోవాల్సిన అవసరం ఉండదు కాబట్టి అది మా ఆశయమని తెలియజేస్తున్నాను. నేను మా అధికారులతో అనేకమార్లు చర్చోప చర్చలు పెట్టి వారికి ఆదేశించిందేమంటే ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు పెడదాం కానీ ఒక యాక్సిడెంటు అయిన పేషెంటు గిలగిల కొట్టుకుంటూ ఆసుపత్రికి వచ్చిన సందర్భంలో సదరు ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రాణభిక్ష పెడతామనే విశ్వాసాన్ని కల్పించడమే మా కర్తవ్యమని తెలియజేస్తున్నాను. ఇప్పటికే డెంగ్యూ జ్వరాల గురించి రాష్ట్రం మొత్తం తిరిగి వచ్చాము. ఆశా వర్కర్ నుంచి మొదలుపెట్టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వరకు అన్ని విషయాలపైన సమగ్రమైన అవగాహన వచ్చింది. గౌరవ సభ్యులు ప్రతి దానికి సి.ఎం రిలీఫ్ ఫండ్ కోసం వెళ్లాల్సిన అవసరం లేకుండా మా వాళ్లు ప్రైవేట్ ఆసుపత్రులలో పైరవీ చేయాల్సిన అవసరం లేకుండా నిమ్స్, గాంధీ ఆసుపత్రులలో మా పేషెంటుకు ఆక్సీజన్ పెట్టండి, బెడ్ ఇప్పించండి లేదంటే వెంటీలేటర్ ప్రొవైడ్ చెయ్యండి అని అడిగే పరిస్థితులు లేకుండా

వీటన్నింటిని సమకూర్చే కర్తవ్యాన్ని ఉన్నంతలో తూ.చ తప్పకుండా చేస్తానని తెలియజేస్తున్నాను.

కొంతమంది సభ్యులకు వైద్యరంగంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదనే భావన ఉన్నది. నేను గతంలో చెప్పాను. ఇప్పుడు మళ్లీ చెబుతున్నాను. అవార్డ్స్ గానీ అప్రిసియేషన్‌లు గానీ కొనుక్కుంటే వచ్చేవి కావు. అడుక్కుంటే వచ్చేవి అంతకంటే కావు. మేం చేసిన పనుల ద్వారా ఆ ఫలితాలు ప్రజలకు అందుతేనే వాళ్లు అప్రిషియేట్ చేస్తారు కాబట్టి అనేక రకాలైన అప్రిసియేషన్‌లు ఇప్పటికే వచ్చాయి. మనం గర్వపడాల్సిన అంశమేమంటే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పోటీపడి దేశంలో ఆరోగ్య రంగంలో మనం 3వ స్థానంలో నిలిచామనే విషయాన్ని మరచిపోవద్దని సభ్యులకు తెలియజేస్తున్నాను. వైద్య శాఖ నిత్యం అనేక సమస్యలతో కూడుకున్న శాఖ కాబట్టి ప్రతిపక్ష సభ్యులు వాటిని ప్రస్తావించడం తప్పు లేదు, వాటిని తప్పనిసరిగా పరిష్కరించే బాధ్యత మా మీద ఉంటుందని మనవి చేస్తున్నాను. MMRలో 92 దేశంలో 122 ఉంటే మన రాష్ట్రానిది 76. ఇది సాధించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నారు. IMR విషయంలో కూడా మన రాష్ట్రం ఏర్పడే నాటికి 39 ఉంటే దేశం యావరేజ్ 31, మనం రాష్ట్రం సాధించింది 29. మన రాష్ట్రం ఏర్పడేనాటికి శిశు మరణాల శాతం 41 ఉంటే ఇప్పుడు 32 సాధించాము, దేశం యావరేజ్ 37. అదే విధంగా నవజాత శిశు మరణాలు కూడా 25 ఉంటే ఇప్పుడు 20 ఉన్నాయి. దేశం యావరేజ్ 23 ఉన్నది. ఫర్టిలిటీ రేటుకు సంబంధించి కూడా దేశంలో జనాభా పెరుగుతుంటే తెలంగాణ రాష్ట్రం మాత్రం జనాభా నియంత్రణ విషయంలో దేశం యావరేజ్ 2.2 ఉంటే మన యావరేజ్ 1.7గా ఉన్నది.

అదే విధంగా ఇమ్యూనైజేషన్‌లో కూడా రాష్ట్రం ఏర్పడే నాటికి 68, దేశం యావరేజ్ 78. మన యావరెజ్ వ్యాక్సిన్ ఇచ్చే దాంట్లో 96 శాతమని ఈ సందర్భంగా తెలియజెస్తున్నాను. ఆసుపత్రులలో ప్రసవాల విషయంలో కూడా గతంలో మనకు ఇన్‌స్టిట్యూషన్ డెలివరీస్ 91 ఉంటే కేసీఆర్ కిట్ ప్రవేశపెట్టిన తరువాత 96 ఉంది. దేశం యావరేజ్ మాత్రం 78గానే ఉన్నది. గతంలో పిహెచ్‌సిలలో స్టాండర్డ్ లేబర్ రూమ్స్ లేవు. ఇప్పుడు 305 పెట్టుకున్నాము. క్వాలిటీ సర్టిఫికేట్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి ఒక సంస్థ క్వాలిటీ విషయంలో సర్టిఫై చేస్తుంది. గతంలో ఈ రాష్ట్రంలో ఒక్కపిహెచ్‌సికి కూడా క్వాలిటీ సర్టిఫికేట్ అందలేదు. కానీ ఇప్పుడు మన రాష్ట్రంలోని 84 పిహెచ్‌సిలకు క్వాలిటీ సర్టిఫికేట్లు వచ్చాయనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. సెకండరీ ఆసుపత్రులలో కూడా క్వాలిటీ సర్టిఫికేట్ పొందే విధంగా పనిచేస్తాము. డయాలసిస్ సెంటర్లు గతంలో జీరో ఉండగా ఇప్పుడు 39 సెంటర్లను ఏర్పాటు చేసుకోగలిగాము. ఐసియూలు కూడా గతంలో జీరో ఉంటే మా లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో 20 పెట్టుకోగలిగాము. 102 వాహనాలు గతంలో జీరో ఉంటే ఇప్పుడు 200 పెట్టుకున్నాము. పేదవారు ఆసుపత్రులలో మరణించిన సందర్భంలో ఆ శవాన్ని ఇంటికి తీసుకెళ్లడానికి కూడా డబ్బులు లేక ఇబ్బంది అవుతున్నదని చెబితే అటువంటి వారిని వారి ఇంటికి చేర్చడం కోసం 50 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిపక్షసభ్యులు మాట్లాడే సందర్భంలో ఈ ప్రభుత్వం ఇప్పటికే కొన్ని అభివృద్ధి పనులు చేస్తున్నది ఇంకా ప్రజల అవసరాల నిమిత్తం మరింత చేయాలని చెబితే బాగుంటుంది.

సభ్యులు కరోనా వైరస్ గురించి కూడా మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కరోనా గురించి ఇప్పటికే చాలా వివరంగా చెప్పారు. నేను కూడా కొంత చెప్పే ప్రయత్నం చేశాను. మళ్లీ ఒకసారి ఈ వేదిక ద్వారా తెలంగాణ యావత్ ప్రజానీకానికి నేను అప్పీల్ చేయదల్చుకున్నాను. ఈ కరోనా వైరస్ కొత్తదేమీ కాదు. గతంలో ఏదైతే వైరస్ వచ్చిందో దానికి ఇంకొక రూపంలో వచ్చిన వైరస్సే కరోనా వైరస్ కాబట్టి ఈ కరోనా వైరస్ సోకిన దేశాల చరిత్ర చూసినా ఇప్పటికి కూడా మూడు, మూడున్నర శాతం మరణాల కంటే ఎక్కువ లేదు.

7.20 రా. చాలా మంది ఏమని అభిప్రాయ పడుతున్నారంటే, కరోనా వస్తే చనిపోతారనే భావనలో ఉన్నారు. చైనా దేశంలో వచ్చిన తరువాత ఆ దేశాలు తీసుకున్న నిర్ణయాల

పట్ల బెంబేలెత్తిపోయి ప్రజలు కూడా భయపడుతున్నారు. ఇప్పటికీ కూడా ఈ వైరస్‌కి ప్రత్యేకంగా ఈ మందు ఇవ్వాలని లేదు. గతంలో సార్స్ వచ్చినప్పుడు గానీ, హెచ్ఐవి సోకినప్పుడు లేదా ఇతర వైరస్‌లు వచ్చినప్పుడు ఏ మందులైతే వాడామో అదే మందులు experimentalగా ప్రపంచ వ్యాప్తంగా వాడుతున్నారు తప్ప, కొత్తది ఏమీ రాలేదు.

అందుకనే ప్రజలకు మళ్లీ చెబుతున్నాను, వైరస్ సోకిన ప్రతి వ్యక్తి చనిపోడు. ఉదాహరణకు నాకు వైరస్ వచ్చిందనుకోండి మామూలుగా జలుబు వచ్చి తుమ్ములు వస్తున్నాయని అనుకునే ఆస్కారం ఉంటుంది. అలా వైరస్ సోకిన వారికి కూడా 14రోజులు ట్రీట్‌మెంట్ ఇస్తే 81శాతం మంది వైరస్ బారినుండి బయటపడే పరిస్థితి ఉంటుంది. 14శాతం మందికి మామూలు డాక్టర్లు చికిత్స చేస్తే నయం అయ్యేటువంటి ఆస్కారం ఉంటుంది. అంటే, 81+14=95 శాతం మంది వరకు కూడా ప్రాణ హానీ ఉండదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. సోషల్ మీడియాలో వచ్చేటువంటి ప్రచారం కావచ్చు, ఇతరత్రా ప్రచారాలు కావచ్చు కొంత భయభ్రాంతులకు గురి చేస్తున్న మాట వాస్తవం. కానీ, అలాంటి వాటిని నమ్మవద్దని గౌరవ ముఖ్యమంత్రి గారు ఏదైతే చెప్పారో, బాధ్యతాయుతంగా ప్రభుత్వం ఏదైతే చెబుతున్నదో దానిని విశ్వసించమని కోరుతున్నాను.

మిగతా 5శాతం మందికి మాత్రమే ఐసియులో పెట్టి ట్రీట్‌మెంట్ ఇచ్చేటువంటి అవసరం ఉంటుంది. బాధ అనిపించే అంశం ఏమిటంటే, ఈ వైరస్ సోకిన వారిని తీసుకొనిపోయి గాంధీ ఆసుపత్రిలో పెడితే చుట్టుప్రక్కల ఉన్నటువంటి ప్రజలందరు కూడా ఇక్కడినుండి ఈ సోకిన వారిని తీసుకుపోవాలని అన్నారంటా. అంతేకాదు, ఎంత బాధ అవుతుందంటే, డాక్టర్లు సమయం, సందర్భాలు వచ్చినప్పుడు తన ప్రాణాన్ని పణంగా పెట్టి ట్రీట్‌మెంట్ ఇస్తారు. హెచ్ఐవి రోగులు ఉంటే, వారికి ట్రీట్‌మెంట్ చేస్తున్న సమయంలో అనుకోని రీతిలో, ప్రమాదవశాత్తు హెచ్ఐవి పేషెంట్ నెత్తురు డాక్టర్‌లోకి ఇంజెక్ట్ అవుతుంది. దాంతో డాక్టర్‌కి హెచ్ఐవి సోకే ప్రమాదాలు ఉంటాయి. అందుకనే డాక్టర్‌ని వైద్యో నారాయణ హరి అని ఎందుకన్నారంటే, గందుకు అన్నారు. తన ప్రాణాన్ని పణంగా పెట్టేవాడు, ప్రాణాన్ని కాపాడే వాడు. దేవుడు ప్రాణానికి భిక్ష పెడితే, ఆ ప్రాణాన్ని కాపాడే వాడు డాక్టర్. కానీ, అక్కడి ప్రజలు కరోనా సోకిన బాధితులను అక్కడినుండి తీసుకువెళ్లాలని గాంధీ ఆసుపత్రిలోని డాక్టర్లకు దరఖాస్తులు ఇచ్చారంటే, ఎంతో బాధ అవుతుంది. నేను స్వయంగా వెళ్లి ఈ వైరస్ సోకిన రోగితో మాట్లాడి రావడం జరిగింది. అలాంటి ఆ రోగి ఆరోగ్యం కుదుటపడడంతో అతన్ని ఇంటికి పంపించడం జరిగింది.

అలాగే ఇటలీ నుండి వచ్చిన ఒక అమ్మాయికి సోకిందని గౌరవ ముఖ్యమంత్రి గారు తెలియజేయడం జరిగింది. ఆ అమ్మాయి మంచిగా ఉంది, ఆ అమ్మాయితో మాట్లాడుతూనే ఉన్నాం. నాకు తెలిసి ఆమె కూడా నాలుగైదు రోజుల్లో క్యూర్ అయ్యేటువంటి ఆస్కారం ఉంది. అదేవిధంగా ఇద్దరికీ వచ్చిందనే అనుమానం ఏదైతే ఉందో, అందులో ఒకరికి నెగెటీవ్ అని వచ్చింది, ఒక్కరికి మాత్రం పాజిటీవ్ వచ్చింది. ఆ ఒక్కరినీ కూడా తీసుకువచ్చి ట్రీట్‌మెంట్ ఇప్పిస్తున్నాం.

ఇప్పటి వరకు ఈ తెలంగాణ గడ్డ మీద, తెలంగాణ మట్టి మీద ఒక్క మనిషికి కూడా కరోనా వైరస్ రాలేదు. వచ్చిందీ దుబాయ్ నుండి, వచ్చిందీ సౌదీ అరేబియా నుండి, వచ్చింది ఇటలీ నుండి తప్ప, ఇంకోటి లేదు. అందుకనే కేంద్ర ప్రభుత్వం కూడా మొత్తం విమాన సర్వీసులను కూడా రద్దు చేసుకుంది. ఒక్కమాటలో చెప్పాలంటే, బయటి దేశాల నుండి వచ్చేవారిని గనుక ఆపగలిగితే ఈ వైరస్ మనదగ్గర విస్తరించేటువంటి ఆస్కారం లేదు. ఈ విషయంపై కూడా ఇప్పుడే నేను మరియు గౌరవ మంత్రివర్యులు కెటి రామారావు గారు మాట్లాడుకుంటున్నాం. కేంద్ర మంత్రివర్యులకు తప్పకుండా ఈ విషయాన్ని కూడా తెలియజేస్తాం. ఇంత బాధపడేకంటే, ఇన్ని వేల మందికి నరకాన్ని చూపించేకంటే బయటనుండి వచ్చేవారిని కట్టడి చేస్తే ఈ వైరస్‌ని ఈజీగా కట్టడి చేసేటువంటి ఆస్కారం ఉంటుందని ఇప్పుడే అనుకున్నాం. తప్పకుండా కేంద్ర మంత్రి వర్గానికి అది కూడా చెబుతామని మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు డా. ఆనంద్ గారు మాట్లాడుతూ, మా వికారాబాద్‌కి పేషెంట్లను తీసుకువస్తున్నారని, అక్కడ మొత్తం ధర్నాలు అవుతున్నాయని అంటున్నారు. వికారాబాద్ ప్రజానీకానికి, కింగ్‌కోఠి ప్రజానీకానికి, ఇతరత్రా ప్రాంతా ప్రజానీకానికి నా విజ్ఞప్తి చేస్తున్నాను. మేము isolation wards ఏర్పాటు చేస్తున్నాం. బయట దేశాలనుండి వచ్చిన వారు ఎవరైతే ఉన్నారో, వారిని 14 రోజులపాటు observationలో పెట్టాలి. వారిని స్టడీ చేయాలి కాబట్టి, దానికోసం పెడుతున్నాం తప్ప, నిజంగా పాజిటీవ్ వచ్చి, కరోనా సోకిన వాళ్లు వికారాబాద్‌లో, గచ్చిబౌళిలో ఉండరు. పాజిటీవ్ వచ్చిన వ్యక్తులకి గాంధీ ఆసుపత్రిలో మాత్రమే ట్రీట్‌మెంట్ ఉంటుంది. ఇతర ఆసుపత్రుల్లో ఉండేటువంటి ఆస్కారం లేదు.

సాధారణంగా మనకు మూడు భాగాలుంటాయి. ఈ వైరస్ సోకిందని నిర్ధారించిన తరువాతనే ట్రీట్‌మెంట్ ప్రారంభించబడుతుంది. అది కూడా గాంధీ మరియు చెస్ట్ ఆసుపత్రుల్లో మాత్రమే. అనుమానితులు ఎవరైతే ఉంటారో, వారికి isolation wards ఉంటాయి. ఆ isolation wards వికారాబాద్‌లో లేవు, మరోకాడా లేవు. ఆ isolation wards కేవలం గాంధీ, కింగ్‌కోఠి, చెస్ట్ ఆసుపత్రుల్లో మాత్రమే ఉన్నాయి. వారి కోసం కూడా మనం బాధపడాల్సిన అవసరం లేదు.

వీరు ఎక్కడినుండి వచ్చారో ఆ దేశంలో ఉంది కాబట్టి, అక్కడినుండి వచ్చిన వారిలో ఉంటుందేమో అనే అనుమానం ఉంటుంది కాబట్టి, ఆ అనుమానాన్ని నివృత్తి చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఆ అనుమానం నివృత్తి కావాలంటే వారిని కనీసం 14రోజులు పరిశీలనలో ఉంచాలి. కాబట్టి, ఆ 14రోజులపాటు అట్లాంటి వాటిలో పెడుతాం. అంతే తప్ప, వేరే లేదు.

ఇలా డాక్టర్లకు అనుమానం రావడం, మాస్కుల గురించి మాట్లాడుతున్నారు. నేను అనేకమార్లు చెప్పాను. మన గ్రామాల్లో రుమాలు వేసుకొని తిరుగుతుంటారు. అదే నీకు ఒక మాస్కు లాగా పని చేస్తుంది. మా ఆడబిడ్డకు భుజం మీద కొంగు ఉంటుంది. అదే మాస్కులాగా పని చేస్తుంది. నీ జేబులో ఖర్చీఫ్ ఉంటుంది, అదే నీకు మాస్క్‌లాగా పనిచేసే ఆస్కారం ఉంటుంది. నీ భుజం మీద తువ్వాల ఉంటుంది, అదే నీకు మాస్కులాగా పని చేస్తుందని చెప్పాను. మళ్లీ, మళ్లీ చెబుతున్నాను. ఈ రోగం, ఈ వైరస్ గాలితో వచ్చేది కాదు. ఆ వైరస్ సోకిన మనిషి గనుక తుమ్మితే, దగ్గితే, ।దితే ఆ droplets ఎదుటి వారి ముక్కుల గనుక, నోట్లె గనుక పడితే ఈ వైరస్ సోకుతుంది తప్ప, వట్టిగ చేయిమీద పడితే కూడా రాదు. అనుకోకుండా మనం ఎప్పుడైనా డోర్ తెరుస్తున్నప్పుడో, లేదా నల్లా ఓపెన్ చేస్తున్నప్పుడో, ఆ వైరస్ సోకిన వ్యక్తి గనుక దానిని పట్టుకొని ఉంటే, దానిని మళ్లీ మనం ముక్కు దగ్గరో, నోటి దగ్గరో పెట్టుకుంటే వచ్చే ఆస్కారం ఉంటుంది.

అందుకనే, తెలియని ప్రాంతాల్లోకి వెళ్లినప్పుడు డోర్స్ తీసినా, ఇంకా ఏమైనా చేసినా ఎప్పటికప్పుడు చేతులు కడుక్కోగలిగితే 99శాతం దీనిని నివారించగలం. అది కూడా కనీసం మూడు ఫీట్ల లోపల ఉన్న వారికి మాత్రమే వస్తుంది, ఇరవై, ముప్పై ఫీట్ల దూరం మెయింటేన్ చేయగలిగితే వచ్చే ఆస్కారమే లేదు. వైరస్ సోకని వారు, మంచిగ ఉన్నవారు దయచేసి మాస్కుల కొరకు ఎగబడకండి, అనవసరంగా భయపడకండి. ఎవరికైతే వైరస్ సోకిందో, ఎవరికైతే అనుమానం ఉందో వాళ్లు మాత్రమే పెట్టుకోవాలి తప్ప, వేరే వారు పెట్టుకునే అవసరం లేదని మనవి చేస్తున్నాను.

ఎవరికైతే ఆ రోగం వచ్చిందో, రోగం వచ్చిన వారికి ఎవరైతే డాక్టర్లు ట్రీట్‌మెంట్ ఇస్తున్నారో అక్కడ పనిచేస్తున్న నర్సుల కొరకు గానీ, డాక్టర్ల కొరకు గానీ, అక్కడ పని చేస్తున్న సిబ్బంది కొరకు గానీ, సరిపడా మాస్కులు ఉన్నాయి. Sufficient equipment ఉంది, sufficient మందులున్నాయి. దేనికి కూడా కొరత లేదు. వట్టిగానే మాకు లక్ష మాస్కులు కావాలి, రెండు లక్షల మాస్కులు కావాలని చెప్పి ఏవైతే అడుగుతున్నారో, అవన్నీ కూడా అవసరం లేదు. ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో సీరియస్‌గా ఒక Task Force Committee పెట్టారు. నిత్యం, ప్రతి క్షణం వైద్య,

ఆరోగ్య శాఖ సమీక్షిస్తుంది. ఇంత గంభీరమైన, ప్రపంచవ్యాప్తంగా వనికిస్తున్న ఈ పరిస్థితిని, ప్రజలందరు కూడా వారు ఏమీ చేసుకోలేనటువంటి అస్తవ్యస్తమైన పరిస్థితిని, దేశాల ఎకానమినే కుంగదీస్తున్న ఈ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు చేపట్టాలి.

గౌరవ ముఖ్యమంత్రి గారు కొంత తర్జన, భర్జన పడ్డప్పటికీ కూడా, మన దగ్గర లేదన్నరు కదా, లేదన్నదానికి మనం ఎందుకు hype create చేయాలి, ప్రజల్లో ఎందుకు panic create చేయాలని ఇప్పుడే అన్నారు. కానీ, రేపు నిజంగానే ఇద్దరి, ముగ్గురికి సోకితే సమాజం ఏమంటుంది? ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వచ్చిందనే ఆస్కారం ఉంటుంది తమ్మి, ఈ వ్యవస్థ మంచిది కాదు అని వారు భావించి దేశం అంతా చేస్తున్నప్పుడు మనం కూడా కొంత చేయాలని చెప్పి 24గంటల తరువాతనే నిన్న ప్రకటించడం జరిగింది.

నేను మళ్లీ అప్పీల్ చేస్తున్నాను. అంతమాత్రానా, పాఠశాలలు మూసివేసినంత మాత్రాన, సినిమా హాళ్లు మూసివేసినంత మాత్రాన కొంపలు మునిగిపోయింది ఏమీ లేదు. ఈ క్షణం వరకు కూడా మన రాష్ట్రంలో, మన ప్రజలకి ఒక్కరికి కూడా కరోన లేదని చెప్పి ఈ వేదిక ద్వారా మనవి చేస్తున్నాను. ఈ సమావేశాలు ముగిసిన తరువాత గౌరవ సభ్యులందరూ ప్రజలందరికీ ధైర్యం చెప్పాలి. ఎక్కడైనా తప్పిపోయి గనుక వస్తే, అలాంటి వారిని మాకు అప్పగించాలని కోరుతున్నాను. ఈ కరోనా వైరస్ నుండి ప్రజలను విముక్తి చేయడంలో అందరూ సహాయ సహకారాలు అందించాలని తమరిద్వారా కోరుతూ, కట్‌మోషన్స్ అన్నింటిని కూడా విరమించుకొని పద్దును ఆమోదించాలని కోరుతున్నాను.

నేను మళ్లీ చెబుతున్నాను. సీతక్క గారు గానీ, రాజగోపాల్ రెడ్డి గారు గానీ, మా సభ్యులు గానీ ఏవైతే డిమాండ్స్ అడిగారో, వాటన్నింటినీ కూడా ఈ కరోనా వైరస్ అయిపోయిన తరువాత తప్పకుండా పరిష్కారం చేస్తాం. గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఒక్కటే చెప్పారు. ఇందులో ప్రజలకు పూర్తిస్థాయిలో విశ్వాసం కలగాలని చెప్పారు. ప్రజల స్వంత జేబుల నుండి వైద్యం చేయించుకునే పరిస్థితి రావద్దు, నేనున్నాననే విశ్వాసం కలిగించాలనే వారి ఆశయాన్ని ఉన్నంతలో fulfill చేస్తానని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

7.30 రా. **MR. SPEAKER:-** Now, I request the Minister for Labour and Employment to reply to the Demands for Grants relating to Labour and Employment.

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి (మేడ్చల్):- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జాఫర్ హుస్సేన్‌గారు, శ్రీ దాసరి మనోహర్‌రెడ్డిగారు, శ్రీమతి గొంగిడి సునీతగారు, శ్రీ మల్లు భట్టివిక్రమార్కగారు, శ్రీ పోడెం వీరయ్యగారు ఇంకా చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ అనేక సలహాలు, సూచనలు చేయడం జరిగింది. మనం తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాము. మన ముఖ్యమంత్రిగారు శ్రీ కేసీఆర్‌గారు కార్మిక పక్షపాతి అని మనందరికి తెలుసు. సంవత్సరంలో 365 రోజులు కార్మికుల సంక్షేమం గురించే ఆలోచించేవారు దేశంలో ఎవరైనా ఉన్నారా అని అంటే, అది మన కేసీఆర్‌గారే. ఏ రాష్ట్రంలో లేని విధంగా కార్మికుల కోసం అనేక సౌకర్యాలు, సదుపాయాలు వారు కల్పించారు. అందుకనే రాష్ట్రంలో కార్మికులంతా మన కేసీఆర్‌గారిని దేవుడిలా కొలుస్తున్నారు. కార్మికులను ఏ విషయంలోనూ నిర్లక్ష్యం చేయకుండా, వారి బాగోగులను పట్టించుకునేది కేసీఆర్‌గారు ఒక్కరే. గత పాలకులు కార్మికుల జీవితాల్లో చీకటి నింపారు. కాని మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు కార్మికుల జీవితాల్లో వెలుగును నింపారు. చిరునవ్వులను నింపారు. భవిష్యత్తు పట్ల ఆశలు రేకెత్తించారు. కార్మికుల జీవితాల్లో ఆశాకిరణమయ్యారు. కార్మికుల జీవితానికి భరోసాని కల్పించారు. తెలంగాణ అవతరించిన అనతి కాలంలోనే రాష్ట్రప్రగతి రథం పరుగులు తీయడం మొదలు పెట్టింది. ఇది అబ్బురపరచే విషయం.

తెలంగాణ వస్తే ఏం వస్తుందని కొందరు ప్రశ్నించారు. అందుకు సమాధానమే- పారిశ్రామిక వాడలు వచ్చాయి. వ్యవసాయం అద్భుతంగా జరుగుతున్నది. విద్యుత్తు రంగంలో సాధించిన విజయమే తగిన జవాబు. ఆర్టీసి కార్మికులు 52

రోజులు సమ్మె చేశారు. కొందరు నాయకులు స్వార్థం కొరకు వారిని రెచ్చగొట్టి, రోడ్ల మీదకు వచ్చేలా చేశారు. కొన్ని పార్టీలు ఆర్టీసి కార్మికుల ఉద్యోగాల ఏమైపోయినా పరవాలేదు అన్నట్లు దుర్మార్గంగా వ్యవహరించాయి. కాని మన కేసీఆర్‌గారు మాత్రం కార్మికుల కష్టాలు, కన్నీళ్లు చూసి కరిగిపోయారు. ఉద్యోగాలు ఊడినట్లే అనుకున్న కార్మికులపై ఎంతో కరుణ చూపించారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించడమే కాకుండా, వారి పదవీ విరమణను 60 సంవత్సరాలకు పెంచారు. ఇంత గొప్పగా ఆలోచించేవారు ఎవరుంటారు? ఒక్క కేసీఆర్‌గారు తప్ప. నేడు మన హైదరాబాద్ ఐ.టి.కి ఒక అడ్డాగా మారింది. అనేక పరిశ్రమలు ఏర్పడినాయి. ఈ ఆరు సంవత్సరాల కాలంలో మన రాష్ట్రంలో పరిశ్రమలు క్యూ కట్టాయి. అది కేసీఆర్‌గారి ముందు చూపు. అదే మాదిరిగా మన యంగ్, డైనమిక్ లీడర్ ఐ.టి. మినిస్టర్ కేటీఆర్‌గారి పట్టుదల వల్లే ఇది సాధ్యమయింది. సాక్షాత్తు మొన్న ఒక కేంద్ర మంత్రి మన రాష్ట్రానికి వచ్చి, ఐ.టి. రంగాన్ని ఇంత బాగా అభివృద్ధి చేశారంటే అది మామూలు విషయం కాదు. మేమే పరేషాన్ అవుతున్నాము. మీలాంటి గొప్ప మంత్రి కేంద్రంలో ఉండాలి అని చాలా ముచ్చటపడ్డాడు. అది మన తెలంగాణ అదృష్టం అధ్యక్షా. కేటీఆర్ లాంటి యంగ్, డైనమిక్, స్మార్ట్ మనకు ఐ.టి. మినిస్టర్‌గా ఉండడం. నాకు తెలిసి ఇంత తక్కువ కాలంలో, ఇన్ని లక్షల మందికి ఉపాధి కల్పించడం, ఉద్యోగాలు ఇవ్వడం ఇంతకుముందు ఎప్పుడూ జరగలేదు. ఇదంతా మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి వల్లనే సాధ్యమయింది.

తెలంగాణ వచ్చిన తరువాత మొదట ఒకటి, రెండేళ్లు మన యువత విదేశాలకు వెళ్లారు. కాని నేడు వెళ్లమన్నా, విదేశాలకు వెళ్లే పరిస్థితి లేదు. పంపుతామని ఎవరన్నా అంటే కూడా, అవసరం లేదు సార్, మా కొలువులు మాకు కేసీఆర్‌గారి ఇలాకాలోనే దొరుకుతున్నాయి అంటున్నారు. ఈ సంవత్సరం పత్రికా ప్రకటనలు ఇచ్చినా, విదేశాలకు వెళ్లేవారి సంఖ్య బాగా తగ్గిపోయింది. చాలా స్వల్ప వ్యవధిలో దీనిని సాధించిన ఘనత మన ముఖ్యమంత్రిగారిదేనని మనవి చేసుకుంటున్నాను. గర్వంగా చెబుతున్నాను. ఆదిలాబాద్, మంచిర్యాలకు చెందిన 17 మంది కార్మికులు ఏజెంట్ల చేతిలో మోసపోయి, ఇరాక్‌లో నాలుగేళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని, వారిని ఫిబ్రవరి 13వ తేదీన సురక్షితంగా స్వరాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రిగారికే దక్కుతుందని తెలియజేసుకుంటున్నాను.

నిరుపేద కుటుంబంలోని గీత కార్మికులకు, చేనేత కార్మికులకు, బీడీ కార్మికులకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించి తెలంగాణ ప్రభుత్వం వారికి ఆసరా పింఛన్లు కల్పించడం జరిగింది. ఈ ఘనత మన సి.ఎం. కేసీఆర్‌గారికే దక్కుతుందని మనవి చేసుకుంటున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో బీడీ కార్మికులకు ఏ విధమైన పింఛను ఇవ్వలేదు. తెలంగాణతో లక్షలాది మంది మహిళలు బీడీలు చుట్టి, అనారోగ్యం పాలవుతున్నప్పటికీ, జీవనోపాధి కోసం వారు ఆ వృత్తిలో కొనసాగుతున్నారు. అలాంటి వారిని కొంతమేరకైనా ఆదుకోవాలని భావించిన ముఖ్యమంత్రిగారు దేశంలోనే తొలిసారి వారి వైద్య ఖర్చులకు, ఇతర అవసరాలకు పింఛను ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో నాలుగు లక్షల పై చిలుకు బీడి కార్మికులకు నెలకు రూ.2016 చొప్పున ప్రతి ఏటా రూ.980 కోట్ల పింఛను అందజేసిన ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికే దక్కుతుందని గర్వంగా తెలియజేసుకుంటున్నాను.

అందుకే ఎక్కడికి వెళ్లినా ఒకటే మాట వినిపిస్తున్నది. ఈ టర్ము ఆ టర్ము కాదు అధ్యక్షా. ఏ టర్ము అయినా, మొత్తం కల్వకుంట్లవారి టర్మే అధ్యక్షా. ఇది యావత్ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. అందుకే ఎన్ని ఎన్నికలు జరిగినా, ప్రతి ఎన్నికలోనూ కంటెంటు ఉన్న కారు పార్టీనే తమ ఇంటి పార్టీగా గెలిపించారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే పైన ఇంద్రలోకానికి ఇంద్రుడు రాజు, మన తెలంగాణకు చంద్రశేఖరుడు ఎప్పటికీ రారాజుగా మిగిలిపోతాడు. ఇందులో ఎలాంటి సందేహం లేదు అధ్యక్షా. మన తారకరాముడు అనితరమైన కృషి, పట్టుదలతో ఈ చంద్రుడికి నూలుపోగులాగానే, తండ్రికి తగ్గ తనయుడిలా, సూర్యచంద్రులు ఉన్నంతకాలం చరిత్రలో మిగిలిపోవడం ఖాయం అధ్యక్షా. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కార్మిక

శాఖలో అన్నీ లంచాలు, ఒక దుకాణానికి పర్మిషన్ కావాలన్నా ఆఫీసర్ల చుట్టూ తిరిగి, తిరిగి ఇబ్బంది పడ్డారు.

మన తెలంగాణ వచ్చిన తరువాత కేసీఆర్‌గారు కార్మిక శాఖ మొత్తం ఆన్‌లైన్ పద్ధతిలో నడుస్తున్నది. ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే రిసీవ్ చేసుకుని, ప్రోత్సహిస్తున్న సర్కారు మనది. కమీషనర్ ఆఫ్ లేబర్ కార్మిక చట్టాలన్నిటిని పకడ్బందీగా అమలయ్యే విధంగా కృషిచేస్తున్నది. కార్మికుల వేతనాలుగాని, భద్రతగాని, సంక్షేమంగాని, పని గంటలుగాని , వారి సెలవులుగాని, గ్రాట్యుటీగాని అన్నీ పక్కాగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. తెలంగాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిధిలోకి వచ్చేవారంతా విధిగా రిజిస్టరు చేసుకోవాలి. ఏడాదికి రెండు రూపాయలు చొప్పున కడితే చాలు, వారికి పలు సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయి. వారికి వైద్య సదుపాయంగాని, ప్రమాదంలో మరణించినప్పుడుగాని, అంగవైకల్యం ఏర్పడినప్పుడుగాని, పిల్లలకు చదువులు, వివాహాల విషయంలోగాని ఇలా రకరకాలుగా వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నాము. మన రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం బాగా అభివృద్ధి చెందింది. భవన నిర్మాణ కార్మికులు 20, 30 ఏళ్ల క్రిందట మేస్త్రి పనులు చేసేవారు. కాని నేడు వారంతా పెద్దపెద్ద బిల్డర్సుగా మారారు. మన రాష్ట్రంలో లక్షల, కోట్ల స్క్వేర్ ఫీట్ల పనులు నడుస్తున్నాయి. భారతదేశం అంతా ఆర్థిక మాంద్యం ఉన్నాగాని, మన తెలంగాణలో ఈ ఆర్థిక మాంద్యం లేదు. భవన కార్మికులుగాని, ఎలక్ట్రీషియన్స్‌గాని, ప్లంబర్స్‌గాని అందరికీ చేతినిండా పని దొరుకుతున్నది. మూడు సంవత్సరాల్లోనే మనం కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేయగలిగాము. అలాగే మిషన్ భగీరథ. పైప్‌లైన్లు, రిజర్వాయర్లు, ప్లంబింగ్ పనులు మొత్తం మన కార్మికులే చేశారు. అదే విధంగా మిషన్ కాకతీయ పథకం క్రింద 44 వేల చెరువులు పూడిక తీసి, ఆనకట్టలు కట్టి అన్ని పనులు పర్‌ఫెక్టుగా చేసిన ఘనత మన కార్మికులదే. ఎక్కడికి వెళ్లి చూసినా మన తెలంగాణ కార్మికులతో పాటు, బయట రాష్ట్రాలనుండి కూడా లక్షలాది మంది వచ్చి, ఇక్కడ బతుకుతున్నారు. ఎందుకంటే ఇక్కడ ప్రతి ఒక్కరికి పని దొరుకుతుంది. డబ్బులు సంపాదించుకునే అవకాశం ఉంది. చిన్న ఉదాహరణ చెబుతాను. మా నియోజకవర్గంలో జవహర్‌నగర్ అనే ప్రాంతం ఉంది. అక్కడ రెండు లక్షల జనాభా ఉంటుంది. అందరూ కార్మికులే. పొద్దున 9 గంటలకు వెళ్లి, సాయంత్రం 7 గంటలకు తిరిగి వస్తారు. ప్రతి ఒక్కరూ కూడా కనీసం ఐదు వందల నుండి ఐదు వేల రూపాయల వరకు సంపాదించుకుంటారు. లేబర్ ఉంటారు, కాంట్రాక్టర్లుంటారు, ప్లంబర్లుంటారు.కరెంటు పనివాళ్లు, భవన కార్మికులున్నారు. అలాగే హైటెక్ సిటీలో కూడా ఎంతో మంది ఉన్నారు. నాలుగు దిక్కులా ఎంతో వేగంగా మన హైదరాబాద్ నగరం విస్తరిస్తున్నది. దాని వలన లక్షలాది కార్మికులకు ఉపాధి లభిస్తున్నది. ఈ విధంగా మన రాష్ట్రం రియల్ ఎస్టేట్ రంగంలో బాగా అభివృద్ధి చెందింది. భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పనులు చేసుకుంటున్నారు. భవనం మరియు ఇతర నిర్మాణ రంగాలలోని కార్మికుల సంక్షేమం కొరకు చేయబడిన కార్మిక చట్టాలు సమర్థవంతంగా అమలవుతున్నాయి. వారు ఏడాదికి రూ.110 మీ సేవలో చెల్లించి, తమ పేర్లు కార్మిక సంక్షేమ మండలిలో నమోదు చేసుకోవాలి. ఇప్పటికే చాలా మంది ఆ విధంగా నమోదు చేసుకున్నారు. మిగిలినవారు కూడా రిజిస్టర్ చేసుకోవాలని కోరుతున్నాను. పేర్లు నమోదు చేసుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు ఏడాది కాలంలోనే రూ.390 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఫ్యాక్టరీస్ అండ్ బాయిలర్ల విభాగంలో కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అంతా ఆన్ లైన్ విధానంలోనే జరుగుతున్నది. పాలనాపరమైన వ్యవహారాలు కూడా ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయి. కార్మికుల కొరకు అవసరమైన నిధులను ఖర్చుపెడుతున్నాము.

7.40 రా. డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కింద 21,182 ఫ్యాక్టరీలు రిజిస్టర్ అయి ఉంటే, 11,81,017 మంది పని చేస్తున్నారు. వీరి భద్రత ఆరోగ్య సంక్షేమ బాధ్యతలన్నీ పక్కాగా అమలు అవుతున్నాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ ద్వారా కొత్త ఫ్యాక్టరీలకు లైసెన్స్ రెన్యువల్స్ అన్నీ పారదర్శకంగా నిర్వహిస్తున్నాము. రాష్ట్రంలో 2,375 బాయిలర్లు ఉన్నాయి. కార్మిక భీమా వంద శాతం ఇఎస్ఐ నిధులతో నడుస్తుంది. కార్మిక భీమా ద్వారా ప్రతి ఏటా వైద్య సేవలు పొందుతున్న

వారి సంఖ్య పెరుగుతుంది. ఇఎస్ఐ స్కీము కింద 18,17,770 మందికి వైద్య భీమా అందించడం ద్వారా వారి కుటుంబ సభ్యులతో కలిసి 72,71,080 మందికి వైద్య సేవలు పొందే అవకాశం లభించింది. రాష్ట్రంలోని 20వేల కర్మాగారాలు 70 ఇఎస్ఐ ఆసుపత్రులు, రెండు డైగ్నోస్టిక్ కేంద్రాలు మరియు 57 ప్యానల్ క్లీనిక్‌ల ద్వారా సేవలు అందిస్తున్నాము. మా శాఖ పరిధిలో ఉపాధి మరియు శిక్షణ, 16 ఎంప్లాయ్‌మెంటు నోడల్ ఎక్స్చేంజ్‌లు, ఉపాధి మరియు శిక్షణ కింద యావత్ మాడల్ సెంటర్స్ ఆన్ లైన్ ద్వారా ఉపాధి కల్పించడం ట్రామ్‌కామ్ ద్వారా విదేశీ ఉపాధి, నైపుణ్యా వృత్తి శిక్షణలో భాగంగా రాష్ట్రంలో 64 ప్రభుత్వ ఐటిఐలు,235 ప్రైవేటు ఐటిఐల ద్వారా 70,324 మంది విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంటులో శిక్షణ ఇస్తున్నాము. నక్సలైట్ ప్రభావిత ప్రాంతంలో నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కింద శిక్షణ ఇస్తున్నాము. మల్లేపల్లి ఐటిఐకి సంబంధించి సభ్యులు జాఫర్ హుస్సేన్‌గారు అడిగారు. మల్లేపల్లి ఐటిఐకి పది కోట్ల రూపాయలను మంజూరు చేసి ఏడు కోట్ల రూపాయలను ఖర్చు చేసి మాడల్‌గా తయారు చేస్తున్నాము. బడ్జెట్‌లో పరిపాలనా నిధులు కేటాయింపు చేస్తున్నాము. ఈ శాఖ ద్వారా సర్కార్‌కి రెవెన్యూ వస్తుంది. మాది ఆదాయ సమీకరణ శాఖ. రాష్ట్రంలోని ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు మరియు నాన్ ట్రాన్స్‌పోర్ట్ ఆటో డ్రైవర్లు, హోమ్ గార్డులు, వర్కింగ్ జర్నలిస్టులకు సంవత్సరానికి ఐదు లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యాన్ని కలిగించింది తెలంగాణ ప్రభుత్వం. ప్రమాద భీమా సౌకర్యం పొందుతున్న వారు 11,96,299 మంది ట్రాన్స్‌పోర్ట్ మరియు నాన్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు, 18,797 మంది హోమ్ గార్డులు, 18,450 జర్నలిస్టులకు మొత్తం రూ.4,36,67,528లు చెల్లించి జీవిత భీమా సౌకర్యం కల్పించాము.

పెట్టుబడి లేకుండా కర్మాగారాలు స్థాపించాలన్నా, షాపు పెట్టుకోవాలన్నా అన్నింటినీ ఆన్‌లైన్ పద్ధతిలోనే నిర్వహిస్తున్నాము. ఉమ్మడి రాష్ట్రంలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఇచ్చేవారు. ప్రస్తుత ప్రభుత్వం ఆరు లక్షల రూపాయలను చెల్లిస్తున్నది. శాస్వత అంగ వైకల్యం ఏర్పడిన కార్మికునికి గతంలో రెండు లక్షల రూపాయలు చెల్లిస్తే, ప్రస్తుతం ఐదు లక్షల రూపాయలు చెల్లిస్తున్నాము. సహజంగా మరణించిన కార్మికుని కుటుంబానికి గతంలో ముప్పై వేల రూపాయలు చెల్లిస్తే, ప్రస్తుతం లక్ష రూపాయలు చెల్లిస్తున్నాము. కార్మికుని కుటుంబంలో పెళ్లి జరిగితే గతంలో ఐదు వేల రూపాయలు చెల్లిస్తే, ప్రస్తుతం ముప్పై వేల రూపాయలు చెల్లిస్తున్నాము. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో భాగంగా కార్మికుడు కార్యాలయానికి వచ్చే అవసరం లేకుండా కార్మిక శాఖ అందించే సేవలను మరింత సులభతరం చేస్తూ, ఇ-సేవ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలోని ప్రతి మారు మూల ప్రాంతం నుండి ఇ-సేవ కార్యాలయాలు ఉదయం ఎనిమిది గంటల నుండి రాత్రి ఎనిమిది గంటల వరకు అందుబాటులో ఉంచడమైంది. భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల సభ్యత్వ నమోదు కోసం సమీకరణ కార్మిక శాఖ డ్రైవ్‌లు నిర్వహించి ఇప్పటికే రూ.15లక్షల పైచిలుకు కార్మికులను బోర్డులో లబ్ధిదారులుగా నమోదు చేయడం జరిగింది. టిఎస్ఐపాస్ కార్యక్రమానికి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కార్మిక మరియు కర్మాగారాల విభాగాలకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు వచ్చింది. రెండు వందల కోట్ల రూపాయలతో నిర్మించబడిని నాచారంలో రెండు వందల పడకల ఆసుపత్రి ఐదు వందల పడకల ఆసుపత్రిగా పూర్తి అయ్యింది. ఏప్రిల్ 15వ తేదీనాడు ఆ ఆసుపత్రి యొక్క ప్రారంభం జరుగుతుంది.

ఇఎస్ఐలో కొంత మందుల కొరత ఏర్పడిందని సభ్యులు జాఫర్ హుస్సేన్‌గారు చెప్పిన మాట నిజమే. దానిని ఇప్పుడు అధిగమించాము. సప్లైస్‌కి సంబంధించి నిరంతరం పరిశీలిస్తున్నాము. సభ్యులు మనోహర్‌రెడ్డిగారు అడిగినట్లు యువతకు శిక్షణను ఇచ్చే విషయంలో కొన్ని పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది. 18,500 మంది యువతకు ఇప్పటి వరకు శిక్షణ ఇవ్వడం జరిగింది. 31 జిల్లాల్లో మిగిలిన రెండు జిల్లాల్లో కూడా శిక్షణా కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుంది.

సభ్యురాలు సునీతగారు చాలా గొప్పగా చెప్పారు. ఇప్పటి వరకు ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌చేంజ్ ద్వారా 982 జాబ్ మేళాలు ఏర్పాటు చేసి 14817 మంది అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాము. సభ్యులు భట్టి విక్రమార్క గారు తెలంగాణ మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు షెడ్యూల్ నెంబరు 74 ప్రకారం ఎంప్లాయ్‌మెంటుకు ఫైనల్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. బోర్డు రికమండ్ చేసిన తరువాత ప్రభుత్వ పరిధిలోనే ఉంది. బాజిరెడ్డి గోవర్థన్‌గారు రెండు ఐటిఐలు కావాలని అడిగారు. తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది. సెంట్రల్ ఇఎస్ఐ కార్పొరేషన్‌లో 86వేల కోట్ల రూపాయల డిపాజిట్ ఉంది. సభ్యులు లేవనెత్తిన సందేహాలకు నా ప్రసంగంలో సమాధానాలు చెప్పాను. అదేవిధంగా సభ్యులు చేసిన సూచనలను, సలహాలను గౌరవిస్తాము. సీరియల్ నెంబరు 100 నుండి 104 వరకు సభ్యులు ఇచ్చిన కట్‌మోషన్స్‌ను విరమించుకుని పద్దును ఆమోదించుటకు సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్):- అధ్యక్షా, పద్దుల చర్చలో పాల్గొన్న గౌరవ శాసన సభ్యులు అన్ని పద్దులపై 24 మంది శాసన సభ్యులు పాల్గొనడం జరిగింది. నేను నిర్వహిస్తున్న శాఖకు సంబంధించిన అంశంపై డా.మెతుకు ఆనంద్‌గారు, గొంగిడి సునీతగారు, సండ్ర వెంకట వీరయ్యగారు, రాజేందర్‌రెడ్డిగారు, కె.విద్యాసాగర్‌గారు, హరిప్రియగారు, బాజిరెడ్డి గోవర్ధన్‌గారు, డి.అనసూయగారు, కాలేరు వెంకటేశంగారు వివిధ శాఖలపై వారి వారి సలహాలు సూచనలు అందించడం జరిగింది.

గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు దేవాదాయ శాఖ పూర్తిగా నిర్వీర్యంగా ఉండేది. దేవాలయాల అభివృద్ధి లేక పురాతనమైన దేవాలయాలు అభివృద్ధికి నోచుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత భక్తిపరుడు గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో తెలంగాణ తిరుపతిగా భావించే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ దేవస్థానాన్ని ఆధ్యాత్మికంగా ఏర్పాటు చేయడం జరిగింది. మరి కొన్ని మాసాల్లో దేవాలయ ప్రారంభం కావడం అనేది ప్రజలందరూ ఎంతో అదృష్టంగా భావించే అవకాశం ఉంది. దానితోబాటు వివిధ పుణ్య క్షేత్రాలను కూడా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిగారు భావించడం జరిగింది.

7.50 రా. 27చిన్న దేవాలయాల పునర్‌నిర్మాణం కొరకు కామన్ గుడ్ ఫండ్ కింద నిధులను తీసుకోవడం జరిగింది. ఇప్పటికే 287కోట్ల రూపాయలు మంజూరు చేసుకోవడం జరిగింది. దేవాలయాల కొరకు స్థలం కూడా ప్రత్యేకంగా ఉండాలి. గుట్టలపైన ఎత్తైన ప్రదేశాలలో ప్రత్యేకమైన స్థలం స్థపతి కూడా చూసి నిర్ధారణ చేసిన స్థలంలోనే దేవాలయం నిర్మాణం జరుగుతుంది కాబట్టి దేవాలయం నిర్మాణం విషయంలో కొద్దిగా ఆలస్యం జరుగుతుంది. మొదటిసారి అభివృద్ధి చేయాల్సిన దేవాలయ పనులు ఇప్పటి వరకు నడుస్తూనే ఉన్నాయి. మీ ప్రాంతంలో కూడా (స్పీకర్‌గారిని ఉద్దేశించి) వెంకటేశ్వరస్వామి దేవాలయం బ్రహ్మాండంగా నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. దానికి ముఖ్యమంత్రిగారు కూడా రూ.13కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.500కోట్లు దేవాలయాల కొరకు కేటాయించడం జరిగింది. యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి రూ.350కోట్లు, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి దేవాలయానికి రూ.50కోట్లు, భద్రాచలం శ్రీ సీతారామ దేవాలయానికి రూ.50కోట్లు, బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయానికి రూ.50కోట్లు, మిగిలిన దేవాలయాలకు రూ.50కోట్లు కేటాయించడం జరిగింది. రాష్ట్రం అవతరించిన నాటికి ధూపదీప నైవేద్యం కింద 1840 దేవాలయాల పూజారులకు రూ.2500 ఇస్తుండగా, ముఖ్యమంత్రిగారు వరంగల్‌లో రూ.2500లు సరిపోవని రూ.6,000లు ఇవ్వమని చెప్పిన తర్వాత ప్రస్తుతం పూజారులకు రూ.6,000లు ఇవ్వడం జరుగుతున్నది. 3645 దేవాలయాలకు సంబంధించిన పూజారులకు ప్రతి నెల ధూపదీప నైవేద్యం కింద రూ.6,000 ఇవ్వడం జరుగుతున్నది.

గతంలో దేవాలయ అర్చకులకు చాలీచాలని జీతంతో, ఎప్పుడూ కూడా నెల మొదట్లో జీతాలు వచ్చే అవకాశం

లెకుండెను. రెండు మూడు నెలలకు జీతాలు వచ్చేవి. ముఖ్యమంత్రిగారు స్వయంగా ఈ విషయాన్ని తెలుసుకుని అర్చకులకు ప్రభుత్వ ఖజాన నుంచే జీతాలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. 2744మంది అర్చకులకు ప్రభుత్వ ఖజాన నుంచి రూ.108కోట్లు సంవత్సరానికి గ్రాంట్ ఇన్ హెడ్ కింద ఇవ్వడం జరుగుతున్నది. ప్రసిద్ధి చెందిన దేవాలయాల్లో ఆన్‌లైన్ ద్వారా పూజా సేవలు నిర్వహించుకోవడానికి వసతి గృహాలు ముందస్తు గమనము బుకింగ్ చేసుకోవడానికి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రం అవతరించిన రోజున బోనాల పండుగను గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర పండుగగా ప్రకటించి హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లోని దేవాలయాలకు రూ.15కోట్లు ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతున్నది. గోల్కొండలో మొదలై, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయం వరకు ఎంతో బ్రహ్మాండంగా భక్తి పర్వంతో ఎన్నో సంవత్సరాల నుంచి సాంప్రదాయంగా నడుస్తున్న ఈ బోనాల పండుగను చేసుకోవడం జరుగుతున్నది. ఈ నిధులతో దేవాలయాలన్నింటిని పునరుద్ధరించి రంగులతో, లైట్లతో వెలిగిపోయే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని అన్ని దేవాలయాలకు ఆర్థికంగా సహాయం చేయడం జరుగుతున్నది.

దేవాలయ భూముల పరిరక్షణ కొరకు చాలా మంది మిత్రులు కట్ మోషన్ కింద అడగడం జరిగింది. వాటి రక్షణ నిమిత్తం ప్రత్యేకంగా చర్యలు గైకొనబడుతున్నాయి. 1025 ఎకరాలను ఇప్పటికే రక్షించడం జరిగింది. ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరంగా కొనసాగిస్తున్నాము. అది ఆపడానికి లేదు. దేవాలయాలన్నింటికి కలిపి దాదాపు 80వేల ఎకరాల భూమి ఉంటే దాదాపు 40శాతం భూములు అన్యాక్రాంతం అయిపోయాయి. ఈ భూములను మీరు తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఎంతో మంది ఆక్రమించుకున్నారని ఎన్నో వినతిపత్రాలు, పిటీషన్లు, కంప్లైంట్స్, కోర్టు నుంచి వస్తున్నాయి. వాటిని రక్షించడానికి నిరంతరంగా ప్రయత్నం చేస్తున్నాము. విదేశాల నుంచి వచ్చే భక్తులకు ఆన్‌లైన్ సౌకర్యం ద్వారా ప్రసాదం, ఇటీవల కాటేజెస్ బుకింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 2020-21 బడ్జెట్‌లో అర్చకుల జీతాలకు రూ.120కోట్లు, బోనాల ఉత్సవాలకు రూ.15కోట్లు, ఇతర పనులకు రూ.50కోట్లు, మొత్తం రూ.185కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. దేవాలయాల గురించి చెప్పాలంటే చాలా ఉంది, మీరు ఇప్పటికే 11 మంది మంత్రులు మాట్లాడాల్సి ఉందని చెప్పారు.

అడవుల విషయానికి వస్తే, అడవులు అంటే ముఖ్యమంత్రిగారికి అత్యంత ప్రేమ. ఎక్కడ ఏ సమావేశానికి వెళ్లినా కూడా అడవులను పచ్చదనంతో బ్రహ్మాండంగా ఉండాలని చెబుతుంటారు. 24శాతం ఉన్న అడవులను, 33శాతం వరకు తీసుకుని వెళితే పర్యావరణంలో భాగంగా వర్షాలు సకాలంలో కురవడం, ఎండలు వేడి తగ్గి పర్యావరణలో పరిరక్షణలో భాగంగా అందరం స్వచ్ఛమైన గాలి పీల్చుకోవడానికి అవకాశం ఉంటుందని వారు పదేపదే చెప్పడం జరుగుతున్నది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రిగారు ఈ విధంగా అధికారుల సమక్షంలో ప్రజాప్రతినిధుల సమక్షంలో ఇన్నిసార్లు చెప్పడం ఎక్కడా జరగలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పరిశుభ్రమైన పచ్చని పర్యావరణాన్ని సమకూర్చడానికి అడవుల అభివృద్ధి విస్తరణ మరియు సంరక్షణ, పట్టణ పార్కుల అభివృద్ధి, జీవవైవిధ్యం పర్యావరణ సంరక్షణ,శాస్త్ర విజ్ఞాన సాంకేతిక అభివృద్ధి కార్యక్రమాల అమలును కొనసాగించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సభకు సంతోషంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాల అమలులో స్టేక్‌హోల్డర్లందరిని భాగస్వాములను చేయబడుతుంది.

తెలంగాణ రాష్ట్రంలో ప్రకటిత అటవీ ప్రాంతం 27402.98 చదరపు కిలోమీటర్లు ఉన్నది. అది భౌగోళిక ప్రాంతంలో 24శాతం ఉన్నది. రాష్ట్రంలో 12 రక్షిత ప్రాంతాలు, మూడు జాతీయ పార్కులు, రెండు టైగర్ రిజర్వులు, 7అభయారణ్యములు, 7260 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణంలో రాష్ట్ర అటవీ ప్రాంతంలో 27శాతంగా, భౌగోళిక ప్రాంతంలో 6.47శాతంగా ఉన్నది. 1988 జాతీయ అటవి విధానంలో పొందుపరచిన ఉద్దేశాలకు అనుగుణంగా

అడవులు వన్యప్రాణుల పరిరక్షణ అభివృద్ధి శాఖ యొక్క ప్రాథమిక బాధ్యత. పెరుగుతున్న జనాభా జంతుజాలంతోపాటు పెరుగుతున్న పట్టణీకరణ పారిశ్రామిక అడవులపై విపరీతమైన ఒత్తిడి పెంచి వాటిని వ్యవసాయంవైపు లేదా పరిశ్రమల వైపు లేదా ఇతర అటవీయేతర ఉపయోగాలవైపు మళ్లిస్తున్నారు. అటవి ప్రాంతం చుట్టూ నివసిస్తున్న జనాభాకు అవసరమైన చిన్న కలప వ్యవసాయ అవసరాలకు వంట చెరకు అవసరాలను అడవులు తీరుస్తున్నాయి. పరిశుభ్రమైన నీరు, వినోద కార్యక్రమాలు, జీవవైవిధ్య విషయాలు వంటి విస్తరిస్తున్న సాంఘిక ఉద్దేశాల మార్గం వైపు అడవులు పయనించాలని ఆశిస్తున్నాయి. సరిహద్దు వెంబడి జంతు నిరోధక కందకాలను తవ్వడం ఫైర్ లైన్లను ఏర్పాటు చేయడం, టెండింగ్ చేయడం, చెట్ల మధ్య మొక్కలు పెంచడం, అడవుల పునర్జీవం, ఎస్ఎమ్సి పనులు, సరిహద్దు ఏకీకరణ మున్నగువంటి వాటి ద్వారా పై లక్ష్యాల ప్రకారం ప్రస్తుతం ఉన్న అడవులను సంరక్షించి అభివృద్ధి చేయాలని ప్రతిపాదించడమైనది. రిజర్వ్ అటవీ ప్రాంతాల వెలుపల గల అనువైన ప్రాంతాలలో చెట్ల పెంపకాన్ని పెద్దఎత్తున చేపట్టాలని దీని ద్వారా అటవి సంపద పచ్చదనం కింద ప్రస్తుతం ఉన్న 24శాతం విస్తీర్ణాన్ని భౌగోళిక ప్రాంతంలో 33శాతానికి పెంచాలని ప్రతిపాదించడమైనది. మొత్తం భౌగోళిక ప్రాంతంలో ఉన్న హరిత వనాన్ని 23.99శాతం నుంచి 33శాతానికి పెంచడానికి వీలుగా ప్రతిష్టాత్మకమైన తెలంగాణ హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుంది.

8.00 రా. ఇందులో భాగంగా అంతరించిపోతున్న అడవుల పునరుజ్జీవనం, నేల, తేమ పరిరక్షణ చర్యలు, ప్రత్యేకంగా ఎవెన్యూ మరియు పట్టణ పార్కుల అభివృద్ధి కోసం అటవీ ప్రాంతాల వెలుపల, లోపల మొక్కలు నాటే కార్యక్రమం చేరి ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు 230 కోట్ల మొక్కలను నాటాలనే ఉద్దేశ్యంతో 2014వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు 182.74 కోట్ల మొక్కలను నాటడం జరిగింది. దీంట్లో దాదాపు 80 శాతం మొక్కలు బతికి ఉన్నాయని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా రాష్ట్రంలో శాస్త్ర, సాంకేతిక కార్యకలాపాలను రూపొందించడం, ప్రణాళిక సమన్వయం, అభివృద్ధి పరచడం కోసం కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు లోబడి తెలంగాణ రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి పని చేస్తుంది. ముఖ్యమంత్రి గారు ఆ మండలికి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. పాఠశాల, కళాశాల మరియు విశ్వవిద్యాలయ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయడం మరియు ప్రాజెక్టులను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలను ఈ మండలి నిర్వహిస్తుంది.

తెలంగాణ విద్యార్థులలో పర్యావరణ క్రమశిక్షణను వ్యాప్తి చేయడం, విద్యాసంస్థలు క్రమం తప్పకుండా వారిని పర్యావరణ సంబంధిత కార్యక్రమాలలో భాగస్వాములను చేయడం అనేది ప్రధాన ఉద్దేశ్యం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్జిసి పర్యావరణ క్లబ్‌లతో 5000 పాఠశాలల్లో పర్యావరణ కార్యకలాపాలల్లో జాతీయ హరిత దళాలు భాగస్వామ్యం వహిస్తున్నాయి. వరల్డ్ ఓజోన్ డే, నేషనల్ సైన్స్‌డే, పొల్యూషన్ ప్రివెన్షన్ డే, ప్రపంచ పర్యావరణ దినోత్సవం, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా విద్యార్థులలో సైన్స్ అండ్ టెక్నాలజి పట్ల విషయ పరిజ్ఞానం అవగాహన కల్పించేందుకు పెయింటింగ్, క్విజ్ మరియు ఎస్సే రైటింగ్ పోటీలను నిర్వహిస్తుంది. తెలంగాణ హరితహారం కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములు చేయడం, వారితో మొక్కలను నాటించడమే కాకుండా వాటివల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం కూడా జరుగుతుంది.

ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు పంచాయతీరాజ్ చట్టం, పురపాలక సంఘం చట్టాలలో, నాటినటువంటి మొక్కలను 85 శాతం వరకు బతికించాలని ఓ చట్టం చేయడం మూలంగా గ్రామంలో ఉన్న సెక్రటరీలు, అధికారులు మరియు ప్రజాప్రతినిధులను బాధ్యులుగా చేయడం మూలంగా గ్రామాలలో నాటిన మొక్కలు ఈరోజు బ్రహ్మాండంగా పెరుగుతున్నాయని ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారి యొక్క ఉద్దేశ్యం పల్లెలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలని.

పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఇందుకు సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయడం మనం చూస్తున్నాం. నిజంగా ప్రతి ఒక్కరూ కూడా మెచ్చుకోవడం జరుగుతోంది. అదే విధంగా ఈ చట్టంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం మొక్కలు బాగా పెరగడానికి అవకాశముంది.

అలాగే 12,751 గ్రామ పంచాయతీలలో ఇప్పటికే ఎవరి గ్రామ పంచాయతీకి వారు 85 నుండి 90 శాతం వరకు నర్సరీలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నిజంగా ఇది మంచి శుభపరిణామం. అటవీ శాఖ వారి సలహాలు, సూచనలతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళడం జరుగుతుందని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రతి ఒక్కరు కూడా అడవుల పరిరక్షణ కొరకు భాగస్వామ్యం కావాలని కోరుతున్నాను.

ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర న్యాయ శాఖ ప్రజలకు పారదర్శకమైన, త్వరితగతిన న్యాయపాలన అందించేందుకు నిబద్ధమై ఉంది. తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల యొక్క ఉద్యమంలో హైకోర్టు ప్రత్యేకంగా మనది మనకు కావాలని చెప్పిన సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క కృషి వలన హైకోర్టు మన రాష్ట్రానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. దానివలన న్యాయవాదులందరూ కూడా హైకోర్టులో ప్రాక్టీస్ చేసుకోవడం జరుగుతోంది. ముఖ్యమంత్రిగారు దూరదృష్టితో అడ్వకేట్స్ యొక్క సంక్షేమం కొరకు రూ.100కోట్లను డిపాజిట్ చేసి, దానిపైన వచ్చిన మూలధనం వడ్డీతో వారి సంక్షేమానికి హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అలాగే వారి కుటుంబంలోని నలుగురు సభ్యులకు ఒక్కొక్కరికి హెల్త్ ఇన్సూరెన్స్ క్రింద రూ.2.00 లక్షల నగదును ఇవ్వడం వలన దాదాపు 80 వేల మందికి ఈ ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా వ్యక్తిగత భీమా పథకం క్రింద రూ.10.00 లక్షలు లబ్దిదారులకు అందజేయడం జరిగింది. నల్సార్ యూనివర్శిటీలో యువ న్యాయవాదులకు నైపుణ్యం మెరుగు కొరకు శిక్షణ ఇవ్వడం, అక్కడే వారికి వసతి, భోజనం ఏర్పాటు చేయడం, న్యాయ పుస్తకాలు ఇవ్వడం, రాకపోకలకు రూ.10,000/-లు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది. దానివల్ల వారు పరిజ్ఞానం పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే దిశ సంఘటన తరువాత బాలికలు మరియు మహిళలపై లైంగిక వేధింపులు, నేరాలను అరికట్టడానికి, త్వరితగతిన పరిష్కరించడానికి 33 జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక పోక్సో కోర్టును ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని జిల్లాల్లో మాత్రం జిల్లా కోర్టులు లేవని, వాటిని కూడా పరిశీలించాలని ఇంతకుముందు సభ్యులు ఎస్. రాజేందర్ రెడ్డి, కాలేరు వెంకటేష్ గార్లు అడగడం జరిగింది. ఒక మూడు, నాలుగు జిల్లాల్లో మాత్రమే డిస్ట్రిక్ట్ కోర్టులు లేవు. తప్పకుండా ఆ జిల్లాల్లో కూడా భవిష్యత్తులో ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కట్ మోషన్స్‌లో కొంతమంది సభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారు, హరిప్రియ గార్లు పోడు భూముల గురించి చెప్పడం జరిగింది. ముఖ్యంగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు 2,3976 దరఖాస్తులు వస్తే, దాంట్లో 94,774 గిరిజనులకు 3 లక్షల ఎకరాల భూమిని ఆర్ఓఎఫ్ఆర్ సర్టిఫికెట్ ద్వారా ఇవ్వడం జరిగింది. 89,956 వ్యక్తిగత దరఖాస్తులు అనర్హమైనవిగా గుర్తించడం జరిగింది. కమీషనర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆదేశాల మేరకు ట్రైబల్, ఫారెస్ట్ మరియు రెవెన్యూ డిపార్ట్‌మెంట్స్ సిబ్బందిచే జాయింట్ వెరిఫికేషన్ జరుగుతోంది. ఆర్ఓఎఫ్ఆర్ యాక్ట్ ప్రకారం ఈ కార్యక్రమాలన్నింటికి ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. ముఖ్యమంత్రి గారు కూడా ఈ పోడు వ్యవసాయంపై ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఎక్కడైతే భూ సమస్యలు ఉన్నాయో, ఆ జిల్లాల్లో పర్యటించి, పరిష్కారం చేస్తామని చెప్పారు. అదేవిధంగా అటవీ అధికారులు బార్డర్ దగ్గర ట్రెంచ్ వేసి, అడవి లోపలికి ఎవరు వెళ్లకుండా, భూ ఆక్రమణ జరగకుండా కట్టుదిట్టం చేస్తామని

చెప్పారు. దాని వలన అటవీ ప్రాంతంలో భూ ఆక్రమణలు జరగడం లేదని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

సాయిబాబా దేవాలయం మరియు గంగమ్మ దేవాలయాలను అక్కడి స్థానికులకే అప్పగిస్తే, వారు నిర్వహించుకుంటారని సభ్యులు విద్యాసాగర్‌రావు గారు చెప్పారు. ఇప్పటికే సాయిబాబా దేవాలయాన్ని భక్తులకు అప్పగించడం జరిగింది. ఈ దేవాలయాన్ని ఎక్కడా ఎండోమెంట్ ఆధ్వర్యంలో నడపడం లేదు. కోరుట్లలో మాత్రమే ఒకటి సాయిబాబా దేవాలయం ఎండోమెంట్ కింద ఉన్నది. అది కూడా వారికి వెంటనే అప్పగించడం జరుగుతుంది. గంగమ్మ దేవాలయాన్ని కూడా అక్కడి స్థానికులకే అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా సండ్ర వెంకటవీరయ్య గారు టిటిడి ధర్మకర్తగా ఉన్నప్పుడు భద్రాచలం దేవాలయానికి రూ.5 కోట్లను మంజూరు చేసి, వాటిని వివిధ కార్యక్రమాలకు ఉపయోగించడం జరిగింది. అవి పూర్తి కావొస్తున్నాయి. రాబోయే రోజుల్లో అక్కడ ఉన్న దేవాలయాన్ని పునర్నిర్మించడానికి రూ.100కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది. ప్రస్తుతానికి రూ.50కోట్లు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి దానిని పూర్తిగా పర్యవేక్షించి, అన్ని ప్రణాళికలు రూపొందించి, వెంటనే తగు పనులు మొదలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

8.10 రా. రాష్ట్రవ్యాప్తంగా అటవీ ప్రమాదాలను అరికట్టేందుకు అటవీశాఖ అన్ని ప్రయత్నాలు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో అటవీ అగ్ని ప్రమాదాలు భూమి ఉపరితలంపై జరుగుతాయి. వాటిలో కొన్ని సహజంగా మరికొన్ని మానవ తప్పిదాల వల్ల జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల వల్ల అటవీకి, వన్య ప్రాణులకు ఎలాంటి ప్రమాదం లేదు. సహజ అడవుల పునరుద్ధరణ కొంత నష్టం జరుగుతుంది. అటవీ అగ్ని ప్రమాదాల నివారణ కొరకు అటవీ శాఖ తీసుకున్న చర్యలు ఎనిమిదివేల కిలోమీటర్ల మేరకు ఫైర్‌లైన్లు ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నాము. తొమ్మిదివేల కిలోమీటర్ల మేరకు కందకాలు త్రవ్వి అగ్ని ప్రమాదాలు విస్తరించకుండా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. 52వాచ్ టవర్స్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాము. అగ్నిప్రమాదాల నియంత్రణ కోసం ప్రత్యేక సామాగ్రి, రక్షణ దుస్తులు, గ్యాస్ హెల్మెట్లు అటవీ శాఖ సమకుర్చుతుంది. అదేవిధంగా క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను ప్రత్యేక వాహనంలో అటవీ ప్రభావిత రేంజ్‌లో సిద్ధంగా ఉంచడం జరుగుతుంది. ఒక్కొక్క క్యాంప్‌లో కనీసం 5మంది వాచర్లతో కనీసం 146 బేస్ క్యాపు టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. సర్వే ఆఫ్ ఇండియా నుంచి అగ్ని ప్రమాదాలకు సంబంధించి సమాచారం అందుకునేందుకు 12వేల మంది ఫోన్ నెంబర్లు రిజిష్టర్ చేశాము. 12కోట్ల రూపాయలు CAMPA నిధులతో అటవీ అగ్నిప్రమాదాల నిరోధానికి కృషిచేస్తున్నాము. అటవీ సమీప ప్రాంతాల గ్రామాలు ఇప్పటికీ 14వందల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ విధంగా కట్‌మోషన్స్ ఇచ్చిన వారందరికి సరైన సమాధానం లభించింది. గౌరవ సభ్యులు కట్‌మోషన్స్ ఉపసంహరించుకుని నేను ప్రతిపాదించిన పద్దులను అమోదించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER:- Now, I request the Minister for Municipal Administration and Urban Development to reply to the Demands for Grants relating to Industries and Commerce and Information Technology and Communication and also the Demands for Grants of Municipal Administration.

శ్రీ కె.తారకరామారావు (సిరిసిల్ల):- అధ్యక్ష గౌరవ సభ్యులు దాదాపు ఇరవై ఐదు మంది వివిధ పద్దుల మీద మాట్లాడడం జరిగింది. అందులో ప్రధానం మీరు చెప్పిన ఆరు పద్దుల మీద సవివరంగా సమాధానం ఇచ్చే ప్రయత్నం చేస్తాను.

ముందుగా పురపాలక విభాగానికి సంబంధించిన అంశాన్ని తీసుకుంటే, పురపాలన అన్న మాటల్లోనే ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన అనే ఒక అర్థవంతమైన ఆలోచన ఉంది. దానికి అనుగుణంగానే ఇదే శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రిగారి మార్గదర్శకత్వంలో మనం కొత్త పురపాలక చట్టాని కూడా అమోదించుకున్నాము. కొత్త పురపాలక చట్టంలో ప్రధానంగా నాలుగు అంశాలు అనుకున్నాము. ఒకటి పౌరుడు కేంద్ర బిందువుగా విధానం రూపొందించాలి. ఆ విధానం వల్ల ప్రజలకి లాభం జరగాలి. ముఖ్యంగా పచ్చదనం విషయంలోగానీ, పారిశుద్ధ్యం విషయంలోగాని, ప్రణాళికబద్ధమైన పట్టణ ప్రగతి విషయంలోగాని, అదేమాదిరిగా పారదర్శకంగా పౌర సేవలు అందించే విషయాలల్లో మనం ప్రజలకు విడమర్చి వారికి ఉండే బాధ్యతను, వారికి ఉండే సంఘటిత శక్తిని కూడా గుర్తు చేసి ప్రజలను భాగస్వాములను చేసి ముందుకు పోదామనే ఉద్దేశ్యంతో పట్టణ ప్రగతి కార్యకమాన్ని పల్లెప్రగతి స్ఫూర్తితో తీసుకున్నాము. పార్టీలకు అతీతంగా పదిరోజుల పాటు జరిగిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు గౌరవ శాసన సభ్యులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆశీర్వాదంతో గౌరవ ఆర్థికశాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో పట్టణ ప్రగతి కార్యక్రమం విజయవంతం కావాలన్న లక్ష్యంతో ఈ సంవత్సరం పన్నెండువేల రెండువందల పై చిలుకు కోట్ల రూపాయలను గౌరవ ముఖ్యమంత్రిగారు పురపాలక విభాగానికి కేటాయించినందుకు వారికి నా తరపున, అదే విధంగా గౌరవ శాసన సభ్యుల తరపున, గౌరవ మున్సిపల్ ఛైర్మన్ల తరపున పట్టణ ప్రజల తరపున కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొత్త పురపాలక చట్టంలో ప్రజలకు తమ బాధ్యత, తమ శక్తిని గుర్తు చేయడంతోపాటు జవాబుదారీతనాన్ని ప్రజాపతినిధుల్లో కూడా తీసుకురావాలన్నా మంచి ఆలోచనతో ఈ చట్టం తీసుకువచ్చాము.

పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఈరోజు ఏ పట్టణంలో ఏం ఉన్నాయి, ఏం లేవు, asset mapping, పట్టణంలో పౌరులకు కావాల్సిన హంగులు, పార్కులు, పారిశుద్ధ్య నిర్వాహణ, మంచి నీటి నిర్వాహణ, వీది దీపాల నిర్వహణ ప్రతీ దానిని చూసుకుంటూ ప్రతి పట్టణానికి ఒక చెక్ లిస్టు పెట్టుకున్నాము.

పరిపాలనా సౌలభ్యం కోసం అధికార వికేంద్రీకరణ కోసం ప్రజలకు మెరుగైన సేవలందించడం కోసమే ఎన్నో రకాల పోరాటాల తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో బహుశా భారతదేశ చరిత్రలో ఎన్నడూ జరగనంత వేగంగా పరిపాలన సంస్కరణలు ఎన్నో అమలయ్యాయి. అప్పటివరకు పది జిల్లాలుగా ఉన్న తెలంగాణ ఈరోజు 33 జిల్లాలైంది. అప్పటిదాకా 59 పై చిలుకు ఉన్న రెవెన్యూ డివిజన్లు ఈరోజు మరొక నలభై పెరిగాయి. దానితోపాటు మండలాలు పెరిగాయి. గ్రామ పంచాయతీలు పెరిగాయి. తండాలు గ్రామ పంచాయతీలైనాయి. అదేమాదిరిగా 68 మున్సిపాలిటీలున్న తెలంగాణ ఈరోజు 141 మున్సిపాలిటీలుగా అవతరించింది. 2011వ సంవత్సరం సెన్సెస్ ప్రకారం పట్టణ జనాభా దాదాపు 44శాతం ఉంది. 2021వ సంవత్సరం ప్రకారం చూసినట్లైతే ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి, పట్టణాభివృద్ధికి పట్టణాల్లో మౌలిక వసతులకు ఉండే ప్రాముఖ్యతను ఈ విషయాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ఉండే మెజార్టీ ప్రజలు పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. పట్టణాభివృద్ధికి, పట్టణ ప్రగతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఎందుకు ఇస్తున్నదనేది ఈ విషయంతో అర్థమవుతుందని గౌరవ సభ్యులకు చెబుతున్నాను. హైదరాబాద్ మహానగరం రాష్ట్రానికి ప్రధానమైన ఆర్థిక చోదక శక్తిగా ఉంది. రాష్ట్రాని నడుపుతున్న మహాశక్తిగా హైదరాబాద్ నగరం ఉంది. హైదరాబాద్ మహానగరం కేవలం జిహెచ్‌యంసి వరకు పరిమితం కాలేదు. మీరు ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు కూడా చూసినట్లైతే అందులో కూడా వారు జిహెచ్‌యంసి అనే మాట

వాడలేదు. హైదరాబాద్ అర్బన్ అగ్లామరేషన్ అనే మాటను ఫైనాన్స్ కమీషన్ వాడింది. గౌరవ ఆర్థిక మంత్రిగారు బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పుడు వారు కూడా హైదరాబాద్ అర్బన్ అగ్లామరేషన్ అనే మాటనే ప్రధానంగా వారు కూడా వాడడం జరిగింది. గడచిన ఐదు సంవత్సరాల్లో వరుసగా Mercer అనే ఒక సంస్థ వారు ప్రపంచ వ్యాప్తంగా అన్ని పట్టణాలకు జీవన ప్రమాణ మీద ర్యాంకింగ్స్ ఇస్తుంటారు. ఈ మెర్సర్ అనే విదేశీ సంస్థ గడచిన ఐదు సంవత్సరాలు వరుసగా భారతదేశంలో అత్యున్నత జీవన ప్రమాణాలు కలిగిన నగరంగా మన హైదరాబాద్ మహానగరాన్ని ఎంపిక చేస్తున్న విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. హైదరాబాద్‌లో పెట్టుబడులు మాత్రమే కాదు, హైదరాబాద్ నగరంలో జీవన ప్రమాణాలు కూడా పెంచాలి. వేగంగా పెరుగుతున్న మన నగరాన్ని మరిన్ని హంగులు అద్దాలి అన్న ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు హైదరాబద్ అంటే కేవలం జిహెచ్‌యంసి కోణంలో చూడకుండా హైదరాబాద్ అర్బన్ అగ్లామరేషన్ అంటే దాదాపు అవుటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించి ఉన్న నగరాన్ని అందులో ఉన్న గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు అన్నింటిని హైదరాబాద్ అర్బన్ అగ్లామరేషన్ గానే భావిస్తూ ఈ ప్రభుత్వం బడ్జెట్‌లో పదివేల కోట్ల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి గౌరవ ఆర్థిక మంత్రిగారికి నా తరపున మా శాఖ తరపున, హైదరాబాద్ నగర ప్రజల తరపున, గౌరవ హైదరాబాద్ ప్రజాప్రతినిధుల తరపున ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రట్టణప్రగతి కార్యక్రమంలో మేము ఎంచుకున్న ప్రాధాన్యాలు ఏవైతే ఉన్నాయో, పట్టణంలో ఉండవలసిన కనీస వసతులు, మంచినీళ్లు, రహదారులు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, పార్కులు, స్పోర్ట్స్ కాంప్లెక్సులు కాని, డ్రైనేజి వ్యవస్థ కాని, డంప్‌యార్డులు, డ్రై రిసోర్సెస్ సెంటర్లు, వెండిగ్ జోన్స్ ఈ విధంగా దాదాపు 42 పాయింట్ల చెక్‌లిస్టు పెట్టుకుని ప్రతి పట్టణానికి కూడా ఈ హంగులు చేకూర్చాలనే ఒక దృఢమైన సంకల్పంతో ప్రభుత్వం ముందుకు పోతుంది.

8.20 రా. అందులో భాగంగా ఈసారి పట్టణ ప్రగతి కార్యక్రమం మొదటి దఫా నిర్వహించుకున్నాం, పల్లె ప్రగతి స్ఫూర్తితో భవిష్యత్తులో తప్పకుండా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. ప్రజలను భాగస్వాములను చేసుకుంటూ ముందుకు పోవాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉంది. మాకు విశ్వాసం ఉంది, కొత్తగా తీసుకొచ్చిన మున్సిపల్ చట్టం ద్వారా ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన పౌరసేవలు అందించాలనే లక్ష్యం పెట్టుకున్నాం. టిఎస్-ఐపాస్ విధానం కేవలం మన రాష్ట్రంలోనే కాదు ఈరోజు మొత్తం దేశంలోనే ప్రాచుర్యం పొందింది. నీతి ఆయోగ్ మొత్తం రాష్ట్రాలకు ఉత్తరాలు రాసింది. టిఎస్-ఐపాస్‌ను స్ఫూర్తిగా తీసుకొని, మీరు కూడా ఆదర్శవంతమైన పారిశ్రామిక విధానాన్ని రూపొందించుకోండి, సత్వరమే అనుమతులు ఇచ్చేలా అవినీతిరహితంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకోండని నీతి ఆయోగ్ అందరికీ చెప్పింది. టిఎస్-ఐపాస్‌ని స్ఫూర్తిగా తీసుకొని పురపాలక విభాగంలో టిఎస్-బిపాస్ అనే విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. బిల్డింగ్ పర్మిషన్స్ కోసం, వేగవంతంగా ఒక్క రూపాయి లంచం ఇచ్చే అవసరం లేకుండా, పట్టణాలలో పేదలు కానీ, మధ్య తరగతి ప్రజలు కానీ, ఇతరులు కానీ, ఎవరైనా ఒక భవన నిర్మాణం చేపట్టాలంటే రూపాయి లంచం ఇచ్చే అవసరం లేకుండా చేయాలనే సంకల్పం ఏదైతే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మ్యాండేట్‌గా ఇచ్చారో దాన్ని స్ఫూర్తిగా తీసుకొని టిఎస్-బిపాస్‌ని లాంచ్ చేస్తున్నాం. ఏప్రిల్ రెండో తారీఖు నుంచి దీన్ని ప్రారంభించబోతున్నాం. బడ్జెట్ అంటే లేదా శాసనసభ అంటే లేదా మంచి పరిపాలన అంటే కేవలం పద్దులు, లెక్కలు, కోట్ల రూపాయలు కేటాయించడం మాత్రమే కాదు. ఒక మంచి విధానాన్ని తీసుకొచ్చి ప్రజలకు అందించడం ద్వారా, దాంతో వాళ్లకు లబ్ది జరిగితే అది వేల లక్షల కోట్లకు సమానమనే మాటను ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. టిఎస్-బిపాస్‌ను అమలు చేసే క్రమంలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినా, చికాకులు ఎదురైనా, ఏమైనా మేము ఆశించనివి, ఊహించనివి జరిగినా గౌరవ సభ్యులందరూ రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా,

నిర్మొహమాటంగా ఆ విషయాన్ని మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను. ఎందుకంటే ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో, దృఢ సంకల్పంతో కొత్త మున్సిపాలిటీ చట్టం తీసుకొచ్చింది, జవాబుదారీతనాన్ని ఆశిస్తోంది. మేము చట్టం తెచ్చినపుడే చెప్పాం. ఒకవేళ కౌన్సిలర్స్‌ను తొలగించాల్సి వస్తే, పదవీచ్యుతులను చేయవలసివస్తే, ఆ కార్యక్రమాన్ని టిఆర్ఎస్ కౌన్సిలర్స్ నుంచే ప్రారంభిస్తామనే మాటను చెప్పిన, సంకల్పమున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వమని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. చాలా విషయాలు చెప్పవచ్చు, కానీ సమయాభావం. గౌరవ సభ్యులు చాలా మంది చాలా ప్రశ్నలు అడిగారు.

హైదరాబాదు మహానగరానికి సంబంధించి మిత్రులు జాఫర్ హుస్సేన్ గారు, ఇతర శాసనసభ్యులు, వివేక్ గారు చాలా ప్రశ్నలు అడిగారు. హైదరాబాదు విషయంలో ఒకటి, రెండు విషయాలు ప్రధానంగా చెప్పవలసిన అవసరముంది. ఈ సంతవ్సరం ప్రభుత్వం రూ.10 వేల కోట్లను ఎందుకు హైదరాబాదు అర్బన్ అగ్లోమరేషన్‌కికేటాయించింది, ఏమిటి ఈ ప్రభుత్వ ఆలోచన విధానమంటే – గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ఆలోచనతో ఉన్నారు. మిషన్ మోడ్‌లో అటు సాగునీటి ప్రాజెక్టులు కానీ, ఇటు తాగునీటి ప్రాజెక్టులు కానీ, పవర్ ప్రాజెక్టులను ఏ రకంగా గడచిన ఐదు సంవత్సరాలలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఏవిధంగా steer చేశారో, ఏవిధంగా ముందుకు తీసుకుపోయారో, అదేపద్ధతిలో మిషన్ హైదరాబాదు ప్రణాళికను ముందుకు తీసుకొనిపోయి, రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరమూ రూ.10వేల కోట్లు కేటాయిస్తూ, మొత్తం రూ.50 వేల కోట్లను ఖర్చు చేసి హైదరాబాదు మహానగరాన్ని ఒక విశ్వనగరంగా తీర్చి దిద్దాలనే గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పం ఏదైతే ఉందో దాన్ని ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని నేను హైదరాబాదు ప్రజలకు, హైదరాబాదు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న గౌరవ ప్రజాప్రతినిధులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రూ.50వేల కోట్లను ఏ రకంగా ఖర్చు చేయాలో చాలా స్పష్టమైన ప్రణాళికను రూపొందిస్తున్నాం. Administrative Staff College of India(ASCI), ఇతర ప్రైవేటు కన్సల్టెంట్స్ ఆధ్వర్యంలో ప్రణాళికను రూపొందిస్తున్నాం. పోయిన టెర్మ్‌లో గ్రేటర్ హైదరాబాదులో విలీనమైన మొత్తం శివారు నియోజకవర్గాలు, శివారు మున్సిపాలిటీలలో మంచినీటి సరఫరాకు రూ.1700 కోట్లు కేటాయించడం జరిగింది. మిత్రులు వివేకానంద గారు మాట్లాడుతూ, ఒకప్పుడు నిజాంపేట, బాచుపల్లిలో 14 రోజులకు ఒకసారి మంచినీళ్లు వచ్చేది, ఇప్పుడు రోజూ వస్తున్నాయి లేదా రోజు విడిచి రోజు వస్తున్నాయని చెప్పారు. అదే స్ఫూర్తితో ఏకకాలంలో ఒకేసారి మిషన్ మోడ్‌లో హైదరాబాదు చుట్టూ ఉన్న శివారు ప్రాంతాలన్నింటికీ సివరేజ్ వ్యవస్థను పూర్తిగా ఆధునీకీకరించాలనే ఆలోచన చేస్తున్నాము. ఇప్పటికే ఓఆర్ఆర్ లోపల ఉండే అన్ని ప్రాంతాలకు సంబంధించి షా కన్సల్టెన్సీ సంస్థ ఒక మాస్టర్ సీవరేజ్ ప్లాన్‌ను తయారుచేసింది. దాన్ని తప్పకుండా అమలుచేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

మంచినీటి విషయంలో పల్లె, పట్టణం అనే తేడా, వ్యత్యాసం లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చాలా విజయవంతంగా అమలుచేస్తున్నాం. ఎక్కడైనా చిన్న చిన్న లోటుపాట్లుంటే, తప్పకుండా వాటిని సరిజేసి ప్రజలకు ఇచ్చిన మాటను తు.చ.తప్పకుండా నిలబెట్టుకునే బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. 38 పట్టణాలలో ఏదైతే అర్బన్ మిషన్ భగీరథ కార్యక్రమం ప్రారంభించామో అక్కడ ఫైనాన్షియల్ క్లోజర్ కావడం వల్ల, ఆ ఏజన్సీ వల్ల వచ్చిన ఇబ్బందుల మూలంగా అది ఆగిపోయింది. దానికి సంబంధించి గౌరవ ఆర్థికమంత్రిగారు ఈ బడ్జెట్లో రూ.800 కోట్లు కేటాయించారు. షాద్‌నగర్, జడ్చర్ల వంటి 38 పట్టణాలలో ఎక్కడెక్కడైతే ఈ కార్యక్రమాలు ఆగిపోయాయో అక్కడ తప్పకుండా సాధ్యమైనంత త్వరగా కొన్ని నెలల్లో పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

హైదరాబాదు అర్బన్ అగ్లోమరేషన్‌లో భాగంగా ప్రజా రవాణాకు పెద్దపీట వేస్తున్నాం. హైదరాబాదు మెట్రో ప్రాజెక్టు

ప్రతి రోజూ నాలుగు నుంచి నాలుగున్నర లక్షల మంది ప్రయాణీకులతో విజయవంతంగా సాగుతోంది. దాన్ని విస్తరిస్తాం. అటు ఎయిర్‌పోర్టు వరకు విస్తరిస్తాం, రెండవ దశ మెట్రోను చేపడుతాం. దానితోబాటు ట్రామ్ లాంటి రవాణా వ్యవస్థను తీసుకొస్తాం. ఐటి కారిడారులో విపరీతమైన కంజెషన్‌తో బాధపడుతున్నాం. ఆ ప్రాంతాలలో ట్రామ్స్ లేదా ఎలివేటెడ్ బిఆర్‌టిఎస్ తీసుకొస్తామని తెలియజేస్తున్నాను. ప్రజా రవాణా గానీ, మంచినీటి సరఫరా గానీ, మురుగునీటి నిర్వహణ కానీ అన్నింటినీ పకడ్బందీగా చేస్తున్నాం. జాఫర్ హుస్సేన్ గారు మాట్లాడుతూ, పార్కింగు గురించి అడిగారు. దాదాపు 40 పైచిలుకు మల్టీ లెవెల్ పార్కింగ్‌లకు అతి త్వరలో టెండర్లు పిలవబోతున్నాం. వాటిని తప్పకుండా చేపడుతాం. కిల్వత్ ఆల్‌రెడీ పూర్తయింది. హైదరాబాదు పార్లమెంటు సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ గారిని ఆహ్వానించి ఫౌండేషన్ వేయాలనుకుంటున్నాం, ఇప్పటికే టెండరు ప్రక్రియ పూర్తయింది.

గతంలో హైదరాబాదులో 3500 మెట్రిక్ టన్నుల చెత్త జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో కలెక్టు చేస్తే, హైదరాబాదులో పారిశుద్ధ్యం పెంచడానికి గౌరవ ముఖ్యమంత్రి గారి సారథ్యంలో స్వచ్ఛ హైదరాబాదు కార్యక్రమం క్రింద మూడు వేల స్వచ్ఛ ఆటోలను ప్రవేశపెట్టిన తర్వాత ఈరోజు చెత్త కలెక్షన్ రెట్టింపు అయింది. ఆరోజు 3500 మెట్రిక్ టన్నులు సేకరిస్తే, ఈరోజు 7000 మెట్రిక్ టన్నుల చెత్తను జిహెచ్ఎంసి సేకరిస్తోంది. ప్రతిరోజూ దాన్ని ట్రీట్‌మెంటు కూడా చేస్తున్నాం. పారిశుద్ధ్య నిర్వహణను మెరుగ్గా చేయాలని జాఫర్ గారు సూచించారు. తప్పకుండా అవసరమైన చోట్ల సిబ్బందిని రీడిప్లాయ్ చేస్తాం.

ہم نے Comprehensive Road Maintenance Programme (CRMP) کے تحت 710 کلومیٹر کا جو پروگرام لیا، اس میں sanitation کا کام خانگی ایجنسی کو دیا گیا۔ جہاں پر بھی صفائی کے ملازمین کو re-deploy کرنے کا ہمیں موقع ملے گا، ہم ضرور انہیں وہاں سے ہٹا کر اندرونی کالونیوں میں یا کہیں اور re-deploy کریں گے۔ آپ اس سلسلہ میں بے فکر رہئے کیونکہ حکومت کی پوری نگرانی اس پر ہے۔ میں آپ کو یقین دلاتا ہوں کہ ہم اس پر پوری طرح سے توجہ دے رہے ہیں۔ اس کے علاوہ آپ نے regular desilting کی بات کی۔ ہم نے desilting کو annual maintenance کے لئے دے دیا۔ نہ صرف مانسون کے وقت بلکہ تمام سال تقریباً 340 کاموں کے لئے 41 کروڑ روپئے منظور کئے جس کے کام جاری ہیں۔ اس کے علاوہ سڑکوں کی توسیع کے سلسلہ میں بھی 98 سڑکوں کو لیا جا چکا ہے۔ آپ نے جس سڑک کا ذکر کیا، شائد اس کا بھی ذکر اس میں ہوگا۔ ان میں ہم نے 16 سڑکوں کا کام مکمل کیا جن میں سے 11 چارمینار زون میں ہیں۔ ان کے علاوہ 20 اور سڑکوں کا کام مکمل ہونے کے قریب ہے۔ اس کے علاوہ مزید 62 سڑکوں کو بھی لیا جائے گا۔ آپ نے بہادر پورہ فلائی اوور اور ایس آر ڈی پی کی بھی بات کی۔ ہم نے اس کا آغاز کر دیا ہے۔ اس میں تیزی لائی جائے گی۔ میں چہارشنبہ کو حیدرآباد ایم پی صاحب کے ساتھ ایک میٹنگ منعقد کر رہا ہوں۔ اس پر ہم ایک بار پھر نظر ثانی کر کے کام کو تیزی سے آگے بڑھائیں گے۔ آپ نے چارمینار پیدل راہرو پراجیکٹ کا بھی ذکر کیا۔ اندرونی رنگ روڈ کا 95% کام مکمل ہو چکا ہے۔ جس میں سڑک کی توسیع کا کام بھی پورا ہو چکا ہے۔ اس کے علاوہ وہاں پر جو کام کرنے تھے جیسے کربنگ، فٹ پاتھ، گرینائٹ پیونگ وغیرہ، ان کاموں کے لئے ہم نے 16 کروڑ روپئے خرچ کئے۔ ضرورت پڑنے پر مزید 30-25 کروڑ روپئے خرچ کرنے کے لئے بھی حکومت تیار ہے۔ اس کے لئے آپ بے فکر رہئے۔ چارمینار حیدرآباد کی شان ہے۔ ہم سب لوگ چارمینار پیدل راہرو پراجیکٹ کی اہمیت کو سمجھتے ہیں۔ ضرورت پڑنے پر ہم مزید رقم خرچ کر کے اس کام کو آگے بڑھائیں گے۔ اس کا میں آپ سے وعدہ کرتا ہوں۔ آپ نے پانی کی سربراہی کی بات کی۔ جہاں تک میرے علم میں ہے، فی الحال پانی کی قلت کا کوئی مسئلہ نہیں ہے۔ ضرورت پڑنے پر ایمرجنسی پمپنگ اور ٹینکرس کا انتظام کیا جا سکتا ہے۔ اگر کہیں پر پانی کی قلت ہو تو آپ ہمیں بتایئے، ہمارے میٹرو واٹر کے ایم ڈی صاحب بھی یہیں پر ہیں۔ ہم ضرور اس پر عمل آوری کریں گے اور جہاں کہیں بھی پانی کی قلت ہے، وہاں پر ہم راحت پہنچا دیں گے۔ اس کا میں آپ سے وعدہ کرتا ہوں۔

గౌరవనీయులు వివేకానంద గారు మాట్లాడుతూ, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో డ్రైనేజ్ పాత పైపులైను మార్చాలని అడిగారు. నేను ఇంతకు ముందే చెప్పినట్లు మొత్తం సివరేజ్‌కి సంబంధించి షా కన్సల్టెన్సీ వాళ్లు ఒక మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. దాన్ని తప్పకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిబద్ధతతో అమలుచేస్తుంది. కాకపోతే ప్రజలు సహకరించాలి. ఎందుకంటే మళ్లీ ఈ అండర్ గ్రౌండ్ పైపులైన్ వేయాలంటే మరొకసారి రోడ్లన్నీ ఛిద్రమవుతాయి. కాబట్టి ప్రజలకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. వర్షాకాలం ముందు ఈ పనులు చేయడం

కరెక్టు కాదు. వర్షా కాలం ముగిసిన తర్వాత దాన్ని టేకప్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. తప్పకుండా చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

8.30 రా. 2017–18 సంవత్సరంలో చేపట్టిన మన నగరం కార్యక్రమం గురించి వారు చెప్పారు. గతంలో టౌన్‌హాల్ సమావేశాలు హైదరాబాదులో చాలా చేశాము. తప్పకుండా ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తాం. ప్రజలతో నేరుగా సంభాషించి, ప్రజలను భాగస్వాములను చేయడమనేది గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆలోచనే. వారి ప్రేరణతో తప్పకుండా ముందుకు తీసుకునివెళతాము. కొత్తగా మున్సిపల్ వార్డులను, డివిజన్‌లను పెంచాలని సభ్యులు వివేకానంద్‌గారు కోరారు. తప్పకుండా పరిశీలిస్తాము. నగరంలో జనాభా పెరిగింది. ఐదేళ్ల క్రితానికి, ఇప్పటికి పట్టణీకరణ వేగంగా జరుగుతున్నది. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించి అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కొన్ని రెవెన్యూ సమస్యలను గురించి కూడా వారు చెప్పారు. కొన్ని రెవెన్యూ సమస్యలు ఉన్నాయి. జీఓ నెం.58లో భాగంగా ఒక్క హైదరాబాదులోనే లక్ష ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికే దక్కుతుందని నేను గుర్తు చేస్తున్నాను. కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్లు మరియు ఇతర సమస్యలు ఉన్నాయి. వాటిని కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపడుతుంది.

గౌరవనీయులు రాజాసింగ్‌గారు చాలా ప్రశ్నలు అడిగారు. కానీ, వారు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో, సభలో కనపడడంలేదు. వారు సభలో లేకపోయినా టీవీలో చూస్తారు. కాబట్టి, వారికి కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. హైదరాబాదు రోడ్డు వైడెనింగ్ మీద దృష్టి పెట్టమని వారు అడిగారు. తప్పకుండా వారు కోరుకున్న దానికంటే మెరుగ్గా చేస్తాము. కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం లేకపోయినా రాష్ట్రప్రభుత్వమే నిబదత్తతో పనులు చేస్తుందని వారికి తెలియజేస్తున్నాను. బేగంబజార్‌లో మోడల్ ఫిష్ మార్కెట్ కడుతున్నది. కానీ, దాని పక్కనే హెరిటేజ్ బిల్డింగ్ ఉందని వారు అన్నారు. తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటాము.

గౌరవనీయులు భట్టి విక్రమార్కగారు ల్యాండ్ యూజ్ కన్వర్షన్ల గురించి ప్రస్తావించారు. పట్టణీకరణ అనేది చాలా డైనమిక్‌గా జరుతున్న కార్యక్రమం. అర్బనైజేషన్ గానీ, సబర్బనైజేషన్‌గానీ చాలా వేగంగా జరుగుతున్నది. ఒక స్టాటిస్టిక్ మాస్టర్‌ప్లాన్ రూపొందించడం కష్టమైనప్పటికీ, మాస్టర్‌ప్లాన్ అనేది ఉండాలి. మొన్ననే వరంగల్ మాస్టర్‌ప్లాన్ పెద్దలు ఎర్రబెల్లి దయాకర్‌రావుగారు, ఇతర శాసనసభ్యులు మా ఛీఫ్ విప్‌గారు అందరి సమక్షంలో ఆమోదించుకుని, ముఖ్యమంత్రి, కేబినెట్ ఆమోదానికి పంపించాము. అదే విధంగా అన్ని పట్టణాలకు సంబంధించిన మాస్టర్‌ప్లాన్‌లను తయారు చేస్తున్నాము.

భట్టిగారూ, ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్ విషయంలో ఒక కమిటీ ఉంటుంది. ఆ కమిటీ ప్రభుత్వానికి చేసిన సిఫారసును ఆధారం చేసుకుని సర్వసాధారణంగా వాటికి అప్రూవల్స్ ఇస్తూ ఉంటాము. గౌరవ ముఖ్యమంత్రిగారు పర్యావరణ ప్రేమికులు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యత దెబ్బ తినే విధంగా నిర్ణయాలు తీసుకోవద్దని వారు ఎప్పుడూ ఒకే మాట చెబుతూ ఉంటారు. కాకపోతే, కొన్ని సందర్భాల్లో ఆచితూచి అడుగువేయవలసిన సందర్భాలు ఉంటాయి తప్ప వేరేదేమీ కాదు. ఏమైనా పనులు పెండింగ్‌లో ఉంటే, అనవసరమైన జాప్యం ఏమైనా జరుగుతూ ఉంటే, ఎకనామిక్ యాక్టివిటీని దృష్టిలో పెట్టుకుని వాటిని పరిష్కరిస్తామని వారికి తెలియజేస్తున్నాను.

శాటిలైట్ టౌన్‌షిప్స్ పెట్టడం ద్వారా హైదరాబాదులో కంజంప్షన్ తగ్గుతుందని సభ్యులు గణేశ్ గుప్తాగారు అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఒక ముసాయిదాను తయారు చేసింది. ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ పాలసీని తయారు చేసింది. కేబినెట్ ఆమోదంతో తప్పకుండా దానిని కూడా ముందుకు తీసుకొస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. శంషాబాదు విమానాశ్రయం వైపు అదనంగా ఫ్లై ఓవర్ల నిర్మాణాలు చేపట్టమని అడిగారు. ఇప్పటికే అవి నిర్మాణంలో ఉన్నాయి. తప్పకుండా వాటిని ముందుకు తీసుకువెళతాము.

గౌరవ సభ్యులు డా. సంజయ్‌గారు, మంచిరెడ్డి కిషన్‌రెడ్డిగారు కూడా కొన్ని విషయాలు చెప్పారు. పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని కొనసాగించమని కిషన్‌రెడ్డిగారు చెప్పారు. పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా, అవసరమైతే చాలా కఠినమైన నిర్ణయాలు తీసుకుంటాము. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకురావాలని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. పట్టణ ప్రగతి కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రిగారు కేవలం గౌరవ కౌన్సిలర్లు, ఛైర్మన్‌ల యొక్క విధుల విషయంలోనే కాకుండా నిధుల విషయంలో చాలా స్పష్టత ఇచ్చారు. ఏ రకంగా టంచన్‌గా నెలనెలా రూరల్ లోకల్ బాడీస్‌కి, గ్రామీణ పంచాయతీలకు రూ.339కోట్లు కేటాయిస్తున్నారో, అదే పద్ధతుల్లో అర్బన్‌లోకల్ బాడీస్ కన్నా మున్సిపాలిటీలకు రూ.148కోట్లు విధిగా ఇస్తామనే మాటను గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. గౌరవ ఆర్థిక మంత్రిగారు కూడా దానికి తగిన విధంగా బడ్జెట్‌ను కూడా కేటాయించారు. కాబట్టి, పట్టణ ప్రగతి నిరంతరంగా కొనసాగిస్తాం. ఆ స్ఫూర్తి మొన్న ఏదైతే కనపడిందో దానిని నిరంతరంగా ముందుకు తీసుకుపోతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా విలీన గ్రామాలు, విలీనమైన శివారు ప్రాంతాలు, మున్సిపాలిటీలను బాగా అభివృద్ధి చేయమని అన్నారు. మన చట్టంలోనే స్పష్టత ఉంది. మున్సిపల్ బడ్జెట్‌లో తప్పకుండా మూడవ వంతు వాటా మర్జ్‌డ్ ఏరియాలకు వెళుతుందనే మాట మనం చట్టంలోనే పెట్టుకున్నాము. కాబట్టి, గౌరవ శాసనసభ్యులు ఎక్కడివారక్కడ తరువాత తయారయ్యే మున్సిపల్ బడ్జెట్‌లో మీరు భాగస్వాములు కండి. బడ్జెట్ రూపకల్పన విషయంలో కూడా బడ్జెట్‌ను మీరు కూడా ఒకసారి చూసుకోండి. 10శాతం మున్సిపల్ బడ్జెట్‌ను పచ్చదనం కోసం, మూడవ వంతు బడ్జెట్‌ను శివారు ప్రాంతాల్లోని విలీన గ్రామాల కోసం కేటాయించాల్సిన బాధ్యత మన మీద ఉన్నది. దయచేసి గౌరవ ప్రజాప్రతినిధులు కూడా అందులో భాగస్వాములు కావాలని కోరుతున్నాను.

అదే మాదిరిగా వారు ఇంకా కొన్ని విషయాలు చెప్పారు. గతంలో కొన్ని బిల్డింగ్ పర్మిషన్లు ఇవ్వకపోయినప్పటికీ, బిల్డింగ్‌లు కట్టుకున్నారో, బిఆర్‌ఎస్ స్కీము కింద అప్లై చేసుకున్నారో దానిని చూడమన్నారు. అది కోర్టు పరిశీలనలో ఉంది. తప్పకుండా పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

వరంగల్ పట్టణానికి సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టం గురించి సభ్యులు నన్నపనేని నరేందర్‌గారు అడిగారు. దానికి సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఇప్పటికే తయారైంది. తప్పకుండా పరిశీలిస్తాము. గౌరవ సభ్యులు పోడెం వీరయ్యగారు ఒక కట్‌మోషన్‌లో హైదరాబాదు నగరి శివారు ప్రాంతాలకు సంబంధించి అడిగారు. దానిలో చాలా స్పష్టంగా ఇంతకు ముందు నేను చెప్పినట్టు రూ.17వందల కోట్లతో ఇప్పటికే పూర్తి స్థాయిలో మంచినీటి ప్రణాళికను తీసుకున్నాము. మురుగు నీటి నిర్వహణకు సంబంధించి కూడా ఇదే కార్యక్రమాన్ని తీసుకుంటాము. ఆ విషయంలో గౌరవ సభ్యులెవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని విజ్ఞప్తి చేస్తున్నాను.

చౌటుప్పల్, చండూరు మాత్రమే కాకుండా 38 మున్సిపాలిటీలకు సంబంధించి గతంలో అర్బన్ మిషన్ భగీరథ కార్యక్రమం మంచినీళ్ల విషయంలో ఆగిపోయాయో, వాటన్నింటినీ ఈ బడ్జెట్‌లో డబ్బులు పెట్టుకున్నాము, తప్పకుండా ముందుకు తీసుకెళతాము. చండూరు విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా రెవ్యూ చేశారు. అక్కడి స్థానిక డి.ఇ.గారితో కూడా ముఖ్యమంత్రిగారు స్వయంగా మాట్లాడారు. అక్కడ ఏమైనా లోటుపాట్లు ఉంటే, వాటిని తప్పకుండా కవర్ చేసే బాధ్యత మాది. రాజగోపాలరెడ్డిగారూ, ఆ విషయంలో మీకేమీ అనుమానం వద్దు.

పరిశ్రమలు, ఐటి, మైన్స్ విషయానికి వచ్చినట్లైతే, పరిశ్రమలకు సంబంధించిన టిఎస్ ఐపాస్ ఇప్పటికే దేశంలో మనం పొందింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో సరళతర బిజినెస్ ర్యాంకింగ్స్‌లో కూడా భారతదేశంలో అగ్ర భాగాన

ఉన్నాము. పెట్టుబడులు ఆకర్షించడంలో కూడా మొత్తం అన్ని రాష్ట్రాలు ఇక్కడ ఉండే రాజకీయ స్థిరత్వం గానీ, శాంతిభద్రతలు గానీ, ఇక్కడ ఉండే ఆకర్షణీయమైన విధానాలన్నింటి దృష్ట్యా మన వద్దకు పెద్దఎత్తున వస్తున్నాయి. ఐటి రంగంలో గానీ, పరిశ్రమల రంగంలో గానీ బ్రహ్మాండంగా పెట్టులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. ఈ విషయంలో గౌరవ సభ్యులందరికీ రాజకీయాలకు అతీతంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎందుకంటే, ఈ దేశంలో ఏ రాష్ట్రంలో లేని రాజకీయ స్థిరత్వం, ఒక దృఢ చిత్తం, కార్యదక్షత కలిగిన నాయకుడు మన ముఖ్యమంత్రిగారి రూపంలో ఉండడం వల్లనే ఈ రకమైన ఒక అట్రాక్టివ్‌నెస్ మన ప్రభుత్వానికి, మన రాష్ట్రానికి వచ్చింది.

ప్రభుత్వం మీద ఆరోపణలు, అపనిందలు వేస్తున్న సంఘటనలను చాలా రాష్ట్రాల్లో మనం చూస్తున్నాము. కానీ, ఇక్కడ అలాంటి వాతావరణం లేకుండా ముఖ్యంగా పరిశ్రమల స్థాపన విషయంలో సభ్యులందరూ సహకరిస్తున్నందుకు వారికి కూడా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామికీకరణ అంటే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకటే చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు గానీ, పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గానీ, సీతారామ ప్రాజెక్టు ఈ విధంగా వీటన్నింటి ద్వారా ముఖ్యమంత్రిగారు ఆశిస్తున్న విధంగా, ప్రజలు కోరుకుంటున్న విధంగా కోటి ఎకరాల మాగాణిగా తెలంగాణ మారబోతోంది. కోటి ఎకరాల మాగాణిగా తెలంగాణ మారిన తరువాత అగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్‌లపై దృష్టి సారించండని గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు స్పష్టంగా ఆదేశించారు.

రెండవ హరిత విప్లవం మనం తెలంగాణలో చూడబోతున్నామని నేను గతంలో కూడా చెప్పాను. మళ్లీ చెప్తున్నాను. గొర్రెల పెంపకం కార్యక్రమంతో మాంసం ఉత్పత్తిలో కూడా తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే ఒక అగ్రగామి రాష్ట్రం కాబోతున్నది. పింక్ రెవల్యూషన్‌ను మనం చూడబోతున్నాము. తెలంగాణలో పాడి పరిశ్రమకు ఇస్తున్న ప్రోత్సాహంతో తప్పకుండా ఒక శ్వేత విప్లవం కూడా రాబోతున్నది. అదే విధంగా మత్స్య సంపదకు ఇస్తున్న ప్రాధాన్యతతో నీలి విప్లవం కూడా చూడబోతున్నాము. తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా ఈ నాలుగు రకాల విప్లవాలు రాబోతున్నాయి. ఈ నాలుగు రకాల విప్లవాలను కూడా వాల్యూ అడిషన్ చేసుకున్నట్లైతే గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో ఫుడ్ ప్రాసెసింగ్ పద్ధతిని ప్రవేశ పెట్టడం జరిగింది. దీనికి మంచి స్పందన కూడా వస్తోంది.

ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా పేరెన్నిక కలిగిన ఎన్నో కంపెనీల లిస్ట్ చదవాలంటే చాలా పెద్దగా ఉంది. అందరి ఓపికకు నేను పరీక్ష పెట్టదలచుకోలేదు. ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్‌లో చాలా కంపెనీలు వస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న గౌరవ శాసనసభ్యులు దాదాపు 96 మంది ఉన్నారు. వారందరికీ నేనొకటే మాట చెప్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు ఇటు వ్యవసాయ శాఖతో, అటు పశు సంవర్ధక శాఖతో, ఇంకా ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుని ఆహార శుద్ధి పరిశ్రమకు, అగ్రో బేస్డ్ ఇండస్ట్రీకి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నది. అవసరమైతే ఐకెపి మహిళలను కూడా కలుపుకుని, గ్రామీణాభివృద్ధి శాఖతో సంయుక్తంగా వారికి ఉపాధి అవకాశాలు సృష్టించాలనే మంచి ఆలోచనను కూడా ప్రభుత్వం రూపొందిస్తున్నదని మిత్రులకు తెలియజేస్తున్నాను.

8.40 రా. అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో చూసినట్లయితే, ప్రధానంగా మేము నాలుగైదు రంగాలను ఎన్నుకున్నాం. ఇక్కడ ఐటి పరిశ్రమ బ్రహ్మాండంగా ముందుకు పోతుంది. భారతదేశంలో 8.9శాతం గ్రోత్ రేటు ఉంటే, మన రాష్ట్రం 16.9శాతంతో ముందుకు పోతుంది. దేశంలో జరుగుతున్న అభివృద్ధి కంటే రెట్టింపు వేగంతో ముందుకు పోతున్నాం. గడచిన సంవత్సరంలో మనం బెంగళూరును కూడా దాటాం. Office space absorptionలో హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత డైనమిక్ సిటీగా పేర్కొనడమే కాకుండా బెంగళూరును కూడా office space absorptionలో చరిత్రలో మొట్టమొదటి సారి హైదరాబాద్ దాటింది. ఇది నేను చెబుతున్నది కాదు, ఇది JLL లాంటి సంస్థలు, Knite Frank లాంటి సంస్థలు చెబుతున్నాయి.

ఇదంతా ఎందుకు జరుగుతుందంటే, ఐటి రంగంలో జరుగుతున్న పెట్టుబడుల వల్ల ఈ రకంగా ముందుకు పోతున్నాం.

ఐటి రంగం వల్ల లాభం ఏమని అంటే, ప్రత్యక్షంగా ఆరు లక్షల మందికి ఉపాధి అవకాశాలు ఉండవచ్చు. కానీ, hospitality గానీ, ఇంకా ఇతర సెక్టార్స్‌లలో దాదాపుగా 15 లక్షల మంది ఈ రంగం మీద ఆధారపడి ఉంటారు. ఈ రంగంలో వస్తున్న మార్పుల వల్ల ఈరోజు రియల్ ఎస్టేట్ గానీ, సేవా రంగంలో గానీ మంచి వృద్ధి రేటు ఉంది. దానివల్ల మన taxation కూడా పెరుగుతుంది. కాబట్టి, ఈ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మరింత ముందుకు తీసుకొనిపోయే ప్రయత్నం చేస్తూ ఉన్నాం. కేవలం పశ్చిమ హైదరాబాద్‌లోనే కాకుండా ఉప్పల్, ఎల్.బి. నగర్, నాగోల్ తూర్పు హైదరాబాద్ ప్రాంతంలో కూడా ఐటి రంగానికి పెద్దపీట వేస్తున్నాం. నాచారం, మల్లాపూర్ ఆ ప్రాంతంలో మూసుకు పోయిన పరిశ్రమలు ఉన్నాయి. వాటన్నింటిలో కూడా ఐటి పరిశ్రమలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. తొందరలోనే కొన్ని శుభ వార్తలు వచ్చేటట్టు ఉన్నాయి. తప్పకుండా మీతో పంచుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కేవలం తూర్పు, పశ్చిమ అనే కాదు, హైదరాబాద్ నలువైపులా ఐటి ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. హైదరాబాద్‌లోనే కాదు, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్ లాంటి పట్టణాల్లో ఐటిని విస్తరించాలని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకే వరంగల్‌లో Tech Mahindra, Cyient మొన్నటికిమొన్న ఇంకా ఇతర సంస్థలు ఇబ్బడి, ముబ్బడిగా ముందుకు వస్తున్నాయి. నాకైతే పూర్తి విశ్వాసం ఉంది. ఐదు పట్టణాల్లో ఐటి టవర్స్ పూర్తవుతున్నాయి. ఇంకా జనగామ, హుజురాబాద్ లాంటి పట్టణాల్లో కూడా చిన్న, చిన్న బిపిఒలు కూడా వస్తున్నాయి. హైదరాబాద్‌తోపాటు ఇతర పట్టణాల్లో కూడా ఐటి రంగాన్ని ముందుకు తీసుకొనిపోతాం.

అలాగే నాలుగు రంగాలు ఎంచుకున్నాం. భారతదేశంలోనే అతిపెద్ద మెగా టెక్స్‌టైల్ పార్కును ఇప్పటికే వరంగల్‌లో శంఖుస్థాపన చేసుకున్నాం. దానిలో కూడా పురోగతి ఉంది. ముఖ్యంగా నాలుగు కంపెనీలు, అందులో Young one అనే ఒకటే ఒక కంపెనీ దాదాపు వెయ్యి కోట్ల పెట్టుబడి, 1200మందికి ఉపాధితో దాదాపుగా ఎనిమిది ఫ్యాక్టరీలు వారు పెడుతున్నారు. ఇది ప్రపంచంలోనే పేరెన్నిక గల కంపెనీ. పెద్ద, పెద్ద అంతార్జాతీయ కంపెనీలకు మ్యానుఫాక్చరింగ్ చేసే కంపెనీ. వారికి ప్రపంచంలో కేవలం నాలుగు చోట్ల ఫ్యాక్టరీలు, కార్యాలయాలు ఉన్నాయి. వియత్నాం, బంగ్లాదేశ్, కొరియాలో మళ్లీ భారతదేశంలో పెడుతున్నారు.

Kakatiya Mega Textile Park(KMTP)కి కొత్త ఊపు వస్తుందనే విశ్వాసం నాకు ఉంది. దాంతోపాటు ఇతర 18 సంస్థలు కూడా ప్రభుత్వంతో MoU చేసుకున్నాయి. దానిని ముందుకు తీసుకొనిపోతాం. భారతదేశంలోనే అతిపెద్ద మెగా టెక్స్‌టైల్ పార్కు వరంగల్‌లో ఉంటే, ప్రపంచంలోనే అతిపెద్ద Pharma Clusterని పెట్టే ప్రయత్నం ఈరోజు ఇక్కడే హైదరాబాద్ సమీపంలో చేస్తున్నాం. అధ్యక్షా, నేను ఇందాకే చెప్పాను. రాజకీయాలకు అతీతంగా తెలంగాణలో ఒక మంచి కల్చర్ అయితే ఉంది. ముఖ్యంగా పరిశ్రమల విషయంలో, పారిశ్రామికీకరణ విషయంలో ఇప్పటిదాకా ఎవరూ అడ్డం రాలేదు. కానీ, ఈ మధ్య కాలంలో నేను చూస్తున్నాను. ఒక గౌరవ పార్లమెంట్ సభ్యుడు, వారికేమైనా అనుమానాలు, అపోహలు ఉంటే మమ్మల్ని అడగవచ్చు. కానీ, అలా అడగకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లి, ఇప్పటికే పర్యావరణ అనుమతులతో సహా అన్ని క్లియరెన్స్‌లు ఇచ్చినప్పటికీ, మనం మొదలు పెట్టడమే తరువాయి. ఈ తరుణంలో వెళ్లి ఈ ప్రాజెక్టును ఆపండీ అని చెబుతున్నారు.

మాకు ముఖ్యమంత్రి గారు ఒకటే చెప్పారు. వేరే ఉద్దేశాలు, వేరే ఎజెండాలు లేవు. ముఖ్యమంత్రి చెప్పిన మాట ఏమిటంటే, ఒక అమెరికాకు పోతే, యూరప్‌లో ఏదైనా దేశానికి

పోతే ఫార్మా ఇండస్ట్రీ ఉంటే, దగ్గరికి పోయేదాకా అక్కడ ఇండస్ట్రీ ఉన్నట్లు తెలియదు. ఒక వాసనరాదు, నీటి కాలుష్యం జరగదు, వాయు కాలుష్యం రాదు. మీరు ఆ ప్రమాణాలతో చేస్తే చేయండి లేకపోతే ప్రాజెక్టును రద్దు చేయండని చెప్పారు.

కాబట్టి మేము కమిటెడ్‌గా ఉన్నాం. ఫార్మాసిటీ విషయంలో గౌరవ సభ్యులకు ఆ అనుమానం అవసరం లేదు. ఈ కార్యక్రమం చూస్తున్న తొమ్మిది గ్రామాల ప్రజలు కూడా వాస్తవ విషయాలు తెలుసుకోవాలి. కొంతమంది అక్కడి ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి, మిత్రులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయంలో రాజకీయాలు వద్దు. అధ్యక్షా, ఒక్క ఫార్మాసిటి పూర్తయితే, భారతదేశంలో మరొకటి పెట్టడానికి ఆస్కారం కూడా ఉండదు. అంత పొటెన్షియల్ ఉంది. భారతదేశంలోని 35, 40శాతం ఔషధాలు మన దగ్గర తయారవుతున్నాయి. ప్రపంచంలోని 1/3 vaccines ఇక్కడే తయారవుతున్నాయి. కాబట్టి, ఇంత అవకాశం ఉన్నప్పుడు, ఇంత విస్తృతికి అవకాశం ఉన్నప్పుడు ఐదు లక్షల మందికి పత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించే ఫార్మాసిటీని అడ్డుకోవడం వల్ల మన రాష్ట్రానికి మనమే నష్టం చేసినవాళ్లం అవుతాం.

కాలుష్యం విషయంలో గానీ, ఇంకోటి గానీ, ఇంకోటి గానీ ఏమైనా అనుమానాలు, అపోహలు గానీ ఉంటే మిత్రులు తప్పకుండా ఒక చర్చ ఇక్కడ పెట్టవచ్చు. గౌరవ సభాపతి గారు అనుమతిస్తే ఆ విషయంలో ప్రభుత్వం పూర్తి సాకల్యంగా వివరించడానికి సిద్ధంగా ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే, వారు లేవనెత్తిన ఒక విషయాన్ని ఒప్పుకుంటాను. ఇక్కడకు వస్తున్న పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాల విషయం ఏమిటని గౌరవ సభ్యులు అడిగారు. వారి ఆందోళనలో, వారు లేవనెత్తిన అంశంలో తప్పకుండా న్యాయం ఉంది. అందులో అనుమానం ఏమీ లేదు. మనం చెబుతున్నప్పటికీ, ఆదేశాలు ఇస్తున్నప్పటికీ కూడా ఇంకా మన స్థానికులకి ఉద్యోగాల విషయంలో కొంత గ్యాప్ ఉంది, అందులో వాస్తవం ఉంది. దానిని సరిదిద్దే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. ప్రత్యక్షంగా ఆదేశాలిచ్చాం, ఇంకా కూడా అవసరమైతే చట్టం చేయాల్సి వస్తే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆమోదంతో, క్యాబినెట్ ఆమోదంతో ఆలోచిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కానీ, కొన్ని కొన్ని సార్లు ఈ చట్టాలు తేవడం వల్ల కూడా దానిని ఒక నెగెటీవ్ కోణంలో చూసే అవకాశం ఇండస్ట్రీ వైపు ఉంది. ఎందుకంటే, నేను ఇక్కడ ఇండస్ట్రీ పెడితే స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలన్నప్పుడు వేరే రాష్ట్రంలో ఆ పరిస్థితి లేనప్పుడు వారు అక్కడికి మళ్లే అవకాశం కూడా ఉంది. కాబట్టి, దీనిని కొద్దిగా జాగ్రత్తగా సంయమనంతో ఆలోచించి ఆ(తూ। తీసుకోవాల్సిన నిర్ణయం. గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ క్యాబినెట్ సహచరులతో మాట్లాడిన తరువాత ఈ విషయంలో ఒక ఆలోచన చేస్తాం. కానీ, ఇప్పటికే ఏర్పడ్డ పరిశ్రమల్లో, లేదా ఏర్పడుతున్న పరిశ్రమల్లో కూడా తప్పకుండా స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదేశాలు ఇస్తుంది. అవసరమైతే నైపుణ్య శిక్షణా కేంద్రాలు కూడా on the spot ఏర్పాటు చేస్తాం. గౌరవ సభ్యులు శ్రీ రాజగోపాల్ రెడ్డి గారికి తెలుసు వారి నియోజకవర్గం అయిన మునుగోడులో, వారి సమక్షంలోనే దండు మల్కాపూర్‌లో బ్రహ్మాండంగా ఒక మంచి MSME Industrial Park ఏర్పాటు చేశాం. అక్కడ వారు, అక్కడి పార్లమెంట్ సభ్యులు కూడా విజ్ఞప్తి చేశారు. 435 ఎకరాల్లో కాదు, దీనిని విస్తరించి 2,000ఎకరాల్లో చేయాలని అన్నారు. వెనువెంటనే స్పందించి అక్కడికక్కడే అనౌన్స్ చేశాం. 1500 పైచిలుకు ఎకరాల స్థల సేకరణకు మీరు కూడా సహాయపడండి విస్తరించడానికి, స్థానిక యువకులకు ఉద్యోగ అవకాలు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని కూడా తెలియజేయడం జరిగింది.

గౌరవనీయులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు బుగ్గపాడు గురించి అడిగారు. అక్కడ Mega Food Park ఒకటి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ఇప్పటికే రూ.43.12కోట్లు ఖర్చు చేయడం జరిగింది. రహదారులు, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, గోడౌన్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, మార్కెటింగ్ భవనాలు అన్ని పూర్తి అయ్యాయి. ఇప్పటికే

మూడు కంపెనీలతో MoUలు కూడా అయ్యాయి. ఈనెల వాళ్లు కూడా పని ప్రారంభిస్తున్నారు. మూడు, నాలుగు నెలల్లో తప్పకుండా వారు, నేను, అందరం కలిసి వెళ్లి ప్రారంభోత్సవం చేసుకుందామని కూడా వారికి తెలియజేస్తున్నాను.

అలాగే గౌరవనీయులు శ్రీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, నారాయణ్‌పేట కొత్త జిల్లాగా ఏర్పడిందని, వారి దగ్గర 300 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది, పరిశ్రమలకు అనువుగా ఉందని అన్నారు. తప్పకుండా వెంటనే feasibility study చేయిస్తాం. ఏ అవకాశం ఉన్నా అక్కడ కూడా ఒక ఇండస్ట్రియల్ పార్క్ ప్లాన్ చేస్తామని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రభుత్వం సలహాలు ఇస్తుంది గానీ, అక్కడ పరిశ్రమలు ఏర్పడుతున్నాయా? లేదా చూసుకోవడం లేదు దానిని తప్పకుండా పరిశీలన చేయాలని అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ఒక్కసారి కాదు అధ్యక్షా, పలు పర్యాయాలు దీనిని పరిశీలించాం. 1284 ఎకరాలు గత ప్రభుత్వాలు కేటాయించి భూసంతర్పణ చేస్తే, ఎవరైతే స్థాపించలేదో వారినుండి దానిని వెనెక్కి తీసుకున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారు ఇంకా రెండు, మూడు విషయాలు చెప్పారు. Food Processing Industry మీద దృష్టి పెట్టమన్నారు, తప్పకుండా చేస్తాం. అదేవిధంగా హరితహారం కార్యక్రమంలో భాగంగా Industrial Parksలో మొక్కలను పెట్టడం లేదని అన్నారు. అధ్యక్షా, ఇప్పటికే 152 Industrial Parksలో 70లక్షలకు పైచిలుకు మొక్కలు పెట్టాం. దాదాపు 90శాతం సర్వైవల్ రేటు కూడా ఎన్స్యూర్ చేసుకున్నాం. కాబట్టి, ఈవిషయంలో మామీద అనుమానాలు వద్దని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఎక్కడైనా, ఎవరైనా ఇండస్ట్రియల్ యూనిట్‌ని స్థాపించడానికి ముందుకు వస్తే, స్థానికులకు నైపుణ్య విషయంలో, ప్రభుత్వ ఖర్చుతో శిక్షణను ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. అలాగే వారు దళిత, గిరిజన పారిశ్రామిక వేత్తల గురించి అడిగారు. గడచిన కొన్ని సంవత్సరాల్లో దాదాపు తెలంగాణ ఆవిర్భావం నుండి రూ.1088కోట్లు దళిత, గిరిజన పారిశ్రామిక వేత్తల కొరకు విడుదల చేశాం. అందులో ఇప్పటికీ మొత్తం 18,534 మంది లబ్ధిపొందారు. అలాగే గౌరవనీయులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు గ్రానైట్ ఇండస్ట్రీ గురించి అడిగారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత మైనింగ్‌లో కూడా అపారమైన వృద్ధి సాధించాం. ఒకప్పుడు 2004 నుండి 2014 వరకు ఇసుక మీద ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.39.40కోట్లు. అంటే సగటున ఏడాదికి రూ.4కోట్లు కూడా రాలేదు. కానీ, మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటివరకు దాదాపు రూ.3,000కోట్ల ఆదాయం వచ్చింది. అంటే, మైనింగ్ ద్వారా ఈరోజు ఇంత పెద్దఎత్తున రాష్ట్ర ప్రజలకు ఆదాయాన్ని సముపార్జించడమే కాకుండా, సంక్షేమ పథకాల్లో ప్రభుత్వం ఖర్చు పెడుతుందో దానినిబట్టే అర్థం చేసుకోవచ్చని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇతర మినరల్స్ విషయంలో కూడా మేజర్ మినరల్స్‌లో గానీ, మైనర్ మినరల్స్‌లో గానీ ఒక కొత్త మినరల్ పాలసీని కూడా తీసుకొని రావాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది.

గౌరవ ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా స్పష్టంగా చెప్పాం. మైనింగ్ ద్వారా కూడా, కొత్తపాలసీ ద్వారా, పారదర్శకమైన విధానాల ద్వారా మైనింగ్ ఆదాయాన్ని కూడా పెంచుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. మినరల్ అనేది జాతి సంపద అధ్యక్షా. తప్పకుండా అది ప్రజలకే దక్కాలి, ప్రైవేటు వ్యక్తులకు కాదు అనే ఒక ఆలోచన ప్రభుత్వానికి ఉంది. దానిని కూడా సమర్థవంతంగా అమలుచేస్తామని తెలియజేస్తున్నాను. వారు Granite concessions, rebates గురించి అడిగారు. ఈ విషయం గౌరవ రవాణా శాఖ మంత్రివర్యులు కూడా చాలాసార్లు ప్రస్తావించారు. ఇప్పటికీ కూడా స్లాబ్ సిస్టమ్ అమలులో ఉంది మీకు తెలుసు. దానిని కూడా ఇంకా మనం ముందుకు తీసుకొని పోతున్నాం.

8.50 రా.
రాయితీలు కొన్ని ఇవ్వాలని కోరారు. ఈ బడ్జెట్‌లో రూ.1500 కోట్లు ఇన్సెంటివ్స్ క్రింద పెట్టుకున్నాము. గతంలో కూడా ఏమైనా బకాయిలు ఉంటే కూడా అవన్నీ కూడా

చెల్లించుకునే అవకాశం ఉంది. ఈ గ్రానైట్ ప్రాసెసింగ్ యాక్టివిటీని ఇండస్ట్రియల్ హబ్‌గా గుర్తించాలని కూడా కోరారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి శ్రీ పీయూష్ గోయల్‌గారిని అడిగాము. పందిళ్లపల్లి ప్రాంతంలో రైల్వే సైడింగ్ ఇవ్వమని కోరాము. వారు దాన్ని కాదన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం వారి సలహాను పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను.

అలాగే సభ్యులు శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్‌గారు సారంగాపూర్ ప్రాంతంలో ఉన్న నిజామాబాద్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ గురించి ప్రస్తావించారు. దీని గురించి మనకు ఒక 92 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. 21,886 మంది రైతులు షేర్ హోల్డర్స్‌గా, సహకార వ్యవస్థగా దీనిని ఏర్పాటు చేసుకున్నారు. గత చాలా కాలంగా ఈ యూనిట్ మూతబడి ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో దాని పునరుద్ధరణ గురించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి, తరువాత నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తాను. ప్రస్తుతం నా దగ్గర ఈ అంశం మీద పూర్తి సమాచారం లేదు.

గౌరవ సభ్యురాలు శ్రీమతి సీతక్కగారు మాట్లాడుతూ, బిల్ట్ గురించి చెప్పారు. బిల్ట్ విషయంలో ఈ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని ఎవరూ ప్రశ్నించలేరు. ఒక్క బిల్టే కాదు, సిర్పూర్ పేపర్ మిల్లును కూడా ఈ ప్రభుత్వమే తెరిపించింది. బీమా సిమెంట్స్‌గాని, మంచిర్యాల సిమెంట్స్‌గాని లేదా ఇతర సిక్ యూనిట్స్, వాటన్నిటిని తెరిపించిన ఘనత కేసీఆర్‌గారి ప్రభుత్వానిదే. అలాగే ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ పెట్టిన ఘనత కూడా కేసీఆర్‌గారి ప్రభుత్వానిదే. ఖాయిలా పడుతున్న పరిశ్రమలను సిక్ కాకుండా చూసిన ఘనత కూడా కేసీఆర్‌గారి ప్రభుత్వానిదే అని మనవి చేసుకుంటున్నాను. బిల్ట్ విషయానికి వస్తే, 2014లో మేము అధికారంలోకి వచ్చేనాటికి బిల్ట్ అప్పటికే మూతపడి ఉంది. 2015లో జీ.ఓ. నెం.91 ఇచ్చాము. 2018లో జీ.ఓ. నెం. 48 ఇచ్చాము. స్థానికంగా ఉండే ఆ పరిశ్రమ యాజమాన్యం ఏదైతే ఉందో వారు మేము సంస్థను నడుపుతాము, మాకు కొన్ని రాయితీలు ఇవ్వండి అంటే, స్థానికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని దాదాపు రూ.300 కోట్ల పై చిలుకు రాయితీలు కల్పించే ప్రయత్నం చేశాము. కాని ఈ మధ్యనే ఆ కంపెనీ ఎన్‌సిఎల్‌పిలో విలీనం అయింది. వారి తుది నిర్ణయం కొరకు మేము కూడా ఎదురు చూస్తున్నాము. పరిశ్రమ శాఖ ప్రధాన కార్యదర్శి వారితో నిరంతర సంప్రదింపుల్లో ఉన్నారు. అక్కడ సిబ్బందికి జీతాలు రావడం లేదన్న విషయం మాకు తెలుసు. మా గౌరవ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి బానోతు కవితగారు కూడా ఆ కార్మికులను మా దగ్గరకు తీసుకువచ్చారు. గౌరవ మంత్రులు దయాకర్‌రావుగారు, సత్యవతి రాథోడ్‌గార్లు కూడా ఈ విషయంలో పలుమార్లు మా దగ్గర ప్రస్తావించడం జరిగింది. ఒక సొల్యూషన్ వచ్చిన తరువాత ఎన్‌సిఎల్‌పి యాజమాన్యం మరియు కార్మికులతో ఒక సమావేశం ఏర్పాటుచేస్తాము. ఒక వేళ యాజమాన్యం కనుక ముందుకు రాకపోతే, మరొకరినైనా చూసి, ముందుకుపోతాము.

అదే విధంగా గౌరవ సభ్యులు క్రాంతికిరణ్‌గారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం గురించి చెప్పారు. జర్నలిస్టుల విషయంలో ఈ ప్రభుత్వం చేస్తున్నన్ని కార్యక్రమాలు దేశంలో మరే ప్రభుత్వం కూడా చేయడం లేదు. జర్నలిస్టు సోదరులు తెలంగాణ ఉద్యమంలో మాతో కలిసి నడిచారు. కాబట్టి వారికి ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాలుగాని, అక్రిడిటేషన్ కార్డులుగాని, ఆరోగ్య సేవలుగాని లేదా ఇతర సౌకర్యాలు కల్పించడంలోగాని దేశంలో ఏ ప్రభుత్వమూ చేయనన్ని కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేస్తున్నది. వారు చెప్పిన ముఖ్యమైన విషయం ఏమిటంటే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకుని, మా సహచారులకు సహాయం చేయాలని కోరారు. ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లి, వారి నిర్ణయం ప్రకారం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను.

అలాగే చేనేత మరియు జౌళి శాఖ గురించి కూడా ఒక్క మాట చెప్పాలి. ఇది వరకు ఒకసారి చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం. చేతలలో ఈ రోజు చేనేత అన్నలకు, నేత అన్నలకు పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తున్నాము. నేతన్నలకు చేయూత లాంటి పథకం గాని, చేనేత లక్ష్మి లాంటి పథకాలు తీసుకువచ్చి,

వారి కొరకు రూ.1200 కోట్ల బడ్జెటు పెట్టాము. ఆడబిడ్డలకు బతకమ్మ చీరలందించి అటు నేతన్నలకు బతుకు తెరువు అందించిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం. కాబట్టి ఈ ప్రభుత్వానికి నేతన్నల విషయంలో చిత్తశుద్ధి ఉంది, కమిట్‌మెంటు ఉంది. గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలన్నిటిని పరిశీలిస్తామని తెలియజేసుకుంటున్నాను. ఇప్పటివరకు ఇచ్చిన ఈ సమాధానాలన్నిటిని పరిగణనలోకి తీసుకుని సీరియల్ నెంబర్ 115 నుండి 119 వరకు, అలాగే ఇతర కట్ మోషన్స్ కూడా ఇచ్చారు అధ్యక్షా. వాటినన్నిటిని కూడా ఉపసంహరించుకుని, గౌరవ సభ్యులు మా పద్దులను ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

MR. SPEAKER:- I request the Minister for Finance, on behalf of the Chief Minister, to reply on the Demands for Grants relating to Major and Medium Irrigation, Minor Irrigation, Governor and Council of Ministers, General Administration Department, Elections and also Fiscal Administration, Surveys and Statistics.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట్):- అధ్యక్షా, ఇప్పటికే సమయం రాత్రి తొమ్మిది గంటలవుతున్నది. నేను మాట్లాడిన తరువాత గౌరవ మంత్రులు జగదీష్‌రెడ్డిగారు, ప్రశాంత్‌రెడ్డిగారు, దయాకర్‌రావుగారు మాట్లాడవలసి ఉంది. ఆ తరువాత సప్లిమెంటరీ బడ్జెటు కూడా ఉంది. ఇంకా నాలుగు శాఖల మీద చర్చ జరగవలసి ఉంది కనుక, నేను చాలా క్లుప్తంగానే మాట్లాడతాను.

తమకు అపారమైన అనుభవం ఉంది. చాలా సంవత్సరాలుగా మీరు ఈ సమావేశాలు చూశారు. బడ్జెట్ సమావేశాలంటేనే తప్పకుండా రూల్ 304 క్రింద షార్ట్ డిస్కషన్స్ ఉంటాయి. అసెంబ్లీ ప్రారంభమైన మొట్టమొదటి రోజే మనం ఈ హౌజ్‌లో ఎండిపోయిన వరి కంకులుగాని, ఎండిపోయిన మొక్కజొన్నలుగాని, కరెంటు కోతలతో కందెలుగాని లేదా తాగునీటి సమస్యను చూపడానికి ఖాళీ బిందెలతో ప్రదర్శనలు లేకుండా బడ్జెటు సమావేశాలు మొదలయ్యేవి కావు. కాని నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఖాళీ బిందెల ప్రదర్శనలు లేవు, ఎండిపోయిన మక్కలు, వరి కంకులుగాని ఈ శాసన సభలోకి రావడం లేదు. కరెంటు కోతల గురించి సభలో చర్చే లేదు. అంటే ఇది ఈ ప్రభుత్వ పని తీరుకి నిదర్శనం అధ్యక్షా. అందులో భాగంగానే ఈ రోజు ఇరిగేషన్ విషయంలో చూస్తే గౌరవ సభ్యులు ఎవరూ కూడా పెద్దగా మాట్లాడలేదు. నిజంగా సమస్య ఉంటే ప్రతిపక్షం నుండిగాని, సభ్యుల నుండి గాని చాలా పెద్ద ఎత్తున ఇష్యూస్ వచ్చి ఉండేవి. అంటే ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు స్వయంగా ఒక రైతు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది. దీని గురించి ఎవరూ ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం కూడా లేదు. ఈ రోజు ఈ రాష్ట్రంలో నిండినటువంటి జలాశయాలు, గలగలా పారుతున్నటువంటి కాలువలు, ఈ యాసంగిలో 38 లక్షల ఎకరాలలో పచ్చటి పొలాలు అవే ఒక సజీవమైనటువంటి సాక్ష్యం. యాసంగిలో ఈ విధంగా 38 లక్షల ఎకరాలలో వరి సాగు జరుగుతున్నది అంటే ఈ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం వల్ల, పెద్ద ఎత్తున కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమం తీసుకోవడం వల్ల ఈ రోజు రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున వరి సాగు జరుగుతున్నది. ఈ రోజు ఈ ప్రభుత్వ పనితీరును యావత్ దేశం అంతా కూడా హర్షిస్తున్నది.

(అంతరాయం)

అధ్యక్షా, మాకు ప్రతిపక్ష సభ్యుల సర్టిఫికెటు అవసరం లేదు. వారికి వినే ఓపిక కూడా లేదు. ఇలాంటి వ్యక్తుల సర్టిఫికెట్లు మాకు అవసరం లేదు అధ్యక్షా.

(అంతరాయం)

అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వ పనితీరును దేశంలో అత్యున్నతమైనటువంటి, ఈ దేశానికి దశ, దిశ నిర్దేశించేటటువంటి సంస్థ నీతి అయోగ్ ఈ రోజు మన రాష్ట్రాన్ని ప్రశంసించింది. ఈ దేశంలో సాగునీటి రంగంలో అత్యున్నతమైనటువంటి స్థానంలో ఉండి, ఈ దేశ సాగునీటి రంగానికి దశ, దిశ నిర్దేశించేటటువంటి సెంట్రల్ వాటర్ కమీషన్ ఛైర్మన్ శ్రీ మసూద్ హుస్సేన్‌గారు హైదరాబాద్‌కు వచ్చి, మన ప్రాజెక్టులను చూసి అబ్బురపడిపోయి, ఈ రాష్ట్ర

ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారిని అభినందించి పోయారు అధ్యక్షా. సాధారణంగా సిడబ్ల్యుసి ఛైర్మన్ వచ్చారంటే ఏవో కొన్ని తప్పులు చూపిస్తారు. ఏవో కొన్ని లోటుపాట్లను గుర్తిస్తారు. కాని మన దగ్గర ఈ సిడబ్ల్యుసి ఛైర్మన్ ప్రభుత్వ పనితీరును అభినందించి, దేశానికి మేము నేర్పిస్తాం, కాని తెలంగాణాకు వచ్చి నేను నేర్చుకున్నాను. మా సెంట్రల్ వాటర్ కమీషన్ ఇంజనీర్లను మీ రాష్ట్రానికి పంపిస్తాము. దయచేసి వారికి ఈ ప్రాజెక్టులను చూపించండి, మా వాళ్లు నేర్చుకుంటారు అని చెప్పి, దేశవ్యాప్తంగా సెంట్రల్ వాటర్ కమీషన్ ఇంజనీర్లను మూడు బృందాలుగా మన తెలంగాణకు పంపించి, మన ప్రాజెక్టులను చూసి, నేర్చుకొని పోవడమంటే, ఇది తెలంగాణ ప్రజలకు గర్వకారణం అధ్యక్షా.

9.00 రా. అప్పటి తెలంగాణ రాష్ట్ర గవర్నరు కాళేశ్వరం ప్రాజెక్టును చూసి మనస్ఫూర్తిగా అభినందించి, ఆశీర్వదించిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానమైన హైకోర్టు కూడా నేరుగా బెంచ్ నుండి అప్పటి ప్రధాన న్యాయమూర్తిగారు మనస్ఫూర్తిగా అభినందించారు. కేంద్ర ప్రభుత్వంలో జల వనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉమాభారతిగారు, నితిన్ గడ్కరీగారు కూడా మన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నీటి పారుదల రంగం మీద ముఖ్యమంత్రిగారు కనపరచిన శ్రద్ధను, మన ప్రభుత్వ పని తీరును అభినందించారు. రాష్ట్ర గవర్నరుగారు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, దశ దిశ చూపించే నీతి ఆయోగ్, మెగాసెసే అవార్డు గ్రహీత రాజేంద్రనాథ్‌గారు ఈ విధంగా ప్రతి ఒక్కరూ, యావత్ దేశం, రాష్ట్రం అందరూ అభినందిస్తూ ఉంటే, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రం నిద్ర పట్టడంలేదు. వీరందరికన్నా ముఖ్యంగా తెలంగాణ రైతాంగం గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వాన్ని అన్ని ఎన్నికల్లో ఏకపక్షంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రైతాంగం యొక్క దీవెనలు మాకు కావాలి. మమ్మల్ని ఈ చట్టసభలకు పంపించి, కేసీఆర్ నాయకత్వంలో పని చేయమన్న ఆ రైతాంగం కోసం మేము పని చేస్తున్నాం తప్ప వీళ్ల మెప్పు మాకు అవసరం లేనే లేదు. ఏ ఎన్నికైనా తెలంగాణ రైతాంగం కేసీఆర్ గారి నాయకత్వాన్ని, ఈ ప్రభుత్వాన్ని ఏకపక్షంగా ఆశీర్వదిస్తున్నారంటేనే మా పని తీరును ప్రజలు బ్రహ్మాండంగా ఆదరిస్తూ, ఇంకా బాగా పని చేయాలని కోరుతున్నారు. ఆ ప్రజలు ఇచ్చిన దీవెనతో రాబోయే రోజుల్లో తప్పకుండా రాష్ట్రంలో కొనసాగుతున్న పాలమూరు ఎత్తిపోతల పథకం, సీతారామ ఎత్తిపోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టులో మిగిలిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి కోటి ఎకరాల మాగాణిగా ఈ తెలంగాణను తీర్చి దిద్దడమే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యమని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నేను చెప్పాలంటే, చాలా సబ్జెక్టు ఉంది. కానీ, ఇతర విషయాలకు పోకుండా సభ్యులు అడిగిన ఒకటెండు అంశాలకు సమాధానం చెప్తాను. ప్రశ్నలు అడిగిన సభ్యులు కొంత మంది సభలో ఉన్నారు. మరి కొంత మంది లేరు.

గౌరవ సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలో రిజర్వాయర్లు పెంచాలని, మరికొన్ని రిజర్వారయర్లు నిర్మించాలని కోరారు. మల్కాపూరు రిజర్వాయరుకు సంబంధించి ఇప్పటికే టెండరు అయి ఉంది. దానిని తప్పకుండా ప్రారంభించే దిశగా గౌరవ ముఖ్యమంత్రిగారు మరియు అధికారుల దృష్టికి తీసుకెళతాము. ఎస్సారెస్పీ మీద కొన్ని ఆన్‌లైన్ పాకాల దగ్గర గుట్టల్లో మీ ప్రాంతంలో కూడా ఒక రిజర్వాయరు వచ్చే అవకాశం ఉంది. తప్పకుండా వాటిని పరిశీలించే దిశగా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి, ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళతామని పెద్ది సుదర్శన్‌రెడ్డి గారికి తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యురాలు సీతక్కగారు కూడా వారి నియోజకవర్గానికి నీళ్లు రావాలని అడిగారు. మా సోదరీమణి గమనించారో, గుర్తించారో లేరో గానీ, వారు గత టెర్మ్‌లో శాసనసభలో లేరు. దేవాదుల ప్రాజెక్టు ప్రారంభించిన నాడు ములుగు నుంచే నీళ్లు తీసుకున్నారు. గానీ, ములుగు నియోజకవర్గంలోని ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు.

అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టులో ఒక్క చుక్కనీరు కూడా ములుగు నియోజకవర్గానికి ఇవ్వలేదు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారే స్వయంగా ఒక ఇంజనీర్ లాగా స్క్రీన్ మీద చూసి పక్కనే గోదావరి నీళ్లు పారుతూ ఉంటే, రామప్ప, లక్నవరం, పాకాల ప్రాంతాలకు దేవాదుల ప్రాజెక్టు కనెక్షన్ లేకపోవడం ఎంతవరకు సబబు అని చెప్పి, వారే స్వయంగా ఇంజనీర్లకు ఆదేశించి లింక్ ఇవ్వడం జరిగింది. ఈరోజు సోదరీమణి అడుగుతున్నట్టుగా రామప్ప చెరువుకు ఫేజ్ త్రీ లో మొన్ననే ట్రయల్ రన్ కూడా అయ్యింది. చెరువులో నీళ్లు కూడా పడ్డాయి. ఈ కార్యక్రమం అయిపోయిన తరువాత రామప్పకు ఫేజ్ త్రీలో ప్యాకేజీ ఫైవ్‌లో భాగంగా దేవాదుల నుండి నీళ్లు ఇస్తాము. రామప్పలో కాలమైనా కాకపోయినా, వర్షం పడినా పడకపోయినా దేవాదుల తొలి ఫలితం రామప్ప కింద ఉండే రైతాంగానికి రెండు పంటలకూ నీరు అందిస్తాం. కరీఫ్‌లో 5,500 ఎకరాలు, రబిలో కూడా 5,500 ఎకరాలకు కచ్చితంగా రామప్ప కింది నీళ్లు అందిస్తాం.

ఇదే కాకుండా, ఎర్ర రంగాయ చెరువుకు సంబంధించిన పనులు కూడా పూర్తి అయ్యాయి. ఈ మధ్య కాలంలో సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిగారు శ్రద్ధ చూపించి, ల్యాండ్ అక్విజిషన్ చేసి, ట్రయల్ రన్ కూడా పూర్తి చేశారు. త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రిగారితో చర్చించి ప్రారంభిస్తాము. దానితో మీ ములుగు నియోజకవర్గంలో 7200 ఎకరాలకు రెండు పంటలకు కూడా నీళ్లు అందిస్తామని సోదరీమణికి తెలియజేస్తున్నాను.

లక్నవరం ఎంతో అద్భుతమైన ప్రాంతం. గతంలో ఒకట్రెండు సంవత్సరాలు మంచి వర్షాలు పడినా లక్నవరానికి ఒక్క చుక్క నీరు కూడా రాలేదు. కానీ, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని దేవాదుల నుండి రామప్ప నింపుకుని, రామప్ప నుండి గ్రావిటీ ద్వారా లక్నవరానికి నీళ్లు నింపే విధంగా ముఖ్యమంత్రిగారి ఆదేశంతో దాదాపుగా పనులు జరిగాయి. దానిని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి మీ నియోజకవర్గంలోని లక్నవరానికి కూడా దేవాదుల నీళ్లు అందిస్తాం. తద్వారా 8,700 ఎకరాలకు రెండు పంటలకూ కాలంతో నిమిత్తం లేకుండా సాగునీరు అందిస్తామని సోదరీమణి సీతక్క గారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా సీతక్కగారి నియోజకవర్గంలో రెండు పెద్ద చెక్‌డ్యాములు కూడా మంజూరు చేశాము. ఒకటి మంగపేట దగ్గర బొమ్మిడి వద్ద రూ.7,20,00,000తో, రామచంద్రాపేట్ వద్ద రూ.6,32,000తో రెండో చెక్‌డ్యాము టెండర్లు పిలవడం జరిగింది. త్వరలోనే పనులు కూడా ప్రారంభించడం జరుగుతుంది. ఇంకా కొన్ని చెక్‌డ్యాములకు మీవద్ద నుండి ప్రతిపాదనలు వచ్చాయి. అటవితో, అటవీ అధికారులతో క్లియరెన్స్ సంబంధించిన ఇబ్బందులు లేకుండా మరిన్ని చెక్‌డ్యాముల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. మీరు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులు, మీ ప్రాంతాల్లో పనులు చేయకూడదనే భావన ఈ పార్టీకి గానీ, మా నాయకుడు కేసీఆర్‌గారికి గానీ ఉండదు. మీరు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులు కావచ్చు. కానీ, ములుగు నియోజకవర్గంలోని ప్రజలు తెలంగాణ బిడ్డలు. మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజలకు మేలు జరగాలి. ఈ రాష్ట్రం కోటి ఎకరాల మాగాణిగా మారాలన్నదే తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ గారి సంకల్పం. అలాంటి సంకుచిత మనస్తత్వం, సంకుచిత భావాలు ఈ ప్రభుత్వానికి ఉండవు. మీరు కూడా నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా వ్యవహరించగలిగితే ఈ సభ హుందాతనం పెరుగుతుంది. ఈ రాష్ట్రం యొక్క గౌరవం, ఔన్నత్యం పెరిగి ఇంకా బాగా పని చేసే అవకాశం ఉంది.

గౌరవ సభ్యులు రాజగోపాలరెడ్డిగారికి ఆవేశం ఎక్కువ, ఆలోచన తక్కువ. వారు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్దామని నేను సిద్ధమై వచ్చాను. ఆయనేమో బయటకు వెళ్లిపోయారు. సమాధానాలు చెప్పాలా వద్దా అనేది సభాపతిగారు నిర్ణయించాలి. ఇదే సభలో, గత టెర్మ్‌లో వారి అన్నగారు ఉన్నప్పుడు ఆయనే స్వయంగా ఆయన నోటితో చాలా సార్లు ప్రశంసించారు. ఈ విషయం రికార్డుల్లో ఉంటుంది. మా ప్రభుత్వానికి ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా

నల్గొండ ప్రాంతంలో బత్తాయి, నిమ్మకాయ మార్కెట్ కావాలంటే ఇవ్వలేదు. కానీ, ఈరోజు టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినందుకు ధన్యవాదాలని ఈ సభలో చెప్పారు. ఎస్ఎల్బీసీ టన్నల్ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. మా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు జరుగుతున్నాయని అభినందించిన సందర్భాలు ఉన్నాయి. ఎప్పుడు మెచ్చుకుంటారో, ఎప్పుడు ఎలా ఉంటారో అర్థం కావడంలేదు.

9.10 రా. పూటకో తీరు, గడియకో తీరు, మొన్నటిదాక నేను మాట్లాడి తప్పు చేసినా చెంపలు వేసుకున్నా అంటాడు, మళ్లీ అప్పుడే మెచ్చుకుంటాడు, అప్పుడే తప్పు అయింది అంటాడు, తెలంగాణ వచ్చి తప్పు అయిందంటాడు, సరే అది వారి విజ్ఞతకు వదిలివేస్తున్నాను. నేను ఆ విషయంలోకి వెళ్లదలచుకోలేదు. ఈ రోజు సమయం తక్కువగా ఉన్నది ఇప్పటికే ఆలస్యం అయింది కనుక నేను ఇంకొక విషయాన్ని చెబుతాను. సభ్యులు రాజేందర్ రెడ్డిగారు కొత్త జిల్లా నారాయణ్పేట్కు జిల్లాపోస్టులు మంజూరు చేయమని అడిగారు. జిల్లా అయితే వచ్చింది కానీ, మిగతా జిల్లాలకు వచ్చినట్లు పోస్టులు రాలేదన్నారు. ఈ విషయాన్ని నేను గౌరవ చీఫ్ సెక్రటరీ గారి దృష్టికి ముఖ్యమంత్రిగారి దృ ష్టికి తీసుకుని వెళ్లి తప్పకుండా అన్ని జిల్లాలకు వచ్చినట్లుగా నారాయణ్పేట్ జిల్లాకు కూడా పోస్టులు మంజూరు చేసే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు ఈ బిల్లులకు సంబంధించిన కట్మోషన్లు విత్డ్రా చేసుకుని ఏకగ్రీవంగా ఆమోదించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి):- అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి పద్దు మీద అనేక మంది శాసనసభ్యులు మాట్లాడారు. 25మంది శాసనసభ్యులు కూడా వివిధ విషయాలపైన మాట్లాడారు. ఈ పద్దుపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు, మెతుకు ఆనంద్గారు, సండ్ర వెంకట వీరయ్యగారు, భట్టి విక్రమార్కగారు, గంప గోవర్థన్గారు, చంటి క్రాంతికిరణ్గారు మాట్లాడడం జరిగింది. భట్టిగారు, రాజగోపాల్రెడ్డిగారు కూడా సభలో ఉంటే బాగుండేది. మిషన్ భగీరథ విషయంలో స్పష్టత ఇవ్వాలన్నదే నా ఆలోచన. వాళ్లకు అనేక అపోహలు ఉన్నాయి. మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టనప్పుడు ఏ విధంగా ఉండేది, మిషన్ భగీరథ వచ్చిన తర్వాత ఏ విధంగా ఉన్నదనే విషయం కాంగ్రెస్ పార్టీ వాళ్లకు అర్థం అయ్యిందా కాలేదా అనేది తెలియడం లేదు. నేను ఆరవసారి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాను. మీరు కూడా శాసనసభ్యులుగా అనేక సంవత్సరాల నుంచి ఉన్నారు. కేసీఆర్గారు ముఖ్యమంత్రిగా రాకముందు నీళ్ల పరిస్థితి ఏ విధంగా ఉండేదో సీనియర్స్ అందరూ ఒక్కసారి అర్థం చేసుకోవాలి. నేను ఎందుకు ఈ విషయం అంటున్నానంటే గతంలో మనం శాసనసభ్యులుగా ఉన్నప్పుడు మన సిడిఎఫ్ గ్రాంట్ మొత్తం కూడా త్రాగునీటి కోసం ఖర్చు పెట్టినా కూడా సరిపోకపోయేది. వివిధ స్థాయిల్లో ఎంపి నిధులు, ఇతర రకాల నిధులను వెచ్చించి గ్రామాల్లో బోర్లు, మోటర్లు వేసుకునే పరిస్థితి ఉండేది. గ్రామాలలో ఎండాకాలంలో పర్యటనకు వెళ్లిన సందర్భంలో ఎక్కడ చూసినా కుండలు, బిందెలు, డౌన్ డౌన్ అనే మాటలు వినేవాళ్లము. అప్పుడు భట్టి విక్రమార్కగారు కూడా డెప్యూటి స్పీకర్గా ఉండేవారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలించినప్పుడు త్రాగు నీటి పరిస్థితి ఏ విధంగా ఉండేదో ఒక్కసారి మీరు ఆలోచించాలి. మిషన్ భగీరథ వచ్చిన తర్వాత దేశ దేశాలతోబాటు మిగతా రాష్ట్రాలు కూడా సదరు పథకాన్ని ప్రశంసించడం జరిగింది. కేంద్రప్రభుత్వం మిషన్ భగీరథ పథకానికి నిధులు ఇవ్వకపోయినా ఇక్కడకు వచ్చిన ప్రధానమంత్రిగారు మరియు అధికారులు మిషన్ భగీరథ పథకం చాలా బాగున్నదని పొగిడివెళుతున్నారు. మిషన్ భగీరథకు దేశంలో మూడు అవార్డులు వచ్చాయంటే, మన మీద ప్రేమతోకాదు, వాళ్లు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇంత కష్టపడి ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టి మిషన్ భగీరథను పూర్తి చేస్తే ఇంకా పూర్తి అయిందని అనడం లేదు, 80శాతం పూర్తి అయింది, ఇంకా 20శాతం పూర్తి కావాల్సి ఉన్నది. బల్క్ సిస్టమ్గా వందశాతం నీటిని ఇచ్చాము. గ్రామాల్లో

ఇంటర్‌నల్‌గా కొన్ని ఇవ్వాలి. బల్క్ సిస్టమ్ రాకపోతే గ్రామాల్లో నీళ్లు తాగే పరిస్థితి ఎట్లా ఉండేదో ఒకసారి మనమందరం ఆలోచించుకోవాలి. ఎండాకాలంలో బోర్లల్లో, బావులలో నీళ్లు ఉండవు. తాగే నీళ్లు ఉప్పగా ఉంటాయి. రోగాలతో ఎంత అవస్త పడేవారో ఒక్కసారి మీ గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పాలని నేను భట్టి విక్రమార్కగారిని, రాజగోపాల్‌రెడ్డిగారిని అడుగుతున్నాను. రాజకీయాలు ఉంటే పక్కన పెట్టండి. మిషన్ భగీరథ విషయంలో మీకు ఎందుకు ఇబ్బంది అవుతుందో నాకు అర్థం కావడం లేదు. ఆరోజు రాజగోపాల్‌రెడ్డి మాట్లాడేటప్పుడు నాకు వేరే రకంగా కోపం లేదు, మిషన్ భగీరథ మీద ఏమి మాట్లాడుతున్నాడో అర్థం కాలేదు.

ఇంతకు ముందు హరీష్‌రావుగారు మాట్లాడుతూ, రాజగోపాల్‌గారు నిమిషానికి ఏమి మాట్లాడుతారో, గంటకు ఏమి మాట్లాడుతారో ఆయనకే తెలియదని అన్నారు. మళ్లీ నేను కోప్పడిన తర్వాత ముఖ్యమంత్రిగారిని పొగుడుతారు. మళ్లీ ఒక గంట తర్వాత ముఖ్యమంత్రిగారిని తిడుతారు. వారు ఒక జోకర్ కింద తయారయ్యారు. సారీ, నేను అన్న దాన్ని విత్‌డ్రా చేసుకుంటాను. నేను ఏమి చెబుతున్నానంటే, ఆయన ఏమి మాట్లాడుతున్నాడో కాంగ్రెస్ సభ్యులైనా అర్థం చేసుకోండి. నేను బాధతో అంటున్నాను. నేను మంత్రిని కాబట్టి తక్కువగా మాట్లాడుతున్నాను. నల్గొండ జిల్లా శాప విమోచనం గురించి ఒక్కసారి వినండి. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ బాధితులు 2010వ సంవత్సరంలో 209, 2011వ సంవత్సరంలో 663, 2012వ సంవత్సరంలో 334, 2014వసంవత్సరంలో 141, 2015వ సంవత్సరంలో 165, 2016వ సంవత్సరంలో 292, 2017–2018వ సంవత్సరంలో24, 38 మంది ఉన్నట్లుగా కేంద్ర ప్రభుత్వ సర్వే రిపోర్టుల ద్వారా వెల్లడైంది. నల్గొండ జిల్లాకు శాపవిమోచనం అయ్యింది, మీ కాంగ్రెస్ పార్టీ వాళ్ల పాపం కూడా పోయింది. నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ నీళ్లు తాగి అనేక మంది చనిపోయారు. మీరందరికి నేను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. కొన్ని చిన్న చిన్న పొరపాట్లు ఉంటే దాన్ని ఎట్లా సరిచేయాలి అని మాట్లాడాలి కానీ మిషన్ భగీరథ ద్వారా నీళ్లే రావడం లేదని మాట్లాడుతున్నారు. మనం ఇంకా పూర్తి చేయవల్సింది ఉన్నది. మేము మార్చి, ఏప్రిల్ వరకు పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నాము. మీరు ఏమైనా సూచనలు చేస్తే, తప్పకుండా పాటిస్తాము. కాంగ్రెస్ పార్టీ సభ్యులు పైపులు వేసేటప్పుడు, ఈ పైపులు కేవలం ఓట్ల కోసం వేస్తున్నారయ్యా, నీళ్లు రావని ఊరూరా ప్రచారం చేశారు. పైపులలో నుంచి నీళ్లు వచ్చిన తర్వాత ఆ నీళ్లు తాగితే గోకుడు పెడుతుందని అన్నారు. వారు ఏ విధంగా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. కొత్తగా పైపులు వేయడం వల్ల గోకుడు పెడుతుండవచ్చు. మళ్లీ ఇప్పుడు ఆ నీళ్లే మీరు ఊళ్లల్లో తాగుతూ, బయటకు వచ్చి అధికార పార్టీని విమర్శిస్తున్నారు. ఆ నీళ్లు రాకపోతే ఒకసారి పరిస్థితి ఏ విధంగా ఉండేదో మీరు గుండె మీద చెయ్యి వేసుకుని పరీక్షించుకోండి. ప్రతి గ్రామంలో సభలు పెట్టుకుని వాటర్ కంపెనీ వాళ్లను పిలిచి ఛాలెంజ్ చేస్తున్నాము. ఈ నీళ్లకు వాళ్ల కంపెనీ నీళ్లకు తేడా చూపెడుతున్నాము. మినరల్ నీళ్లు తాగితే ఏమవుతుంది, మిషన్ భగీరథ నీళ్లు తాగితే ఏమవుతుంది అనేది మొత్తం గ్రామంలో టెస్ట్ చేయించి, టెస్ట్ రిపోర్టును కూడా ఇస్తున్నాము. మీరు అందులో పాల్గొనండి. ఎమ్ఎల్ఏలను, ఎంపిలను అందరిని పిలుస్తున్నాము. ఈ స్కీము ముఖ్యమంత్రిగారి హృదయం నుంచి వచ్చింది. వారు మొదటగా సిద్ధిపేట నియోజకవర్గంలో వారు ఎమ్ఎల్ఏగా ఉన్నప్పుడు మొదలు పెట్టారు. మన ఇంటి ముందుకు నీళ్లు వస్తున్నాయంటే మనందరికి సంతోషమే కదా. మనం గోదావరి, క్రిష్ణా వద్దకు వెళ్లి అక్కడి నీళ్లను తలపై చల్లుకుంటాము. మన ఇంట్లో నల్లా ద్వారా అవే నీళ్లు వస్తుంటే దాని మీద అభినందించకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే చాలా బాధగా ఉన్నది.

9.20 రా. నేను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి మీరు అటువంటి మాటలు మాట్లాడకూడదు. చింతకాని మండలం పాతర్లపాడుకు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని అక్కడి సర్పంచ్ చెప్పాడని మీరు అన్నారు. ఆ సర్పంచ్ రాసిన

కాగితం తమరికి పంపిస్తున్నాను. అక్కడి గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పంపించింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారూ! వాళ్లవైపు చూడకుండా ఛైర్ చూసుకుంటూ మాట్లాడండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు:- నేను ఒక్కటే అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు పల్లెప్రగతి కార్యక్రమాన్ని చూసి మీరు పొగడాలి. ముఖ్యమంత్రి గారు ఒక మంచి ఆలోచనతో ఆ కార్యక్రమాన్ని తీసుకు రావడం జరిగింది. తెలంగాణ సాధించాం కాబట్టి గ్రామాలు బాగు చేసుకోవాలి. ఇంతకుముందు హరీష్‌రావు గారు, కేటీఆర్ గారు చాలా విషయాలు చెప్పారు. గడిచిన ఐదేళ్లలో చాలా ప్రగతి సాధించాం. ఇవ్వాళ గ్రామాలు, పట్టణాలు బాగుచేసుకోవాలనే ఉద్దేశ్యంతో పల్లెప్రగతి-పట్టణప్రగతి కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. గ్రామాలన్నీ బాగుపడ్డాయి. గత ప్రభుత్వాల హయాంలో ఒక పేదవాడు చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి స్థలం దొరకక పోయేది. ఆ కార్యక్రమం అయిన తరువాత అతని బంధువులు స్నానాలు చేయడానికి బోరింగులు, మోటార్లు అందుబాటులో ఉండకపోయేవి. ఎస్సీల పరిస్థితి ఇంకా ఘోరంగా ఉండేది. అటువంటిది ఈనాడు ఎస్సీ, ఎస్టీ, ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు దహన సంస్కారాలు చేసుకోవడానికి వైకుంఠ ధామాలు ఏర్పాటు చేయడం జరిగింది. అటువంటి కార్యక్రమాన్ని అందరూ అభినందించాలి. నర్సరీలను ఏర్పాటు చేశాం. గ్రామాలను పరిశుభ్రం చేసుకున్నాం. గ్రామ పంచాయతీ సర్పంచులకు మంచి అధికారాలను ఇచ్చాం. అందువల్ల ఈనాడు గ్రామాలు బాగుపడ్డాయి. అటువంటి శాఖకు నేను మంత్రిగా పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

ఆనాడు గాంధీజీ కన్న కలలను ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో సాకారం చేసే విధంగా ముందుకు వెళుతున్నాం. కాబట్టి మా పంచాయతీరాజ్ శాఖలో జరిగే కార్యక్రమాలలో చిన్న లోపం కూడా ఎవరూ చూపెట్టలేరు. ఏ శాఖలో కూడా లోపం చూపట్టలేరు. మీరు ఎక్కడ మాట్లాడాలో అక్కడ మాట్లాడండి. కొన్ని మీడియాలు, వార్తా పత్రికలు మీ గురించి ప్రచారం చేస్తున్నాయి. దానికోసం మీరు మాట్లాడుతున్నారు తప్పు లేదు. ఇంతకుముందు మా సీతక్క గారు మాట్లాడారు. ఇవ్వాళ ప్రభుత్వం తండాలను, గూడేలను గ్రామ పంచాయతీలుగా చేయడం జరిగింది. అందరిని సర్పంచ్‌లుగా చేశారు. ఆ గ్రామాలన్నీ ఈరోజు బాగుపడుతున్నాయని ఒక్క మాట అయినా మా సీతక్క అంటుందేమోదనని అనుకున్నాను. ఇవ్వాళ 3,146 మంది గిరిజన ఆదివాసులు సర్పంచ్‌లు అయ్యారు. గూడేలు అన్ని బాగు పడుతున్నాయి. కొన్ని చోట్ల మిషన్ భగీరథ నుంచి నీరు రాకపోతే అక్కడ నీటి వసతి కల్పించే విధంగా ఆదేశాలు కూడా ఇచ్చాం. నేను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇవ్వాళ ములుగు నియోజకవర్గం సస్యశ్యామలం కాబోతోంది. దానిని అందరు అభినందించాలి. రాజకీయాలకు అతీతంగా చేస్తున్నాం. అధ్యక్షా, తమరు అవకాశమిస్తే చాలా విషయాల గురించి చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- తొందరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు:- ఈ పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. దాదాపు 138 కట్‌మోషన్స్ ఉన్నాయి. వాటిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ధన్యవాదాలు.

(అధికార సభ్యుల నుండి హర్షధ్వానాలు)

MR. SPEAKER:- I request the Minister for Roads & Buildings to reply to the Demands for Grants relating to Roads, Buildings and also the Demand pertaining to State Legislature.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, రహదారులు మరియు భవనాల శాఖలో నాలుగు విభాగాలు ఉన్నాయి - స్టేట్ రోడ్స్, నేషనల్ హైవేస్, బిల్డింగ్ డిపార్ట్‌మెంట్ మరియు క్వాలిటీ కంట్రోల్ విభాగము. ఏ ప్రాంతంలోనైతే రోడ్ల వ్యవస్థ ఉంటుందో, ఆ ప్రాంతంలో అభివృద్ధితోపాటు నాగరికత పెరుగుతుంది. ఇది గమనించే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్

గారు తెలంగాణ వచ్చిన ఆరు సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రాంతంలో ఉండే అన్ని రోడ్లను మెరుగు పరచడం కోసం, అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ఆ విషయం మనందరికీ తెలుసు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని రోడ్ నెట్‌వర్క్ పరిస్థితి గురించి చెప్పుకోవాలంటే మొత్తం 3,824 కిలోమీటర్ల పొడవుతో 23 జాతీయ రహదారులు ఉన్నాయి. దీంట్లో 2,298 కిలోమీటర్లు ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ పర్యవేక్షిస్తుంది. 1,526 కిలోమీటర్లు నేరుగా నేషనల్ హైవే అథారిటి ఆఫ్ ఇండియా చూస్తుంది. అలాగే స్టేట్ రోడ్స్‌కు సంబంధించి 27,521 కిలోమీటర్లలో స్టేట్ మెయిన్ రోడ్స్, హైవే రోడ్స్, డిస్ట్రిక్ట్‌లో మెయిన్ రోడ్స్, విలేజ్ రోడ్స్ ఉంటాయి. వీటిని ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ పర్యవేక్షిస్తుంది. మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 31,345 కిలోమీటర్ల రోడ్ నెట్‌వర్క్ ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉన్నాయి.

అలాగే బిల్డింగ్స్ విషయానికి వస్తే, ఈరోజుకి కోటి 24 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో గల బిల్డింగ్స్ ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ అధీనంలో ఉన్నాయి. దాంట్లో 65.26 లక్షల చదరపు అడుగుల రెసిడెన్షియల్ బిల్డింగ్స్, 59.02 లక్షల చదరపు అడుగుల కమర్షియల్ బిల్డింగ్స్ ఉన్నాయి. ఈ ఆరు సంవత్సరాల కాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారు 7,554 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం కొరకు దాదాపు రూ.11,310 కోట్లను మంజూరు చేసుకోవడం జరిగింది. 7,554 కిలోమీటర్లలో ఇప్పటికే 5,453 కిలోమీటర్ల రోడ్ల పని పూర్తయిపోయింది. రూ.11,310 కోట్లు మొత్తం శాంక్షన్ కాస్ట్ అయితే, రూ.7,463 కోట్లను వాటి కొరకు ఇప్పటికే ఖర్చు చేయడం జరిగింది.

అదే విధంగా రూ.2,247 కోట్లతో 408 వంతెనలు నిర్మించుకోవాలని మంజూరు చేసుకోవడం జరిగింది. రూ.2,247 కోట్లలో రూ.1200 కోట్లు ఖర్చు చేసి, ఇప్పటికే 253 వంతెనల నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. మిగతావి ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. అదేవిధంగా ఈ రోడ్ల నిర్వహణకు రూ.3,146 కోట్లు మంజూరు చేసుకుని, 9,533 కిలోమీటర్ల పొడవు గల రోడ్లను రెన్యూవల్ చేసుకోవాలని అనుకున్నాం. ఈ రూ.3,146 కోట్లలో రూ.1868.50 కోట్లు ఖర్చు చేసుకుని 9,533 కిలోమీటర్లకు గాను, 6,185 కిలోమీటర్ల రోడ్ల రెన్యూవల్ పనులను పూర్తి చేయడం జరిగింది.

9.30 రా. అలాగే బిల్డింగ్స్ విషయానికి వస్తే, హైదర్‌గూడ ప్రాంతంలో 125 ఎమ్మెల్యే నివాస సముదాయాలు నిర్మించుకోవడం జరిగింది. దానికి గాను 166 కోట్ల రూపాయలు కర్చు చేయడం జరిగింది. అలాగే శాసన సభ్యులకు నివాస సముదాయము, కార్యాలయము ఒకే చోట ఉండే విధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేశారు. గౌరవ ఎమ్మెల్యేలకు అత్యధిక ప్రోటోకాల్ ఉంటుందని వారు చెబుతుంటారు. నియోజకవర్గాల్లో అధికారులు రావాలన్నా, వారితో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నా అనువుగా ఉండే విధంగా, ఎమ్మెల్యే హుందాతనం పెంచే విధంగా ప్రతీ నియోజకవర్గంలో నివాస సముదాయంతోపాటు కార్యాలయ భవనాన్ని నిర్మించుకోవాలని నిర్ణయం తీసుకుని 119 కోట్ల రూపాయలు మంజూరు చేసుకోవడం జరిగింది. అలాగే ప్రజల ముంగిట పాలన చేరే విధంగా జిల్లా అధికార యంత్రాగం ప్రతి పేద వానిని గుర్తించి ఆ పేద కుటుంబాలను పైకి తీసుకురావాలని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు, అమలు చేసేందుకు అధికార వికేంద్రీకరణ జరిగింది. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్‌లు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటయ్యాయి. దీనిలో భాగంగా జిల్లాలో ఇంటిగ్రేటేడ్ కలెక్టరేట్ భవనాలు నిర్మించుకోవాలని నిర్ణయం చేశారు. ఇంటిగ్రేటేడ్ కలెక్టరేట్‌లో అన్నీ శాఖలు ఒకే చోట ఉంటే ప్రజలకు లభ్యత ఉండే విధంగా చేయాలనే అభిప్రాయంతో దాదాపు 843 కోట్ల రూపాయలతో 27 ఇంటిగ్రేటేడ్ కలెక్టరేట్ కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించడం జరిగింది. అవి అన్నీ ప్రోగ్రస్‌లో ఉన్నాయి.

దళిత బిడ్డలు కెరీర్‌లో స్థిరపడే విధంగా, కెరీర్‌లో డెవలప్ అయ్యే విధంగా, చదువు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లతో హైదరబాద్ నగరంలో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సెంటర్‌ను 21కోట్ల రూపాయాలతో నిర్మించుకోవడం జరుగుతుంది.

అమరవీరుల త్యాగాల ఫలితంగా ఈరోజు మనం తెలంగాణం రాష్ట్రంలో అటువంటి అమరవీరుల స్మారకంగా లుంబిని పార్కులో అమర వీరుల స్థూపం పెద్ద ఎత్తున, అత్యంత సుందరంగా నిర్మించుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం చేసుకుని, ఎవరైనా ఇతర రాష్ట్రాల నుంచి కానీ, బయట దేశాల నుంచి వస్తే మొట్టమొదలు తెలంగాణ స్తూపం దగ్గరకి వెళ్లి అమరవీరులను స్మరించుకుని, సెల్యూట్ చేసుకుని వచ్చే విధంగా, ఢిల్లీలో బాపుఘాట్ ఉన్న విధంగా, నిర్మించాలని దాని కోసం 21 కోట్ల రూపాయలు మంజూరు చేశాం. అక్కడ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

అలాగే 16 జిల్లాల్లో 22 ఆర్ అండ్ బి శాఖ అతిథిగృహాలు నిర్మించడం జరుగుతుంది. దాని కోసం 51.35 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అలాగే తెలంగాణ జర్నలిస్టుల కోసం హైదరాబాద్ నడిబొడ్డున ప్రెస్ అకాడమిని ఖైరతాబాద్‌లో ప్రారంభోత్సవం చేశాము. దానికోసం 15కోట్ల రూపాయలు మంజూరు చేశాం. అక్కడ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అలాగే ఆర్ అండ్ బిలో క్వాలిటి కంట్రోల్ విభాగంలో కొత్త ల్యాబ్‌ను ప్రారంభించుకోవడం జరిగింది.

చాలా మంది గౌరవ సభ్యులు కాంట్రాక్టర్స్‌కు బిల్లులు ఇవ్వడం లేదు అనే ఒక అపవాదు విరివిరిగా వాడుతున్నారు. గత సంవత్సరం కొద్దిగా ఇబ్బంది ఉన్నది. దానిని మేము అధిగమించగలిగాము. ఆర్‌డీసీ సంస్థను ఏర్పాటు చేసి లోన్ తీసుకుని, ఇప్పటికి ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించవలసిన వాటిని చెల్లించుకుంటు వచ్చాము. ప్రస్తుతం చాలా తగ్గిపోయింది. ఉదాహరణకు రెండు, మూడు విషయాలు తమరికి వివరిస్తాను. రోడ్ల నిర్మాణానికి 13,310 కోట్ల రూపాయలు, రింగ్‌వెల్స్‌కు 3,146 కోట్ల రూపాయలు, బ్రిడ్జిల నిర్మాణం కొరకు 2,247కోట్ల రపాయలు మంజూరు చేసుకున్నాము. దానిలో పదివేలకోట్ల ఐదువందల ముప్పై కోట్ల రూపాయలు ఆరు సంవత్సరాల కాలంలో ఆల్‌రెడీ ఖర్చు చేయడం జరిగింది. ఈ విభాగంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించవల్సింది కేవలం 166 కోట్ల రూపాయలు మాత్రమే. 13,310 కోట్ల రూపాయల చెల్లింపులో పెండింగ్‌లో ఉన్న 166 కోట్ల రూపాయలు కేవలం ఒకటిన్నర శాతం మాత్రమే అని గమనించాలని తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

అలాగే Central Roads Fund(CRF) అనే విభాగం ఉంటుంది. దీనిలో వంద శాతం రీయంబర్స్‌మెంట్ ఉంటుంది. దీనిలో 2,435 కోట్ల రూపాయలు మంజూరు చేసుకుంటే 1409కోట్ల రూపాయలను ఇప్పటికే ఖర్చు చేయడం జరిగింది. ఈ విభాగంలో మనకు పెండింగ్ ఉన్నది కేవలం వంద కోట్ల రూపాయలు మాత్రమే. అంటే It is coming about just seven percent. మనం చెల్లింపులు చేసినదానికి చేయవలసిన దాని శాతం చూస్తే కేవలం ఏడు శాతం మాత్రమే కాంట్రాక్టర్లకు బాకీ ఉన్నాము. అదేవిధంగా మరోక విభాగం రూరల్ రోడ్లు, లెఫ్ట్ వింగ్, ఆర్వోబి(రైల్వే) వీటిలో 3,933 కోట్ల రూపాయలు మంజూరు చేసుకున్నాము. వాటిలో 12వందల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తాయి. మిగతావి మన రాష్ట్రప్రభుత్వం కేటాయిస్తుంది. ఇప్పటికీ ఆ విభాగంలో 1,745 కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. ఈ విభాగంలో కాంట్రాక్టర్లకు చెల్లించవల్సింది కేవలం 227 కోట్ల రూపాయలు మాత్రమే. అయితే మనం చెల్లించిన దానికి చెల్లించవల్సిన దానికి పోల్చి చూస్తే కేవలం 14శాతం మాత్రమే కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంది. అలాగే బిల్డింగ్స్ విభాగంలో శాసన సభ్యుల క్యాంప్ ఆఫీస్, అలాగే శాసన సభ్యుల క్వార్టర్స్ కావచ్చు, ఇంటిగ్రేటేడ్ కలెక్టర్ ఆఫీస్ మొదలైన వివిధ రకాల బిల్డింగ్స్‌కు 1758 కోట్ల రూపాయలు మంజూరు చేసుకున్నాము. వాటి పనులు ప్రోగ్రేస్‌లోనే ఉన్నాయి. వాటికి ఇప్పటికే 887 కోట్ల రూపాయలు ఖర్చు చేయబడింది. మనం పెండింగ్ ఉన్నది 128 కోట్ల రూపాయలు. కేవలం 15శాతం మాత్రమే కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంది. మొత్తంగా ఆర్ అండ్ బి శాఖ రోడ్లు మరియు బిల్డింగ్స్ విషయంలో అన్నీ విభాగాల్లో కలిపి ఈ రోజుకు కాంట్రాక్టర్లకు చెల్లించవల్సింది కేవలం 10-12శాతం మాత్రమే ఉంటుంది.

9.40 రా. పోయిన సంవత్సరం కంటె ఈ సంవత్సరం బడ్జెట్లో కొంచె ఎక్కువే నిధులు పెట్టుకున్నాం. మొత్తం రూ.3322 కోట్లలో ఎస్టాబ్లిష్‌మెంట్/నాన్‌ప్లానుకి రూ.1853కోట్లు, అలాగే ప్రగతి పద్దు క్రింద రూ.1468 కోట్లు పెట్టాము. దీంట్లో ఆన్ గోయింగ్ పనులు వేగంగా జరిపించేందుకు మేము ప్రయత్నం చేస్తాం. ఇంకా ఆర్.డి.సి. ద్వారా లోనుకి ట్రై చేస్తున్నాం. వచ్చే లోను, ఈ బడ్జెట్లో ఉన్న దాంతో తప్పకుండా ఆన్ గోయింగ్ పనులను పూర్తి చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది.

ఆర్ అండ్ బి మరియు లెజిస్లేచర్ – ఈ రెండు పద్దులపై గౌరవ సభ్యులు జాఫర్ హుస్సేన్, డాక్టర్ ఆనంద్, రాజగోపాల్‌రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, భట్టి విక్రమార్క గార్లు మాట్లాడం జరిగింది. జాఫర్ హుస్సేన్ గారు సూచనలు చేశారు, అలాగే కొన్ని ప్రశ్నలు కూడా అడిగారు. వాటికి నేను సమాధానాలు చెప్పే ప్రయత్నం చేస్తాను. జాఫర్ గారు వికారాబాదు, తాండూరు రోడ్డు గురించి మాట్లాడారు. రూ.52.2కోట్లతో ఆ రోడ్డు మంజూరు చేయడం జరిగింది. అది మొత్తం 36.3 కిలోమీటర్ల లెంగ్త్. పని పురోగతిలో ఉంది. ఆల్‌రెడీ దానికి రూ.23 కోట్లు ఖర్చు చేశాం. పనులు వేగవంతం చేసి తొందరగా దీన్ని పూర్తి చేసే ప్రయత్నం జరుగుతుంది. సిటీలో ఉండే ఎమ్మెల్యేల రెసిడెన్స్ కమ్ క్యాంపు ఆఫీసుల గురించి అడిగారు. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, దీనికి పరిష్కారం కనుగొనే ప్రయత్నం జరుగుతుంది.

డాక్టర్ మెతుకు ఆనంద్ గారు మాట్లాడుతూ, వికారాబాదులో రెండు ఆర్‌యుబిలు శాంక్షన్ అయ్యాయని అన్నారు. కానీ అవి ఇంకా శాంక్షన్ కాలేదు. ప్రపోజల్ స్థాయిలో ఉన్నాయి. ఆ విషయం పరిశీలించబడుతుందని వారికి తెలియజేస్తున్నాను.

రాజగోపాల్ రెడ్డి గారు సభలో లేరు, వారు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు గురించి అడిగారు. ఒక్కొక్క ఎమ్మెల్యే ఆఫీసుకి ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం కోటి రూపాయలు. మునుగోడులో వారు రూ.1.60కోట్లకు ఎస్టిమేట్‌ను పెంచారు. పనులు జరుగుతున్నాయి. ఇంకొక రూ.14.31 లక్షల బిల్లులు మాత్రమే పెండింగులో ఉన్నాయి. త్వరలో అవి కూడా చెల్లిస్తామని మనవి చేస్తున్నాను. మునుగోడు టౌనులో డ్రెయినేజ్ వర్క్, రోడ్డు వర్క్ బాగా లేదన్నారు. మునుగోడు టౌనులో డ్రెయిన్స్ కోసం రూ. 1.15 కోట్లను మంజూరు చేశాం. దానికి టెండర్లు పిలిస్తే, కాంట్రాక్టర్లు రాకపోతే, మళ్లీ రెండు, మూడుసార్లు పిలిచాం. మూడు రోజుల క్రితమే టెండర్స్ రిసీవ్ అయ్యాయి. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు మొదలు పెడతాము. మునుగోడు టౌనులో రెండో భాగం కూడా ఉంది. రూ.50.50 లక్షలతో వర్క్ చేయాల్సిన కాంట్రాక్టర్ చేయకపోతే అతన్ని టెర్మినేట్ చేశాం. ఇప్పుడు కొత్తగా టెండర్లు పిలవడానికి మా డిపార్టుమెంటు ప్రయత్నం చేస్తోంది. చండూరు టౌనులో రూ.1.90 కోట్లతో రోడ్డు పని తీసుకున్న కాంట్రాక్టర్ మొదలుపెట్టకపోతే అతన్ని టెర్మినేట్ చేశాం, దానికి కూడా త్వరలో టెండర్లు పిలుస్తాం.

బీరం హర్షవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ, కృష్ణానదిపై సోమశిల–సిద్ధేశ్వరం లింక్ బ్రిడ్జ్ ఏమైందని అడిగారు. కృష్ణానదిపై కొల్లాపూర్ దగ్గర సోమశిల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సిద్ధేశ్వరానికి కనెక్ట్ అయ్యే బ్రిడ్జ్ ఇది. ఇది శాంక్షన్ అయింది, డిపిఆర్ కూడా ప్రిపేర్ అయింది. కానీ ఈ బ్రిడ్జ్ వల్ల తెలంగాణ రాష్ట్రం కంటె ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ఎక్కువ లాభం జరుగుతుందని సమాచారం వచ్చింది. మీరు 50శాతం ఖర్చు పెట్టుకోండి, మేము 50 శాతం ఖర్చు పెట్టుకుంటామని చెబుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించాం. మొత్తం రూ.283 కోట్ల ఖర్చు ఇది. తెలంగాణ షేర్ రూ.127 కోట్లు, ఆంధ్రప్రదేశ్ షేర్ రూ.156 కోట్లుగా నిర్ణయించి ప్రపోజల్ పంపించాం. వాళ్ల నుంచి ప్రపోజల్ తిరిగి రాగానే తదుపరి చర్యలు చేపడతామని హర్షవర్ధన్ రెడ్డి గారికి మనవి చేస్తున్నాను. నేషనల్ హైవేస్‌పై రెస్ట్ రూములు ఏర్పాటు చేయాలని సూచన చేశారు. 18 టోల్‌ప్లాజాల్లో ఇప్పటికే 22 రెస్టు రూములున్నాయి. ఇవి గాకుండా 13 నేషనల్ హైవేస్ రెస్టు రూములున్నాయి. ఇంకా

ఎక్కడెక్కడ అవసరమో నేషనల్ హైవేస్ అథారిటీ వాళ్లను సంప్రదించి రెస్టు రూములు ఏర్పాటు చేసే చర్యలు చేపడుతాం.

ఆర్ అండ్ బి డిస్ట్రిక్ట్ ఆఫీసులు కట్టనందుకు నిరసనగా పోడెం వీరయ్య గారు ఒక కట్ మోషన్ ఇచ్చారు. ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసులో వాళ్లకు వసతి సమకూర్చబడుతుంది, త్వరలో ఆ సమస్య పరిష్కారం అవుతుందని మనవి చేస్తున్నాను. నేషనల్ హైవేస్‌కి లింకు రోడ్లు, రూరల్ రోడ్లు మీరు ఏర్పాటు చేయడం లేదంటు గౌరవ సభ్యురాలు అనసూయ గారు కట్ మోషన్ ఇచ్చారు. ఇదివరకే నేను వివరంగా చెప్పాను. నేషనల్ హైవేస్ గాకుండా రూ.1621 కోట్లతో ఈ ఆరు సంవత్సరాల కాలంలో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టాం, దాంట్లో ఇప్పటికే రూ. 12487 కోట్లు ఖర్చు పెట్టి, 80 శాతం ఏవైతే నేషనల్ హైవేస్‌కి కనెక్ట్ అయి ఉన్నాయో అవి పూర్తి అయ్యాయి. మిగతావి కూడా పూర్తి చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యురాలికి మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యురాలు అనసూయ గారు మాట్లాడుతూ, జిల్లాల్లో ఆర్ అండ్ బి ఆఫీసులు లేవంటూ కట్ మోషన్స్ ఇచ్చారు. డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులు పూర్తి కాగానే వాటిల్లో ఆర్ అండ్ బి వాళ్లను కూడా అకామొడేట్ చేస్తాం. ఇది నా డిపార్టుమెంటు, ఆర్ అండ్ బి ఆఫీసుల్లో ఫర్నిచర్ లేకుండా, సౌకర్యవంతంగా లేకుండా ఉంటే నేనెలా చూస్తూ ఉంటాను. తప్పకుండా వాళ్లకు సౌకర్యవంతమైన ఆఫీసులు ఏర్పాటు చేసే ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రోడ్లు డ్యామేజ్ అయ్యాయి, బాగా లేవని కట్ మోషన్స్ ఇచ్చారు. రూ.2500 కోట్లతో స్కీము రెన్యువల్స్‌తో పనులు నడుస్తున్నాయి. నిధులు లేకపోయినా, కొత్తగా రూ.645 కోట్లతో రోడ్ రెన్యువల్ పనులు చేపడతామని మనవి చేస్తున్నాను.

నారాయణపేట కొత్త జిల్లాగా ఏర్పడింది. అందులో ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసు/కలెక్టరేట్ కావాలని ఆ నియోజకవర్గ సభ్యులు రాజేందర్‌రెడ్డి గారు అడిగారు. తప్పకుండా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, పాలసీ నిర్ణయం తీసుకొని అక్కడ కూడా కలెక్టరేట్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం జరుగుతుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు సండ్ర వెంకట వీరయ్యగారు మాట్లాడుతూ, హైదరాబాదు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఫర్నిచర్ గురించి, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులకు సంబంధించి మిగిలిపోయిన పనుల గురించి అడిగారు. వాళ్ల ప్రపోజల్ ఇస్తే తప్పకుండా టేకప్ చేస్తాం. ఫర్నిచర్ విషయం ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉంది, మీ దృష్టిలో కూడా ఉంది అధ్యక్షా. త్వరలో దీన్ని సాల్వ్ చేస్తాం. రెన్యువల్ రోడ్ల గురించి అడిగారు. ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా పంచాయతీరాజ్ నుంచి ఆర్ అండ్ బి లోకి తీసుకున్నారు. రూ.12కోట్లు రెన్యువల్స్ కోసం మంజూరు చేశాం. అయినా ఇంకా మీదగ్గర ఉన్నాయి, ఎందుకంటే పంచాయతీరాజ్ నుంచి ఎక్కువ రోడ్లు తీసుకున్నారు కాబట్టి మీకు ప్రాధాన్యత ఇచ్చి ఆ రోడ్లన్నీ బాగు చేసే ప్రయత్నం చేస్తాం. అన్ని విషయాలు వివరంగా చెప్పాం కాబట్టి కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

లెజిస్లేచర్ పద్దు గురించి భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాల పని దినాల విషయం మాకు చెప్పలేదని వారన్నారు. ఇంతకు ముందే తమరు ఫ్లోర్ లీడర్స్ అందరినీ మీ ఛేంబర్‌లోకి పిలిచి ఆ వివరాలన్నీ చెప్పినందుకు అది క్లారిఫై అయిందని నేను భావిస్తున్నాను. కాబట్టి ఆర్ అండ్ బి మరియు లెజిస్లేచర్ పద్దులకు సంబంధించి ఇచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని, ఈ పద్దులను ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

9.50 రా. **శ్రీ జి. జగదీష్‌రెడ్డి (సూర్యాపేట్):-** అధ్యక్షా, కేసీఆర్ గారు అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్తు సరఫరా ఎలా ఉందనేది అందరికీ తెలుసు. ప్రతిపక్ష సభ్యులు కొన్ని సందేహాలు లేవనెత్తుతూ కట్ మోషన్స్ ఇచ్చారు. పాపం కొన్ని చేయాల్సినవి చెబుతూనే ఇంకా నిధులు పెంచమని అడగాలి కానీ దురదృష్టమేమంటే కోత కోయమని అడిగారు.

ఫలానా పని చేయడం లేదన్నప్పుడు దానికి ఇంకొన్ని నిధులు కేటాయించమని అడగాలి కానీ ఎందుకో మరి మన మిత్రులు ఉన్న దాంట్లోనే కొన్ని తగ్గించమని అడిగారు. కొంతమంది మిత్రులు వాళ్ల నియోజకవర్గాలకు సంబంధించి మరియు డిపార్ట్‌మెంటుకు సంబంధించి రెండు, మూడు సందేహాలను వ్యక్తం చేశారు. మిత్రులు జాఫర్ హుస్సేన్ గారు ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీ పెంచాలని అడిగారు. ఇండ్ల మీద ఉన్న కరెంటు లైన్‌లను తొలగించాలి, రిపేరింగ్ సెంటర్లను పెంచాలని అడిగారు. తప్పకుండా రంజాన్ పండగ సందర్భంగా అవసరమున్నప్పుడు అదనంగా తీసుకోవడం జరుగుతుంది.

అదే విధంగా ఇండ్ల మీద నుంచి వెళ్లే లైన్‌లకు సంబంధించి ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఆదేశించిన ప్రకారం వాటన్నింటికి ఎంత ఖర్చు అవుతుందనేది అంచనా వేసి వారి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. ఆ కార్యక్రమం కూడా కొనసాగుతుంది. ముఖ్యంగా విద్యా సంస్థలకు సంబంధించి ధరల విషయంలో ఆలోచన చేయమని అడిగారు. అది వారు అప్పీల్ చేస్తే ERC నిర్ణయిస్తుంది తప్ప మేం నిర్ణయించేది కాదు. కాబట్టి తప్పకుండా ఆ పద్ధతిలో ప్రయత్నం చేద్దామని వారికి తెలియజేస్తున్నాను.

సభ్యులు ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరింగ్ సెంటర్లు కావాలని అడిగారు. ఇప్పటికే మాదన్నపేటలో గౌరవ సభ్యులు అడిగిన తరువాతనే అక్కడ మొదలు పెట్టడం జరిగింది. ఇంకా కెపాసిటీ సరిపోవడం లేదని అంటున్నారు, దానిని ఇంకా పెంచుతాం. ఓల్డ్ సిటీలో ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ వస్తే 24 గంటల్లో రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటాము.

డా.ఆనంద్ గారు మాట్లాడుతూ వారి నియోజకవర్గంలో సబ్‌స్టేషన్‌లు పూర్తయినా ఇంకా ప్రారంభం కాలేదని చెప్పారు. సిబ్బంది కొరత వల్ల రాష్ట్రం మొత్తం అదే పరిస్థితి ఉన్నందున మేం సిబ్బంది నియామకం గురించి ఇప్పటికే అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగింది. తొందరలోనే నియామకం పూర్తయిన తరువాత అన్ని సబ్‌స్టేషన్‌లను ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

సభ్యులు గాదరి కిషోర్ కుమార్ గారు కూడా కొన్ని సందేహాలను అడిగారు. ఇప్పటివరకు నేను చెప్పిన దాని ద్వారా వారికి కూడా క్లారిటీ వచ్చిందని నేను భావిస్తున్నాను. అదే విధంగా ప్రమోషన్స్ గురించి కూడా అడిగారు. వాటిని వెంటనే పరిశీలన చేసి సంబంధిత అధికారులతో మాట్లాడి సక్సెస్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రీ పెయిడ్ మీటర్ల గురించి ఏమైనా ఆలోచన ఉన్నదా అని అడిగారు. ప్రీ పెయిడ్ మీటర్లను ప్రభుత్వ కార్యాలయాలకు ఇప్పటికే పెట్టడం జరిగింది. మిగతా వినియోగదారుల గురించి పరిశీలనలో ఉన్నది, అది కూడా తొందరలోనే తెలియజేస్తాము.

అలాగే సబ్ స్టేషన్‌ల నిర్మాణం గురించి కొంతమంది దాతలు ప్రభుత్వ భూములు లేనిచోట ముందుకొచ్చి వారి భూములను ఇవ్వడం జరిగింది. ఇంకొంత మందేమో వారి పిల్లలకు ఎంప్లాయ్‌మెంటు కల్పిస్తే వారి భూములను ఇస్తామనే కండీషన్‌తో ఇచ్చారు. తప్పకుండా వీలైనంత తొందరలో గౌరవ ముఖ్యమంత్రి గారితో చర్చించి దాతలకు తగిన న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను. అదే విధంగా గౌరవ సభ్యులు కట్ మోషన్స్ ఇచ్చిన సందర్భంగా రెండు, మూడు సందేహాలను లేవనెత్తారు. దానికి సంబంధించి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవడం లేదు కాబట్టి కట్ మోషన్స్ అడుగుతున్నామని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతనే కేసీఆర్ గారి నాయకత్వంలో, వారి దార్శనికత్వంలో అన్నింటికంటే ముందు ఎన్నో సమస్యలతో మనం రాష్ట్రం సాధించుకున్న తరువాత అన్నింటికంటే ముందుగా విద్యుత్తు సమస్యనే పరిష్కరించుకున్న సంగతి దేశమంతటికీ తెలుసు. ఈ విషయం నేను కొత్తగా చెప్పాల్సిందేమీ గానీ కొన్ని మాత్రమే వారి దృష్టికి తీసుకురాదల్చాను. అసలు 2014 సంవత్సరం ముందు రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉందనేది చెప్పడానికి నేను లెక్కలు మాత్రమే ఇస్తాను, రాజకీయ విమర్శలు చేయను. 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే ముందురోజు

వరకు ఉన్న పరిస్థితికి ఇప్పటికి పోల్చి చూస్తే అప్పుడు 4 నుంచి 8 గంటల విద్యుత్తు కోతలు, రెండు, మూడు రోజుల పవర్ హాలిడేలు ఉండేవి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అలాంటి పరిస్థితులు లేకుండా 24 గంటలు నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తున్న విషయం అందరికీ తెలుసు.

అదే విధంగా గతంలో అంటే 2014కు ముందు ఉన్న డిమాండుకు 2700 మెగావాట్ల లోటు ఉండేది. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. గతంలో 19 లక్షల వ్యవసాయ కనెక్షన్‌లు ఉంటే ఇప్పుడు 24 లక్షలకు వచ్చిందంటే దాదాపు 5 లక్షల కనెక్షన్‌లు పెరిగిన విషయాన్ని తెలియజేస్తున్నాను. అదే విధంగా విద్యుశ్చక్తి ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ కూడా గతానికి ఇప్పటికి రెండింతలపైన పెరిగిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఆరోజుకు 8వేలా 483 ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ఉంటే ఇప్పుడు 16వేలా 261 మెగావాట్లకు వచ్చింది. సోలార్ విద్యుత్తు కూడా ఆరోజు 74 మెగావాట్లు ఉంటే ఈరోజు 3వేలా 650 మెగావాట్లకు పెరిగింది. ట్రాన్స్‌ఫార్మర్స్ కెపాసిటీకి సంబంధించి ఆరోజు 14 వేలా 973 మెగావాట్ల కెపాసిటీ ఉంటే ఈరోజు 34వేలా 697కు పెరిగిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించి కూడా ఆరోజు 26 శాతం ఫెయిల్యూర్స్ ఉంటే ఇప్పుడు కేవలం 7.9 శాతానికి తగ్గించి విద్యుత్తును ఆదా చేయడంలో, విద్యుశ్చక్తి శాఖలో ఫెయిల్యూర్‌ను కంట్రోల్ చేయడంలో గానీ రైతులకు, ఇతర రంగాల వినియోగదారులందరికీ సరైన పద్ధతిలో సరైన సమయంలో విద్యుత్తును అందించడానికి చేసే ప్రయత్నంలో మేం ఇప్పటికే పూర్తి విజయం సాధించామని తెలియజేస్తున్నాను. ఇంకా విద్యుత్తు లైన్‌లకు సంబంధించి ఇతర విషయాలకు సంబంధించి నేను మాట్లాడదల్చుకోలేదు. భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా విద్యుత్తు శాఖలో దాదాపుగా 22వేలా 556 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతోబాటు నూతనంగా కూడా 6వేలా 568 మంది ఉద్యోగులను వివిధ స్థాయిలలో నియామకం చేసుకోవడం జరిగింది.

10.00 రా. అదేవిధంగా ఇంకా 4299 మందిని రిక్రూట్ చేసుకోవడానికి నోటిఫికేషన్ జారీ చేశాం. తొందరలోనే వారిని కూడా రిక్రూట్ చేసుకోబోతున్నాం. అంటే మొత్తంగా దాదాపు 10,500మందికి పైగా నూతన ఉద్యోగస్తులను తీసుకుంటామని తెలియజేస్తున్నాను. కొంతమంది సభ్యులు వారి సందేహాలతో విద్యుత్తు కోతలు విధించమని అడిగారు. దయచేసి వారికి అన్ని విషయాలు క్లారిఫై అయ్యాయని భావిస్తూ వారు ఇచ్చిన కోత తీర్మానాలు ఉపసంహరించుకొని పద్దును ఏకగ్రీవంగా ఆమోదించాలని మీద్వారా సభ్యులను కోరుతున్నాను.

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! سب سے پہلے میں تمام منسٹرس کا شکریہ ادا کرنا چاہتا ہوں۔ ہماری پارٹی نے جن سوالات کو اٹھایا تھا، ان کے کافی اچھے جوابات بھی آئے ہیں اور آئندہ کاموں کے کرنے کا تیقن بھی دیا گیا ہے۔ تو میں میری اور میری پارٹی کی جانب سے تمام منسٹرس کا شکریہ ادا کرتا ہوں۔ میں صرف ایک clarification پوچھنا چاہتا ہوں۔ میں وزیر تعلیم سے یہ کہنا چاہتا ہوں کہ خانگی اسکولس کی فیس کے سلسلہ میں آپ کچھ حد مقرر کیجئے۔ کل ہی ہائی کورٹ کی ڈیویژن بنچ کی جانب سے چیف جسٹس اور ایک جج صاحب نے آپ کو اس مسئلہ کے تعلق سے لکھ کر بھیجا ہے۔ اس پر توجہ دینے کی ہمیں بے انتہا ضرورت ہے۔ فیسوں میں بے تحاشہ اضافہ کی وجہ سے عوام کو کافی پریشانی ہورہی ہے۔ کئی طلبہ کے والدین جو کہ بیرون ملک میں مقیم تھے وہ کووڈ کی وجہ سے وطن واپس آگئے۔ ایسے لوگوں کے لئے اپنے بچوں کی تعلیم کو جاری رکھنے میں کافی پریشانی ہورہی ہے۔ اس مسئلہ پر اگر ہم خاص دلچسپی لیں گے تو زیادہ بہتر ہوگا۔ یہی میرا ایک clarification ہے۔ میں امید کرتا ہوں منسٹر صاحبہ اس پر خاص توجہ دے کر اس سلسلہ میں کچھ نہ کچھ کریں گی۔ بہت بہت شکریہ۔

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :– అధ్యక్షా, ఈ పద్దులపై చాలా అంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాం. ప్రభుత్వం కూడా చాలా అంశాలు నివృత్తి చేశారు, కొన్ని ఇంకా అనుమానాస్పదంగా మిగిలి ఉన్నాయి. కేవలం రెండు, మూడు విషయాలు చెప్పి ముగిస్తాను.

రాష్ట్రాన్ని, గ్రామాలను ఇబ్బంది పెట్టేటువంటి ప్రధానమైన అంశం బెల్ట్‌షాప్స్. బెల్ట్‌షాప్స్‌కు సంబంధించిన మంత్రివర్యులు సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తి అయిన, ఆయన ఉపన్యాసాలు కూడా నేను వింటుంటాను. చాలా కమిటెడ్‌గా

సమాజం బాగుండాలని కోరుకునేటువంటి మంత్రి ఆయన. వారి దగ్గర నుండి బెల్ట్‌షాప్స్ కంట్రోల్ చేస్తాం, ఎట్టి పరిస్థితుల్లో అటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని చెబుతారని ఆశించాం. కానీ, వారు మాట్లాడుతూ, ఒక్కసారి బెల్ట్‌షాప్స్ ఎక్కడున్నాయని అన్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాప్స్ ఉన్నాయన్న విషయం ప్రభుత్వ దృష్టిలో లేదన్నట్లుగా చెప్పారు, నేను చాలా ఆశ్చర్యపోయాను.

దయచేసి గౌరవ మంత్రివర్యులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని కట్టడి చేసి గ్రామాల్లో ఉన్నటువంటి పేదవాళ్లని కాపాడవలసిందిగా కోరుతున్నాను. సిటీలో వస్తున్నటువంటి మైక్రో బెవరేజెస్ గానీ, పబ్స్ గానీ ఈమధ్య కాలంలో ఎక్కువ అవుతున్నాయి. వాటివల్ల యువత పెడత్రోవ పడుతున్నారు. కాబట్టి, వాటిని కూడా కొంత కంట్రోల్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

విద్యా శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ, పరిశీలన చేసి Right to Education Act అమలు చేస్తామని చెప్పారు. చాలా సంతోషం, వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వైద్య శాఖ మంత్రి గారిని చాలా విషయాలు కోరినాము. వారు కరోనాకు సంబంధించి మాత్రమే మాట్లాడారు. కానీ, కొత్తగా నిర్మాణం చేసినటువంటి భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. దయచేసి తగిన సిబ్బందిని రిక్రూట్ చేసి వాటిని ఎప్పుడు ప్రారంభిస్తారో వాటి గురించి గౌరవ మంత్రివర్యులు ప్రస్తావించలేదు. కాబట్టి, ఆ అంశాన్ని వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. ఇప్పుడు ఉన్నటువంటి ఆసుపత్రుల్లో కూడా పారా మెడికల్ ఆఫీసర్స్ గురించి మరియు డాక్టర్స్‌ని రిక్రూట్ చేయాలని అడిగాం. దాని గురించి కూడా ఏమి చెప్పలేదు. దానిగురించి కూడా సీరియస్‌గా తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మున్సిపల్ మంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. TS iPass గురించి urban agglomeration గురించి చెప్పారు. అన్నీ చెబుతూ ఫార్మాసిటీ గురించి ప్రస్తావించి, ఒక పార్లమెంట్ సభ్యుడు నేరుగా పార్లమెంట్‌కి వెళ్లి దీనిని ఆపమని చెప్పి చెప్పారని అన్నారు. పార్లమెంట్ సభ్యుడే కాదు అధ్యక్షా, ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు గానీ, రైతులు గానీ దీనిని ఆపమని కోరుతున్నారు. ఎందుకు కోరుతున్నారనేది లోతుగా ఆలోచన చేస్తే మనకు అర్థం అయ్యేది ఏమిటంటే, ఈ ఫార్మాసిటీస్ ఎక్కడెక్కడైతే ఉంటాయో అక్కడ భూగర్భ జలాలు గానీ, గాలి గానీ, మొత్తం కలుషితమై జీవనమే చాలా దుర్భరంగా మారుతుంది. కాబట్టి, ఇక్కడ మాకు వద్దు అనే ఆలోచనతో అక్కడి ప్రజలు ఉన్నారు. ఐటి మంత్రి గారు ఏమన్నారంటే, అమెరికా లాంటి దేశాల్లో అక్కడికి పోయేంతవరకు అక్కడ ఫార్మాసిటీలు ఉన్నాయా? లేదా అన్నంత systematicగా ఉంటాయి. అట్లా ఉంటేనే చేయమని ముఖ్యమంత్రి గారు చెప్పారని, అట్లా ఉండేటట్లుగానే చేస్తామని అంటున్నారు.

అధ్యక్షా, ఫార్మాసిటీ కంపెనీల వారు ప్రారంభంలో ప్రతి వారు ఇదే చెబుతారు. కాని, అమలు చేసేటప్పుడే సమస్య వస్తుంది. అమెరికా ఫార్మాసిటీల లాగా ఉండే విధంగా అమలు చేపిస్తామని నమ్మకం కలిగించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. అవసరమైతే ప్రభుత్వం శాసనసభ్యులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలి. అస్సలు పొల్యూషన్ లేకుండా ఏరకంగా చేయబోతున్నారనేది ప్రజంటేషన్ ఇచ్చి చూపించండి. వారికి నమ్మకం కలిగితే ఖచ్చితంగా అప్పుడు ఉద్యోగ వసతి, పరిశ్రమలు వస్తూ, ఇక్కడ గ్రోత్ పెరుగుతుందంటే ఎవరూ వద్దనరు. కాకపోతే, not at the cost of lives. దానికోసమే మేము అడిగేది. అలా నమ్మకం కలిగించే విధంగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే, 1/3 of vaccines ఇక్కడే తయారవుతున్నాయి. Bulk Drugs కూడా పెద్దఎత్తున ఇక్కడే తయారవుతున్నాయి. ఎందుకు ఇక్కడే తయారవుతున్నాయి, అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఇక్కడే ఎందుకు పెడుతున్నాయంటే, అవి వాళ్లదగ్గరే పెట్టుకుంటే, వాళ్లకి hazardousగా మారి వాళ్ల ఆరోగ్యాలకు ఏమైనా సమస్యలు వస్తాయని బహుశా వాళ్లదగ్గర కూడా ఏమైనా restrictions ఉన్నాయేమో. లేకపోతే మన

weather conditions suitable అని ఇక్కడ పెడుతున్నారా? లేక ఇంకా ఏ, ఏ కారణాలున్నాయో ప్రాపర్‌గా రాష్ట్రానికి తెలిసేట్లుగా చెప్పగలిగితే అప్పుడు దానిగురించి ఆలోచన చేయవచ్చు.

అట్లాగే కార్మిక శాఖ విషయంలో కార్మికులకు కనీస వేతనాల గురించి ప్రస్తావించినప్పుడు, కార్మిక శాఖ బోర్డు రిజల్యూషన్ పాస్ చేసి ప్రభుత్వానికి పంపించాము, ప్రభుత్వం వద్ద దస్త్రం పెండింగ్‌లో ఉందని చెప్పారు. ఇది చాలా సీరియస్ అంశం అధ్యక్షా, దీనిని revise చేసి ప్రభుత్వం అనౌన్స్ చేయకపోతే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాదిమంది కార్మికులకు వచ్చేటువంటి daily wagesలో కోత పడుతుంది. ప్రభుత్వం గనుక కార్మికుల వేతనాలు వెంటనే fix చేస్తే, దానిని బేస్ చేసుకొని బెంచ్ మార్క్‌గా అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో రకరకాలుగా రోజువారి కూలీ రావడానికి అవకాశం ఉంది. ఇది చాలా, చాలా, చాలా కొన్ని లక్షల మంది కార్మికుల జీవితాలకు సంబంధించిన అంశం. కాబట్టి, దానిని వెంటనే చేపట్టవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, పంచాయతీరాజ్ మంత్రి గారు చాలా సీనియర్ శాసనసభ్యులు. వారు చాలా ప్రభుత్వాలు చూశారు. ఆయనకు ప్రజా మనిషి అని కూడా బాగా పేరుంది. విపరీతంగా తిరుగుతుంటారు. పంచాయతీరాజ్ మంత్రిగా అయిన తరువాత బాగా తిరుగుతుంటే, నేను కూడా సంతోష పడ్డాను.

10.10 రా. ఒక సీనియర్ లెజిస్లేటర్ మరియుఈ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ మంత్రిగారు ఎవరైనా సలహాలు సూచనలు చేస్తే వాటిని అమలు చేయడంకోసం ప్రయత్నం చేస్తారని భావించి, మేము చాలా సలహాలు సూచనలు చేశాము. కాని ఒక జోకర్‌లాగా మాట్లాడాడు అంటే మాకు చాలా బాధ కలిగింది.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు:- అధ్యక్షా, దయచేసి గమనించండి. నేను ఆ విధంగా మాట్లాడలేదు. మీరు తొందరపడి అభిప్రాయం ఏర్పరచుకోకండి. మీరంటే నాకు గౌరవం ఉంది. మొన్న వారు ఉన్నారో,లేదో కాని, రాజగోపాల్‌రెడ్డిగారు ఎలా మాట్లాడారు? మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడా రావడం లేదు, ఈ ప్రభుత్వం ఏమీ పనులు చేయడం లేదు అని మాట్లాడారు. కావాలంటే రికార్డు తెప్పించుకుని చూడండి. ఆయన బయటకూడా ఏం మాట్లాడాడో వినండి. మీరంటే నాకు గౌరవం, నేనంటే మీకు గౌరవం. ఇంత మంచి పథకం విషయంలో, ఏమైనా లోపాలుంటే చెప్పాలి. దానికి నేను కాదనడం లేదు. కాని ఆయన మాట్లాడిన తీరు బాగలేదు. రికార్డు తెప్పించుకుని, వినండి. ఎవరికైనా బాధకలుగుతుంది.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, నాకు కూడా మంత్రిగారంటే గౌరవమే. వారు సభ్యుడిగా ఉన్నప్పుడు, నేను కూడా సభ్యుడిగా ఉన్నాను. వారు ప్రజాసమస్యల గురించి ప్రభుత్వం దగ్గరకు వచ్చి ఏ విధంగా పరిష్కారం కొరకు ప్రయత్నించేవారో నేను కూడా చూసాను కాబట్టి నేను మాట్లాడుతున్నాను. మీరు మమ్మల్ని సభకు పిలిచింది దేనికి? ప్రతిపక్ష సభ్యులు కూడా మాట్లాడాలి, సలహాలు, సూచనలు ఇవ్వాలి. అంతేకదా? మా సంఖ్య ఈ రోజు ఆరుమందే ఉండొచ్చు. 12 మందిని మీరు కలుపుకుని ఉండొచ్చు. మా సంఖ్య ఎంతున్నా కాని, ప్రతిపక్ష పార్టీగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్కీంలోని అవతవకల్ని తమరి ద్వారా ఈ సభ దృష్టికి తీసుకురావడం మా బాధ్యత. ఆ విధంగా మేము తీసుకువస్తున్నాము కూడా. కాని మీరు దాన్ని సీరియస్‌గా తీసుకుని, పరిశీలించాలి తప్ప, మీరు గాలిలో మాట్లాడుతున్నారు, అడ్డగోలుగా మాట్లాడుతున్నారు అంటే ఎట్లా అధ్యక్షా? మిషన్ భగీరథ ఆలోచన గొప్పదే. కాని ఆచరణే బాగోలేదు. ముఖ్యమంత్రిగారు సిద్దిపేటలో స్కీం పెట్టారన్నారు. ఆ స్కీం నేడు ఉందా, అయిపోయిందా? ఒకవేళ ఉంటే, దాన్ని కంటిన్యూ చెయ్యాలా, క్లోజ్ చెయ్యాలా? అంతకుముందు ఈ రాష్ట్రంలో అసలు తాగునీటి పథకాలే లేవా? మీ నియోజకవర్గంలో లేవా, నా నియోజక వర్గంలో లేవా? వారి నియోజక వర్గంలో లేవా? ఉన్న స్కీమ్స్‌ని, రన్నింగ్ స్కీమ్స్‌ని క్లోజ్‌చేసి, మూతవేసి, తాళం వేసి, అవసరం లేకపోయినా వందల కిలోమీటర్లు పైప్‌లైన్లు వేసి, ఇది అద్భుతంగా ఉంది,

చప్పట్లు కొట్టాల్సిందే అంటే ఎట్లా అధ్యక్షా? నేను ఏమి చెప్పాను? ఇందులో పొరపాట్లు ఉన్నాయి. తమర్ని, మంత్రిగారిని నేను ఫీల్డుకి ఆహ్వానిస్తున్నాను. రండి, వెళ్లి చూద్దాం. కాని మేము గాలి కబుర్లు చెబుతున్నాము, కాంగ్రెస్ పార్టీ పాపం అయిపోయింది అంటే ఎలా అధ్యక్షా? ఇదెక్కడి అన్యాయం? ముఖ్యమంత్రిగారేమో మేము ఏదన్నా మాట్లాడితే కాంగ్రెస్ కరోనా అంటారు. వారేమో కాంగ్రెస్ పాపం అంటున్నారు. చివరికి సభను నవ్వులపాలు చేస్తారా?

(అంతరాయం)

నేను చెప్పినదానికి ఇప్పటికి కట్టుబడి ఉన్నాను. పాతర్లపాడు గ్రామానికి మంత్రిగారిని సభాముఖంగా మళ్లీ ఆహ్వానిస్తున్నాను. మీరు చెప్పినట్లుగా అక్కడ ఇంటింటికి నీళ్లు వస్తే, నేను మీరేం చెబితే అది చేస్తాను. రాకపోతే నేను చెప్పినట్లు చేస్తారా? బల్క్‌వాటర్ గురించి మాట్లాడుతున్నారు. మీ స్కీం కంటే ముందు మేము ఆ గ్రామానికి బల్క్‌వాటర్ ఇచ్చాము. ఆ విధంగా అన్ని గ్రామాలకు ఈ బల్క్‌వాటర్ అందుతున్నది. ఈ రోజు మూసివేసి, తాళం వేశారు. అది కూడా చూపిద్దామనే, రమ్మంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారు ఒకసారి చెప్పారు కదా, don't repeat. Already you have told that.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్ నేను ఏం చెబుతున్నానంటే ఈ రకంగా ఇన్‌సల్ట్ చేస్తూ, హాస్యాస్పదంగా చెయ్యొద్దు. ఈ సభ ఎంతో ఉన్నతమైనది, ఆగస్ట్ హౌస్. దీని గౌరవాన్ని పెంచే విధంగా ప్రవర్తించండి. ఆ రకంగానే మాట్లాడి మాకు, మీకు, ఈ సభకు హుందాతనాన్ని తీసుకురమ్మని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- తమరు మాట్లాడినదానిలో ఈ రోజు చర్చకు సంబంధించిన అంశాలు కొన్ని ఉన్నాయి. ఎక్సైజ్ అది నిన్నటి సబ్జెక్టు. ఈ రోజు దానికి క్లారిఫికేషన్లు అవసరం లేదు. That was passed already.

శ్రీమతి పి. సబిత:- అధ్యక్షా, గౌరవ శాసన సభులు శ్రీ జాఫర్ హుస్సేన్‌గారు ప్రస్తావించిన అంశం. వారితో పాటు శ్రీ ఆనంద్‌గారు, శ్రీ సండ్ర వెంకటవీరయ్యగారు కూడా ఆ విషయాన్ని ప్రస్తావించారు. ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో ఫీజుల నియంత్రణ గురించి చాలా రోజులుగా చర్చ జరుగుతున్నది. ఈ విషయంలో కొందరు సుప్రీం కోర్టు వరకు వెళ్లారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా మాకు స్పష్టంగా చెప్పడం జరిగింది. మధ్యతరగతి వాళ్లు తమ పిల్లల్ని అందులో చేరుస్తుంటారు. కాబట్టి ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టి, తగ్గించే విధానం గురించి చూడమన్నారు. ప్రస్తుతం హైకోర్టులో కేసు పెండింగులో ఉంది. అది కాగానే వెంటనే పరిశీలిస్తామని తమరి ద్వారా సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవనీయులు భట్టి విక్రమార్కగారు ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించారు. వారికి కొంత వివరణాత్మకంగా చెప్పాలి. అందుకు కొంత సమయం కూడా పడుతుంది. మీరు వేరే ఏ రూపంలో వారికి అవకాశం ఇచ్చినా, పూర్తి స్థాయిలో, సావధానంగా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వారు అన్న ఒక్క మాట వాస్తవం. గత అనుభవాలు బాగా లేవు. ఈ ఫార్మా విషయంలో మీరు జీడిమెట్లకు వెళ్లినా, రామచంద్రాపురం వెళ్లినా, ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం. కొన్ని పార్కులు, తదితర వాటిల్లో ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం. అవన్నీ కూడా స్టాండ్ ఎలోన్ యూనిట్లు. అప్పుడు టెక్నాలజీ అంత ఆధునికంగా లేదు, మానిటరింగ్ సరిగా జరగలేదు. అది గ్రీన్ ఫీల్డ్ కాదు. స్టాండ్ ఎలోన్‌గా వచ్చిన యూనిట్లు. మీడియా ద్వారా వచ్చిన వార్తల ద్వారా ఫార్మా అనేది కాలుష్య కారక పరిశ్రమ అనే ఒక అభిప్రాయం ప్రజల్లో స్థిరంగా ఉంది. కాని నేను మీరు అడక్కముందే చెబుతున్నా. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంత స్పష్టంగా చెప్పారంటే చెయ్యగలిగితే అంతర్జాతీయ ప్రమాణాలతో చెయ్యండి, లేని పక్షంలో అసలు స్టార్ట్ చెయ్యొద్దు. ఇంత స్పష్టమైన ఆదేశం మా శాఖకు ఇచ్చారు. అంటే ముఖ్యమంత్రిగా వారికి ఉన్న కన్‌సర్న్, కాలుష్యం విషయంలో వారికి ఉన్న అవగాహన మనకు తెలుస్తుంది. వారిదీ మెదక్ జిల్లానే. ఆ జిల్లాలో గతంలో పటాన్‌చెరు, రామచంద్రాపురం వంటి ప్రాంతాల్లో ఎన్నో రకాల సమస్యలు వచ్చిన విషయం వారికి తెలుసు. గతంలో వారు మంత్రిగా

చేసినప్పుడుగాని, ముఖ్యమంత్రిగా కాని ఎన్నో అనుభవాలు వారికి ఉన్నాయి. మాకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

అదే రకంగా సీనియర్ ఐఎఎస్ అధికారుల బృందాన్ని ఆరు దేశాలకు పంపించారు. ఈ ఫార్మా రంగానికి సంబంధించి ఐర్లాండ్ ఈ రోజు ప్రపంచంలోనే ఒక ముఖ్యమైన కేంద్రం. అక్కడికి కూడా ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులను పంపించారు. శాంతికుమారిగారు ఇది వరకు ముఖ్యమంత్రిగారి కార్యాలయంలో పనిచేశారు. వారిని, పరిశ్రమల శాఖ కార్యదర్శిలతో పాటు కొందరు అధికారులు అమెరికా, సింగపూర్ వంటి దేశాలకు పంపించారు. మమ్మల్ని కూడా పంపించారు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే ముందుగా వీటిగురించి అధ్యయనం చేసిన తరువాత అంతర్జాతీయ ప్రమాణాలతో మేము చేస్తామని కమిట్‌మెంటుని కేంద్రంలోని ఎంవోయిఎఫ్‌కి ఇచ్చిన తరువాతనే, వారు మమ్మల్ని చాలా రకాలుగా గ్రిల్ చేశారు. ఒక కమిటీ ఉంటుంది. వారు మమ్మల్ని నాలుగుసార్లు పిలిచారు. ఏ రకంగా కామన్ ఎఫ్లుయంట్ ట్రీట్‌మెంటు ప్లాంటు పెడతారు, ఏ రకంగా జీరో లిక్విడ్ డిస్చార్జ్ చర్యలు తీసుకుంటారు, భూగర్భ జలాలు కాలుష్యం కాకుండా ఏ చర్యలు తీసుకుంటారు, విండ్ ఫ్లో స్టడీస్ చేశారా, అప్పుడు వాయు కాలుష్యం లేకుండా ఏ రకంగా చేస్తారు, స్థానిక ఉద్యోగాలు ఏమిటి అనే ప్రశ్నలన్నీ అడిగిన తరువాత, మేము ఇచ్చిన వివరణతో తృప్తి చెందిన తరువాత, ఎంవోఇఎఫ్ మనకు క్లియరెన్సు ఇచ్చింది. సర్వసాధారణంగా జరిగేది ఏమిటంటే కొత్త ఫార్మా యూనిట్ ఎవరన్నా పెడితే, ఎక్కడన్నా, మీ నియోజక వర్గం మధిరలో కూడా కావాలంటే ఎవరన్నా పెట్టుకోవచ్చు. ఎప్పుడు పెట్టుకోవచ్చు? పబ్లిక్ హియరింగ్ జరగాలి. స్థానిక ప్రజల ఆమోదంతో, స్థానిక పంచాయతీ ఆమోదంతో చేయడం ఒకటి.

రెండవది consent for establishment. దానిని పిసిబిలు ఇస్తాయి. ఇచ్చిన తరువాత పరిశ్రమల నిర్మాణం ప్రారంభమవుతుంది. నిర్మాణం అయిన తరువాత consent for operation అని ఇంకొకటి ఉంటుంది. అది కూడా తీసుకోవాలి. ఈ రెండూ జరిగిన తరువాతనే పరిశ్రమ ఆపరేషన్ మొదలవుతుంది. అయితే ఫార్మాసిటీకి, స్టాండ్ ఎలోన్ యూనిట్‌కి తేడా ఏమిటంటే ఫార్మాసిటికి మనం ఈ రోజు ముందుగా భూమిని సేకరించి పెట్టుకుని, ఆ తరువాత చైనా, సింగపూర్ ఇతర ప్రాంతాల్లో పెద్ద పెద్ద ఇండస్ట్రియల్ పార్కులు కట్టిన Surbana Jurong అనే సింగపూర్ సంస్థతో ఎంవోయు కుదుర్చుకున్నాము.

10.20 రా. Surbana Jurong అనే సింగపూర్ సంస్థతో కలిసి చైనా మరియు ఇతరత్రా దేశాల్లో పెద్ద పెద్ద పార్కులు ఏర్పాటు చేశారో, Surbana Jurong సంస్థ ద్వారా ఫార్మాసిటీలో మనం సేకరించి పెట్టుకున్న భూమి (డీటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) ఏదైతే ఉందో, అందులో ఎన్ బ్లాక్, ఎన్ మాస్ పబ్లిక్ హియరింగ్‌కి సంబంధించి ఒకేసారి పార్కు ఏర్పాటుకి క్లియరెన్స్ ఇచ్చారు. కాబట్టి, పార్క్ అనే కంటైన్డ్ ఎన్విరాన్‌మెంటులో లివ్, వర్క్, లెర్న్, ప్లే అనే విధానంలో ఫార్మాసిటీలో పని చేసే ఉద్యోగులు, అక్కడే నివసించే విధంగా, అంటే, అక్కడి స్థానిక ప్రజలు అపోహలు పడుతున్నట్లుగా నీటిలో కాలుష్యం ఏర్పడుతుందని అనుకుంటే, అక్కడ పని చేసే ఉద్యోగులు అక్కడే ఉండబోతున్నారు. కాబట్టి, సహజంగానే ఆయా పరిశ్రములు గాని, పెట్టుబడిదారులు గాని ఒళ్లు దగ్గర పెట్టుకుని పని చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ విధంగా చేయకపోతే, వాటిని రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి సహజంగా ఉంటుంది. బల్క్ డ్రగ్స్ గాని, కెమికల్స్ గాని, వ్యాక్సీన్స్‌కి సంబంధించి మనమే ఎందుకు కేంద్రంగా ఉన్నాము, డర్టీ వర్క్ అంతా ఇతర ఎదిగిన దేశాలు మనకు ఇస్తున్నందున ఇదంతా మనకు వచ్చి పడిందా అని సభ్యులు అడిగారు. మన వాల్యూ ప్రపోజిషన్ చూసినట్లైతే, భారతదేశంలో, చైనాలో మరియు కొన్ని ఇతర దేశాలో మ్యానిఫాక్చరింగ్ చేస్తే, తక్కువ ధరకు చేసే అవకాశం ఉంటుంది. ఫార్మాస్యూటికల్స్, బల్క్ డ్రగ్స్, కెమికల్స్, లైఫ్ సైన్సెస్, వ్యాక్సీన్స్‌కి సంబంధించి భారతదేశంలో మూడు సెంటర్లు ఉన్నాయి. అందులో హైదరాబాదు నగరం నెంబర్ వన్‌గా ఉంది. We are the Life Sciences Hub of

India. రెండవది బెంగళూరు నగరంలో, మూడవది ముంబాయ్–అహ్మదాదు నగరాల మధ్యలో ఉంది. ఈ మూడు కేంద్రాలలోనే ఎందుకు ఉన్నాయంటే, ఇక్కడ ఉండే హ్యూమన్ రిసోర్సెస్, మన దగ్గర ఉండే సి.సి.ఎమ్.బి., ఐఐసిటి ఇతర సంస్థల నుండి వచ్చిన అద్భుతమైన రీసెర్చ్ వర్క్స్ వల్ల హైదరాబాదు ఒక కేంద్రంగా మారింది. ఎదుగుతున్న దేశాలు కాబట్టి, వాళ్లు అక్కడ చేయకూడని, వారికి నష్టం కలిగించే పనులన్నీ వదిలించుకోడానికి మనకు ఇస్తున్నారనే భావన ఏదైతే మీకు ఉందో, అది కరెక్ట్ కాదు భట్టిగారు.

లైఫ్ సైన్సెస్ రంగంలో మనం ఒక టార్గెట్ పెట్టుకున్నాము. హైదరాబాదు నగరంలో లైఫ్ సైన్సెస్ రంగం యొక్క సైజ్ 50బిలియన్ డాలర్లు ఉంది. అంటే ఒక బిలియన్ డాలర్ రూ.7,000కోట్లు అనుకుంటే, దాదాపు రూ.35,000 కోట్లు ప్రస్తుత మన లైఫ్ సైన్సెస్ రంగం యొక్క ఎగుమతులు, జాతీయ మార్కెట్‌లో వ్యాపారం జరుగుతోంది. రాబోయే పదేళ్లలో దీనిని రెట్టింపు చేయాలనే సంకల్పం పెట్టుకుని, అందులో భాగంగానే ఒక ఫార్మాసిటీని, ఒక మెడికల్ డివైజెస్ పార్కును, జినోమ్‌వ్యాలీ ఎక్స్‌పాన్షన్ వంటి కార్యక్రమాలను చేపట్టాము. హార్టులో వేసే స్టెంట్‌లు, సర్జరీలో వాడే 70 నుండి 75 శాతం మెడికల్ డివైజెస్‌ను మనం ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాము. కాబట్టి, మెడికల్ డివైజెస్‌ను మనం ఏర్పాటు చేసుకున్నాము. ఎన్నో కారణాల రీత్యా లైఫ్ సైన్సెస్ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అపారంగా లైఫ్ సైన్సెస్‌లో ఉద్యోగాలు సృష్టించవచ్చనే ఉద్దేశం తప్ప వేరే అజెండా ప్రభుత్వానికి ఏమీ లేదు.

గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకే ఈ పనులన్నీ చేస్తున్నామని శాసనసభ వేదికగా కచ్చితంగా నేను మీకు మాట ఇస్తున్నాను. చేస్తే, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రజల సందేహ నివృత్తి చేసి, మీరు అన్నట్టుగా అవసరమైతే ఒక సమావేశం ఏర్పాటు చేసి చేస్తాం, తప్ప ఆషామాషీగా చేయము. లేకపోతే ఆ ప్రాజెక్టును రద్దు చేసుకుంటాం. తప్ప ఎట్టి పరిస్థితుల్లో పర్యావరణహితమైన పారిశ్రామికీకరణను తెలంగాణ ప్రభుత్వం కోరుతున్నది తప్ప మరో రకంగా మాత్రం కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

10.30 రా. **MR.SPEAKER:-** Reply by the Hon'ble Ministers on Demands for Grants is over.

MR.SPEAKER:- The Question is :

DEMAND NO. XII - SCHOOL EDUCATION

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10405,30,15,000/- for School Education Rs.100/-

ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలను ఉల్లంఘిస్తూ అధికంగా ఫీజు వసూళ్ళ సంఘటనలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10405,30,15,000/- for School Education Rs.100/-

పాఠశాలల ఏకీకరణ నెపంతో అనేక ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ప్రభుత్వ చర్యలకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10405,30,15,000/- for School Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలకు సొంత భవనాలు, సరైన మౌలికసదుపాయాలను సమకూర్చనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10405,30,15,000/- for School Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.10405,30,15,000/- for School Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల అభివృద్ధికి తగిన సదుపాయాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XIII - HIGHER EDUCATION

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1452,04,02,000/- for Higher Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1452,04,02,000/- for Higher Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక కార్పోరేట్ కళాశాలల్లో నిబంధనలను పాటించకుండా అధిక ఫీజులను వసూళ్లు చేస్తున్నప్పటికీ చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1452,04,02,000/- for Higher Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక కార్పోరేట్ కళాశాలల్లో విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నందుకు కారకులైన సదరు కళాశాలలపై చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1452,04,02,000/- for Higher Education Rs.100/-

ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ బోధనా సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1452,04,02,000/- for Higher Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు క్రీడా ప్రాంగణాలు లేకపోయినప్పటికీ ఏటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XIV - TECHNICAL EDUCATION

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.270,23,42,000/- for Technical Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక I.I.T. కేంద్రాలలో సరైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.270,23,42,000/- for Technical Education Rs.100/-

రాష్ట్రంలోని I.I.T. కేంద్రాలలో పనిచేస్తున్న శిక్షకుల వేతనాల పెంపుకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.270,23,42,000/- for Technical Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అధిక మొత్తంలో ఫీజులను వసూలు చేస్తున్నప్పటికీ చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.270,23,42,000/- for Technical Education Rs.100/-

రాష్ట్రంలోని ప్రైవేట్ టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్ నిర్వాహకుల సంక్షేమానికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.270,23,42,000/- for Technical Education Rs.100/-

రాష్ట్రంలోని అనేక పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాలు లేకపోయినప్పటికీ ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XV - SPORTS AND YOUTH SERVICES

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.81,22,83,000/- for Sports and Youth Services Rs.100/-

రాష్ట్రంలో ఇటీవల కొత్తగా ఏర్పడిన జిల్లాలలోని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.81,22,83,000/- for Sports and Youth Services Rs.100/-

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత క్రీడల అభివృద్ధికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.81,22,83,000/- for Sports and Youth Services Rs.100/-

రాష్ట్రంలో ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేస్తున్న క్రీడా అకాడమీలకు ఇస్తున్నంత ప్రోత్సాహకాలకు అనుగుణంగా ప్రభుత్వరంగంలో క్రీడల అభివృద్ధికి సరైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.81,22,83,000/- for Sports and Youth Services Rs.100/-

రాష్ట్రంలోని వివిధ మండల కేంద్రాలలో మినీ క్రీడా స్టేడియాల ఏర్పాటుకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.81,22,83,000/- for Sports and Youth Services Rs.100/-

రాష్ట్రంలోని వివిధ క్రీడా పోటీల నిర్వహణ నిమిత్తం క్రీడా ప్రాంగణాల నిర్వహణలో యువజన సంఘాలకు సరైన భాగస్వామ్యాన్ని కల్పించనందుకు నిరసనగా.

DEMAND NO. XVI - MEDICAL AND HEALTH

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.5717,50,58,000/- for Medical and Health Rs.100/-

రాష్ట్రంలోని అనేక జిల్లాస్థాయి ఆసుపత్రులలో తగిన వైద్య సిబ్బందిని మరియు మౌలిక సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.5717,50,58,000/- for Medical and Health Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో స్వైన్ ఫ్లూ, డెంగ్యూ వంటి జ్వరాలను నియంత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.5717,50,58,000/- for Medical and Health Rs.100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలలోని ఆసుపత్రులలో ఔషధాల కొరత సమస్యను పట్టించుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.5717,50,58,000/- for Medical and Health Rs.100/-

గ్రేటర్ హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు నీలోఫర్ ఆసుపత్రులలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న నర్సుల సర్వీసు క్రమబద్ధీకరణ మరియు వారి సంఖ్య పెంపుకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.5717,50,58,000/- for Medical and Health Rs.100/-

రాష్ట్రంలోని అనేక P.H.C. లకు సొంత భవనాలను సమకూర్చనందుకు నిరసనగా.

DEMAND NO. XX - LABOUR AND EMPLOYMENT

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.397,04,94,000/- for Labour and Employment Rs.100/-

రాష్ట్రంలోని అనేక నిర్మాణ రంగ సంస్థల నుండి "లేబర్ సెస్సు" ను వసూలు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.397,04,94,000/- for Labour and Employment Rs.100/-

అసంఘటిత రంగంలోని కార్మికులకు గృహాలను కల్పించనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.397,04,94,000/- for Labour and Employment Rs.100/-

రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థను నియంత్రించ లేక పోతున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.397,04,94,000/- for Labour and Employment Rs.100/-

భవన నిర్మాణ రంగంలోని కార్మికులకు పనికి తగిన వేతనాన్ని, సమయ వేళలను కల్పించ లేకపోతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.397,04,94,000/- for Labour and Employment Rs.100/-

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిని కల్పించే విషయంలో తగినన్ని చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXVI - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.213,39,90,000/- for Administration of Religious Endowments Rs.100/-

దేవాలయాల భూములు అన్యాక్రాంతం అవుతున్నప్పటికీ వాటి పరిరక్షణకు సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.213,39,90,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలో అనేక దేవాలయాల జీర్ణావస్థకు చేరుకుంటున్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.213,39,90,000/- for Administration of Religious Endowments Rs.100/-

పౌరోహిత్య వృత్తిపై ఆధారపడిన పేద బ్రహ్మణ వర్గాలకు సొంత గృహాల వసతిని ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.213,39,90,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలోని అనేక దేవాలయాలు ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోనప్పటికీ ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.213,39,90,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలోని దేవాలయాలకు చెందిన భూములను గుర్తించడంలో విఫలం అయినందుకు నిరసనగా.

DEMAND NO. XXIX - FOREST, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.791,47,45,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

పారిశ్రామిక వ్యర్థాల కారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో జల వనరులు కాలుష్యం పాలవుతున్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.791,47,45,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

రాష్ట్రంలోని అనేక అటవీ ప్రాంతాల్లో "కార్చిచ్చు" నియంత్రణ ఏర్పాట్లను సరైన విధంగా ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.791,47,45,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

అటవీ ప్రాంతంలో కలప అక్రమ రవాణాను అరికట్ట లేకపోతున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.791,47,45,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

పరిశ్రమలు, మోటారు వాహనాల కారణంగా ఏర్పడుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించే విషయంలో సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.791,47,45,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ధ్వని కాలుష్య నియంత్రణకు సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXVI - INDUSTRIES AND COMMERCE

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1625,34,53,000/- for Industries and Commerce Rs.100/-

వివిధ చిన్న, సూక్ష్మ పరిశ్రమలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రాయితీ బకాయిలను చెల్లించనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1625,34,53,000/- for Industries and Commerce Rs.100/-

పామాయిల్ రంగంలోని పరిశ్రమల అభివృద్ధికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1625,34,53,000/- for Industries and Commerce Rs.100/-

రాష్ట్రంలోని చిన్న పరిశ్రమల పరిరక్షణకు సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1625,34,53,000/- for Industries and Commerce Rs.100/-

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరి స్థాపన విషయమై పురోగతి లేనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1625,34,53,000/- for Industries and Commerce Rs.100/-

రాష్ట్రంలో ఖాయిలా పడుతున్న పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXVII - TOURISM, ART AND CULTURE

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.305,20,94,000/- for Tourism, Art and Culture Rs.100/-

గోల్కొండ కోట ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా గోల్ఫ్ కోర్ట్ ఏర్పాటుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.305,20,94,000/- for Tourism, Art and Culture Rs.100/-

నాంపల్లి సరాయి వారసత్వ కట్టడం కూలిపోయినా, ఇప్పటివరకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోక పోవడానికి నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.305,20,94,000/- for Tourism, Art and Culture Rs.100/-

నాలుగేండ్లు గడిచినా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయకపోవడానికి నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.305,20,94,000/- for Tourism, Art and Culture Rs.100/-

వరంగల్‌లోని వెయ్యి కాళ్ళ మండపం ఇప్పటికీ నిర్మాణానికి నోచుకోక మూలన పడ్డ వైనానికి నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.305,20,94,000/- for Tourism, Art and Culture Rs.100/-

టూరిజం పేరున హైదరాబాద్ నగరంలో విచ్చల విడిగా బార్లు, పబ్బులకు అనుమతులిచ్చి, వాటిలో అసభ్యకర కార్యాకలాపాలు జరుగుతున్నా, ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XVII - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1,22,82,35,94,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతానికి మెట్రో రైల్ విస్తరణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1,22,82,35,94,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

హైదరాబాద్‌లోని అనేక శివారు ప్రాంతాలలో తీవ్ర త్రాగునీటి కొరత ఉన్నప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1,22,82,35,94,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

రాష్ట్రంలోని అనేక మున్సిపల్ ప్రాంతాలలో నల్లాల ద్వారా మురికి నీరు సరఫరా అవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1,22,82,35,94,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

రాష్ట్రంలోని అనేక మున్సిపల్ మరియు కార్పోరేషన్లలో గ్రంథాలయాల పార్కుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.1,22,82,35,94,000/- for Municipal Administration and Urban Development Rs.100/-

G.H.M.C. మరియు పలు మున్సిపల్ నగరాలలోని పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సర్వీసు క్రమబద్ధీకరణ విషయంపై చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXI - PANCHAYAT RAJ

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8477,12,47,000/- for Panchayat Raj Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో మిషన్ భగీరథ పనులు నత్తనడకన సాగుతున్నందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8477,12,47,000/- for Panchayat Raj Rs.100/-

గ్రామ పంచాయితీల ఆర్థికస్థితిగతులను పరిగణనలోకి తీసుకోకుండా ట్రాక్టర్ కొనుగోలు నిబంధనను విధించినందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8477,12,47,000/- for Panchayat Raj Rs.100/-

కొత్తగా ఏర్పడిన అనేక జిల్లాలలో ఇప్పటికి జిల్లా స్థాయి కార్యాలయాలకు సొంత భవనాలను సమకూర్చనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8477,12,47,000/- for Panchayat Raj Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పంచాయితీ రాజ్ శాఖ పరిధిలోని రహదారులు అస్తవ్యస్తంగా అయినందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.8477,12,47,000/- for Panchayat Raj Rs.100/-

పంచాయితీ కార్మికులకు వేతనాల పెంపు అమలు విషయంపై ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా.

DEMAND NO. XXXII - RURAL DEVELOPMENT

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10416,62,28,000/- for Rural Development Rs.100/-

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్దేశిత పనిదినాలను కల్పించలేకపోతున్నందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10416,62,28,000/- for Rural Development Rs.100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో రహదారులు అస్తవ్యస్తంగా తయారైనప్పటికి సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10416,62,28,000/- for Rural Development Rs.100/-

ఉపాధి హామీ కూలీలకు కేంద్రం నిర్ణయించిన ప్రకారం కూలీ అందచేయలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.10416,62,28,000/- for Rural Development Rs.100/-

అనేక గ్రామీణ ప్రాంతాలలో సురక్షిత త్రాగునీటిని సరఫరా చేయలేకపోతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10416,62,28,000/- for Rural Development Rs.100/-

గ్రామాలలో యాక్టివ్ జాబ్ కార్డులను కలిగిన వారందరికీ పని దినాలను కల్పించలేక పోతున్నందుకు నిరసనగా.

DEMAND NO. XI - ROADS AND BUILDINGS

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.33,22,11,14,000/- for Roads and Buildings Rs.100/-

పునరాకృతి లేదా పునర్నిర్మాణం పేరుతో అనేక ప్రభుత్వ భవనాలను కూల్చివేస్తున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.33,22,11,14,000/- for Roads and Buildings Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో రోడ్లు మార్గాలు అస్తవ్యస్తంగా తయారైనప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.33,22,11,14,000/- for Roads and Buildings Rs.100/-

రాష్ట్రంలోని అనేక R&B కార్యాలయాల్లో సరైన మౌలిక సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.33,22,11,14,000/- for Roads and Buildings Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో జాతీయ రహదారులతో అనుసంధానిస్తూ గ్రామీణ ప్రాంత రోడ్లు మార్గాలను అభివృద్ధి చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.33,22,11,14,000/- for Roads and Buildings Rs.100/-

కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా రాష్ట్రంలో అనేక R&B కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించనందుకు నిరసనగా.

DEMAND NO. XXXIII - MAJOR AND MEDIUM IRRIGATION

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10366,37,01,000/- for Major and Medium Irrigation Rs.100/-

పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10366,37,01,000/- for Major and Medium Irrigation Rs.100/-

ప్రాణహిత – చేవెళ్ళ ప్రాజెక్టు పనులు మందకొడిగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం తగిన కేటాయింపులు చేయనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10366,37,01,000/- for Major and Medium Irrigation Rs.100/-

కృష్ణా–గోదావరి బేసిన్‌లోని పలు ప్రధాన ప్రాజెక్టులకు తగినంతగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10366,37,01,000/- for Major and Medium Irrigation Rs.100/-

సీతారామ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో తగినన్ని కేటాయింపులు చేయనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.10366,37,01,000/- for Major and Medium Irrigation Rs.100/-

సొంత వనరులపై కాకుండా కేవలం పలు ఆర్థిక సంస్థలు ఇస్తున్న ఋణాలమీదనే ఆధారపడి ప్రాజెక్టులను నిర్మిస్తూ రాష్ట్రంపై అప్పుల భారాన్ని మోపుతున్నందుకు నిరసనగా.

DEMAND NO. XXXIV - MINOR IRRIGATION

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.602,11,38,000/- for Minor Irrigation Rs.100/-

నిర్దేశిత లక్ష్యాల మేరకు మిషన్ కాకతీయ పథకం అమలులో ఇంకా అనేక చెరువుల అభివృద్ధి పనులను పూర్తి చేయనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.602,11,38,000/- for Minor Irrigation Rs.100/-

మిషన్ కాకతీయ పనులకు సంబంధించి సకాలంలో నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.602,11,38,000/- for Minor Irrigation Rs.100/-

గోదావరి పరీవాహక ప్రాంతంలో చెక్ డ్యాంల నిర్మాణం, ఆధునికీకరణ పనులు నత్త నడకన జరుగుతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.602,11,38,000/- for Minor Irrigation Rs.100/-

పట్టణ ప్రాంతాలలోని చెరువుల ఆక్రమణలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.602,11,38,000/- for Minor Irrigation Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలోని చెరువుల ఫీడర్ ఛానల్స్ మరమ్మత్తు పనులు మరియు చెరువులకు నీరు తెచ్చే నాలాల పునరుద్ధరణ పనులు నత్తనడకన జరుగుతున్నందుకు నిరసనగా.

DEMAND NO. XXXV - ENERGY

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7962,88,28,000/- for Energy Rs.100/-

రాష్ట్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ బకాయిలు పేరుకు పోతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7962,88,28,000/- for Energy Rs.100/-

థర్మల్ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని పెంచుటకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7962,88,28,000/- for Energy Rs.100/-

విద్యుత్ సంస్థలు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నప్పటికీ ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7962,88,28,000/- for Energy Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ కంచెలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.7962,88,28,000/- for Energy Rs.100/-

డిస్కంలలో బకాయిలు పేరుకుపోతున్నప్పటికి ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. IV - GENERAL ADMINISTRATION AND ELECTIONS

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.209,90,76,000/- for General Administration and Elections Rs.100/-

అనేక G.O. (Government Orders) ను ప్రభుత్వ వెబ్ సైట్ నుండి తొలగించినందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.209,90,76,000/- for General Administration and Elections Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో సిటిజన్ చార్టలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.209,90,76,000/- for General Administration and Elections Rs.100/-

కొత్త Secretariat ఏర్పాటు చేసే విషయంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల తరలింపు విషయం మరియు వాటిని నెలకొల్పిన ప్రదేశాల విషయమై ప్రజలకు సమగ్రమైన సమాచారాన్ని ఇవ్వనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.209,90,76,000/- for General Administration and Elections Rs.100/-

ప్రభుత్వ ఉద్యోగుల జీత భత్యాల పెంపుకు సంబంధించి PRC గడువును పెంచినందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.209,90,76,000/- for General Administration and Elections Rs.100/-

వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో తాత్కాలిక ప్రతిపాదికన పనిచేస్తున్న వివిధ ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ గురించి ఎటువంటి నిర్ణయాన్ని తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XIX - INFORMATION AND PUBLIC RELATIONS

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.226,62,12,000/- for Information and Public Relations Rs.100/-

వివిధ ప్రచార మాధ్యమాలకు ప్రభుత్వ ప్రకటనల జారీలో వివక్షతను చూపుతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.226,62,12,000/- for Information and Public Relations Rs.100/-

వివిధ ప్రసార మాధ్యమాలలోని జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతను కల్పించే విషయంలో సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Komatireddy Rajgopal Reddy:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.226,62,12,000/- for Information and Public Relations Rs.100/-

రాష్ట్రంలోని చిన్న పత్రికల అభివృద్ధికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs.226,62,12,000/- for Information and Public Relations Rs.100/-

జర్నలిస్టులకు హైదరాబాద్ మెట్రో రైల్‌లో ప్రయాణించేందుకు పాసుల సౌకర్యాన్ని అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.226,62,12,000/- for Information and Public Relations Rs.100/-

చిన్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనల జారీలో వివక్ష చూపుతున్నందుకు నిరసనగా.

(PAUSE)

The motion was negatived and the Cut Motions were lost.

MR. SPEAKER:- Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.10405,30,15,000/- under Demand No.XII (12) – School Education."

"That the Government be granted a sum not exceeding Rs.1452,04,02,000/- under Demand No.XIII (13) – Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs.270,23,42,000/- under Demand No.XIV (14) – Technical Education."

"That the Government be granted a sum not exceeding Rs. 81,22,83,000/- under Demand No. XV (15) – Sports and Youth Services."

"That the Government be granted a sum not exceeding Rs. 5717,50,58,,000/- under Demand No. XVI (16) – Medical and Health."

"That the Government be granted a sum not exceeding Rs.. 397,04,94,000/- under Demand No. XX (20) – Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs. 213,39,90,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs 791,47,45,000/- under Demand No. XXIX (29) – Forest, Science, Technology and Environment."

"That the Government be granted a sum not exceeding Rs. 1625,34,53,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs. 305,20,94,000/- under Demand No.XXXVII (37) – Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs. 28,08,06,000/- under Demand No. XXXIX (39) – Information Technology and Communications."

"That the Government be granted a sum not exceeding Rs.1,27,00,000/- under Demand No. XL (40) – Public Enterprises."

"That the Government be granted a sum not exceeding Rs. 12,282,35,94,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs.8477,12,47,000/- under Demand No. XXX1 (31) – Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs.10416,62,28,000/- under Demand No. XXXII (32) – Rural Development."

"That the Government be granted a sum not exceeding Rs.3322,11,14,000/- under Demand No. XI (11) – Road, Buildings and Ports."

"That the Government be granted a sum not exceeding Rs.10366,37,01,000/- under Demand No. XXX (33) – Major and Medium Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs.602,11,38,000/- under Demand No. XXXIV (34) – Minor irrigation."

"That the Government be granted a sum not exceeding Rs.7962,88,28,000/- under Demand No. XXXV (35) – Energy."

"That the Government be granted a sum not exceeding Rs.143,53,55,000/- under Demand No. I (1) – State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs. 22,75,13,000/- under Demand No. II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs. 744,90,44,000/- under Demand No. III (3) – Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs.209,90,76,000/- under Demand No. IV (4) – General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs.13622,13,35,000/- under Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

"That the Government be granted a sum not exceeding Rs.226,62,12,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

(PAUSE)

The Motion was adopted and the Demands were granted.

MR. SPEAKER:- Now, the last subject. The Supplementary Agenda has been issued now for taking-up the Supplementary Estimates of Expenditure for 2019-2020. The Minister for Finance has given a Notice of moving Motion for suspension of relevant Rules. Now, I request the Minister for Finance Sri T. Harish Rao to move the Motion for suspension of Rule.

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That Sub-Rule 2 of Rule 159 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules in its application to the Supplementary or Additional Demands listed in the Supplementary Agenda for today i.e. 15th March, 2020 for the Supplementary Estimates of Expenditure for 2019-2020."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That Sub-Rule 2 of Rule 159 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules in its application to the Supplementary or Additional Demands listed in the Supplementary Agenda for today i.e. 15th March, 2020 for the Supplementary Estimates of Expenditure for 2019-2020."

(PAUSE)

The Motion was carried and Sub-Rule 2 of Rule 159 was suspended in its application for the Supplementary Estimates of Expenditure for 2019-2020.

<u>SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2019-2020:</u>

MR. SPEAKER:- Now, I request the Minister for Finance to move the Motion for granting of Supplementary Estimates of Expenditure for 2019-2020.

SRI T. HARISH RAO:- Mr. Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.23829,88,05,000/- for further expenditure in the year 2019-2020 as per the Heads of Demands shown in the Notice dated 15th March, 2020."

MR. SPEAKER:- Motion moved. I request the Minister for Finance to explain the House with regard to the supplementary estimates.

శ్రీ టి.హరీష్ రావు :- అధ్యక్షా, జనరల్‌గా ప్రతి ఆర్థిక సంవత్సరంలో కూడా వివిధ హెడ్స్ కింద ఉండే ఎక్స్‌పెండీచర్‌ను, ఇది అదనపు ఎక్స్‌పెండీచర్ కాదు, బడ్జెట్‌లో పొందుపరచిన డబ్బులను విత్ ఇన్ ద డిపార్ట్‌మెంట్ కానీ లేదా డిపార్ట్‌మెంట్ టు అదర్ డిపార్ట్‌మెంట్‌కు విత్ ఇన్ ద బడ్జెట్‌లో చేసే ఒక అడ్జస్ట్‌మెంట్ మాత్రమే. అంటే సాంకేతిక కారణాల వలన లేదా వివిధ ప్రయారిటీల కోసం వివిధ అవసరాలను సందర్భాలను బట్టి విత్ ఇన్ ద బడ్జెట్ చేసుకునే మార్పులు చేర్పులకు ఈ సభ యొక్క అనుమతిని కోరుతున్నాము. ఇది సర్వసాధారణంగా ప్రతి సంవత్సరం జరుగుతుంటుంది. ఇప్పటికే సమయం రాత్రి 10.30 అయింది. రేపు అప్రాప్రియేషన్ బిల్లు ఉన్నది. సబ్జెక్ట్ మీద ఎవరైనా సభ్యులు మాట్లాడాలనుకున్నా రేపు మాట్లాడే అవకాశం ఉంటుంది. మీ ద్వారా గౌరవ సభ్యులందరిని దీన్ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER:- The question is:

"That the Government be granted a sum not exceeding Rs.23829,88,05,000/- for further expenditure in the year 2019-2020 as per the Heads of Demands shown in the Notice dated 15th March, 2020."

(PAUSE)

The Motion was carried and the Supplementary Estimates of Expenditure for 2019-2020 were granted.

MR. SPEAKER:- The House is adjourned to meet again at 11.00 AM on Monday, 16th March, 2020.

(The House then adjourned at 10.33 PM to meet again at 11.00 AM on 16th March, 2020)

"PUBLISHED UNDER RULE 347 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE TELANGANA LEGISLATIVE ASSEMBLY AND PRINTED AT ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD."